ప్రకాశకులు.

ఉప్పుంటి రామకృష్ణయ్య,

వెల్దుర్తి.

University of Hyderabad
LIBRARY
Acc. No. 29314
Dated 14 SEP 87
Hyderabad - 500 134.

1000 కాపీలు.

నవంబరు,

1932

ముద్రాపకులు.

పుణ్యమూర్తి కొండయ్యశ్రేష్ఠి

వి. యస్. ప్రెస్, నంద్యాల.

29314
9.87




గ్రంథకర్త.

బ్రహ్మశ్రీ. వేలమూరి జానకి రామమూర్తిగారు.



గ్రంథప్రకాశకులు:—శ్రీయుత. ఉద్దంటి రామక్రిష్ణవర్మ.

# ఆశీర్వాదము.

గీ. శ్రీరంగేశు నిరుపమానపల్లవసీమై ♦ పెన్నగి

సత్కృపాశ్రీమా

దాంబము, సద్భాగ్య సుఖశ్రీ ♦ ద్యోగంబు

నై, శాంతమై

మాకు బిడ్డలకున్ వరమొసంగి ♦ బహుతరాయు

రారోగ్యమొంద

జేసి సరసగుణాభ్యుదయము లిచ్చి ♦ తీరుగాక్క

సెల్లప్పాలక.

# ఆర్యక్షత్రియ గోత్రప్రవర కాండము

1 శాండిల్యసగోత్రము 1 పీఠభద్రునివారు 2 పానుగంటివారు 3 కామరాతువారు 4 తలూరువారు 5 పాణెంవారు 6 ముత్యాలవారు యీ 6 యిండ్లవారిది శాండిల్యసగోత్రము ప్రవర నైధ్రువ, రేభ, చ్యవన, శతమర్షణ, నైధ్రువ, నైధ్రువ, శాండిల్య, సప్తార్షేయప్రవరాన్విత, శాండిల్యసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

2 సువర్ణసగోత్రము 1 మాచర్లవారు 2 నిలుగొండవారు యీ 2 యిండ్లవారిది సువర్ణసగోత్రము ప్రవర సావర్ణ, సువర్ణ, సవర్ణ, త్రయార్షేయ ప్రవరాన్విత, సువర్ణసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః.

3 కౌండిన్యసగోత్రము 1 వజ్రాంగివారు 2 సకలాతివారు 3 జానంవారు 4 శాదామివారు 5 ధండివారు యీ 5 యిండ్లవారిది కౌండిన్యసగోత్రము ప్రవర వాశిష్ట, మైత్రావరుణ, కౌండిన్య, త్రయార్షేయ ప్రవరాన్విత, కౌండిన్యసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

4 హారితసగోత్రము 1 దుగ్గలవారు 2 గొడుగుపేటివారు 3 గుడ్లూరివారు 4 గుత్తివారు 5 చెరుకుపల్లెవారు యీ 5 యిండ్లవారిది హారితసగో

త్రము 'ప్రవర' హారిత, అంబరీష, యవ్వనాశ్వ. త్రయార్షేయ ప్రవరాన్విత, హారితసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయినః

5 ఆత్రేయసగోత్రము 1 బూరుగులవారు 2 సాల్లాపురంవారు 3 పైడిపల్లెవారు 4 వ్యాసరాజువారు 5 అమరావతివారు యీ 5 యిండ్లవారిది ఆత్రేయసగోత్రము 'ప్రవర' ఆత్రేయార్చ, నానస, శాపాశ్వ. త్రయార్షేయప్రవరాన్విత, ఆత్రేయసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయినః.

6 భారద్వాజసగోత్రము 1 వేల్పాలవారు 2 చిటివేలివారు 3 దామావారు 4 చంద్రగిరివారు 5 ధరణికోటివారు 6 కొండవీటివారు 7 కంభాలవారు 8 ఆలమూరివారు 9 శూలంవారు 10 దేవరకొండవారు 11 పల్లికీవారు 12 మాచరాజువారు యీ 12 యిండ్లవారిది భారద్వాజసగోత్రము 'ప్రవర' అంగీరస, బార్హస్పత్య భారద్వాజ, త్రయార్షేయ ప్రవరాన్విత, భారద్వాజసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయినః

7 గార్గ్యసగోత్రము 1 శంఖుపాలవారు 2 వోరుగంటివారు 3 వెన్నూరివారు యీ 3 యిండ్లవారిది గార్గ్యసగోత్రము 'ప్రవర' మాద్గల్య, గార్గ్య, గౌతమ. త్రయార్షేయ ప్రవరాన్విత, గార్గేయసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయినః.

8 ఆంగీరసగోత్రము 1 పెనుగొండవారు 2 కోశాంవారు 3 కటారూర్లవారు 4 చప్పల్లివారు 5 యాదగిరివారు 6 ముసలిమడుగువారు 7 కోటకొండవారు 8 గొడుగులగుంటవారు 9 పీరాయివారు 10 ముత్తుమూరివారు 11 బాపురివారు యీ 11 యిండ్లవారిది ఆంగీరసగోత్రము 'ప్రవర' ఆంగీరస, అంబరీష, కాకుస్థ, త్రయార్షేయ. ప్రవరాన్విత, ఆంగీరసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయినః

9 వసిష్టసగోత్రము 1 ఊటుకూరివారు 2 ధనలాకోటివారు 3 శిఖరంవారు 4 మాఘంవారు 5 నందిగంవారు 6 బోనగిరివారు యీ 6 యిండ్లవారిది

వసిష్టసగోత్రము ప్రవర వాసిష్ట, మైత్రావరుణ, కౌండిన్య, త్రయార్షేయ ప్రవరాన్విత కౌండిన్యసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

10 దూర్వాససగోత్రము, 1 కాళంగివారు 2 సంబెళ్లవారు 3 బండారువారు 4 గొడుగులవారు 5 విరుపాక్షంవారు 6 శిద్దాపురంవారు 7 కడితాలవారు యీ 8 యిండ్లవారిది దూర్వాససగోత్రము 'ప్రవర' దూర్వాస, స్వదత్త, దత్తాత్రేయ, త్రయార్షేయ ప్రవరాన్విత దూర్వాససగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

11 గౌతమసగోత్రము 1 యాదగిరివారు 2 ముసలిమడుగువారు 3 కడుమూరివారు 4 కోటకొండవారు 5 పోగులవారు 6 బోనగిరివారు 7 పీరబోయివారు 8 కొండకూరివారు 9 ముత్తలూరివారు 10 బావురివారు యీ 10 యిండ్లవారిది గౌతమసగోత్రము 'ప్రవర' అంగీరస, ఆయాస్య, గౌతమ, త్రయార్షేయ ప్రవరాన్విత, గౌతమసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

12 హరీతసగోత్రము 1 ఆనగొందివారు 2 యిక్కుర్తివారు 3 కంచావారు యీ 3 యిండ్లవారిది హరీతసగోత్రము. 'ప్రవర' హరీత, అంబరీష, కాత్స్థ, త్రయార్షేయ ప్రవరాన్విత హరీతసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

13 శ్రీవత్ససగోత్రము 1 ధట్టివారు, 2 కందనూరివారు, 3 మల్లలూరివారు, 4 కమ్మకూరివారు, 5 పెళకుర్తివారు, 6 పుద్దంటివారు యీ 6 యిండ్లవారిది శ్రీవత్ససగోత్రము 'ప్రవర' భార్గవ, చ్యవన, అప్నవ, ఔర్వ, జమదగ్ని, పంచార్షేయ ప్రవరాన్విత శ్రీవత్ససగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

14 కాశ్యపసగోత్రము 1 మాతంగంవారు 2 కేసుమళ్లవారు 3 బాబురౌతువారు 4 యిసపరుపూరివారు 5 పెనుబాలవారు 6 దాసంపల్లెవారు 7 బు

డగుంటవారు 8 కంభంమెట్టువారు 9 యకమూవారు 10 నామేపల్లెవారు 11 నానగిరివారు 12 కనిగిరివారు యీ 12 యిండ్లవారిది కాశ్యపసగోత్రము 'ప్రవర' కాశ్యప, వత్సార, నైధ్రువ, రేభ, రైభ, శండిల, శాండిల్య, సప్తార్షేయ ప్రవరాన్విత కాశ్యపసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

15 సాంఖ్యాయనసగోత్రము 1 అమరాపురంవారు 2 పబ్బతివారు యీ 2 యిండ్లవారిది సాంఖ్యాయనసగోత్రము 'ప్రవర' విశ్వామిత్ర, దైవరాతల ఔధల, చతురార్షేయ ప్రవరాన్విత కౌశికసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

16 కౌశికసగోత్రము 1 మగితలవారు 2 మిట్టయింటివారు 3 మండీవారు 4 శంభరౌతువారు 5 పురోహితువారు 6 అద్దంకివారు యీ 6 యిండ్లవారిది కౌశికసగోత్రము 'ప్రవర' వైశ్వామిత్ర, అఘమర్షణ, కౌశిక, త్రయార్షేయ ప్రవరాన్విత కౌశికసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

17 జమదగ్నిసగోత్రము 1 గుర్రౌతువారు 2 వర్ధనంవారు 3 చీణావారు యీ 3 యిండ్లవారిది జమదగ్నిసగోత్రము 'ప్రవర' జమదగ్ని, గార్గేయ, గౌతమ త్రయార్షేయ ప్రవరాన్విత జమదగ్నిసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

18 కుశలసగోత్రము. 1 మద్దగిరివారు 2 వేంకటగిరివారు 3 ముళువాయివారు యీ 3 యిండ్లవారిది కుశలసగోత్రము 'ప్రవర' కౌశల, గోముఖ, బ్రహ్మ, త్రయార్షేయ ప్రవరాన్విత కుశలసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

19 మాద్గల్యసగోత్రము. 1 పాకాలవారు 2 కలవకంటివారు 3 పాలమట్టివారు 4 పోన్నూరువారు 5 కోశంవారు యీ 5 యిండ్లవారిది మాద్గల్యసగోత్రము ప్రవర మాద్గల్య, బార్హస్పత్య, యవ్వనాశ్వ, త్రయార్షేయ ప్రవరాన్విత మాద్గల్యసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

20 పరాశరసగోత్రము 1 మాల్యవంతంవారు 2 మతంగంవారు 3 మంత్రమూర్తివారు 4 మాణిక్యంవారు 5 మధురాపురివారు 6 చిత్రకూటంవారు యీ 6 యిండ్లవారికి పరాశరసగోత్రము 'ప్రవ' పరాశర్య, శుక, భారద్వాజ, వాసిష్ట, జమదగ్ని, వ్యాస, అంబరీష, సప్తార్షేయ ప్రవరాన్విత పరాశరగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

21 విశ్వామిత్రసగోత్రము. 1 బదరీనారాయణంవారు 2 బ్రహ్మగౌతువారు 3 ద్రోణగిరివారు 4 శేషగిరివారు 5 నందికేశ్వరంవారు 6 సోమగౌతువారు 7 వజ్రకవచంవారు 8 మేరుశిఖరంవారు 9 వింధ్యగిరివారు 10 వీరమోహినివారు 11 శృంగేరివారు 12 నందిగ్రామంవారు 13 నాగగిరివారు 14 ఉదయగిరివారు 15 అరుణాచలంవారు యీ 15 యిండ్లవారికి విశ్వామిత్రసగోత్రము 'ప్రవ' వైశ్వామిత్ర. మైత్రేయయవ్యవాశ్వ, కౌశిక, ఆత్రేయ, పంచార్షేయ ప్రవరాన్విత విశ్వామిత్రశగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

22 సనందనసగోత్రము 1 కోకిలాక్షంవారు 2 కోదండంవారు 3 చక్రతీర్థంవారు 4 కుంభకోణంవారు 5 మాసుపల్లెవారు 6 కంధరంవారు 7 దామంపల్లివారు 8 పగడాలవారు 9 భద్రాచలంవారు 10 అనగిరివారు 11 పద్మాలవారు 12 హరిద్వారంవారు 13 మందకేశ్వరంవారు 14 క్షీరసాగరంవారు 15 దామోదరంవారు 16 చెరుకూరివారు 17 కాశీహస్తివారు 18 కంచెల్లవారు 19 కనకంవారు 20 త్రేతాగ్నులవారు 21 విశ్వనాథపురంవారు 22 పసుకూరివారు 23 బ్రహ్మకుండివారు 24 దండువారు 25 శ్రీకరంవారు 26 చిత్రాంగికోటివారు 27 భారద్వాజంవారు 28 చింతావారు 29 హేమగిరివారు 30 మలయాచలంవారు 31 రాజమహేంద్రంవారు 32 రాఘవవారు యీ 32 యిండ్లవారికి సనందనసగోత్రము 'ప్రవ' సనక, సనందన, సనత్కుమార, మౌద్గల్య, మాండవ్య, పంచార్షేయ ప్రవరాన్విత సనందనసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

23 గోమశసగోత్రము 1 సూర్యకాంతంవారు 2 కామకోటివారు 3 కంజాక్షంవారు 4 రజితగిరివారు 5 దుర్గంవారు 6 బళ్లారివారు 7 జంబుకేశ్వరం

వారు 8 మాణిభద్రంవారు 9 చంద్రకాంతంవారు 10 జగన్నాథంవారు 11 జంథంవారు 12 ద్వారకాపురంవారు 13 సూర్యగిరివారు 14 చింతామణివారు యీ 14 యిండ్లవారిది గోమశసగోత్రము 'ప్రవర' గోమశ, ధౌమ్య, శుక, శౌనక, శాండిల్య, పంచార్షేయ, ప్రవరాన్విత గోమశసగోత్రః ఆపస్తంబ సూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

24 అగస్త్యసగోత్రము. 1 చండశాశనంవారు 2 చంద్రమాళివారు యీ 2 యిండ్లవారిది అగస్త్యసగోత్రము 'ప్రవర' అగస్త్య, అంబరీష, హారిత, త్రయార్షేయప్రవరాన్విత అగస్త్యసగోత్రః ఆపస్తంబసూత్రయజుశ్శాఖాధ్యాయనమః

25 ధౌమ్యసగోత్రము. 1 పోతూరివారు 2 శ్రీగంగంవారు 3 కంఠపీఠవారు యీ 3 యిండ్లవారిది ధౌమ్యసగోత్రము 'ప్రవర' ధౌమ్య, భార్గవ, చ్యవన, త్రయార్షేయ ప్రవరాన్విత ధౌమ్యసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

26 మాసలసగోత్రము. 1 నిత్యానందంవారు 2 ప్రభావతిపురంవారు 3 తుళజాపురంవారు 4 కామగిరిపీఠంవారు యీ 4 యిండ్లవారిది మాసలసగోత్రము 'ప్రవర' మార్గల్య, వాలఖిల్య, వాశిష్ట, త్రయార్షేయ ప్రవరాన్విత మాసలసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

27 నారదమునిసగోత్రము. 1 ప్రసన్నంవారు 2 అంజనంవారు 3 కామరూపంవారు యీ 3 యిండ్లవారిది నారదమునిసగోత్రము 'ప్రవర' నారద, శుక, వ్యాస, త్రయార్షేయప్రవరాన్విత నారదమునిసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

28 కపిలసగోత్రము 1 వేదగిరివారు 2 చినుసర్తివారు యీ 2 యిండ్లవారిది కపిలసగోత్రము 'ప్రవర' కౌశిక, కపిల, దత్తాత్రేయ, త్రయార్షేయ ప్రవరాన్విత కపిలసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

29 వ్యాసమునిసగోత్రము 1 రామేశ్వరంవారు 2 లంజకోటవారు 3 కార్తికంవారు యీ 3 యిండ్లవారిది వ్యాసమునిసగోత్రము 'ప్రవర' వ్యాస, పార్వ్యాస, అంబరీష, సాంఖ్యాయన సనందన, పంచార్షేయ ప్రవరాన్విత వ్యాసమునిగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

30 వైశంపాయనసగోత్రము. 1 మీసమడుగువారు 2 ఛత్రంవారు 3 సర్వ్యపురంవారు 4 చాగలకొండవారు 5 ధర్మపురంవారు యీ 5 యిండ్లవారిది వైశంపాయనసగోత్రము 'ప్రవర' జైమిని, ఫాద్య, జమదగ్ని, త్ర్యార్షేయ ప్రవరాన్విత వైశంపాయనసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

31 చ్యవనసగోత్రము 1 సత్రంవారు 2 అద్యక్షుంవారు 3 మంత్రంవారు 4 చిదంబరంవారు 5 పుష్పగిరివారు 6 పురాణంవారు యీ 6 యిండ్లవారిది చ్యవనసగోత్రము 'ప్రవర' చ్యవన, యువనాశ్వ, కౌత్స, త్ర్యార్షేయ ప్రవరాన్విత చ్యవనసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనః

32 దత్తాత్రేయసగోత్రము 1 శరభేశ్వరంవారు 2 సంధవరంవారు 3 గంధకంవారు 4 కల్యాణంవారు 5 తోరణంవారు 6 కేదారేశ్వరంవారు 7 శ్రాద్ధివారు 8 మైసూరివారు 9 టంగుటూరివారు 10 సుబ్రమార్గంవారు 11 బొబ్బిలివారు 12 భువనగిరివారు 13 పుండరీకంవారు 14 రథరాతువారు 15 రత్నంవారు 16 దీపకంవారు 17 హేమాద్రికంవారు 18 నిధిపట్నంవారు 19 భూపాలటివారు 20 కొత్తపట్నంవారు 21 ధనకోటివారు 22 వాకాటివారు 23 అల్లూరివారు 24 సంగంవారు 25 సాగరంవారు 26 నగరంవారు 27 మాచెరంవారు 28 గస్త్రంవారు 29 చాగంటివారు 30 మాగంటివారు 31 ముక్కంటివారు 32 కటకపుడుగువారు 33 పంజరంవారు 34 తిరోధా

నంవారు 35 గొబ్బివారు 36 చామరంవారు 37 రాజంవారు 38 పసుమర్తి వారు 39 నందవరంవారు 40 నాగపల్లివారు 41 వజ్రాంగికోటివారు 42 వారుణేశాపురంవారు 43 గగనంవారు 44 జ్ఞానమూర్తివారు 45 హిమగిరి వారు 46 మీనకేతనంవారు 47 కరుంగుడివారు 48 అయోధ్యాపురంవారు 49 ఇంద్రాక్షివారు 50 ఆనందంవారు యీ 50 యిండ్లవారికి దత్తాత్రేయ సగోత్రము ప్రవర దూర్వాస, భార్గవ, జమదగ్ని, మైత్రేయ, భరద్వాజ, సప్తాత్రేయ ప్రవరాన్విత దత్తాత్రేయసగోత్రః ఆపస్తంబసూత్రః యజుశ్శాఖాధ్యాయనమః

# వి ష య సూ చి క .

## ప్రథమాశ్వాసము.


| | పుట సంఖ్య. |
|---|---|
| ఇష్టదేవతాదికము ... ... | 1 |
| కృతిప్రశంస ... ... | 4 |
| కృతిసమర్పణము ... ... ... | 8 |
| బ్రహ్మలోకవర్ణనము నారదాగమనము ... ... | 10 |
| బ్రహ్మ నారదునకు జాతిమతభేదంబుల దెలుపుట ... | 13 |
| నారదుఁడు చిత్రకారకుల విధానమును బ్రశ్నించుట ... | 18 |
| సుశీలకు భర్తలభించు విధముఁ దెలుపుట ... ... | 21 |
| సుమనస్కుతపశ్చర్య ... ... ... | 22 |
| ఇంద్రుఁడు సుమనస్కుతపోభంగ మొనర్ప రంభాదులఁ బంపుట | 24 |
| రంభాదులు సుమనస్కు చెంతకరుగుట ... ... | 26 |
| రంభాదులు భంగపడి యింద్రుతో మొఱఁబెట్టుకొనుట ... | 30 |
| బ్రహ్మ నారదునకు సుమనస్కుతపఃప్రభావముఁ దెల్పుట | 33 |
| ఇంద్రాదులు బ్రహ్మకడ కరుగుదెంచుట ... | 34 |
| బ్రహ్మ సుమనస్కునకు వరమిచ్చుట ... ... | 37 |
| సుమనస్కుఁడు భార్యాపరీక్షార్థము సంచరించుట ... | 31 |
| సుశీలాదేవిని సుమనస్కుఁడు వీక్షించుట ... ... | 44 |
| సుశీల సుమనస్కుతో సంభాషించుట ... | 46 |
| సుశీల బ్రహ్మ తనకిచ్చిన వరముఁ దెల్పుట ... | 47 |
| సుమనస్కువివాహము ... ... | 53 |
| సుమనస్కుఁడు మునులవరంబులడుగుట ... ... | 56 |
| వసంతవర్ణనము ... ... ... | 57 |
| సంధ్యాకాలవర్ణనము ... ... ... | 60 |
| గౌతమాగమనము ... ... ... | 62 |
| ఆశ్వాసాంతము ... ... ... | 64 |


## ద్వితీయాశ్వాసము.


| | |
|---|---|
| గౌతముఁడు పౌండరీకయాగ మొనర్పుమనుట ... | 66 |
| భానుమండలుఁడు తపంబాచరించుట ... ... | 67 |

| | |
|---|---|
| ఇంద్రుఁడు జానుమండలు తపము భంగముజేయ నూర్వశిం బంపుట | 70 |
| ఊర్వశి జానుమండలు చెంతకరుగుట ... ... | 74 |
| ఊర్వశి జానుమండలుని గాంచుట ... ... | 76 |
| ఊర్వశి యింద్రుకడకరుగుట ... ... | 79 |
| దేవతలు బ్రహ్మకడకరుగుట ... ... | 83 |
| బ్రహ్మ జానుమండలునకు వరమిచ్చుట ... | 86 |
| దేవతలు బ్రహ్మను ప్రార్థించుట ... ... | 88 |
| బ్రహ్మాదులు వైకుంఠమున కరుగుట ... ... | 91 |
| సురలతో శ్రీకృష్ణు శంకరునకడకుఁ జనుట ... ... | 92 |
| ఇంద్రాదులు శంకరుని ప్రార్థించుట ... ... | 64 |
| ఆశ్వాసాంతము ... ... ... | 99 |

## తృతీయాశ్వాసము.

| | |
|---|---|
| గౌతమునితో సుమనస్కుఁడు యోచించుట ... | 100 |
| సుమనస్కుఁడు తపమొనర్చుట ... ... | 104 |
| ఈశ్వర ప్రత్యక్షము ... ... ... | 106 |
| ముక్తఋషీంద్రోత్పత్తి ... ... ... | 108 |
| ముక్తునకు శంకరుండు సకలాస్త్రంబుల నుపదేశించుట ... | 111 |
| సుమనస్కుఁడు యోగార్థము గంగాతీరమునకరుగుట ... | 115 |
| సుమనస్కుఁడు మునులతో సంభాషించుట ... | 117 |
| జానుమండలుఁడు యాగవిఘ్నార్థము మంత్రులంబంపుట... | 121 |
| నిమిషాంబావతారము ... ... ... | 123 |
| రాక్షసుల మాయాయుద్ధము ... ... | 127 |
| ఆశ్వాసాంతము ... ... ... | 130 |

## చతుర్థాశ్వాసము.

| | |
|---|---|
| ముక్తఋషికి నిమిషాంబిక వరమిచ్చుట ... | 133 |
| జానుమండలుఁడు మునులపైకి యుద్ధమునకుఁజనుట ... | 137 |
| జానుమండలుని యుద్ధము ... ... | 141 |
| జానుమండల వధ ... ... ... | 145 |

| | |
|---|---|
| పౌండరీక యాగము సుమనస్కుఁడు పూర్తించుట ... | 146 |
| కన్యాన్వేషణము ... ... ... | 149 |
| ముక్తుని వివాహము ... ... ... | 152 |
| వివాహాశ్రమము ... ... ... | 155 |
| సుమనస్కుఁడు ముక్తఋషికి రాజ్యమిచ్చి వానప్రస్థుఁడగుట | 162 |
| వసంతకాలవర్ణనము ... ... ... | 165 |
| గంధర్వ శాపక్రమవిమోచనక్రమము ... ... | 168 |
| ఆశ్వాసాంతము ... ... ... | 173 |


## పంచమాశ్వాసము.


| | |
|---|---|
| ముక్తుఁడు సుతులులేరని చింతించుట ... | 175 |
| ముక్తునాశ్రమంబునకు విశ్వామిత్రుఁడు వచ్చుట ... | 176 |
| ముక్తుఁడు సూర్యప్రార్థన సేయుట ... ... | 180 |
| సూర్యుఁడు వరములిచ్చిచనుట ముక్తుఁడు పురంజేరుట ... | 183 |
| సుదక్షిణాగర్భధారణము పుత్రోత్పత్తి ... | 186 |
| ముక్తుఁడు సుతవివాహార్థము ఋషులచెంతకరుగుట ... | 191 |
| ముక్తుఁడు పుత్రులకు వివాహము సేయుట ... | 194 |
| ముక్తుని పుత్రులు వనంబువిహరించుట ... | 196 |
| రోమశముని వనంబునకువచ్చుట వీరికిశాపమిచ్చుట ... | 197 |
| సుతుల శాపమోచనకు ముక్తుఁడు శంకరుఁ బ్రార్థించుట ... | 200 |
| ఈశ్వరుఁ డావ్యక్షత్రియకుల శాసనము నిరూపించుట ... | 201 |
| ముక్తుని గేహంబునకు యోగియతిథియైవచ్చుట ... | 205 |
| శంకరుఁడు నీవచ్చినపనియైనదని ముక్తునకుఁదెల్పుట ... | 209 |
| ముక్తకుల వృద్ధివిచారము ... ... | 210 |
| ఆశ్వాసాంతము ... ... ... | 215 |

# శ్రీ కార్తిక పురాణము.

— ఇష్టదేవతాదికము —

శ్రీగిరిజా కుచాద్రులవ ‖
సించియు నీకృపగల్గ సర్వమం
దేగమనింప మోవిసుధయో ‖
సుమనస్కృత ముక్తిసౌఖ్య మీ
కౌఁగిలి యీనిమేషగత ‖
కాలము పొందని ముద్దులాడు శ్రీ
యోగమ బ్రహ్మకుండవిభు ‖
నూర్జిత భక్తి నమస్కరించెదన్. 1

మ. పణముం గెల్చి మునీశసన్నిధి నటన్ ‖ వైదేహీ పాణిగ్రహం
బును గావించి యనేగుచోఁ బరశురామున్ గర్వసంవర్జితా
త్మునిగాఁ జేసి యయోధ్యఁ జేరి సతితోన్ ‖ మోదంబు రంజిల్లఁ రా
మునినా వానిగ హృత్సరోజమున నే పూర్ణ మీర భావించెదన్.

శా. సాకేతాధిపు జానకీరమణు నా § స్వాంతైక సంశుద్ధిగా
లోకంబుల్ సుఖమందఁ జేయుఁగను నా § లో నేను గోదండదీ
క్షాకార్యంబొనరింప వేడెద నను § సాకారంబుఁ గావించి సు
శ్లోకా మోదలసన్మదాత్మ సుఖమా § లోకింప నిచ్ఛావిధిన్. 3

శా. ద్రోణాద్రిం గొనికందుకంబనఁగ సం § తోషంబునం దెచ్చియుం
పూనన్ లక్ష్మణు ప్రాణమిచ్చిన మహా § ప్రాజ్ఞ్యాత్ముఁ ధీరున్ మరు
త్సూనుం గొల్తు విరామ యార్థము మన § శ్శుద్ధిం బ్రసాదింపలో
కానందంబుగ నిత్యమంగళకర § వ్యాపార సంధాయియై. 4

మ. తలపుల్ గూర్చుచు నిష్టదైవతము గా § ధాత్రిస్థలిన్ మానవా
వళి కిష్టార్థము లిచ్చి నెత్తిగొనఁగం § బన్ వద్దికిన్ వద్దని
చ్చలుఁ గైకొంటకుఁ బంగ నామములఁ దీ § ర్చన్ రాజరాజప్రభం
గలి వాసించెను వేంకటేశుని మదిం § గాంక్షించి ప్రార్థించెదన్

మ. కలితానూన బలప్రభావమతి లో § కంబందు వైరివ్రజం
బులఁ జెండాడియు నొంటి వీరుఁడని నో § పున్ మీరి మద్వంశజా
వలి నగ్రేసరుఁడైన క్షత్రియకళా § భవ్యాత్ము నాయాత్మలోఁ
దలఁతున్ మంగళదాయియై కులము నం § తంబయ్యు వర్ధిల్లఁగన్.

శా. ఆరంభించిన కార్యముల్ మిగుల వి § ఘ్నాయత్తముల్ గాకయుం
పారన్ బారము ముట్టఁ జేయ సుఖమ § త్యంతంబుగా నిచ్చి స
త్కారంబూని యొసంగ నిత్యము నమ § స్కారంబు విఘ్నేశ ప
స్నీరేజద్వయముకే నొనర్చెద మదిన్ § నిశ్చింతగన్ నిల్పియున్. 7

వ. ధర స్వరసప్తకంబుల ను § దారత నక్షర జాలమెల్ల భా
సురగతి నంగుళీతల సొంపుగ వీ § ణెతోఁ బ్రాకఁజేసి గా

సరసముఁ జల్ల మోహపడి నల్వ సుధాధరమాన ప్రీడచే
శిరమును ద్రిప్ప వాణి గుణసిద్ధినొసంగు మదీయవాణికిన్ 8

మ. కరమిష్టార్థము లీయఁ గంకణము వీఁక గట్టి క్షీరాబ్ధిలో
సరసీజంబున బుట్టి శ్రీధరుని వక్షంబందుఁ జెల్వొంది యి
ద్ధర దారిద్ర్యమహాంధకారము సముద్యద్దీప్తిఁ బోకార్చు నా
సరసీజాక్షి నిందిరారమణి నాస్వాంతంబు నందెంచెదన్ 9

క. మును రామనామ తారక
మున నింతటి వాఁడ నైతి భూమీశ్వర యం
చను వాల్మీకి నుతించెద
వినుతంబుగ నాదికావ్య వృత్తి లభింపన్. 10

క. విని సూక్తంబని గుణముల
గని దోషములుడుపు సుకవి కాంతుల ధర నా
ధునికుల నుదనెంచెదఁ బా
వనమతులను బండిత ప్రవరుల హితులన్. 11

క. కవులను నామము గొనఁ గడు
నవివేకత నర్థకల్ప నాదుల గ్రహియిం
చి వివేకులమను కుకవి
ప్రవరుల నిరసింతు దోష భాజనులగుటన్. 12

క. దేవుఁడె లేడని నాస్తిక
భావంబున నిందఁజేయు వారలు మాకే
లోప్రెంకు నష్టము రాకే
పోవలె నని వారి నెంతుఁ బూజ్యులటంచున్. 13

క. అంచితజాతులు లేవని
చంచల మతు లాచు నంక § చండాలము గా
వించెదు నవనాగరికుల
నెంచెద మాజ్ఞోలి రాక § యెగుటఁ గోటకున్. 14

మ. అల దాక్షాయణిరూపసంతతి నిమే§సాంబా సువిఖ్యాతమై
యెలమిన్ భూమిని జిత్రకార కులమో§తే వృద్ధిగావించు శ్రీ
జలజాతాక్షి మదీయ కష్టముల నా§శంబొంచి శాపించి త
త్కులమున్ నర్దిలఁ జేయ వేఁడెద మదిం§గోర్కుల్ విడంబింపఁగన్

—:: కృతి పరిశంస ::—

మ. అవధానంబులుమాని, యాశు కవితా§వ్యాపరమున్ రోసి, రా
ఘవపాదంబుజ చింతనామృత రసా§కాంక్షన్ సదధ్యాత్మ రా
ఘవుచారిత్రము పాత్రమంచు మది యా§కర్షింపఁగా నిందుస
త్కవులున్ మెచ్చఁగ చించముద్రణధనా§కాంక్షన్ ధరిత్రీస్థలిన్.

తే. సంచరించెను వేళ వి§శ్వాసమొదవ
రామకృష్ణుండు ననుగాంచి § నీమమొప్ప
వందనంబుల నర్పించి § వరుస నేను
మును విచారించె వెలుదుర్తి § పురమునందు. 17

ఆ. ముఖ్యసఖుఁడు కృష్ణ § మూర్తి గేహమునందు
జ్వరదురంత బాధ § బడుచు నుంటి
నని వంచిప నేను;§ నారోగ్యమగు నంచు
నాదరించి పలికె § యాభిమతాప్తి. 18

క. వరముక్తర్షి చరిత్రము
బురాణముగ మీరు మృదుల § ముగ నాంధ్రమునన్

విరచింప వేడెదంచును
బరమానందంబు తోడఁ § బలికె వినయుతన్. 19

తే. ముక్తమునివరు చరితంబు § మున్ను వ్యాస
ముని రచించె సంస్కృతమందు § మోదమలర
నదియు మావంశకథ, దాని § నాంధ్రభాష
దమరె కావ్యంబు వ్రాయంగఁ § దగుదురనిన. 20

క. ఏనా గ్రంథ మెఱుంగను
దానిని విరచింపఁ జాలఁ § దగుకవు లిలలో
మానితులు న్నారని నరు
పై నే గృతి నీయనంటి § వాస్తవ మొప్పన్. 21

క. అన నేనాగ్రంథము నిడె
దను దమరీక్షించి వ్రాయఁ § దగి యుండినచో
దెనుఁగుం గావ్యము వ్రాయుం
డని యప్పుడ తెచ్చి యిచ్చె § నతి మోదమునన్. 22

ఉ. అత్తటి వీఁడు నన్ను విడఁ§డాయెనె యంచని చూతమంచు నా
పొత్తము విప్పి చూడ నట§ ముక్తమునీంద్రుని జన్మఘట్టమే
చిత్తము గందళింపఁ గనఁ § జేసెను శ్రీ శివరూపదీపమా
చిత్తమొ కాన దెల్పెను ర§క్షింపుఁడటంచని యాత్మశుద్ధిగన్.

వ. అంతఁగార్యాంతరముల నన్యగ్రామాదులకరిగి వచ్చినతరి.

ఉ. వత్సలతన్ వదాన్యగుణ§ భాసురతం దగి యీ ధరిత్రి శ్రీ
వత్సస గోత్రసంభవుఁడు § భామిని శ్రీమతి యచ్చమాంబ య
త్యుత్సుకతన్ మెలంగఁగను § యోగ్యుఁడు నా సతితోడ భోగసం
పత్సముదాయయుక్తుఁడయి § వర్ధిలుచుంటిని చెన్నకృష్ణుఁడన్

క. వారికి వసంతమాధవ
నీరుఁడు జనియించె వెజ్జు § ధీమతి నాగాం
బారమణికి వసియుతుఁడై
ధారుణి వసియించె యశము § దాక్షిణ్యమిగులన్ 26

ఉ. వారల గర్భశుక్తిఁ గను § వాసి జనించెను దానధర్మవి
స్ఫారితచిత్తుఁడై వెలుఁగు § శాంతిశాంతుఁడు రామకృష్ణుఁడున్
వారిజనేత్రి సద్గుణవి § భాసిలక్ష్మమ్మ ధర్మపత్నియై
నారతమానురాగ విల § సద్గతి భక్తినిబీతి నుండఁగన్. 27

తే. స్వర్ణకార కార్యకర్మ § స్ఫారితాత్ముఁ
డయి వెలంగుచు నుండె భా § షాభిమాన
యుతుఁడు స్వీయకులాచార § రతుఁడు రామ
కృష్ణ యాభిధానుండు స § త్కీర్తి వెలుఁగ. 28

మ. మును నేజానకిరామమూర్తిఁ గని యే § పూర్ణవిశ్రామము క్రొత్తపా
వన చారిత్రము నాంధ్రకావ్యము రచిం § పన్ వేసియున్నాఁడనా
ఘనకార్యంబిలవారలే చేయఁదగునే § కాని మదీశ్వరు లే
రసిభావించుచుఁ దామె దాగమున కాం § క్షాసామ్యముఁ జేయించుచున్

వ. తెలుఁగు ప్రబంధీకరింతినని విని యుద్దంటి నంతయుఁ గారి రామ
కృష్ణుండు వెనఁజని చెంచి. 30

క. నను గాంచి గ్రంథమాంధ్రము
నను విరచన జేయఁగఁదగి § నదియూ? కాదా?
యన నామాటలు విని మె
చ్చనివాని విధమున § దప్పుఁ దాల్చితి నంతన్. 31

క. రామకథ దప్ప నితరము
లామోదత వ్రాయనోప § నని మానముగా

నేమో యోచన నుంచిన
నా విరాడటరామకృష్ణుఁ § డనియెం బ్రీతిన్. 32

క. అది విష్ణుచరిత మయ్యది
మది మొదవంగ నెంచి చూడ § బుధహారు చరితం
బిదె శివకేశవుల మొదల్
మది భేద మెఱుంగనట్టి § మాన్యులు మీరల్. 33

వ. కావున నా ప్రార్థనల నంగీకరించి యీమార్కండేయచరితంబు నాంధ్రంబున మృదు మధుర శైలిఁ రచియింపుమనియు, నా యీప్సితంబు గొనసాగింపుఁడని నేనియ్యకొని యున్నంత నొక్కనాఁడు మిత్ర సముదాయంబుతోఁ గూడి రామకృష్ణయాభిధుండు చందనతాంబూలాదులఁ గైకొని వచ్చి కృష్ణగేహంబున నన్నుఁ గాంచెనపుడు పినపాటి రామరాయాది సఖులందఱిట్లనిరి. 34

మ. అనఘుండై తనరారి తత్త్వరుచిరం § బధ్యాత్మరామాయణం
బును ద్రాక్షారసమొప్ప నాంధ్రమున నేర్పున్ మీరఁ గావ్యంబు వ్రా
సిన వారీ వరమార్కండకథ వ్రాసిన్ § వ్రాయుంగా లేరె యుం
చని వాక్రుచ్చిరి రామకృష్ణుహృదయం § బానందముం జెందఁగన్

వ. ఈ చందనతాంబూలాది సత్కారంబు స్వీకరించి యీ మహాగ్రంథంబు బ్రహ్మాండేశ్వరున కర్పింపుఁడని యేకవాక్యంబున బలికినంత. 30

సీ. కవులఁ బోషించుభూ § కాంతులు కఱవైరి
మర్యాద లిడువారు § మాయమైరి
విద్యావిచారంబు § వినువారు లేరైరి

గ్రంథంబు విరచింపఁ గడఁగుఁడనుచు
నుత్సాహమును జూపు నుత్తముల్ కలరన్న
ధనలోపమొక్కింత దగిలియుండు
నైన నితఁడుపూర్వు లాదరించినరీతిఁ
బ్రోచిన మర్యాద బఱఁపవిల్ల.

తే. గ్రంథమొక్కటి జెప్పుడంచు గౌరవించ
మించు హర్షంబు మదికిఁ బ్రోపించె నెపుడొ
విన్నవిధమున నీనాట కెన్నదయ్యె
ననుచు నదె పదివేలుగా నయ్యె నంటి. 36

వ. తరువాత చందనతాంబూలాదుల నందుకొని యమందానందంబున శ్రీముక్తి చరితంబు పద్యకావ్యంబుగ నాంధ్రంబున విరచించి భక్తవత్సలుండగు చంద్రమఃకలాపునకు నర్పింప నెంచితినని హర్షపూర్వకంబుగఁ దెలుప రామకృష్ణాది మిత్రులందరు సంతసించిరంత. 37

—:: కృతిసమర్పణము. ::—

ఉ. ఏయది ముక్తిహేతువయి యాద్యమునై పరభక్తరక్షణ
ప్రాయికమై పదార్థసుఖభాసురమై యవతారవేద్యమై
యీయవనిస్థలిం జెలఁగి యింపొదవించు ననంత తేజమే
నాయెడ నీశ్వరత్వము జనస్తుతి పాత్రము నై మెలంగుతేఁ

మ. పొలుపొందంగ నిరంతర ప్రతిభ నాపోజ్యోతి యేవేళ నే
విలసద్రూపుని జేరి మానిహృదయావిర్భూత చైతన్యమై
యలరారన్ వాఁ డెమదీయకావ్యసతికిన్ హర్షంబుగూర్పంగనీ
యిలనాథుండగు భాగ్యమబ్బె నహహా యేమందునా పుణ్య
[ముల్.

ఉ. ఏమహితాత్ముఁజూప పరి§యింపక మాకవితాకుమారియా
భూమిదిగంబరుం బునుకఁ§బూనియు బిచ్చము నెత్తువానిదా
ప్రేమవరించెఁ బార్వతివ§ రించినచందము నీకుఁడల్లుఁడ
న్నీమముతోఁ గిరీశుఁడను§ నేను గృతార్థులమౌట శంకయే

చ. చదువగలేని మూఢునకు§ శైశవపాళికిఁ బండితాళికిన్
మొదమొదవించు సద్గతి§ముద్దుగఁ జెల్వుసుధా సమోక్తిసి
మదవతి, మానసముద్రితి§సమజ్జన భూషణి, కావ్యకన్య, నీ
మెద గణియించి కైకొను మి§దే భువనంబులు ప్రీతినందఁగన్.

క. అనిరొంచి పురారాతిని
మునివరుల సమక్షమందు§ మోదముతోఁ బి
ల్చి సితాంతా పాంగకృపా
వన! యిదె కొనుమా? యటంచటి§ నరకవికన్యన్.

వ. శంకరుఁడు నామనః కుహరంబున నిరంతర వాసి గాన నా
కృతికన్యాలలామను మనసార గ్రహించె సద్దాన బదునాల్గు
భువనంబులు సంతృప్తినందుఁ గదా? యని గంగాధరు నాత్మ
సమర్పితంబుగా నడుప కథాక్రమం బెట్టిదనిన. 42

# కథాప్రారంభము.

## బ్రహ్మలోకవర్ణనము—నారదాగమనము.

క. శ్రీనిత్యోదయ! భక్తా
ధీన కృపోదయ! విమల సుధీయోగ కళా
మానిత రూపోదయ! గిరి
జానిత్యార్చిత పదవిలసద్బ్రహ్మేశా! 1

వ. పెనుమినుకులు వనితామణులై యొడ్డోలగంబున నాడిగం
బులు సలుపుచుండ నిరంతర బ్రహ్మవిద్యావ్యాసంగ ముని
జనంబులు బరమేష్ఠిని గొనియాడుచుండ సమస్త భువన
సృష్టి విచారంబుల నలరారి మూర్తిత్రయప్రధాన
మూర్తియగు నా సురజ్యేష్ఠుండు బలుకుల వెలఁది తన
వామాంకంబున సమాసీనయై వీణియ మీటుచు శ్రవణా
నందంబుగ మోహములు బల్లవింపఁ బంచమ స్వరంబున గానం
బొనరించుచుండ సకల మణిగణ విచిత్రిత పీఠంబున సత్య
లోకేశ్వరుండుండునతరి రవితేజంబు నధఃకరించు తేజంబున
నాద బ్రహ్మమును ననుసంధించి యచేతనంబులకుఁ జైతన్యంబు
గలిగింప సమస్త జీవ జాలంబులు మిన్నఁ జూచుచు నిలు
వంబడి తదేకనిష్ఠ వినుచుండఁ గచ్ఛపీ వీణ సారించుచు
బ్రహ్మమానసపుత్రుండగు నారదుండు వియన్మార్గంబు
నుండి మెల్లన డిగి పితామహుం గాంచి. 2

తే. వందన శతంబు లర్పించి § భక్తి మెయిని
వినయ మొప్పారఁ గుశలంబు § వెలయఁ బలికి
యుచిత పీఠంబు నందున § నురుతరాప్తి
నుండ నాసీనుఁ జేసె; విధి § యోర్మిఁ బలికె. 3

తే. అనఘ! యెందుండి వచ్చితి § వరయ నిపు
నేమి విషయముల్ మదికెక్కె § భూమి నీకు
గారణం బేమి సత్యలో § కంబు గాంచ
మందుఁ గైనను బనిలేక § యొందుఁ జనఁడు. 4

వ. అనిన నారదుండు విని యత్యాదరంబున

ఉ. ఓ మహనీయరూప! వినుమొక్క రహస్యము బుట్టుటాదిగా
నా మదిఁ దోఁచుచున్నయది § నాదగు జీవిత మిద్ధతీవ్ర నెం
తే మహిమాస్పదంబయిన § దేనియు నా గలహాశనాఖ్యయే
నేమముఁ గూర్పఁజాలదని § చింతిలు చెంతయు నిత్యనిత్యముల్

ఉ. నారద శబ్దమెల్లెడ న § నారత సౌఖ్యము సంగు నెంతయున్
నారద నామమే ముని జ § నవ్రితసిద్ధికి మూలకంద మా
నారద దర్శనంబె పరి § ణామము జ్ఞాన విహీన పాళులీ
నారదుఁ డన్న నీ జగము § నం గలహాశనుఁ డందు రదేమిచొ

తే. లోకమున నేను నిరంతరంబు § లోకువైన [త్రమో
గాని నా కార్యముల నేను § గరమె నర్ప
వలయు రవికాంతులు దివాంధ § పంక్తి కెనయ
కున్న లోకబాంధవ నామ § మొర్మిఁ గనఁడె. 8

క. ఐనను నే నడుగఁగఁ దగు
దానిని వినిపించి నను గృ § తార్థుని జేయున్

మానితు లున్నారలు కొం
మానసమున బుట్టఁ బోదు § మహితాత్మ! విధీ! 9

క. అరవిందసంభవ! నను
స్మరణముల నొనర్చి నేను § సద్భక్తి మెయిన్
గుఱిఁ బ్రశ్నించెద నది వి
స్తరముగ నిగదింపు మయ్య § సందియ మెడలన్. 10

క. జగములకుఁ గారణం బెటు
జగములు జనియించు నెట్టు § జగముల లోనం
దగు వైదిక విధు లెట్లో
దగ రీతి వచింపుఁ డయ్య § దాక్ష్యాన ముదమున్. 11

తే. బ్రాహ్మణాదిక సకల వ § ర్ణంబు లందు
ధరఁ గ్రియా భేదము జనించు § సరణి యెట్లు
వాని భేదంబు లెల్ల శ్రీ § వణములకును
విందొ సర్వము విన వాంఛ § వెలయు నాకు. 12

క. తెలిసిన వాఁడవు నీవని
కల ముదమున గోరినాడ § కమలాసన! నే
దెలిసిన జగమెల్లను నా
కులు దెలియఁగఁ జాలు దేవ! § కోమల గాత్రా! 13

క. అరవిందాలయ! నాయెడఁ
గరుణింపు మధికము బలుకఁ § గడఁగెన యని కో
పరసంబును జల్లక ముద
మరయఁగ భాషింపుఁడయ్య § యమరాధీశా! 14

వ. అనిన విరించి నారదుం గాంచి హాసన్ముఖంబున నిట్లనియె

నీవడిగిన విషయంబులు రెండిటి నిన్నుఁ దెలియని జగం
బులు గలహాశనుఁడని యెంతుష దాని కీవు వగవఁబనిలేదు
రజితంబును శుక్తియును చందంబున భవాదృశులగువారి
నజ్ఞానులు దెలియఁజాలరన విని నాప్రశ్నఁ దెలుపుమన.15

—♦ బ్రహ్మనారదునకు జాతిమతభేదంబులఁ దెలుపుట. ♦—

చ. అనిన విరించి వేడ్కఁగల § హాశను గాంచియు నోయినారదా!
వినుము వచింతుఁగారణము § వేగ జగంబులకున్ మదాస్యమం
దునధరణీసురోత్తములు § దోర్యుగమందున రాజచంద్రులున్
జననమునంది రూరువులఁ § జాలుగఁబుట్టెను వైశ్యజాతియున్

క. పద యుగముల శూద్రులు స
మ్ముద్రమున జనియించినారు § ముని చంద్రము! నా
రద! కర్మానఘులా విధి
నదయులు గ్రహించి నారు § జగముల నెల్లన్. 17

సీ. బ్రాహ్మణ క్షత్రియ § వైశ్యజాతుల కిందు
వేదోక్తవిధులుసం § ప్రీతిఁబొందలు
స్త్రీలకున్ శూద్రుల § కోలిఁబురాణోక్త
విధులు విస్తరమొప్ప § వెలయుచుందు
నీవిధంబున లోక § మేవాడఁగాంచిన
దత్రియూ భేదతఁ § దనరుచుందు
నని నంత నారదుం § డను కృతాంజలి బద్ధుఁ
డయి పితామహు భక్తి § నరసి ప్రాజ్ఞ!

తే. ప్రేమ మీరంగ నద్దాని § విస్తరింప
నర్హుఁడవు బాల వృద్ధాళి § కంగ నలకుఁ

గూడఁదెలియంగ లలితమా ॥ జాడ నేనె
ఱింగినది లోకములు దామె ॥ ఱుంగఁగలవు. 18

తే. వర్ణములు నాల్గు నరవింద ॥ భవుని యందుఁ
బరఁగె నంటిరి మీర లె ॥ వ్వరిల? వారు
వెవరె కలరె? యెవ్వరియందు ॥ బరఁగెఁదాని
దెలుపుము ముదంబు మీరంగ ॥ నళినగేహ! 19

వ. అనిన విరించి యుంచిత ముదంబున నిట్లనియె సృష్టిస్థితి
లయకర్తలగు మూర్తుల సృష్టి యనునది కారంబున వర్తిల్లు
ప్రజాపతి నేను మామువ్వురికిం బయి రూపనామ క్రియా
రహితుఁడగునట్టి వాఁడు పరాత్పరుఁడు వానియందున్న గుణ
గణంబులు నాయందుండుఁగాన నేన యని భావింతును
నీవు సావధానత నెఱుఁగుము సకలాత్మకంబగుటం జేసి
మూర్తిభేదంబున భావించుచుందురన విని నారదుండు సం
తసించి యిట్లనియె. 20

క. ధర నష్టాదశ జాతులు
బరఁగె నటందురు తదీయ ॥ వర్ణన లెట్లో
కరమరుదు గ్రియాభేదము
లురుగతి వినఁ బెంపు నాకు ॥ నుత్సాహముగన్. 21

వ. అంత హిరణ్యగర్భుం డిట్లనియె. 22

మ. స్థిరమోదంబున విన్మ తెల్పెదను ॥ సంక్షేపంబుగా నాల్గిటన్
ధర నష్టాదశ జాతిభేదములెటో ॥ తత్తత్క్రియా రూప వి
స్తర భేదంబెట్లా నీవువిన్న యది వి॥స్తారించు సత్పాత్రదా
నరతిన్ నారద! జ్ఞానపారద! మిళ॥న్నవ్యప్రభావోదయా!

మ. నరనారీక విలాసమై తగుభువిఁ జన్మక్రియా పూర్వ సం
కరతం గల్గును జాతిభేదములు విజ్ఞానంబునన్ వర్ణముల్
గరిమం గాంచుచునున్న విప్రటికి నజ్ఞానాంధకారంబు గ
ప్పరవం దేనియు నిక్కమంచనఁగ దోఁ బరావృతచ్చిత్రముల్

శా. ఆసంబంధముచేతసంకరములై యాయాయి మార్గంబులన్
వాసిం బొల్పుచుఁ దత్తదుద్యతిక దైవప్రార్థనార్థక్రియా
వ్యాసంగంబుల సర్వతంత్రముల నీయష్టాదశత్వంబు వి
శ్వాసార్హంబయి పూజ్యమై వెలుఁగు నీ బ్రహ్మాండభాండంబు
నన్.

వ. ఆయా భేదంబుల వివరించెద నూరుజాతుని వలన శూద్రాం
గనా సంజాతుండు కరణకుండు, బ్రాహ్మణ సంయోగం
బున వైశ్యస్త్రీ సంభవుం డంబష్ఠ నామకుఁడు, నూరుజాత
పురుషయోగంబున శూద్రవనితకుం గలిగిన సంతానం
బుగ్రుంబునా నిగడింపఁబడు, వైశ్యసంయోగంబున క్షత్రి
యాంగనకు జనించిన వాఁడు మాగధుండు. వైశ్యభామినీ
గర్భంబున క్షత్రియుతోఁ జన్మించినవాఁడు, మాహిష్య
నామంబున వర్తిల్లు. శూద్రపురుష సంబంధంబున నార్యస్త్రీ
జనింతుఁడు క్షత్త యనం దగు, క్షత్రియ పురుషయోగం
బున బ్రాహ్మణీ గర్భ సంభవుండు సూతుండు, వైశ్యయో
గంబు నబ్రాహ్మణస్త్రీయోనిసంభవుండు వైదేహుండు,
మాహిష్యపురుషయోగంబున గరణ తరుణికిం గలుగు
సంతానంబు రథకార నామధేయంబున వర్తించు శూద్ర
పురుష సంయొగంబున బ్రాహ్మణ స్త్రీ జాతుండు జండా

లుండు నై చెలంగు నీప్రకారంబున నష్టాదశజాతిభేదంబు
లుత్పన్నంబులయ్యె. నందే కోత్తర శతకులంబులు సంభూ
తంబులయ్యె నిందు గుప్తవిషయంబులం దు వివరించెదఁ గడలి
యుష్ణాంశు నడవి నెల్లి సంబంధంబువఁ జువు జీవరాసులకన్యో
న్య కర్మబంధంబున నిట్టి సంకరదోషంబులు సంభవముల
య్యెదాన నీయజ్ఞానాంధకార సంవృతంబగుజగంబున కెఱుక
పడని యోగంబున నగు నది యను భవైకవేద్యము తత్త్వా
రణంబున లోక సంగ్రహార్థము. గుణకర్మ విభాగముల
రూప నామ క్రియా రహితుండగు పరమేశ్వరుచే నిర్ణీత
ములై జాతులు విలసిల్లు బంచ వింశతి తత్వాశ్రితము లగు
దేహ సమూహంబులు దన్నిర్ణీత విధంబుల విరాజిల్లు నింక
దేవతా భేదంబు లెట్లంటేని తత్తజ్జాతి క్రియా జాలంబులు
భగవత్కళాన్వితమ్ము లగుటచే గుణత్రయాన్విత సాకా
రంబున సగుణ నిర్గుణ భేదంబుల ధ్యానాను కూలంబుగ
నా యపర్వాచ్య తేజంబు వర్తిల్లుటం జేసి దేవభేదంబు లే
ర్పడియె నీబ్రహ్మ డంబు లెల్లఁ బంచ భూతాన్విత రేణుసము
దాయ యుతంబులై స కారణంబున నీ కాలచక్రంబు జీవ
రేణు పూరితంబు, త దంతర్గత బ్రహ్మాండంబులును, కాల
చక్రంబును, భగవత్కళావిరాజితములై యొప్పుచుండునని
యమవాఙ్మనసగోచరంబు, తజ్జీవ రేణువులు కొన్ని కలియు
నాయా భాగవిశేషంబులఁ జైతన్య యుక్తములగు భాగ
న్యూనా ధిక్యంబుల మానవ పశు పక్ష్యాది జంతుసంత
తియుఁ ద్రుణ తరు పాషాణా ద్యచేతనంబులును గలిగి కాల

చక్రంబున నస్థియు మానవోపయుక్తంబులై జనన మరణాద్యవస్థలం బొందుచు గుణకర్మానుసరణంబున బుణ్య పాపరూపంబుల నందు కతన నిన్ని జాతు లేర్పడియె. నాయా జాత్యనుకూలంబుగ దేవభేదంబు లేర్పడియె. సద్దానదత్త ముచిత నిర్ణీతకర్మలం బ్రపంచయాత్ర నొనరింప భాగించు కొని వంశపరంపరాగత సదాచారదేవతాపూజనల నిష్ఠా పరంబులు నడయుచుం దామరతంపరగా జగంబు వర్ధిల్లు. కర్మలతో నిర్బంధితములగుటం జేసి యాయా రీతుల సంఘములై వంశాచారరూపంబుల జాతులు నిర్ణీతములయ్యె నీ పంచవింశతి తత్త్వాశ్రిత శరీరి, ద్వంద్వ సహితుండై యున్న పర్యంతము దేహికి జాతి మత భేదంబులు గానబడుచుండు. ద్వంద్వరహితుండై, తాను పరాత్పరు నెఱింగి తానైన యెడ, నా భేదంబులాతనికిం గనుపడవు. లేవు. లేనిచో బ్రపంచము న్నంతదనుక జాతి గుణ కర్మభేదంబులు దేహికి వర్తించు నీ రహస్యంబు నెఱుంగక యజ్ఞానులు, మందబుద్ధులు, నాస్తికులు, పరదేశాచారపరాయణులు, నిష్కారణలోకనిందకులు మాత్రము జాతి మత భేదంబులు లేవని వేదంబులు వృథ యని బ్రాహ్మణాది వంశాచారవ్యవహారంబులు నామమాత్రంబులని వాదించుటకు వెనదీయక మతద్వేషపరాయణులై కించిద్బుద్ధుల వ్యవహరించుచు, దుహూహలకుం బాల్పడి, పాప కార్యంబులకు ముందంజ వేయుచుం గులాచారధర్మంబులం బరిత్యజించి, సంచరింతు రంతియ కాని మొండు కానంబడదు నీవు దానిని

జగంబుల కెఱుకపఱచి ప్రసిద్ధులై, సదాచార పరా
యణులై ధర్మ వర్తనులై, సత్య వ్రత నిష్ఠా గరిష్ఠులై,
యుండునడుపున గావింతువని నీకీ గుప్త విషయంబు
నెఱుక పఱచితి ననిన విని. 26

తే. మరలఁగలహాశనుఁడు లేచి సరసిజ భవు
నుద్యతాత్ముఁ బితామహు నుచితరాప్తి
వందనంబులఁ గావించి భక్తినొప్పఁ
బలికె నిట్లంచు సుగుణసం పదలు వెలఁగ. 27

చ. అనఘ! పితామహా! శ్రుతిచయాయతనా! యిప్పుడొక్క సంగతిన్
వినవలె నందు వేడ్క నువిస్తర మొప్పఁగఁ జెప్పఁగావలెన్
వనజకృతాలయా! తమరి వాక్కులు నిక్కము వేదముల్ నినుం
గనుఁగొనట నీమభ్యర్థితము కాదె యథార్థము గేయమై కడున్

నారదుఁడు విత్రికార కుల విధానమును బ్రశ్నించుట.

క. ఘన మార్తిక కులము జని
చిన విధిఁ దెలియంగ వాంఛఁ జెందెదను మీరా చెంత
తను జేఁతిఁగథ జెప్పుడం
చని తండ్రి నడుగరె బాలు రారయ ధరణిన్. 29

క. ఆ కులము నాల్గు జాతులఁ
బ్రాకటముగఁ బుట్టినా? విరాజిత గతినన్
లేక స్టాదశ కులముల
నేఁకఁగలియునా? వచింపు విస్తర మొప్పన్. 30

మ. వినవహ్నాండను జెప్ప యోగ్యుఁడవు భావింపంగ నిక్కంబుగా

ననఘా! మహాకార్తికవంశ మగూలము తదీ § యానూనభేదంపుగా
రణముం దెల్పుఁడనల్ప సంతస మెదన్ § గా జిల్లు మీమాటకే
రనుమానింపకు శ్రోత విజ్ఞుఁడయినన్ హర్షించి భాషింపఁగన్

మ. అను నా నారదు లోకవిశ్రుతు మునీ § శాధీశు నీక్షించుచున్
వనజాతోద్భవుఁ డున్ సుధారసరుచిన్ § భాషించె హర్షించి మె
ల్లన నో నారద! మహాకార్తి కాన్వయ సుశీ § లాజాత మాహాం
తమున్
వినుమా! నీ చెవికెక్కెదానికదియే § విస్తార మూ నెంతయున్

తే. మహాకార్తిక కులంబు భువిని పేరి § మంబు మీర
నా మహాదేవ హృదయ స § దబ్జమున జ
నించి కీర్తి విస్తారమై § మించెఁగనుల
జాతము ననర్ఘ ముక్తావి § శాల ఫలము. 33

సీ. వేదోక్త మార్గ సం § విహితమై ధరణి నా
ర్య శ్రుతిత్రి యాఖ్యచే § నలరు ననెడు
లోకేశు నీక్షించి § వీక మ్రొక్కుల సల్పి
యా మహామునియు వా § క్యంబు మధుర
గతి వచించె హిరణ్య గర్భ! యింపున నుగ్ర
మునమున నత్యర్ధ § జనన మయ్యె
శ్రీధ్ర ధానుఁడను శి § ష్యవ్రజంబులఁ బ్రియాం
డను మీకు డనయుండ § ననుప మాన.

తే. ధీయుతుండను నాకద్ది § తెల్పఁదగదె
యడిగి నటువంటి విషయంబు § నాదరించి
తెలియ బోధించు విజ్ఞుఁడై § వెలయు తండ్రి

కలుగ లోకేమి లేదు పు § త్రులకు నెందు. 34

క. కావున నా వృత్తాంతము
భావంబున కెక్కునటుల § భాషింపఁగనో
దేవా! దేవాగ్రణి! నిను
సేవించి భజింతు నియతి § చిత్తుండ నగుచున్, 35

వ. నారద వాక్యంబును విని స్వయంభువుండు. 36

క. వినవింతు సావధానత
విను మామార్త్తిక కులంబు § వృష్ణి ఫలంబు
టిన విధమెల్లను విధి ద
క్షిణ భుజమున నొక్కరేను § చెలఁగిజపించెన్. 37

వ. సుమనస్క నామధేయంబున సుమనస్కపూజితుండయి
యుండె. 38

ఉ. ఆతండు సూర్య వంశమున § కాదఘనుండు సుధీమణీ! ధరి
త్రీ తలమందు వాసికుల § దీపిత కర్మలు వైదికంబు లె
ప్రీతివహించుచుండె. వినవేంప విధాత్ర మహాప్రసాదముం
జేసికొనకెన్ సకల § సిద్ధులు కోరక కల్గె నెంతయున్ 39

క. అన నారదుండు సర్వ
జ్ఞనిధీ! పరమేష్ఠి! నీ ప్రి § సాదవిధంబున్
విన గోరెఁజిత్త మిప్పుడ
విన వింపుగఁ దెల్పు మయ్య § విశదం బొప్పన్. 40

క. ఈ సుమనస్కు సతీమణి
వాసిగ జనించె నెందు § వనజోద్భవ! వి
శ్వాసము తోడ వచింపుము

భాసురగతి ముద్దులొల్క § పల్కుల నవినన్. 41

వ. ఓయి నారదా! యతి మాన మానసుండవై వినుము. 42

తే. మత్ప్రసాద విధిక్రియ § నుచిత రీతి
నుత్తరోత్రి వచించెద § నురు తరాప్తి
వాసి భార్య జనించిన § వరుస నిపుడు
విను సమాహిత మనమున § ముని వతంస! 43

చ. జననమునందె వానుసుఖ§జంబున సోముఁడు నాకు; వానికిం
దనయ సుశీల నాఁగవిడ§తైవ్రిత మాన్యతఁ గాంచె సుందరీ
మణుల సుశీలతాగుణ స§ముంజనవృత్తులమించుఁబోఁడియుం
మనసుమనస్కపత్నియుంలు § నూత్నయశంబునుగాంచె సా
ధ్వియై. 44

—♦ సుశీలకు ఫ్రలంభించు విధముఁదెల్పుట. ♦—

చ. ఆకమలాక్షి నన్నుఁ గని§యాదర మొప్పఁగ భక్తి భక్తితో
వీఁక వచించె నిట్టులని§యింద కృతాలయ! లోక నాయకా!
నాకు విభుండనంగను వి§నఁ వచియుంపుఁడు శ్రీకినాధుపై
లోకమటంచు మానతి వి§లోకన జేయుచు నుండెన త్తరిన్

ఆ. ఆ సుశీలఁగాంచి § యాదరంబున నేను
బలికి తిట్టుల దాని § భక్తి కలరి
హృదయ నిశ్చలంబ § పెట్టిదో గమనింప
నెవరి పశుల వారి § కిడఁగ వలదె. 46

క. పాణి గ్రహాకారణుఁడగు
మానవ నాథుండు నీకు § మదిఁగోరినటుల్
మానిని! లభియింపఁగ విను

మేనొక్క విధంబును వచి § యించెద నిపుడు. 47

సీ. వనజాక్షి! నా మాటఁ § బాటించి యతిభక్తి
బదరికాశ్రమభూమి § ముదమున జను
మందుఁ బద్మాకరం § బలరుఁ దత్తటి సుఖా
సీనవై నిర్మల § చిత్త వగుచుఁ
దప మాచరింపుము § తత్తపః ఫలము జే
కుర భర్త లభియించుఁ § గోరి కలర
భూమి నా దక్షిణ § భుజమున జనియించి
సుమనస్కుఁడనువాఁడు § సురుచి రాప్తి.

తే. నుండెఁ వాఁడె నీకగు భర్త § నురు సుభక్తి
నతని కొల్చియు దపముచే § యుంగ వలయు
ద్వారగ నీకందె కల్యాణి! § పరిణయంబు
నగును జనుమ యధా సుఖం § బుగను వనికి. 48

ఉ. ఆ పరమేష్ఠిసూక్తి విని § యా మదనాగసమానయాన మి
ప్రాపుగదా? సుఖంబుల నైశ్వర్యము బొందఁగ నెల్లవారికో
పాపలతాలవిత్రపద! § పంకజగేహ! యంచు సా
ష్వాపదకీర్తనీయు చనె § దివ్యతపంబొనరింప నింపుగన్. 49

—:♦♦ సుమనస్కృతపశ్చర్య. ♦♦:—

వ. అంత నప్పుడు జాతమాత్రుండును మహాకాంతి యగు సుమన
స్కుండు నానా రత్న శోభితంబును నానా పక్షి రవా
కీర్ణంబును యక్ష కిన్నర గంధర్వ సిద్ధ సాధ్య సంఘ పరిశో
భితంబును వియద్గంగా సమావృతంబును సకల మణి విరా
జిత కాంచన సాను వినోదితంబును నై విలసిల్లు మేరు పర్వత

శృంగంబున విజన స్థలంబున. 50

సీ. సుమనస్కుఁడతిమాన § శ్రద్ధతోఁ దప మాచ
రించు కాలమునందు § నంచితముగ
వెలఁగు గ్రీష్మము నందు § శ్రీక్షత్రియ మునిపుం
గవుఁడందు విమల యో § గ క్రమాన
నాలు గగ్నులనుంచి § నాలుగు ప్రక్కల
సూర్యు నైదవ వాని § సూటి నుంచి
పరిణామ రమణీయ § వాస రంబుల మాని
విజితేంద్రియుండయి § వెలయు చుండి.

తే. తపము విస్తార పాప సం § తపము పూర్వ
జన్మ కర్మ రాహిత్య వి § స్తార జపము
పుష్టతతికి నాతపము సు § ధురతఁ బెద్ద
కాల మొనరించె సుమన § స్కుఁడోలి నోలి. 51

సీ. విరివి డెబ్బది రెండు § వేల నాడులఁ బట్టి
బంధించి దశవిధ § ప్రాణములను
యోగ మార్గమున సం § యోగించి కుండలిఁ
గదలించి నడిమి § మార్గంబు బట్టి
ముగ్గురి నొకచోట § మొట్టి కూర్చొన బెట్టి
జ్ఞాన హారులను దాం § గలను దోలి
మంగళ తూర్యముల్ § రంగుల రవళింప
శ్రీపుర స్థానంబుఁ § జేర నెంచి.

తే. యా సహస్రార వాసియై § యలరు బ్రహ్మ
నాడి బెకలించి ముందున § కీడిచి బిరాన

ధ్యాన యోగంబుఁ గావించె నమల రూపు
శ్రీమహాదేవుఁ గన నెంచి చిత్తమలర. 52

వ. నిరామయుండును గుణరహితుండును లోకానుగ్రహకారణుండు నగు పితామహు నెంచి సుమనస్క మస్కరి పుష్కరంబుగ ఋతువిధానముల నాశ్రయించి యతినిష్ఠ వేయి వర్షంబులు దపంబాచరించు నెడ. 53

—♦ ఇంద్రుండు సుమనస్కుఁ దపోభంగ మొనర్ప రంభాదులఁ బంపుట. ♦—

మ. అదియుఁ దేవవిభుండు గాంచి భయ మత్యంతంబుగాఁ జెంది సం
పద, దేవేంద్రత, దిగ్విభుత్వమును జేవం దూలసీతండు నా
పద మాసించి తపంబొనర్చెడి సుకరీ భంగంబు గావించుదా
రి దయం జూపు మహాత్ము లెవ్వరొకో వారిం గూర్చి ప్రార్థించెదన్. 54

మ. అని చిత్తంబున నిశ్చయించి సుమనస్ప్రౌఢయోగంబుఁ బా
డ్వానరింపం గఁదలంచె స్వీయ పదము రోష్యైక భీతిన్ ధరి
త్రిని మానిస్వార పంక్తి వెంటఁబడి బాధింపంగఁ దర్వోగమా
ర్గ నిరోధంబొనరింప నెంతు నధికార వ్యాధిసంపీడితుల్. 55

మ. వరగానాదిక నాట్యకౌశలుల రంభాద్యప్సరో భామినీ
పరివారంబును బిల్చి చెచ్చెరను మీ ప్రావీణ్యముం జూపఁగాఁ
దరుణం బిమ్మెయి వచ్చె నొందినది చిత్తస్థైర్య మేపారఁగం
ద్వారగం బోవలె వీరు పెండ్లికడకల్ బాటింప రాదిప్పుడున్
తే. వనజ నిలయు దక్షిణ భుజంబునను బుట్టి

యోగి గణంబుల రాజర్షి § యయ్యును యశంబు
వడసె సుజనస్తుత్యుఁడను రాజు § బుధమ ధీయు
తుండు శౌర్యతేజుఁ డురుబు § ఘుండు ఘనుఁడు. 57

శా. మేరుశ్శృంగమునందుఁ జేరి ఘనతం దనర్ § మిత్రాది పంచాగ్నిక
స్ఫారుండై తపమాచరించెనిక § తేజంబొప్ప నా యోగ మిం
పారం బారముముట్ట నాతఁడుగలన్ § విద్యాయుర్మహాభోగముల్
సారంబుం జెడి యుండ నాములగు నీ § స్వర్గంబు నందేనియున్

మ. అవిలంబంబున నేగి మేరుగిరి § పర్యంతంబందు యోగప్రవృ
ప్రవిలాసంబున సత్తపో నియతితో § రాజిల్లు రాజేంద్రుఁ జే
రి వినోదంబుల నాటపాటల నవా § రింజూపి కందర్ప దే
వ విధేయుం డగు రీతిఁ జేయుట యొసుమా § పాండిత్య మేవేళలన్

మ. తరుణీరత్నములార! మీకు మిగులన్ § ధ్యానంబు యోగంబు లే
దరయన్ మీరలు నా సురేశ్వరుని § గేయంబొప్ప నేనాటికా
సర యీలాటి విపత్తులందిల ప్రపంచన్ § దేవవేశ్యాంగనా
పరివారంబె కదా తలంప దివి § సద్భద్రంబు గావింపఁగన్ 60

మ. అల గాధేయుని బెంకమార్పితివి § బుద్ధిశృంగు మీ రింటి పం
చలఁ గాపౌనటు జేసి నారలికి § సింహాన్య రాజర్షి సం
చలితుం జేయుట యెంత! రాలఁగరిగి § చం బాలు మీ గానపుం
గలనల్ చూపులు తూపు లాస్త్ర § జయమున్ గాంక్షింపఁ
గానున్నే. 61

మ. శిరమొప్పంగ ననుజ్ఞ నిచ్చు సురరా § ట్సన్నాథు నావేళలన్
గని మంజూష నమస్కరించి కడు § ముఖ్యంబుల్ స్ఫురద్భూ
షణాం

బరముల్ వేగ ధరించి యేగెనము § దేవా! శైవ యోగంబు చే
కుర నొంగాని యొకఁడ మదిఁ వెలచే § కుందించు నత్యంత
[ముఁ. 62

క. అనఘా! తపంబు భంగం
బును గావింపఁగ మునీంద్రి § ముఖ్యుల కడకుం
జని వారల శాపములం
గానుచే లక్షియుంచె మాకు § గామ కొల్పంగన్. 63

—:: రంభాదులు మునిమాన్యు చెంతకరుగుట :: —

వ. అనిధి నింద్రాజ్ఞా నవ్యోత్త మంగళ కరలగు రంభాది దేవగ
ణికలు నానా రత్న విస్ఫోటంబులగు కాంచన భూషల నలంక
రించి కొని భాసుర పీతాంబరంబుల ధరించి చారు మూ
ర్తులై శృంగార నాట్య కళా గాన చాతుర్య ధురీణలగు
గంధర్వ కిన్నర వధూ పరివృతలై వీణా మృదంగ తాళ
తౌర్యత్రికాది విరాజితలై బయలుదేరి రత్నసాను విలసిం
తంబగు మేరుశృంగంబుఁ బ్రవేశించి. 64

సీ. పున్నాగములఁ గాంచి § పురుషు నాకని మెచ్చి
పున్నాగమును గాంచఁ § బోదమనుచు
రాజీవములఁ గాంచ § రాదు లోచనమంచు
రాజీవమును గాంచ § రారె యనుచు
భూభృద్గణంబుల § పొంత బోఁదగదంచు
భూభృద్ద్వారము బట్ట § బోరె యనుచు
మునివతంసపు పొందు § మనకేల మనకేల
మునివతంసముఁ దాఁక § జనుద మనుచు.

తే. వనము గంధర్వ బాలికిఁ § జనఁగ రాదు
రాదు వారింపఁ గంధర్వ § రాజు రమణు
లార! రండింక బుద్ధ్యప § చార మేల
దరసిఁ ముట్టఁగఁ జనకున్న § దాప మొదవు. 65

సీ. పురుష సింహుని జేరఁ § బోయెను మనకింక
సింహాగద్రిక్షితి § జెంద నేల
సంయమి శార్దూలు § చక్కఁ గేగుచు నుండ
శార్దూలములఁ గాంచి § జంక నేల
ముని మనోభవ రాజు § పోంచు గోరుచు నుండ
నా మనోభవశక్తి § కదర నేల
రాజ రాజ విరాజ § రాజుఁ బట్టఁగ నేగ
రాజావ విజయము వి § భ్రాంతి యేల.

తే. వనుచు రంభాది దేవ వే § శ్యలు సుమేరు
గిరి వనాంతర సీమలఁ § దిరిగి మనుజ
విభుని గాంచంగ మానవ § వేషములను
బూనిరి విలాస భావ న § మ్మోహ నగము. 66

వ. వారు పారిజాత రసాల పనస కపిత్థ జంబు జంబీర ఖర్జూర
దేవదారు సప్తపర్ణ చంపక కరవీర తమాల తక్కోలాది
వృక్ష సముదాయ పరివృతంబును సింహ శార్దూల గండక
భూదార భల్లూక లులాయాది దుష్ట సత్త్వ రవ భయానక
లంబును సమస్త పక్షి సముదయ నినాద నిపరితంబు నగు
మేరుపర్వత శృంగంబునధి రోహించి స్వభావ మధుర దృ
ష్టులఁ బర్వత రాజు మోహింపఁజేయుచు నుస చని. 67

మ. వర గంభీర మనః ప్రభా యుతు జ్వల త్త్రేతాగ్ని మధ్యస్థుని
స్థిర శాంతాత్ముని శిష్యుల వ్రతుబర ధ్యానక్రియా యోగసం
భరితాకాశముల తేజు యోగ పదసంపాద్యుఁ స్వయంభూ
భుజా
కర జన్ముఁ సుమనస్స్రష్ట మస్కరిని వేగం జేరె నానందనుఁ 68

వ. అనితవిస్మయంబు నంది మహానుభావుఁడని యెంచి యీతని తపంబు విఘ్నంబుఁ గావింప మనతరమా? యని మాటిమాటికిఁబులుకుబులుకున జూచుచుఁ జూపుచూపుల బంపుచు నీ మనోహరాంగి నేలిన యంగనా మణిదె జన్మయనిసుమనస్సుందరంబున కుప్పిస్తారుచు మానవలోకమున బుట్టిని కోలంతి యిప్పట్టున దీర్చుకొననగు నింకేలఁ దడవని ముదాన్వితయై పురందర వాక్యానుసరణంబున గర్తిన్య ప్రియుత్నులై యా రాజర్షి సమీపంబున కరుగుఁ దెంచి. 69

సీ. పూర్వ రంగము ముందుఁ బొందించి ముఖవీణ
గానంబు గావించి కరము మిగుల
భేరీ మృదంగ ధక్కా రవంబులొనర్చి
చెలువు మీరఁగ దిశల్ చెవుడు గ్రమ్మ
భరత శాస్త్ర వినోద పరిపూర్తి గావించి
నాట్యాక్షి నయము విన్నాణ మొప్ప
ఘనజులు దివిజులు మదుల నచ్చెరు వొంద
నటదార సురవాఘుఁ డలిదిఁగాంచ.

తే. వన మృగంబులు వదనముల్ పైకి నెత్తి

విస్మయంబున వినుచుండ § బృథివి ధరము
మోహితంబుట్టంగ గీతముల్ § మోళ్లు పల్ల
వింపఁగ నొనర్చిరి త్రిదివ § వేశ్య లంత. 70

తే. సుర విభుండు ముదంబును § బొందెఁ గాంచె
వారి గానచాతురి హావ § భావ శక్తి
మునుల నలయింపఁగలరింక § మనకు భయము
వలదు సుర పదచ్యుతి యంచు § వసుధ యందు. 71

సీ. అచలాసనంబున § నతి నిష్ఠ నుండిన
మునిఁదాకి చలియింపఁ § దనను నొకర్తు
బ్రహ్మను సంధాన § పరిభాసి తాత్ముని
గౌగిటం గొని ముద్దు § గాంచఁడనును
స్వాత్మ భూనిష్ఠుని § యధరబింబము నొక్క
చెక్కిళ్లు దువ్వుచుఁ § జేరయొకతె
యితఁడు దేవునికి § నెనయు నీ యుపలాల
నంబుల దలపఁడం § చంబుజాక్షి.

తే. మొత్తు మోగుల నలయింప § నూరకున్న
సతియె వారలు గోపించి § శాప మీయ
స్వీయ దేవతా తేజంబు § జెడు నటంచు
దూరముగ నుండి యొకలేమ § తొంగి చూచు. 72

మ. శిలకుం బ్రాణమువచ్చె మోడులు చిగిర్చెన్ భూధరంబుల్ రవం
బుల గావించెను జంతు సంతతులు నేర్పున్ మీరని శ్చేష్టతం
బులుకుం బల్లునజూడజొచ్చె మన సంపూర్ణైకగానంబునం

బలుకం జూపఁదనుకన్నులం బెరుఁగ వాఁడుం భవాస్త్రంబుఁ జేసియున్
వ. మేనకా ఘృతాచీ తిలోత్తమాదులిట్లనిరి. 74
ఉ. దేవుఁడు వీఁడు భక్తిని విధివ్రత పూజలఁ జేయఁగైకొనన్
భావగతి ప్రివాంఛల సర్వశ్యము నిచ్చును బల్కరించునే
భావజ సంగరంబునకుఁ బైకొనునే? వ్యాధు వాక్కులాఁడునే
దీవన లిచ్చునే జగతి దేవుఁడు విగ్రహరూపుఁ డేఫునన్. 75
మ. కనుసన్నల్ సహిం, హావభావయుత శృంగారంబు శూన్యంబు, ద
చ్చిన లాడించు స్మరప్రబోధక కళాచాతుర్య మేసున్న, చే
తనమే నాస్తిహలుక్కి, సంచలనము దృష్టాప మున్నంత భూ
మిని బోమల్ తిరుణోవి మోహితములై మేలొప్పఁగ్రీడించునే
ఉ. వేయి విధంబులం దపముఁ విఘ్నము సేయఁగ లేక చింతతో
నా యెడ దేవతాతరుణులందరటన్ విఫలప్రయత్నలై
యాయమరాధినాథు గనఁ బోరయ నెల్లని మేను విడంగా
దా యె సురత్వదోషమునఁ జంచుఁదపించిరి చంద్రికాత్మలన్
తే. మునుల పాలింటి విఘ్నసం జనక భూతి
ములు సతీమణులను మాట పోఁడిమి చెడె
నేటి కంచుసు వేలుపు బోటులు బోలు
వడి వడిఁ జనఁగ నెంచి యా వనుల నుండి. 78
వ. పిమ్మట నృప వనసంబుల నందరు బృందారకాంతలు నేము
గంబున శీఘ్రి పఁదగునను నోయిచు సురలోకంబునకుఁ జని.

—♦ రంభాదులు భంగపడి యింద్రుతో మొఱఁబెట్టుకొనుట. ♦—

సీ. అమర శోభిత మైన యమున పట్టణమందు
రత్న చయోపేత రాజకీయ

సౌధ మధ్యమునందు § సకల రత్న సువర్ణ
దివ్య మంటపమునం § దేజరిల్లు
సింహాసనంబున § జేరి యుండెడు వాని
ఋషి సంఘపరివృతు § సిద్ధచరితు
సురవర ప్రజయుక్తు § సురనాయకు సహస్ర
నేత్రుఁ బురందరు § నెమ్మిఁ గాంచి.

తే. శత నమస్కృతుల్ గావించి § యతుల భక్తి
నప్పరస్సంఘు మిట్లంచు § ననఁగ దొడఁగె
దొట్రుపాటున నవమతి § దూలిపడుచుఁ
జనిన పనిగాని యొకఁ డున్న § తనము గాదె. 80

మ. అమరాధీశ్వర! మోమువీయనుమతిన్ § గామిప్రజాధీశునా
సుమనస్సున్ ప్రతిభంగమున్ సలుపఁగా § సూటిం బ్రయత్నిం
చి నా
రముమానేతలునిష్ప్రయోజనములై § రామోము రాకుండని
స్సుమ తేజా! తమచెంతకున్ మునులనే § చన్ శక్తి మాకున్నదే

మ. సుమనస్ప్రతి నొంపఁజాలని సమిం § జూడంగ నీనాటికీ
రమణీ వారముమాని చిత్తముల దూర్ § లేక పంచాస్త్రునా
గము వమ్మైనది. కామసూత్రములు § వ్యర్థంబయ్యె మో
హాము వానింగన సిగ్గుఁజెందిన డిఁకే § మా నంటు మార్గో
త్తమా! 82

మ. రమణీ గాన సునాట్య మన్మధకళా § రమ్యప్రభావంబు దు
ర్గమ యోగంబున కెక్కుడయ్యె విలస § ద్రాజననాదృష్టి పా
తము యోగీంద్రమనంబటంచను § నసత్యగ్రంథముల్ నమ్మిసం

యమునలఁ జేర సమానుషంబగును గాదా? దేవలోకేశ్వరా

సీ. చూపు తూఁపులఁ జేత సోలింత మనుజోన్న
 తెరవల మనికన్న తెరువఁ డతఁడు
ముద్దుపల్కుల మోహమున ముంచఁగన మాని
 మామాటఁ బాటింప మరుగఁ డతఁడు
నాలింగ నాదుల సలయింపఁ గన శిలా
 కృతి నున్న మానవా కృతిఁ జెందఁడు
గానాభి నయవృత్తిఁ గరఁగింత మన వాని
 జ్ఞానాభి నయవృత్తి గాంచెనతఁడు
గీ. మనసిజబ్రహ్మ పరవృత్తి మాన డతఁడు
మనసిజబ్రహ్మ పదవృత్తి మాకుఁ గలిగె
రద విభేదత సుమనస్క రాజు నొంపఁ
గలనె సమశక్తి విజయ మెట్టుల లభించు. 84
చ. అనవిని దేవనాథుఁడు భయంబున దత్తర మంది మీరలే
చని విఫలప్రయత్నులయి చయ్యన వచ్చిన నింకఁ జేయు యో
చనలు ఫలించునే? మనకు శక్తి మించిన దయ్యె సంగనా
మునులకు మీరినట్టి మునిముండను నొంచను కోరిక య్యెడిన్
తే. మునితపో నవనీతముం బూని కరఁగ
జేయు వనితానలం బంచుఁ జెప్పినట్టి
మాట లసదయ్యె నేటికి మానివరుని
చెంత మన యింద్రపదవికిఁ జేటు మూఁడె. 86
మ. అనిమానంబున దేవనాథుఁడు సముద్యచ్చింతనున్నంత నా
మునులుం దేవతలుం సురేశ్వరుని రూపం జూచి చింతాకులం

బున నీక్షించిరి రాజదుఃఖము జనం§బుం బుట్టి బాధించు నం
దునటంచుం బుర వైరిజత్తముల యం§దున్నిల్పి నిర్విణ్ణులై.

... బ్రహ్మ నారదునకు సమస్త తపఃప్రభావంబుఁ దెల్పుట. ...

వ. అంత నారదుండు పద్మనిలయు నీక్షించి తదనంతర వృత్తాంతంబు.

మ. విన గౌతూహలముప్పతిల్లెడిఁ గదే§ విశ్వాధినాథాద్య! యా
తని చారిత్రము సర్వముం దెలుపు పు§త్రప్రీతిఁ గావింపఁగా
ధనధాన్యాది సమస్తభోగముల న§త్యంతంబు చేకూర్తు రో
రయ్యన లోకంబున విద్య నైన నిజమ§ద్దా? తండ్రి వైనందునన్

క. అని భక్తి బ్రహ్మదేవుని
ఘనపదముల కెఱఁగి యపుడు § కలహాశనుఁడి
ట్లనులోనన్ వనజాలయుఁ
డనె నాతని గాంచి యంచి § తాస్త్రప్రీతిన్. 90

క. వినుమా నారద! తత్కథ
మునివృత్తికిఁ గొంగుచిన్న § ము సదాయోగం
బున నుండెడు వాలికి
తనికథ సాదృశ్యభంగిఁ § దనరు ధరిత్రిన్. 61

తే. ఈవిధంబున రాజర్షి § భూవిభుండు
తపము దుష్కరంబుగఁ జేయుఁ § దాఁపడెఁగద
నరుఁడు ధర్మార్థసిద్ధి చే§కుఱఁగ నాత్మ
నిగ్రహము కాదె మొదలెంచ § నిశ్చయముగ. 92

తే. శత సహస్ర వర్షములందు § సత్వ గరిమ
బ్రహ్మ మది నిల్పి బ్రహ్మరం§ధ్రగత దివ్య

తేజుఁడీతండు గానెంచి § యోజఁ దపముఁ
జేసె నతి మనోహరవృత్తిఁ § జెంది యతఁడు. 93

తే. బ్రహ్మరంధ్రంబు భేదించి § వరతపోద
వాగ్ని యెగసె నూర్ధ్వజ్వాల § లావరించి
యంబరము దత్తపో వహ్ని § యతిశయింప
నందె లీనమై తోఁచెఁ బం § చాగ్ను లౌర. 94

సీ. వరతపో వహ్నికి § భయకంపితాత్ములై
వడఁకిరి జడదాగు § లుడికె దెసలు
ప్రళయాగ్ని యని దిగీ § శ్వరపురందరులు సి
ద్ధులు దేవసాధ్యులు § చెలువుఁ దప్పి
రుత్పాతములు బుట్టె § నుట్టిపిడుగులన
నంచు గంధర్వుల § త్యంత భీతు
లైరి భూతలమెల్ల § మేరువుతోఁ గూడ
ననలంబు దహియించు § ననిరి నరులు

తే. వేడిమికిఁ దాళఁజాలక § వివిధజంతు
ఖగవితానంబు సలసల § గ్రాఁగి దెసలఁ
బారె నగ్గిచే వలసంబో § వఁగ ధరిత్రి
సాయ మెవ్వరికెవ్వారు § కాయమొకటె. 95

—♦ ఇంద్రాదులు బ్రహ్మకడకరుగుఁదెంచుట. ♦—

శా. భ్రాంతస్వాంతులునై పురందరముఖ § స్వర్లోకవాసుల్ ము
నుల్

జంతన్ బ్రహ్మను జేరి మ్రొక్కి పరమేష్ఠీ! నీవు మా పాలికిం
జింతారత్నమవంచు స్తోత్రముల వాసిం జేయుచున్నంతను

స్వాంతం బొప్ప శచీవిభుండు కరకంజ ద్వంద్వ బద్ధుండునై
మ. అనఘా! నీపదపంకజంబులిటు బ్రాపించి నంచు భాషించి వ
చ్చినవారల్ సుమనస్సయోగితపమీ చింతావిధింగూర్చునే
మని భాషించెద నింతమందికిని ధైర్యంబిచ్చి యీ యాప
దన్
గొనవెళ్లించుము తత్తపోదనను సంగుప్తంబు గావింపుమా
మ. నరవింగాంచ బ్రతిక్షణ జ్వాల దశ్మస్త్ర దుద్ధితంబైన దీ
శ్వర నేత్రాగ్నికి మిన్నయైనది భరింపం జాలమయ్యా! తప
శ్చరులే భీతిలి వచ్చినార లిరుగో సంతాప మార్పంగ మీ
చరణాబ్జంబులె యంచు; మీ యమల విశ్వాసంబు జూపిం
పుడీ. 98
మ. భువనంబుల్ దహియించునేమొ కడకీ పూజ్యామరశ్రేణికే
మవునో గీములు నిల్చునో నిలువవో యాగక్రియా రాధనో
త్సవముల్ సాగునొ సాగవో యనిమదిన్ సంతాపముం
జెంది మీ
యవినాభావకృపంగొనంగ ప్రియులై యాసించినారందరున్
తే. తమ పదాబ్జము మదిందోచు నిముస మునసె
కొంతశాంతియు నాత్మలం గూర్చు కతన
వచ్చినారము దేవ! దివ్యప్రభావ!
యింకమీదయు మాప్రాప్త మిద్ధచరిత! 100
తే. రక్ష రక్ష మహాప్రాజ్ఞ యక్షరాత్మ!
నీవుకారణంబెనయక లేవు లోక
ములు సురలు లేరు లోకేశ! ముందు నిత్త

పోష్ణి వారింపు గలిగింపు § దవని శాంతి. 101

వ. ఈ వడువున దిగ్దళులు ప్రార్థింప మౌనంబున నున్న మునీం
ద్రు లిట్లనిరి. 102

తే. నీదు సందర్శనంబు స § న్నిధియుఁ గోరి
తపమొనర్చెద జగములు § దగ్ధమయ్యె
ననఘ దాక నీసదనుగ్ర § హంబు కలుగ
దహాహా! యని నుతించిరి భక్తి § నాత్మఁ దలఁచి. 103

వ. అందరు మౌన ముద్రితులై యుండ వసించియున్న లోక
జనకుండగు నా హిరణ్యగర్భుండు దేవమునివర్యుల విలో
కించి భయనివారణ వాక్యంబుల. 104

క. సురలు మహాభాగులరా!
వరసుమనస్కుని ప్రశాంతిఁ § బరఁగించెద న
త్వరముగ భీతిలకుఁడు కడు
పరశౌర్యవినాశ కార్య § భావితులారా! 105

చ. అని యమరాన్వితుఁడగుచు § నంబుజ వాసుఁడు హంస వాహనం
బున నధిరోహణుండయి సుక్షపూజ్య ముని వ్రజ యోగభాగ్య పా
వన గిరిరాజముం జనియె § వాని తపః ఫలసిద్ధి నీయ భ
క్తిని భజియింప నిష్ఫలి § కీర్తివహింపఁగ రాఁడె దేవుఁడుఁ.

క. సుమనస్కు మునివతంసుని
గమలాలయుఁడందుఁ గాంచెఁ § గరుణాయుతుఁడై
రమణీయ భక్తి గొల్చెడు

సుమనస్కుల కిష్టసిద్ధి § జూపఁజేసి భువిఁ దుదిన్. 107

తే. బ్రహ్మనాడీ విలజ్జ్వల § ద్బ్రహ్మ జగతి
నావరింపుమటఁగని విస్మ § యంబు నందె
నహహా! వరతప శ్శక్తిలో § శాలినైన
సురియుఁ జేయు నిష్టార్థముల్ § సూప కున్న. 108

తే. మహిత తపమున నొక్కండు § మారు సృష్టి
జేసె నొక్కండు ద్రావె వా § రాసులెల్ల
నొకఁడు వింజంబు నాఁకెఁ బె § నుర్వి మాని
వరులకు వరంబు లీయక § బ్రతుకఁదరమె. 109

క. అని సుమనస్కుని కడకుం
జని యాతని బ్రహ్మనాడి § జయ్యన నాచ్ఛా
దనమొనరించెను లోకా
వనబుద్ధి దపంబు శాంతి § పఱపఁగ ధరణిన్. 110

వ. యాతమాన మానసంబున సురముని సంఘంబులు చిత్రంబున జూచుచుండఁ ద్రుటిలో సుమనస్కు తపోజ్వాలను శాంతింపఁ జేసిన. 111

—* బ్రహ్మ సుమనస్కునకు వరంబు లిచ్చుట. *—

తే. అంత సుమనస్క మునిచంద్రుఁ § డక్షియుగళిఁ
దెఱచి తనముందు దనుగ్రహ § స్థిర తరాత్ము
డయి వసించెను పరమేష్ఠి § నరసి విస్మ
యంబున నతంద్రితుండయి § యట్టె నిల్చి. 112

తే. వందనంబులఁగావించి § పరమభక్తి
నిటుల భాషించె నతనితో § నింపు మీరఁ

బరమ హర్షత వరమిూయ § వచ్చినట్టి
వాని బలుకరింపఁగను నం § బరము కాదె.

మ. అనఘా! జన్మఫలించె నిప్పటికి ని § ష్టార్థంబు లీడేరె భ
క్తిని నేఁజేసినయట్టి యాతపము సం § దీప్తిన్ ఫలించెన్ మునీ
శ నికాయంబుఁ గంటి గౌరవము ప § శ్యద్విస్మయంబైన నీ
ఘనరూపంబును గాంచ నెవ్వరికగున్ § గంజాతవాసా! ధరన్

మ. సురవాణీంద్రులు సిద్ధులున్ మునులున్ § శోధించి నీదర్శనం
బు రహిం గాంచఁగఁ జాలరందురిల నా § పుణ్యంబు నాకబ్బెఁ జే
కురె నిష్టార్థములస్మదీయములు లో § కుల్ బాగుఁజెందంగ నీ
చరణాబ్జంబులఁ గూర్చి వేడెద నమ § స్కారంబు లర్పించుచున్.

సీ. అమర లోకవిభుండు § నల దిగీశ్వర యక్ష
కిన్నర గంధర్వ § లున్నతాపస్వు
లగును నింగన జాల § రని త్రయా ధర్మముల్
నిగదించు నటువంటి § నిన్నుగాంచ
నేనెంత వాఁడనో § నీరజాలయా! వ్రమి
సముఁడ నీకృపా § శరణిఁ గోరు
వంతియె దేవత్వ § మాదరొల్లను త్తను
లోకనాయకసిద్ధి § నాకు వలదు

తే. జన్మ వలదింక సౌభాగ్య § సమితి వలదు
రాజ్య మే నొల్ల నీమద § ర్శనమె చాలు
చాలు నీకృపాభాగ్యంబు § నారిహీన
విషయములకు బుద్ధి § వెలయనీకు. 116

తే. అనుచుఁ బ్రార్థింప సుమనస్క § జనవిభుండు

కర సరోజముల్ ముకుళించి § కమలనిలయు
మ్రోల నిలచె నారక మహా § ముని విధాన
ఘనుల కడ నేమి యధికంబు § లనఁగనోవు. 117

మ. సుమన స్స్ఫారితముల్ విరించి విని యుక్తిన్ § సూక్తిన్ దిశల్ భేదలన్
బ్రముదంబొప్పఁగ ధీరవాక్యముల నన్ § భద్రాత్మ నన్నుం బ్రస
న్న మతిం జేసెను నీతపంబంబు మది నెన్నన్ నీకు నిష్టార్థముల్
సుమతీ! కూర్చెను లోకగేయముగ § మించన్ రాజచూడామణీ

వ. ఈవిధంబున బ్రహ్మ నుడివినను విని రాజర్షిచంద్రుండు పితామహుం గాంచి.

చ. అరయఁగ నేకృతార్థుఁడ గృతార్థుఁడ నీదగు దర్శనంబుచే
సరసిజగేహ! నీకరుణ § చాలును మూఁడు వరమ్ము లింపుగా
గరము నొసంగ వేఁడెద నఖండమతీ! భవదీయ సత్కృపా
గరిమ యథాంశంబుగూర్చు మది § కాంక్షలఁ దీర్చు నిచ్చగన్. 120

క. ధర మన్మామక వంశము
చిరకాలము వృద్ధిఁ జెందఁ § జేయుము స్వకులా
కర పురుషోత్తముఁ జేయుము
వరకరుణా! నీకు నేను § భక్తుఁడ నగుటన్. 121

క. నాకును నా వంశజులకుఁ
బ్రాకటముగ వేదవిధులఁ § బరఁగింపుము సు
శ్లోకత క్షత్రియులకు నిల
నీకరణిం గూర్పవలయు § నీరజసదనా! 122

క. ధర నార్యక్షత్రియులను

వరనామము గల్గియుండ § వలయును విను మా
నవవంశజులకు లోకే
శ్వర! వరములు మూఁడుచాలు § వసుధ నొసంగన్. 123
క. మనమున హర్షించిన గౌ
రిని యటులిడు గాదె మౌని § ప్రీతిం జనన
మ్మును నీసందర్శనమే
యనఘుని గాఁజేసె నన్ను § నంతియ చాలున్. 124
క. అని సుమనస్కుఁడు పలుకఁగ
వనజాలయుఁడిట్లు హర్ష § భరితాత్మను జె
ప్పెను గౌరవనీయుల యెడఁ
గన జేతువు స్వీయ సుగుణ § గౌరవము లిలన్. 125
తే. యోగిచంద్రమ! నీ కోరు § చున్న వరము
లిచ్చితి నీనామవంశంబు § బుడమి నిలువ
నది మహాదేవ ముఖజాత § మయి యశంబు
నందఁగలదయ్య వలదిఁకే § సందియంబు. 126
తే. సరవి వేదాధికారంబు § క్షత్రియులకు
గలిగి యుండును ధరణి నీ § కులము నందు
జనన మందిన వారె § ల్లను మహాత్మ!
కాంచు మాత్మ నార్యత్రి § యాంచితాఖ్య. 127
తే. వరము లొసఁగియు సుమనస్కు § నరవిభుండు
నలర సత్యలోకంబున § కరుగ నంచి
యనిచె రాజర్షినీక్షించి § యజుఁడు మరల
బ్రియుల విడలేక మరిమరి § బిలుచు టరుదె. 128

మ. వరమార్గాంశిమునఁ భవత్కాలమునఁ భద్రాంగి జన్మించు నీ
శ్వరి ధాత్రిఁ నిమిషాంబికాభిధ భవద్వంశాళికై తే శుభ
స్ఫూర్తియై మీకుల దేవియై పరఁగు రాజా! నీవరంబుల్ ముదం
బరయం గూర్చి వరంబు నేనొకటి నీయందల్చి నీకిచ్చితిఁ.

మ. అని భాషించి విరించి సత్కృపను నా క్షత్రియాధీశ! పా
వన పంచాక్షరి మంత్రమిచ్చెదను సంప్రాప్తింప నిష్ఠారమం
చని యాచింపకె కూర్చుచుండును మదిఁ హర్షించినఁ
బ్రాహ్మణుం
డనురాగంబున స్వీయవాంఛలను ముద్యత్కీర్తి రాజిల్లఁగఁ.

క. అని యాచింపని వరముల
వనజాసనుఁ డిచ్చి హంసనెక్కి పరివృత సురుఁడై
చనె సురలు వారి గీముల
కు నేగి రన నారదుండు గురుతుగఁ బలికెఁ. 131

క. జనకా! తెరువాత నతం
డొనరించిన యది వచింపు ముద్యతమతివై
విని యెదఁ గథ సాంతముగా
వినిపింపని వారు గలరె విశ్వము నందుఁ. 132

వ. నారద వాక్యంబుల విని హిరణ్యగర్భుండు సుమనస్కు
కథ సుమనస్కులకుం జెప్పవలదె యని వక్కాణింపఁదొడఁగె

—:: సుమనస్కుఁడు భార్యాపరిత్యాగము సంకల్పించుట. ::—

మ. వరయోగీ! సుమనస్కరాజముని యుం బత్నీపరిత్యాగమొ
చరియించెఁ భువనత్రయంబునఁ గడుఁ శాంతాత్ముఁడై ని
ష్ఠితో

ధరణీ ధ్రువజ భాసితా మలలక్షసత్తాంతారముల్ వహాని సం
చర దావాంచ శరణ్యముల్ ఘన§తపశ్చర్యా ప్రభాగణ్యముల్

వ. ఇట్లు బ్రహ్మారణ్యంబు జేరి. 135

ఉ. ఆ వనమందు నంబదరి§కాశ్రమ మాహాత్మ్య పరార్థ్య మెత్తె సం
భావిత యోగివిశ్రమము § భాసుర భూజ లతా నికేతన
ప్రావృత సత్తపో జన వి§రాజిత మాశ్రమ మాశ్రమంబునన్
భూవిభుఁడంగనంగనను § మోహముతో నవకామ మూ
ర్తియై. 136

వ. సకల వృక్ష సమాకీర్ణంబును ఝల్లికా మృగసేవితంబును నా
నా లతా పరివృతంబును నిత్యర్తు ఫల పుష్ప విరాజితంబును
నగు రమణీయ తపోవనంబుం గాంచి. 137

సీ. చక్రవాక మొకండు § జక్రవాకిని గాంచఁ
గువ్వకువ్వు మని పొందుఁ § గోరి పిలుచు
నిత్యాను రాగ స § న్నిహితయై హారిణి కాం
తుని బిల్వఁ జెంగుచెం § గునను దుముకు
నూతనోద్వాహ సం § ప్రీతిచే రాయంచ
యంచకన్నియఁ బరి § క్షించు నౌర
యాత్మనాథుఁ డెవండో § యంచ పికవనెంచి
శారికాసతి తప § శ్చర్యఁ జూపు.

తే. నాలఁబులిపోతు బిలచు వి § య్యంబొనర్ప
నాకుఁ గరిశబకముల నే § సరులు బ్రీతిఁ
బాపపిల్లలెండను గాసి § బహునటంచు
గూండ్ల రెక్కలఁ గరుడులు § గొడుగులెత్తు. 138

సీ. కొండసెత్తములందు § గోఁత్రులు గుమిగూఁడి
శ్రీరామునిఁబూజించుఁ § జెలువ్వ మీఱ
శారికా కీరముల్ § స్వరగీతికలు పాడు
గ్రింకారములోఁదర్భ § గేకి గఱము
మలయూనిలము పధి § కుల శ్రమనాపుఁ జ
ల్లని నీడ నగము లి § చ్చును ముదాన
లతకూన లిరువంక § లతిమనో హారపుష్ప
ములఁ జల్లు రుచిఫలం § బుల నొసంగు.
తే. తరువులు మధువు దమయంత § నరసి యిచ్చు
మధుప సంతతి విహరించు § మానితతికి
నహాహా! ధర దపోవనముల § నాత్మసరయఁ
గలుగు వెలలేని హర్షంబు § లలితగతుల. 139

వ. త దాశ్రమంబున గలచిత్రంబులకు విస్మయంబు నందుచు సుమనస్సుగంధ నచ్చ టచ్చట స్వభావాలంకార శోభితంబగు బ్రిహన్మారణ్యంబుఁదిలకించుచుచుండ నంతఁగమలోత్పలసేవితంబును జలపక్షి విరాజితంబును వీచి విక్షేప వ్యాలికాంతరంబుల విలాసంబుగ నూగు రాజహంస పరిశోభితంబును సువిస్తీర్ణంబునగు కాసారంబొండు గాంచి మిన్నేటనీటి నధఃకరించునని యాచ్చెరువందుచు మెల్ల మెల్లన నాసరోవరంబున కుత్తరతటంబుఁజేరి యిటునటు దిలకించుచుండ నందొక యోగిని వ్యక్తి తటాలున మిఱుమిట్లు గొలుపఁ గానుపింప విస్మయాశ్చర్య చకితుండయి హిరణ్యగర్భ వాక్యంబులు మదికిందోప. 140

—సుశీలాదేవినిసుమనస్కుఁడీక్షించుట—

మ. అరరే కంటిని గంటి నానన చతు§స్థానూన వాక్య క్రమ
స్ఫుర దిందీవర నీలకుంతల శర§త్పూర్ణేందు బింబాస్య నా
హారిమధ్యన్ సుకపోలలాలితను§ యోగారూఢబింబాధరిన్
సరసీజేక్షణ నంగనామణి మహా § సౌజన్య చూడామణిన్

సీ. కనుల సోయగమున § కైన గాక శతపత్ర
ములు నీటఁదపియించఁ § బోయె నౌర
ఘనబాహు లతల సౌ § రనరాక కల్పవ
ల్లులు భూమిఁబ్రాకంగఁ § జెలఁగె నౌర
కంఠ సౌదర్యంబుఁ § గాంచి యోర్వఁగ లేక
వలమురి మున్నీటఁ § బడియె నౌర
సతిమధ్య మున కిందు § సరిరామటంచని
సింగముల్ వనములఁ § జేరె నౌర.

తే. యూరు యుగళికి సరి తూగ § గోరి యనటి
కుబుసముల నూడ్చి యేటేటఁ § గూల్చు మేను
నౌర ఘనులతో దీటుగా § సరుఁగనెంచ
నగునె ప్రతివర్ష జన్మల § నల్పుఁడలర. 142

సీ. వరజటా వల్కలాం § బరముల ధరియించి
భస్మాక్ష మాలికల్ § పరఁగఁదాల్చి
పురహరుం గొలుచు నా § గిరిపుత్రి యన నొప్పి
యచలాసనంబున § నధివసించి
తననాథు రాక ని § త్యము గోరి వరముని
వ్రత యాను రాజిల్లు § పద్మ గంధి

పదపద్మ విలసిత § వసుధా సఖీమణి
లోకసుందరి మీన § లోల నయన.

తే. యాత్మ భూభుజ జాత యో § గానురక్త
చారుహాసిని మదనాగ § ధీరగమన
విమలచరిత సుశీలను § బ్రీతిఁగాంచెఁ
జారుగుణవర్తి సుమనస్క § చక్రవర్తి. 143

ఉ. ఈ నవబాల బుట్టి తపి § యించుట నన్ను వరించు వాంఛచే
నైనను మాటలాడఁదగి § నట్టి విధానమదెట్లు యోగ సం
ధానిత చిత్తులం బిలువఁ § దప్పగు నందురు యోగి యోగినీ
మానుగఁ బల్కరింప నెడ § మాటలు వచ్చునె! మచ్చరించునే

వ. ఇట్లు మదినెంచి సుమనస్క సంయమి. 145

తే. మెల్ల మెల్లన యోగిని § పల్లవాంగి
కడకుఁజన మునీశ్వరరాజు § గరము బ్రీతి
బలుకరింపంగఁ దొడఁగె ని § ష్కలుషమతిని
బిలువనన్యథాయోచనల్ § నెలయ వెండు. 146

వ. బ్రహ్మణ్య సూక్తానుసారంబుగ సుశీలాదేవిని సంబోధించి

మ. వనితా! యెవ్వతెవీవు నామమెది యో § వాసంబ దెచ్చోటనీ
వనమధ్యంబున నుండు టేకతము § నీ వంశక్రమం బెద్ది? యో
గినివై యుండుట కేమి కారణము § రక్తిం గట్టునే? బాలికా
మణు లిట్లుండఁగఁ దల్లిదండ్రు లెవరో § మన్నించియుండేల్పవే

వ. ఈ వడువు సుమనస్కుండు బల్కరింప నాగరిత యోగంబు సాలించి వాక్కుల నాలించి చతురానన వాక్యంబుల జ్ఞప్తిఁదెచ్చుకొని యాతఁడు నన్ను బరీక్షింప వచ్చిన నీతని

మాత్రి మేనేలఁబరీక్షింప రాదని యెంచి రాజర్షి నీక్షించి
భావగర్భిత వాక్కుల ముద్దులొలుక నిట్లనియెను. 149

—:: సుశీలసుమనస్కులతో సంభాషించుట. ::—

చ. వనములఁగందమూలఫల భక్షణసేయుచు యోగమార్గమం
దున వసియించు మాదృశులతోఁబసియేమి?లపంబు భం
గమే
పున నొనరించుచుందురు? బూజ్యఁడవంచును దోఁచు
నిన్నుఁగాం
చిన సరసుందరాంగులకుఁ జెల్లునటందు వె?యిట్టిపోఁకుమాల్

చ. మగతన మందు యౌవనము మాని విలాస విశాల తేజముం
దగు వరరూప సౌష్టవముఁ దారత రాముల శాంతవృత్తి యే
పుగ విలసిల్లు మాత్రమున బూని మునివ్రతమందు నుండుని
ష్ఠగుణుల నొంటిపాటఁగని మాటల నాడఁగఁ జెల్లునే? ధరన్

ఉ. నీకుల గోత్ర నామములు నెమ్మి వచింపుము వాసమెచ్చటో
చేకొని బ్రహ్మకాననముఁ జేరుటలెంముల కాజ్ఞలేక యే
వీఁక వచింపు మానుల నవీనజవంబులు బల్కరింతురే?
లోకవిభుండ వైన నిటు లోకులు మెత్తురె? నాఁకఁ జేరినన్.

ఉ. నీవు ప్రపంచ వృత్తిఁగొని నిర్మల చిత్తులమైన మమ్ములన్
భావముఁ ద్రిప్ప వచ్చితి వె? వచ్చిన మాత్రన నిన్ను వీడఁగా
నేవిధి నైన చూచుమిది యోశపథంబు మనోహరాంగులన్
జేర నెటుంగఁగోరెదరు చేడెలు జిక్కిన నొంటి పాటునన్

క. అన విని సుమనస్కుండి
ట్లనె నావృత్తాంత మెఱిఁగి యా యిటు లనుటల్

వినియుండవచ్చు నెచ్చెలి!
వినఁగా ననువీడి నీవు ౹ వెడలవా యేమో. 154

క. అసుల ఋషి ప్రవరుండను
సుమనస్కుఁడ నేను ౹ దివ్య సుందరి! యిఁక నీ
రమణీ యకథ విన్పిం
పుము పూసలఁ గ్రుచ్చినట్లు ౹ పూఁబోఁడి వెసన్. 155

క. వినియు సుశీలయు సుమన
స్కునితోఁ బల్కెను ౹ సోముండను రా
జునకుం దనయను వనజా
సను వామభుజంబు నాని ౹ జన్మకు నధిపా! 156

వ. ఓ మునీశ్వరా! నేను శీతాంశువలు నిర్మించి నాకు పిభుఁ
డెవ్వఁడని ప్రార్థింప నతండిట్లనియెఁనో సుశీలా! మహావనం
బున బదరికాశ్రమవాసులై యుండుసుందుఁగమలా కరం
బొండు గలదు తదుత్తర తీరంబున బ్రహ్మనిష్ఠుండు మఱుఁ
గొలఁది కాలంబునకు. 157

తే. నాదు దక్షిణ భుజమున ౹ సయము మీర
జనన మందియు సుమనస్కుఁ ౹ డనెడు వాఁడు
బదరి కాశ్రమ భూమికి ౹ వచ్చు నపుడె
వారి పీరంచుఁదఁ జెద ౹ వాస్తవముగ. 158

వ. బ్రహ్మదేవుం డిట్లునఁ గ్యాఖ్యించె. 159

—:: సుశీలబ్రహ్మ తనకిచ్చిన వరంబు దెల్పుట. ::—

సీ. సుందరీ మణి! నీకు ౹ సుమనస్కుతోఁ బెండ్లి
కాఁగలదంచు ని ౹ ష్కర్ష బల్కి

నను బంటేఁబరమేష్ఠి § నిను వరించెను వేడ్క
నిందు మీ రాకకు నెదిరిచూచు
చుంటేఁబదరివని § నురుతర ప్రీతితోఁ
గర్తవ్య మికఁ దెల్పఁ § గలరు మీర
రాజర్షి చంద్రమ! § రమణీయా తెరరూప
విధిని యోజతు లౌచు § వెడలివచ్చి

తే. నారు. రాజవర్యుల యందు § ధీర చరితు
లకట నాకేష సందియం § బలర దింక
నాత్మఁగలయది తెసకుఁదా § నరుగుదేర
వెతకుదీవయు నెను వెంట § వెడలి నటులె. 160

తే. మానిని మణి నాకథ § మానుగాను
వినుము బ్రహ్మ దక్షిణ భు § జంబున జనించి
నాఁడ సుమనస్కుఁడన నాఁడ § నళిననయన!
మౌని పుంగవుఁడను ధాత్రి § మనుజ విభుఁడ. 161

క. కావున వేగ వరింపుము
భావింప విధాత్రినాజ్ఞఁ § బరివర్జింపఁగనో
నే? వెలదీ! యోగిని వై
యీ విధిగ ననింప కుంటె § ఇందు నిభాస్యా! 162

క. జననీ జనక సహోదర
జనమున్నను వారియెడకుఁ § జని యాజ్ఞను గై
కొని రావలె నేమో యన
వనజభవుఁడౌ తెల్లి దండ్రి § బంధువులనియెఁ. 163

వ. అనిన విని సుశీల యిట్లనియె. 164

శా. ఓ రాజర్షి సుధాకరా! హితసముద్యోగంబు గాన్నున్నని
స్తారోదార మృదూక్తులన్నియు సమ్మనెన్ సందేహమును
కృంతు చే
కూరెన్ దానినిదీర్చనందమరివాక్కుల్ విందునుద్వాహమా
నీరేజాలయ సూక్తిఁగాఁగలదు నాకనిక్కంబు వ్రాపుచ్చితిన్.

మ. అతివా! దాఁపఁగనేల? దైవ్వదరహస్యంబింక లోకేశు నా
నతిఁ నిన్నిందుఁబట్టి సేయఁగను గ్రక్కున్ వచ్చినా నాతఁడు
ద్వ్రత రీతిన్ వచియించినట్టుల నిజంబై యుండె సాధ్వీమనో
గతిముల్ గూర్చ విరించి బాధ్యతయగుంగా దేసరోజాననా!

శా. ఓకల్యాణి! 'తథాస్తు' నీహృదయమందున్నట్టి దేమస్కరం
బాకార్యంబు మునెమ్మదిందలఁచి చేయంబూనియున్నాఁడ నిం
దే కాంతాప్రియముల్ విభుండు ముదముల్ దీపింపఁగా
వించుటల్
లోకంబందు విశేషమున్నదియె? నీలోనీవె యోచింపుమా.

మ. అన నాసుందరి రాజధర్మక వివాహంబేను వాంఛింప నీ
వనుమాటల్ ప్రియముల్ హితంబులనుమన్నించితిం
గాన నా
మనవిం జేకొను మార్షదైవవిధిగాన్యమాన్యంపు టుద్వాహ
మున్
ఘనతన్ మీరఁగ గోరుచుంటి సుమునెన్నా! మిన్నా ప్రి
మించియున్. 168

వ. ఇచటికనతి దూరంబున దివ్యాశ్రమం బొండుండు. నందుఁ
గశ్యపాది ఋషిసత్తము లున్నారలు మనమా తీర్థంబునకుం

జని వారిపురోభాగంబునఁ బాణిగ్రహణంబు జరుపు కొనం
దగు. నిదియ నా సంకేతంబు, నాయొసఁ గనుఁగొంచితివ
యేని యొనరింపుఁడన సుమనస్కుండు సంతసించి సీ
యుష్టంబు నెరవేర్తు నయ్యది యుభయులకు శుభదాయ
కంబని మాయకందోడుకొని యచ్చటికి 169

సీ. అనతి దూరమునందు నలరారు ఋషిమండ
లముఁ జేరి మునిమండలంబును గని
వారి పాదాగ్ర సుధారుణిఁ బిలచి వం
దనశతములఁ జేసి మనము లలరఁ
బ్రార్థించి రంతట రాజర్షి చంద్రులు
గశ్య పాత్రి వశిష్ఠ గౌతమాఖ్య
జమదగ్ని కౌశిక సంయమీశ్వర భర
ద్వాజర్షి చంద్రు లుత్తములు ఘనులు
గీ. దగి పవిత్రమై తనరు వి స్తరము నైన
యాశ్రమంబును గనినార మాత్మ నలర
జన్మ ఫలియించె ననిరి గా జముని కాంత
లందరి ఋషులఁ గాంచి యానందమొప్ప. 170

వ. అగస్త్య భృగు కౌండిన్య చ్యవన మరీచి భార్గవ శాండిల్య
రోమశ వామదేవ మహాదేవ వాసిష్ఠ పరాశర యాజ్ఞ
వల్క్య ఋష్యశృంగ శౌనక ముద్గలాది ముని వర్యులం
దరు సుమనస్క సుశీలలఁ గాంచి యాతిథ్యంబును స్వీక
రింపుఁడని కందమూలాదుల దైవప్రీతి నొసఁగిన సుఖా
సీనులై, 171

శా. ఆధిత్యంబుఁ గ్రహించి సంతసముగా నందుండ రాజర్షియుం
బ్రీతిస్ఫావితుండై మునీశ్వరులకున్ విందొప్ప భాషించి యీ
ఖ్యాతిన్ మీరు సుధారసోపమములై గంభీర భావంబులన్
జేతోరంజిత కార్యసాధనయు వాసిన్ మీర నిచ్ఛావిధిన్.
చ. వరమునిచంద్రమా! యిటకు వచ్చినకారణ మేమి? మాకు వి
స్తరముగఁ దెల్పఁ గోరెదము సంయమి చంద్ర! హృదంత
రాప్తముల్
గరము నొనర్ప నెంచెదరు గా మునివర్యులు గాన్యదత్తులై
ధరణి సుఖప్రదాతలుగ దా గమనింప మునీశచంద్రులున్.
తే. మునులు నటియించు వాక్యముల్ వినియు మాని
విభుఁడు మానిసింహులఁ గాంచి ప్రీతి వెలయ
వినయ మొప్పంగఁ బలికె భావితము హితము
మానులు వినయ యుతులు సమ్మాన ధనులు. 174
తే. వినుఁడి మద్వాక్య సరణి నో ముని వతంసు
లార! సుగణ పూజ్యాత్మ విస్తారులార!
మీరె మత్కార్యములఁ బూర్తి కోరి చేయఁ
దగిన వారలు గానెంతు ధన్యులార! 175
మ. అరవిందాసన నిర్ణయ క్రమముగా హర్షించి యే నిందు నిం
పరయన్ వచ్చితి సంకమీాకృపవివాహంబై శుభంబొందఁ దా
చరణాగ్రింబుల నద్ది వేద విహితాచారంబుగా నుండఁగా
గరిమం గోరితి నయ్యలార! ముని సింగాలంపు వాంఛించి [యున్. 176
క. ఇదె నా విన్నప మని స
మ్మద మొప్పఁగఁ బల్కి మాన ముదిరితుండై యా

సదయుల కడనున్నను వా
రిదఁగరుఁగు సుదుల వచించి § రిటులం బ్రీతిన్. 177

సీ. పదియాబద్ధము లాడి § పరిణాయ కార్యముల్
జరుపుచుందురుధీ § శాలురవని
నటు గాక మీాఁద లా § యజు నాజ్ఞ గొనినాఁ
మంటిరి మంత్రింబు § లన్ని మాకు
స్వాధీనములై యింక § శ్రమయేమి? మా కార్య
మనియెంచి చేయుదు § మయ్య పెండ్లి
ననిరి వారలుప్రీతి § నంత నా సుమనస్క-
ని బురస్కరించుక § నెమ్మి తోడ.

తే. బృహదరణ్యమ్మునకు వచ్చి § రెంతొ వడిగఁ
బెండ్లి పెద్దలు గానుండి § పెండ్లి సేయ
మునులై పూనిన మిగుల న § మ్మోద మొదవుఁ
గాదె నారద! సుగమ వి § జ్ఞానగాన. 178

ఉ. అంతట నారదుండు వినయాన్వితుఁడై పరమేష్ఠితోడ న
త్యంత ముదంబునం బలికె నా సుమనస్కు వివాహ మెట్లుగా
సాంతము జేసిరందు మునిచంద్రులు వాని కథారుచి ప్రవా
హామా
సాంతము నీది హర్ష మను నట్టి ఫలంబును గొందు విందుగన్

క. వినవిన జన్మలూరెడు కథ
లను మొదలిడి పూర్తి జెవి న § లరనీకయ యుం
డిన శ్రోత్రియార్త్రి నాపం
గను దరమా? దేవదేవ! § కమలప్రభవా! 180

క. అనవిని నారద! వినుమా?
ముని సుమనస్కుని వివాహ § మును వారెటులం
దొనరించిరో భాషించెద
ననఘా! వినుఁగేల? వక్త § కగుఁగథ నుడువన్. 181

—:: సుమనస్క వివాహము. ::—

సీ. మునుల యానతిఁబొంది § ముని సుమనస్కుండు
యమ్యను ప్రతుఁడాచు § నాశ్రమమున
నతితప శ్శక్తిచే § నట వివాహాసక్తి
ఘనకళా కౌశలుం § డును ఘనుండు
లోకోప కారి సు § శ్లోకాత్ము విశ్వక
ర్మను సంస్మరించు మా § త్రమున నతఁడు
వచ్చి నంబిలచిన § పనియేమి? యన నాతఁ
డనె నొక్క కార్యంబు § దనరు నదియు
తే. నీవ యొనరింప స్మరణచే § నిఖిల జగము
లగును దర్శనంబున గాని § దవనిఁగలదె
దైవ సముఁడవు హితుఁడవు § దైవకార్య
రతుఁడ విల సృష్టికర్తవు § గమణఁజెలఁగ. 182
తే. బదరి కాశ్రమ భూమి శు § భప్రదమ్ము
దివ్య భవనంబు లోకసం § దీప్తముగను
మహిమఁజెలఁగంగ నిర్మింప § మదిని మిమ్ముఁ
గోరినాడ నంచును దెల్పెఁ § గోరికలర. 183
చ. అన విని యెంతకార్య ముని § యా నిమిషార్థమునన్ రచి
యించె నేర్పుగా

ననుపమ దివ్య మందిర మ్మనర్ఘ మణి వ్రజశోభితంబునై
కనక విచిత్రితంబునయి కాంతుల నీనెడు సౌధరాజము౯
మునిజనముల్ ముదంబలర భూరి శుభప్రదనాక రాజము౯

వ. నానాలంకార చిత్రితంబును నంబర చుంబిత శిఖర విరాజితంబును నై బలభిన్మణి విరాజితంబగుటం జేసి యింద్ర సదనంబునుం బోలె నాగ మణి గణ విలసితంబగు కతంబున నాగనాథ సౌధంబునుం బోలె వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగ మరకతాది మణిస్థగితంబై రత్నాకర మందిరంబునుం బోలె సప్తప్రాకార మేదురంబై యలకా నగరంబునుం బోలెఁ గనులు మిరుమిట్లు గొనునట్టి మందిరంబు నిర్మింప నీక్షించి మును లెల్లరు నుల్లంబుల సంతసించిరి ఋషి తపశ్శక్తి సమార్జితంబులగు నష్టైశ్వర్య మయ సర్వసంబాములఁదులఁదూఁగ నంత. 185

సీ. సుమనస్కుఁ గాంచి ఋషులు ప్రీతి శుభముహూ
ర్తము నందుఁ బరిణయ క్రమకలాప
ముల స్వస్తి పుణ్యాహములఁ జేసి స్నాతక
నాందీ విధానంబుఁ బొందొనర్చి
విఘ్న నిరసనార్థ విధి వివాహమునందు
దేవతాహ్వానంబు తీరుఁ జేసి
వరనవ గ్రహపూజఁ బలిపూర్తిఁ గావించి
శుభవిధుల్ వాసిగా నభిమతముగ
తే. వేదవిధిని నా సుమనస్కు విభు సుశీల

లకుఁ బాణిగ్రహణంబు స ॥ ల్లక్షణముగ
నడపి రవ్వార లవ్వార ॥ నయ గతులను
నేపు మీరంగ నక్షత్రా ॥ రోపణంబు. 186

సీ. మునులందఱును జేరి ॥ మహానందనాదము స
మ్మోదమొప్పఁగ నందు ॥ ఋషులు మెచ్చ
శ్రీ సదస్యంపు లా ॥ శీస్సులఁ హర్షింపఁ
జేసిరి బువ్వంబు ॥ జెలఁగి చేసి
శేష హోమము బూర్తి ॥ జెలువొప్పఁ గావించి
నాకబలి నొసర్చి ॥ నయము మీర
నా వసంతుని పూజ ॥ నలరించి యభ్యంజ
నంబులు మంగళా ॥ కంబు గాను

తే. జేసి సంప్రీతి నుండిరి ॥ వాసిఁ గులుకఁ
బంచ భక్ష్యాన్నములఁ బిండి ॥ వంటకముల
భోజనంబులఁ జేసి తా ॥ మ్ములముల నిడు
కొనియు విశ్రాంతి నుండిరి ॥ మునులు ఘనులు. 187

తే. పరిణయోత్సవ కార్యంబు ॥ నవమునీంద్రుఁ
డగు సుమనసునకు హార్ద ॥ మలరె నుర్వి
జనులకును బెండ్లికార్యంబు ॥ సంతసంబు
గూర్పుచుండునే? తము బెండ్లి ॥ కొడుకు లనఁగ. 188

వ. వశిష్ఠాది మునుల కెల్ల వివాహ కాలోచిత వస్త్రాభరణ సత్కారంబులఁ గావించి మహాప్రాజ్ఞుండగు సుమనస్కుండు మధుర వాక్యంబుల వారలతో

సీ. మునిచంద్రులార! మీ ॥ ఘనకృపా కలనచే

తనకదా? జరుగు టు § ద్వాహ సరణి
వేదోక్త మార్గ సం § విహితంబుగను దాన
భవ దుదారత గాదె § భవ్యులార!
పరిణయంబున నెల్ల § భారంబు వహియించి
యాప్తబంధుల కన్న § నధికముగను
వియ్యంబు వారలై § వెలసి యిర్వురివంక
మర్యాద నందితి § రార్యవరులు.
తే. నాకు మీర బంధువు లాప్తు § లేకసరణి
హితులు గురువులు మిత్రులు § సతతమంగ
శక్రిమ విధాన దేవతా § లక్ష్యగుణులు
నిగమ వేత్తలు మీరెంచె § సుగము లెనగ. 190

... సుమనస్కుఁడు మునుల వరంబు లడుగుట. ...

మ. వినయంబొప్పఁగ విన్నవించెదను నా విజ్ఞప్తి నాలించి యో
ముని చంద్రోత్తములార? కూర్పఁదగు నా § మోదించి నా
వాంఛ నె
మ్మనమారంగులవృద్ధికార్యమును శ్రేయంబు జేసి సత్కీర్తి సం
దిన వారీ వరశిష్యచిత్తగతముం § దీరొప్పఁ గావింపరే.
తే. ప్రార్థనా యుతమైన నా § వాక్కు వినుఁడు
ఘనులు కూటస్థులైన స § జ్జనులు ప్రభవ
మందవలయు మా వంశంబు § నందు మునులు
గాన యాచింతు నాకోర్కె § గడన మెరయ 192
తే. సరవి మావంశజులకు నిం § పరయ వేద
విధివిధానక్రతువులు సం § ప్రీతి వెలయు

నటుల మీరెల్ల వరము లీ ॥ యంగవలయు
నా యభీష్టమియ్యది ముని ॥ నాథులార. 193

క. అని విజ్ఞాపించియు నా
మునిచంద్రుఁడు వారిమ్రోల ॥ మునియై నిలువం
గని వారందరు మోదం
బున ననిరిటు భూపిభుండు ॥ మోదము నందన్. 194

క. సుమనస్కా! నీ కోరిక
లమరంగ నెరవేరు నయ్య ॥ యనిరు త్తములా
యామినరు లందరు మునుల
స్వ మనోవాంఛల నొసంగ ॥ నవకల్పతరుల్. 195

మ. తగుమర్యాదల గౌరవించి మునులం ॥ దత్తత్తపో ధాముల్రం
పుగఁ జేరంగను సాగనంపె ముదమే ॥ పుర్ మీఁగ నిర్విఘ్నతన్
సుగమంబౌ వరకీర్తిదాయకముగా ॥ సాంపౌష్టి కార్యంబులం
దగనంతన్ మమునందఁ జేజనఁడు నే ॥ ధన్యాత్ముఁడంచున్ భువిన్

వ. మునివరులు లందరు వారివారి గేహములకుఁ జనినంత నా
సుశీలా యుక్తుండగు సుమనస్కుండు నిండారు మోదంబున
హర్మ్యంబుల నుద్యానంబుల విహరించుచున్నంత. 197

శా. అనుమోదంబున జంద్రశాలల లతా ॥ హర్మ్యంబు లందుఁ
దుఁ బ్రా
వన పేర్మంబుల శ్రీసుశీల తనతో ॥ వాసింప నానంద జీ
వన వారాసిని నోలలాడి నిరుతిన్ ॥ బంచాస్త్ర దివ్యప్రతా
పనుఁడై హర్షమునందె సంచితగతిన్ ॥ భవ్యానురాగంబునన్

—:: వసంతవర్ణనము. ::—

మ. మరుఁడుం బుష్పశిలీముఖంబులను నీ§మంబొప్పఁ జేఁబూనవి
స్తర మందానిలచంచరీక శుకముల్ § సైన్యంబు లై పాంథుల౯
గరిమ౯ సీతలగాన సూక్తి బరల§త్కృత్యం బొప్పనొప్పించుచుం
జెరహిం గాముకకాముకీజనులకిం § జెర్చె దీను లున్నారలే?

సీ. అలపలాశ సుమంబు § లాసంజె రాగంబు
నలయుంచు విరహుల § నాత్మ నేఁచుఁ
బల్లవారుణిమంపు § బ్రభలచే నారంగ
చూతకపిత్థముల్ § సొంపుసించుఁ
బనసదాడిమ శ్వేత § వరరాగ నవదళ
ప్రతతికళా దీప్తులు § రాణఁ జెలఁగు
వరమనోభవ రక్తి § వరమనోభవ తాప
మాపు మందానిలం § బందు వీఁచు.

తే. మాధవీవాసనంతికయను § మగువబట్టి
వనుల విహరించు సుమనస్క § పటిమ కోలఁదిఁ
దగుసుశీలాన్వితులు వసం § తము న విమల
గతులఁ గ్రీడించు టరుదె? లో § కంబు నందు. 200

వ. నానా పక్షి సమాకీర్ణ విచిత్ర వృక్షశోభితంబును సింహ శార్దూల నాగ భల్లూక లులాయ వనబిడాలాది వనమృగవ్యాప్తంబును మయూర హంస కారండవ చక్రవాక కామిత ప్రదంబును జలకుక్కుట క్రౌంచాది కలకూజిత విలాసిత వాపీకూప తటాక సంయుతం బయి దేవతోద్యాన సన్నిభంబగు నద్భుతోద్యానంబున గాంతాసమాయుక్తుం

డయి సుమనస్యుండు బ్రవేశించి. 201

సీ. ఏలా లతాజాల § వేలా కళాలోల
మల్లికా వల్లిసు § మానికరంబు
మాధవీ మధులతా § రాధికా వరమనో
హారలవంగ కుటజ § విరచితంబు
ఘనసుమ వ్రజరసా § కర్షిత షట్పదీ
గాన నాదబ్రహ్మ § ఘనరవంబు
ఫలరసాలోల సం § భ్రమ కీర పిక కలా
రవ చలత్తాపత్రి § రంజితంబు.

తే. వినుల మందార లానూన § విలసితంబు
యోగిజనమనో నిర్భల § యోగమార్గ
దర్శనంబు నై భాసిల్లు § దేవగేహ
మనఁగ నొప్పు న బ్రహ్మశా § లను వసించె. 202

చ. అతిముద మొప్ప సుందర § లతాలయ పంక్తి నివాస మిం
ప్రుత్తం
నతిశయముం దాను జేసె ముని § యోగిభార్యలభించియుక్ ముహు
మతిరయయి యున్నవాఁడు § వనమధ్యమునందున నై నగాం
ముుక్
ప్రతియయి నెల్లఁబుచ్చు యుగ § రాజని మేషముగా గతింపఁ
గక్. 203

చ. స్వరగుణ సంప్రసారిత సు § మవ్రజ సాయక పంక్తి కెంతయుం
బనువముఁ బోఁకడంచి రతి § భాసురతం దగెఁ గంటు వే? యూదే
వరసుర సాలశాఖల న § పార ముదంబున గోక దంపతుల్

దనుజులకుం బ్రియుల్ నియతిఁ దార్కొన జేసెద రిష్ట సంపదల్

సీ. తరుణి ప్రియార్థమై § పురుషాలి మధువాను
మనిపిల్చె కెమ్మోవి § నంటఁగాంచు
బ్రణయకోపము చెంత § రానన్న బ్రతిమాలు
నాథు నీహారణి పి § జ్ఞాన మరియు
రతి జయింపఁగ లేక § రమణుఁ గాంచఁగ సిగ్గు
చేఁపల నంచె హం § సియును గనుము
సుమరసంబును గ్రోలి § యూఁగుచు సౌఖ్య
తేఁటిజంటను గాంచు § భైరవ! నీవు.

తే. మదనయాజ్ఞ విరహి § మానిసులను బట్టి
మోహ మనెడు సరణిఁ § బూన్చి గాచి
కరముఁ బుట్టఁజేసి కామాగ్ని § రపిలించి
పాంథజన పశువప § బరఁగఁ బట్టు. 205

తే. చంపకీ నాసా § సరసిజో మాధవా
ర్ఘ్యర్ఘక్రతిము నగుచు § వరయశంబుఁ
గాంచెనని శుకపిక § గణములు గీర్తించు
విరహిజనుల కాధి § బెట్టి మిగుల. 206

చ. అనుచువిలాసవాక్యముల § నయ్యుయురీతుల మాసిపంచతుల్
మునుకొని కాలముం గడపు § పొందిక యాగిరిజాగిరీంద్రులో
యున సిరియుఁ ముకుందులన § నాశచియింద్రులనంగ మీనకే
తనరతులో యనంగను ము § దంబుననుండి రనంతకాలముఁ

... సంధ్యాకాల వర్ణనము. ...

సీ. మునులు సం § ధ్యాక్రియల్ ముందుగ నొనరించి

వరుణాలయంబున § వసుస మునిఁగి
కావిదోవతులందుఁ § గట్టినారని తోఁప
దినసుందరి వియోగ § మును భరింప
కలిదీన వదనయై § నెతఁ దపించిన నేత్రి
రాగంబు నాఁదోఁప § యోగితతుల
కితఁడ కాఁ గతియంచు § నెంచి చిత్తములు ర
క్తిమదోఁచెఁ బరుఁడు సా § ధింపవచ్చెఁ

**తే.** బరుల మొలఁగంగ రావంచు § పరిఖగాళి
నీడములఁ జేర రవియును § స్నిట మునిఁగె
నౌర తనువారి పోఁకడల్ § దాఁరఁజేయుఁ
గాదె? పరరాజులను నమ్మ § కాలమౌను. 208

ఉ. పల్లవ రాగరమ్య తరు § పంక్తులఁ బారులు కీరి తుమ్మెదల్
సల్లలితానురాగమున § సానిగ మాపడ రుఘంకృతింబులన్
మెల్లన మేళవింపఁగన § మేయగతిం దగఁజేయు గాన మా
చల్లని మాధవుండు విని § సంతసమంద ననుందసంగతిన్. 209

సీ. పొలములం బనులు సం § పూర్తించి కర్షకుల్
ప్రొద్దుగ్రుంకె వటంచుఁ § బోవుచుండ
బిల్లల మేతలన్ § విరివి ముక్కున బట్టి
పక్షులు వినవీథిఁ § బారుచుండ
దిన సుందరీమణి § తననాథుని వియోగ
మున నీలి చేలంబు § బూనుచుండ
మునులు మందేహార § దనుజులఁ దోలంగ
సంధ్యార్ఘ్యముల భక్తి § సలుపుచుండ

తే. సాంధ్యరాగంబు విరహి వి ♦ శ్వాస రహిత
రాగ మనఁ గరించుచునుండు ♦ రమణిఁ జెలఁగ
సంజె యాసన్న మయ్యె వి ♦ స్తారమునఁగ
నస్తమించెను దినమణి ♦ యప్పుడప్పుడె. 210

వ. ఇట్లు ద్యానంబున బ్రతిదినవిలాసంబుల నన్యోన్య ప్రేమల వెదఁజల్లుచు నుల్లాసంబున బ్రతిక్షణ నూతనానంద డోలికల దూఁగాడుచు నిరంతర మన్మథ క్రీడల నా రాజర్షి మిథునంబులు సాయంకాల మానవహల్ల మందిరంబుఁ బ్రవేశించి ప్రీతిమోదంబుల నలరారుచుండ నొకానొక దినంబున.

— గౌతమాగమనము —

తే. గంగ మును గంగ నడనెంచి ♦ గౌతముండటఁ
బయనమై మార్గవశమున ♦ వచ్చె నతని
పురము దక్షిణదిశంబున ♦ బోఁటువుఁ గాంచ
మునుల నీక్షింపఁ దమదారు ♦ మునులు రాఁగె. 211

వ. మెల్లమెల్లన బ్రవేశించినంత నాగతుండగు నతఁడు పాదు నీక్షించి సునసన్యుం డెంచిత మోదంబున నిట్లనియె.

మ. నరనాథా మునిపాదకంజయుగళిన్ ♦ బ్రత్యాహ్వానం జేసియున్
శిరమున్ దూఁచుకొనెన్ జలంబు గను ♦ వాసిన్ మీర నా
ధరణీనాథుఁడు సంయమీశ్వర పదో ♦ ద్యద్రేణుభక్తిన్ ధరా
వనులుం గీర్తిసుఖాయురున్నతుల సం ♦ పద్వర్తిఁ శోభిల్లెడిన్.

తే. అర్ఘ్య పాద్యాదు లర్పించి ♦ యాగ్రపీఠి
నునిచి గంధ పుష్పంబుల ♦ సునుతిఁ దాల్చి
బూజ లొనరించె యమిరాజు ♦ మోదమంద

రాజహృదయ సంప్రీతులై § ర్వడక యున్నె. 214

క. అనఘా! గౌతము మునివర!
మునిమండలమెల్ల సేమ § ముగ నుండిరె? పా
వనచరితతో విను పింపుము
విన వింటు మునీశ కుశల § విధము దెలంపన్. 215

తే. హారిణ పోతముల్ దర్భల § నంటఁగొరికి
సంజవార్చు వేళల మిమ్ము § నంచు కొనుచు
నాడు మంచు నె? సతతంబు § నయమునారఁ
దెలుపు మునిపుంగవ! మహాత్మ! దివ్య తేజ. 216

తే. మృగము లన్యోన్య వైరంబు § మాని లేక
మైత్రి నుండు నె? మీయాశ్ర § మములనెల్ల
గాక వేరున్న? వరఫల § కందమూల
ములటు మీయాసఁ దీరంగ § నెలయుచున్నె? 217

మ. అనఘా! మీరలువచ్చుటల్ సిద్ధలక § ల్యాణంబు మీదర్శనం
బన బాపాపహమౌను మీచరిత సే § వా మూఢనాజన్ము పా
వనమై యొప్పను మాగృహంబు శుభ సే § వ్యం బయ్యె నం
చుఁ మహా
జనమూర్తన్యుఁడు రాజమానిసుమన § స్స్వామిహర్షిం చెదిఁ

చ. అనవిని యాత్రపాదుఁడు సు § హాసమతి యాసుమనస్కుఁ గాంచి యి
ట్లనియెను లోకహార్దకర § మైతెన నాడు శుభప్రదోక్తులన్
ఘనసురపారిజాతములు § గా మునిచంద్రులులోక సౌఖ్యముల్
మునుకొని కూర్పఁగోపమున § కోటఁడఁ జేయుఁగఁ గాల
రుద్రులున్. 219

## ఆశ్వాసాంతము.

చ. అనుపమ ధర్మ కర్మ నియుక్తాత్మక రక్షణా! రాక్షస సేవ జీ
వనసంధన పుత్రి పౌత్ర పరివార బలవ్రజభక్షణా! మహా
మునిజన మానసాంబురుహభూషణా! వేదమతప్రచారణా!
దినమణిమిత్రశేఖరా! సుధీవరా! పింగళదేహా! శంకరా!

మత్తకోకిలావృత్తము.

వేదధర్మవిచార విగ్రహా! విశ్వదోషగుణాపహా!
నాదబిందుకళావినోదక! నాగకంకణ భూషకా!
పాదపంకజ రేణుపాలిత భక్తలోక శుభేరితా!
మోదదాయక! బ్రహ్మకుండన ముజ్జ్వలావని శోభితా!

క. శ్రీమద్గురువర గిరిజా
నాయక మాయా నవాహ నవభాగ సుకీ
రా మోదక! నిగమాగమ
తామిత! శ్రీ బ్రహ్మకుండ ఖలహారణ పవీ!

గద్య. ఇది శ్రీ మదాంధ్రాధ్యాత్మ రామాయణాది
గ్రంథప్రణేతయగు వేలమూరి జాన
కీరామ పరిష్కృతంబగు బ్రహ్మాం
డ పురాణాంతర్గత పర్వవైభవ
ఖండంబున బ్రహ్మానంద సం
వాదంబను ముక్తిచరిత్రం
బను నాంధ్రమౌక్తికపు
రాణము ప్రథమాశ్వా
సము.

# శ్రీ కార్తీక పురాణము.

## ద్వితీయాశ్వాసము.

క. శ్రీమాజనన మిత్ర
స్వామీ! రాజీవ మిత్ర ♦ భాసిత దేహ
స్వామీ! గంగా గౌరీ
కామీ! బ్రహ్మేశ! భక్త ♦ కామిత వరదా.

వ. నారదమునిసు బ్రహ్మదేవు నరసి యుంచితానురాగంబున
నిఱె. ౨

మ. జనకా! గౌతముఁడెట్లు సత్క్రతులకే ♦ జ్ఞానంబు బెంపారనా
తనితో నేమనె? నేవ్రతంబులను మో ♦ దంబొప్ప విన్పించె నే
ఘనయాగం బొనరింపఁజెప్పెఁ, గథలే ♦ కల్పాంతమందున్న వా
చనిభాషించె, నెఱుంగఁ జెల్పఁగదవే! ♦ సత్యప్రభావోదయా!

క. అనవిని యరవిందాసనుఁ
డనె నారద! నాకుఁ గాల ♦ యాపన జేయం
గనువచ్చితివా? విను మై
నను సుమనస్కుని నికేత ♦ నంబున నతఁడున్. ౪

వ. వసియించి యున్నతరి సుమనస్కునొక్కనాఁడేకాంతంబున
బిలిచి యిట్లనియె. 5

...: గౌతముఁడు పౌండరీకయాగ మొనర్పుమనుట. :...

క. సుమనస్క మహాయోగీ!
సుమనః పరిపూజనీయ ♦ శుద్ధాత్ముఁడవౌ
ట మహాగోప్యము గలదని
ప్రేమందంబున నీకుఁ జెల్ప ♦ వచ్చితి నిటకున్. 6

క. అనవిని యా వాక్యములన్
మునితో సుమనస్క మహాని ♦ మోద మెలర్పం
గను మధురోక్తుల భాషిం
చెను గార్య ప్రేరకోక్తి ♦ చిరమధుర మగున్. 7

క. ఏమి రహస్యం బదియును
బ్రేమను నిగదింప మిమ్ము ♦ వేడెద యోగి
స్వామీ! గౌతమ! ముని వా
గ్ధామంబులు లోకబంధ ♦ కార్యంబు లెసఁగన్. 8

క. అనవిని సుమనస్కునితో
మును గౌతమసంయమి యనె ♦ ముఖ్యోక్తు లటం
చని గోప్యము వినుమా? లో
కనిర్మల శుభప్రకార ♦ కార్యం బదియున్. 9

క. విను పౌండరీక మనియెడు
ఘనమగు క్రతువొండు ధాత్రిఁ ♦ గలదదియుం బా
వనమైనది సర్వఫలద
మనఘా! దేవప్రియంబు ♦ నగు సద్దానన్. 10

క. దాని నొనర్పంగ నర్హుండ
వౌ నరనాథా! యశంబు ♦ నొందెదు నీవా
మానిత యాగముచే నని
వానిసుధాకరుండు గౌత ♦ మ మునినాయకుండున్. 11

ఉ. ధరణీశ యిదానికొక్కటి కదు ♦ దారుణ విఘ్నము గల్గియున్న దో
నరవర! విఘ్నవారణము ♦ సల్పక పూర్తిగఁ జేయవచ్చు భూ
సుర పరమార్థ కార్యములు ♦ నూటికి నొనర్పంగ నీనివిఘ్నముల్
గరిమ నొనర్చు రక్షసులు ♦ గాంచుచు నుందురు పాపచిత్తులై.
—౧౨—

ఉ. అని మునిసత్తమాని విని ♦ యాగసమాప్తికి విఘ్నకారులా
దనుజు లెవ్వ రందు? మానినరా! ♦ దాని ప్రతిక్రియ యెట్లొ! విస్తరిం
చిన నను [illegible] నలుపు ♦ జెల్లును తాపస్విసత్తమా [illegible]
యనుమనగు మార్గదర్శకులు! ♦ యామిగ [illegible]! యమంగుణా

వ. గౌతము మునీంద్రుఁ డిట్లనియె. (బలిష్ఠులన్

చ. కృతయుగమందు ముందుజన ♦ యించిరి రాక్షసులిద్దరుద్భటా
స్మృతిరిపు జానుమండలను ♦ మండలనామకు లాని వాచనల్
ప్రతిభట వీరసింహములు ♦ బాహులు హస్తులు లోకకంటకుల్
జతురులు సాధుబాధకవి ♦ చారములన్ సునిశ్చయ భూపతీ

ఉ. త్రిపురమందు వారలు సు ♦ ధీరత వాసమొనర్చుచుండు దా
తపనములన్ సుదాంతకు లు ♦ దారశరీరులు వీరవర్యులున్
విప్రులఖలులల్ బలాఢ్యులు న ♦ వీన తపోవ్రత నిష్ఠతాత్ములున్
త్రిపురహర ప్రభక్తు లయి ♦ తీరుగనుండెడు రయ్య భూపతీ! 16

— జానుమండలులు తపం బాచరించుట. —

మ. బలవంతుండగు జానుమండలుడను దే ♦ వద్రోహి సాధాక్షరో

జ్వాలచిత్తంబున మేరుపర్వతమునకు ♦ సాధించెభక్తిక్రియం
గలలోకంబులులోకనాయకులునుం♦గంపిల్ల దేవావళుల్
విలయంబంచని బీతిఁజెందునటుగా♦పిలైనయోగంబులన్.

వ. ఆమేరుగిరీంద్రమ్మున నానా వృక్షలతావిరాజితంబును నా
నాపక్షిరవాకులంబును యక్ష కిన్నర గంధర్వ సిద్ధ సాధ్యా
దిత్య గరుడ కింపురుష నాగ నభశ్చర సేవితంబును
వియద్గంగా పరిపూరితంబును రసాల నింబామలక కింశుక
చంపక తాళ తమాల హింతాల లాశోక హింగుపాదప
మధూక బంధుజీవ కపింజ కపిత్థ తక్కోల కేతకీ పున్నాగ
పిచుమంద మందార పనస ఖర్జూర బదరీ నగవ్రజ విలసి
తంబును నై మనోహరంబగు మేరుశృంగము నానాదించి
యతిప్రయత్నంబున నొక్క విజన స్థలంబున దపోయో
గ్యంబగు వనంబు నాక్రమించి తపంబొనరించె నెట్లంటేని

తే. ఇంద్రియ దశకంబును నిగ్ర ♦ హించి మించి
తపము నొనరించెఁ బెనుకాల ♦ మాపరమింప
కుండ జాని మండల దాన ♦ పుండు నియతిఁ
దగు మనోనిగ్రహంబున్న ♦ దగు తపంబు 19

తే. గ్రీష్మకాలంబు ప్రాప్తింపఁ ♦ గీర్తిఁ దనర
నల చతుర్దిక్కులందున ♦ నగ్ని నునిచి
పంచమాగ్నిగ భావించి ♦ భాస్కరు నట
దుష్కరంబైన తపముచేఁ ♦ దొడఁగె నహహ. 20

చ. అనల చతుష్కమధ్యగతుఁ♦డై రవిపైనిడిదృష్టి నాడులన్
ఘనముగఁ గట్టిపెట్టి దశ♦కంబగు ప్రాణములన్ నిరోధమే

పున నొనరించిధ్యానము స♦మున్నతిఁ జేసి సమాధినిష్ఠఁ బా
వనతర బ్రహ్మమార్గమున♦వార్యగతింగనుచుండె నెంతయున్

చ. వరము నిరామయుం బరము♦పావను నిర్గుణునవ్యయాత్ము స
ద్గురుఁ ద్రిజగద్విధాయకు న♦కుంఠితతేజుఁ బరేశు నీశు వి
స్తరకరుణాలవాలు విభు♦శాంతు ననంతుని నిత్యు హార్ష సం
భరితు మహానుభావు నతి♦భక్తి భజించె సముంచితస్థితిన్.

సీ. వేదాంతవేద్యుని ♦ విభు నప్రమేయుని
విశ్వేశుని బురాణు ♦ విశ్వనుతుని
సత్యుఁ జిదానందు ♦ నిత్యాత్ము స్వప్రకా
శవిశాలు భక్తవాం ♦ ఛానుకూలు
విభుధార్చితాంఘ్రిని ♦ విశ్వయోనిని మహా
కల్యాణగుణరాశిఁ ♦ గమలవాసు
విజ్ఞానదీపుని ♦ విశదాత్ము వేదవే
ద్యు శరణ్యు నానంద ♦ యోగజనకు

తే. దేవదేవు విశాలాత్ము ♦ దివ్యతేజుఁ
గోటి సూర్యప్రతీకాశుఁ ♦ గువలయాంగు
దివ్యరత్నవిభూషితు ♦ దివ్యవసను
నీవిధంబున ధ్యానించె ♦ నింపు మీఱ. 21

తే. దివ్యగంధానులేపను ♦ నవ్యయాంగు
జానుమండల దైత్యుండు ♦ మానసమున
నుంచి నిశ్చలాసన ముందు ♦ నించుగాను
విమల యోగంబు నొనరించె ♦ రమణఁ జెలఁగ. 24

ఉ. ఆగతశీతకాలమున ♦ నంబుల నిత్యకృతాసనుండునై

యోగవిధిం దపంబు లన ♦ ముత్తమ రీతినొనర్చి వాయుసం
యోగమునన్ గిరీంద్రశిఖ ♦ రోన్నతభాగము నందు నుండి ని
ష్ఠాగతి నీక్షమాణజన ♦ సంతతి కచ్చెరువౌను దోఁపఁగన్.

క. అనువుగఁ బ్రాగ్విస్తృతా[illegible]ం
బున గిరిశిఖరంబునందు ♦ ముఖ్య నివాసం
బని తపమొనరించును యో
గనిధానముగాఁ బరేశుఁ ♦ గాంచెను బ్రీతిన్. 26

క. వరలంబికాఖ్య యోగము
చిరకాల మొనర్చెఁ దెలియఁగ ♦ జన్మాద్వయుతం
బరమాత్మను గాంచఁగ సుం
విరోధి జగతీ నిరోధ ♦ విమలాంస్వాత్ముల్. 27

వ. ఈ విధంబున భువనంబు లుపాకుచందంబున దపంబుఁ గావించుచుండె నంత.

—: ఇంద్రుండు జానుమంతుని తపము భంగముఁ జేయ నప్సరసఁ బంపుట. :—

తే. జానుమంతుల దానవ ♦ చక్రవర్తి
తపముచే దేవలోకంబు ♦ నుపహరింపఁ
జేయువిధము దోఁచక నాకి ♦ చిత్తచలన
ములయి కడుభీతి భువనంబు లలుకుచుండె. 29

చ. అరసియు జానుమంతునిని ♦ యద్భుతచర్యలనస్మదీయభా
సుర సురపాలకత్వమును ♦ జూరఁగొనంగ దలంచె నంతని
ష్ఠురమగు చింతనింద్రుఁడును ♦ ధాయధనైచె నెంచి నందుఁబో
గరిమ వహించునచ్చరసు ♦ ఖంబొసఁగూడునటంచు నెంచెదాన్

ఉ. నాపదముల్ హరించుటకు ♦ నారితముల్ సురవైరు లేపునం

దాపసులెల్ల శంకరవి♦ధాతలు వారువరించు వాంఛలం
బ్రాపయితీర్ప నాకొక ని♦వాసములేక తపించుచేఁ గడున్
నాపరితాప మాపఁగల♦నాథుఁడె లేఁడుగదా? తలంపఁగన్.

వ. అని చింతించుచు జానుమండలు దపం♦బొవంతిగాకుండ నెం
చెను విఘ్నంబొనరింప నాఘుపుల గా♦సింబెట్టువారిన్ జగం
బున బాధించుటవారికార్యముల సం♦పూర్ణంబుగాకుండఁగా
ననుఁబొందంగఁదలంచుటుత్తమము ♦కాదా? నారదా! సం
యమిరా! 32

క. పరిరక్షణీయ కార్యము
గరిమన్ యోచించి యుక్తి ♦ కొఁదగు సరణిం
జరియించుట నిత్యముకా?
సుర నర ముని పంక్తికెందు ♦ సుగమం బదియున్. 33

చ. నిరుపమ లీల నిట్టుకృత♦నిశ్చయుఁడై త్రిదశేశ్వరుండు న
చ్చర వెలఁదిన్ సరోజకల♦సన్నయనం జెలినూర్వశిన్ మహా
సురుకడకంపి సందపము♦సూటికి నశింపఁగఁ జేయు యోగ్యురా
లగయా నటించు నెంచె పిదే♦తాత్తుఁడు దేవవిభుండు నెమ్మదిన్

సీ. నీల జీమూత స ♦ న్నిభ కబరీభర
నిరుపమాకార మా ♦ నితచరిత్రి!
యర్ధేందునిటల ర ♦ మ్యప్రభా పూర్ణచంద్ర
నిభాస్య♦ భ్రూలతా రంజితాంగి
శతపత్రదళనేత్రి ♦ చంపక నాసయు
వరకంబుకంఠి శ్రీ ♦ వర్ణకర్ణ
మణికుండల సువర్ణ ♦ మణిభూషణాంచిత
వరమృణాలభుజ సుం ♦ దరవిలాస.

తే. కుందరదన గగన ♦ సుందరోపమమధ్య
కనక రత్నరచిత ♦ ఘనవిభూష
చారుమూర్తి బహు ♦ సద్వల్లరీ సుభ
దరి రమణీయ గాన ♦ రచితవాణి. 35

సీ. కాంచనమయము లౌ ♦ కలశంబులనుమించు
పృథుపీన కుచములు ♦ వెలయు దాని
గంభీర నాభిచేఁ గరమొప్పి ♦ శ్రోణి భరాలస
గమనయై ♦ యలరు దాని
వర కదళీస్తంభ ♦ వలదూరుయుగ కాండ
ములచేత నొప్పారు ♦ చెలువు దాని
గమకంబు లనుదోలఁ ♦ గల రూపుచిర జా
నుల సౌరు నీటుగా ♦ గుఱుకు దాని.

తే. విమల ముత్తూర కాహళి ♦ విలసి తైక
శాలి గర్భాభ జంఘల ♦ సౌరు దాని
గింకిణీ కటక సుపాద ♦ పంకజముల
దాని సూర్యశ్రీ వర్ణింపఁ ♦ దరమె మనకు. 36

సీ. మెఱుఁగుఁదీఁగల మించె ♦ మేలు మాఱెడు మేన
బద్మగంధవిలాస ♦ పద్మగంధి
కందర్ప విద్యాపరి ♦ కౌశల సురలోక
మోహినాసక్తికి ♦ ముద్దులాడి
కార్యసాధన మదుఁ ♦ గావించునని యెంచి
యార్యశిం బిలిపించి ♦ యురుతరాప్త
బాకశాసని యిట్లు ♦ భాషించె మృదుసూక్తి

లను సుధ జిప్పిల్ల ♦ నను ముదమున.

తే. దేవహిత ముత్తమంబైన ♦ దీ విధంబు
కలిగె నీచేతఁ గల సౌఖ్య ♦ ములు దలంప
సురల కనుకీర్తిఁ గొన్నావు ♦ సుందరాంగి
యూర్వశీ! నిన్ను నుతియింప ♦ నర్హుఁ గలరె. 37

శా. నీవినే నిగదించు కార్యము నటన్ ♦ నిర్ణిద్రితం జేయుటే
దేవవ్రాత సుఖైక మూలమగు నెం ♦ తే వాసి నీకొంట నీ
హా! వేశ్యాంగన వంచు నాట్య మదన ♦ వ్యాపార చిత్రంబులం
బ్రావీణ్యంబును జూప నీవ లఁబడన్ ♦ రాకుండు వారుందురే!

తే. జానుమండలుం డను దైత్యు ♦ చక్రవర్తి
మేరుగిరిఁ జేయు చున్నాఁడు ♦ ఘోరతపము
దత్తపో విఘ్నమును జేయఁ ♦ దరల వలయు
నమరులకు మేలు నీకు శ్రే ♦ యస్కరంబు. 39

తే. అతిమనోహరం బగునట్టి ♦ యా గిరీంద్ర
శిఖరి జానుమండలు దైత్యుఁ ♦ జేరి యెటుల
నైన దత్తపో విఘ్నమా ♦ నటులఁ జేయ
నర్హురాలవు తప్పదీ ♦ నరుగ కంచు. 40

క. ఆసుర వేశ్య దేవవిభుఁ ♦ డాడిన సూక్తుల నాలకించియున్.
వాసవు నానతిం గొనియు ♦ వందన మొప్పన జేసి యిట్లు వి
శ్వాసము మీరఁ బల్కె విల ♦ సన్మృదు వాక్కుల మీ
యానుజ్ఞయే
వాసినొనర్తుఁ దత్ఫల మ ♦ వశ్యము దైవముకూర్చునిచ్చగన్.

తే. ఇటు బలారాతి యాజ్ఞఁ దా ♦ నింపుఁ గొనియు

సకల భూషణములఁ దాల్చి ◆ సొరుగాను
రవిసమాన విమానంబు ◆ రయము నెక్కి-
యుదిత మన్మథయై యేగె ◆ నుధృతముగ. 42

వ. నానా పుష్ప ఫల విరాజిత తరులతా సమాహితంబును మంధమారుత శోభితంబును సకల రత్నరుచిరంబు నగు సమున్నత మేరుశృంగంబు బ్రవేశించి. 43

—:: ఊర్వశి జానుమండలు చెంతకరుగుట. ::—

మ. నవవిల్తుఁ బరభక్తి వెంటఁగొని నా◆నాపుష్ప సంసక్త పా
వన మందానిలభృంగకీరగణముల్ ◆భావించి మంత్రాంగముం
ధని రాగానుగ వేణుగానమున మో◆హంబంద దిగ్వారముల్
ఘనతల్ మీరఁగ జానుమండలుఁగనం◆గా నేగె శీఘ్రంబునన్.

సీ. అళులార! మీర లీ ◆ యాతినాదమును మించి
గానంబు పిందుగా ◆ గరప వలయు
లతకూనలార! యీ ◆ యాతిమునో దర్శిమాగ
మున నల్లిబిల్లిగఁ ◆ బెనఁగ వలయు
మీన కేతన! మాని ◆ మానసాప్త ఫలంబు
నిను జెంద నొనరింపఁ ◆ జనఁగవలయు
మలయ మారుతమ! యీ ◆ మహనీయు తపము స
దాగతి గాంతగాఁ ◆ దనుప వలయు.

క. పుణ్య జనుల కెందుఁ ◆ బురుషోత్తమ ప్రాప్తి
కామ జనక దృష్టి ◆ కాక దైన
హితము గాదటన్న ◆ వ్రతమేల మీరైన
శుకములార! దెలుపఁ ◆ జూడ వలయు 45

14-9-87
LIBRARY

ఉ. శారిక కీరముల్ మధుర ♦ సద్రవ సూక్తులఁ గా[illegible]సూ తము[illegible]
సారెకుఁ జెప్పి యేసరణిఁ ♦ జాలుకుఁ దెత్తురొ [illegible]మండలిన్
వారిజ గంధులంబడ న ♦ వారిగ మారుఁడు బు[illegible]
గూరిమి వేయువాఁడుతమి ♦ గూడఁబడున్ మన వెంట దాసుఁడై

తే. అటులఁ దెరులతా జంతు ఖ ♦ గాళిఁ బిల్చి
మన్మథుని వేడి వరమంద ♦ మారుతంబు
నప్రమత్తత నుండుమం ♦ చని వచించి
నగువ వలపించు వేసంబు ♦ దగధరించి. 47

వ. ఎట్లు కేలకు జానుమండలు బింకమార్చి బిడౌజునకుం గల గలయిక్కట్టు దీర్ప నలయునని యనంత రత్నరుచిర శిఖర విరాజిత తపోవనంబు బ్రవేశించి. 48

తే. ప్రకృతి చిత్రంబులను గాంచి ♦ భావవివశ
యగుచు యతిసిగ్రహంబున ♦ కరయ మనకు
నీడు గాదంచు వలెఁద్రైన ♦ నీడు గాక
యొందుఁ బోఁగలఁడంచుఁదా ♦ నెంచె మదిని. 49

సీ. అచలాసనారూఢు ♦ నత్యుగ్రశ్రీ సమలబ్ర
హ్మజ్ఞానయుతు నిరీ ♦ హాత్ము నిశ్చ
లాత్ముని విజితేంద్రి ♦ యఖ్యాతు దనుజుని
జానుమండలుఁ గాంచి ♦ స్వాంతమందు
విస్మయం బందుచు ♦ వివిధయోచనలు ద
న్నలుముంగ నీక్షింప ♦ నదరిపడుచు
మానసంబున జింత ♦ మరిమరిఁ దూలింప
వచ్చినకార్యంబు ♦ భంగ మగునొ.

తే. యేమొయని యూర్వశి మదిని ♦ భీమమైన
బెంగబడి యిట్లుచింతించె ♦ వివిధ గతులఁ
గార్య యత్నంబు నొనరించి ♦ కాద టంచు
భయము కలిగిన నదికాదు ♦ వాస్తవముగ. 50

తే. ఇతఁడు మహాసియుఁడీతని ♦ నేఁచ నేరి
కగును పనిబూని చేతఁగా ♦ దంచు ముందె
పరుగు వారుటు నీచమౌ ♦ పని యటంచు
నెంచె నూర్వశి కాఁగల ♦ దెదియు దప్పు. 51

వ. కృతనిశ్చయురాలై. 52

క. సురహితకార్యంబిది యా
సురనాథుని యాజ్ఞ నేను ♦ సురవేశ్యను భా
సురగతి సురకార్యము వి
స్తరతం బసి బూనఁగాదె ♦ చక్కఁగ నదియున్.

ఊర్వశి జానుమండలుని గాంచుట.

చ. ఉరగతియాచనల్ సలిపి ♦ యూర్వశి వేగము జానుమండలా
సురుని సమీప భూమికిని ♦ సూచిత కామతటిల్లతాకళా
స్ఫురదరు లోకమోహన స♦మున్నతి కాంతి మనోహరాకృతిన్
బరగున జేరె వేశ్యలు శు♦భవ్రతభంగ విలాసకారిణుల్.

తే. మును మనోహరంబైనట్టి ♦ పూర్వరంగ
సరణి నాసాదనమొనర్చెఁ ♦ జక్కఁగాను
గార్య సంపూర్తి గాకున్న ♦ గాని మొదల
నన్నిసమకూర్చు టుత్తమం ♦ బెప్పుడెడల. 55

సీ. ముఖవీణ వాయించె ♦ మోహింప జగములు
ఘనశక్తిఁ జూప బం ♦ గారు బొమ్మ
సకలాభినయశాస్త్ర ♦ చాతురిఁ జూపించె
గురుగురుప్రతిభ న ♦ చ్చరపుఁ గొమ్మ
యతిమనోహరవృత్తి ♦ నమలగాన మొనర్చె
శిలలను గరఁగించు ♦ చెలువ మమ్మ
ప్రతిదిన సహవాస ♦ రమణీయ కళనించు
నభ్యాస మొనరించు ♦ నద్దిరమ్మ
తే. చూపు తూఁపుల దర్శన ♦ సుఖచిరాప్తి
స్పర్శ నాలింగ నాదిక ♦ భావజన్మ
సముద యాకార కార్యంబు ♦ సఫలతఁ గనఁ
జాల కూర్వశి చింతచేఁ ♦ దూలె మిగుల. 59

మ. అనయంబుం మునులం దపోనియతులం ♦ వ్యామోహ మం
దించి కీ
ర్తిని గన్నారమటన్న మాట లసదా ♦ తిరమ్యో దేవేంద్రు నే
మనియో యాక్షేపించె నేఁ గార్యసాధనముఁ ♦ జేయంగలు దీనంచు న
న్నను మోదించిన గౌరవంబు వృథయై ♦ హాస్యాకృతిం జెందితిన్
మ. ఇఁక నింపుండి ఫలంబు లేమ శిలతో ♦ నెన్నాళ్ళు మోహక్రియల్
ప్రకటింపంబనిగొందు నిందరిసభ మ ♦ ర్యాదా సమేతోక్తులన్
సకలంబుల్ నెరవేర్తు వినుచు నన్ ♦ సన్మానముం జేసి వా
రక బంపించిన నాటి పెత్తనము దూ ♦ రం గూడె నీనాటికిన్.
మ. అని చింతించుచు నూర్వశీరమణి దుః ♦ ఖాక్రాంత దీనాననం
బున దేవేంద్రుని గాంచ నేఁగుటకు నా ♦ మో మెక్కుడిం దుండ నీ

తని యోగంబును బాదుగఁ జేయఁ దరమా ♦ కాధ్యంబు రెండింట గ
గ్గొనుదుఃఖంబికఁ జచ్చిపోవుటయొ ♦ మేలే కాని రాదన్యునే
క. ఘనసంపాదిత యశముం
జను కాలము వచ్చి చెడిన ♦ జచ్చిన మేలే
యనిపించును మనుజుల కిం
దున సురలైనఁ దలంప ♦ దోఁచునె చెప్పుమా. 60
మ. పురుషుల్ మోహలఁ జేయు సుందరుల నే♦పుల్ మీరఁ బ్రత్యంగ సుం
దరతల్ సుందరుల స్తనానుషులు న్య♦స్థంబయ్యె నేసంయుతన్
సురవేశ్యల్ ముని యోగము జెరుపఁగాఁ ♦ జోటింపఁ జెంతే మహా
సురులఁ బోపింపు తెదీయు యోగము దియే ♦ సూటించి బ్రివర్తించెనో
క. సురనాథోత్తులఁ జేయుక
సురనాథుని గాంచుకట్లు ♦ సురలోకమునం
జరియించు కట్లు నేనని
పరిపరి విధములఁ గృశించె ♦ భామామణియున్. 62
శా. ఏ నీమాట వచింప నింద్రవిభవం♦ బెసుగానో యామీఁదనా
మానింద్రుల్ సురులుల్ మదిన్ వెతలచే ♦ మానంబు గా పాడురో
దీనత్వంబున నెందుఁబోవుదురొ యీ ♦ దీనంబునౌ వాక్కుచే
నేనే యిందరి కిన్ని కష్టముల కిం♦ కేమూల మౌనుంగదా.
క. సురనైరి శపంబు ఫలిం

ప రవంతయు నైన దాన • భావించెజీ నా
సురనాథత్వము జెడఁగా
సురమునులకు మాకు నిల్వఁ • జోటుదియు కదా. 64

వ. దీనవదనమున నాయకు మదిఁ జిన్నబుచ్చుకొని. 65

ఉ. అందర లోక మోహిత గు•ణాన్విత పేరని గౌరవించి న
న్నందరి ముందు దేవవిభుఁ•డాత్మ ముదంబున బంపినట్టి యా
నందము వమ్ముఁ జేసె విధి•నాదగు జన్మ వృథా యమానుషం
బంది మృతింపకుండ మను•టాయెను రోగము లేని వేదనన్.

క. ఇటుఁబ్రిత్వహ యోచనలం
బటుతరముగ గొలఁదినాళ్లు • వనితామణి యా
చ్చట జానుమండల మహా
ద్భుట తపముం జెరుపఁగాక • తల్లడ పడుచున్. 67

క. వెలవెలఁ బారెడు మోమున
వెలచేడియ యిందుఁ్రికడకు • వెడలెను యత్నం
బిల ఫలియింపక చనువా
రల కూర్ధ్వగతులు లభింప • రావుతలంపన్. 68

క. వేలుపుసానియు కావున
వేలుపులం గాంచనేఁగ • వేడబ మెటులో
నోలిన్ స్వస్థానమునకుఁ
జాలుగఁ జనఁ దప్పదెంత • సాహసియైనన్. 69

... ఊర్వశి యింద్రునికడకరుగుట. ...

సీ. సౌధమం డలముల • జానొందు నమరావ
తీ పురి వెసఁ జేరి • దేవవేశ్య

తన్మధ్య రత్నసం ♦ తతిచేత భాసిల్లు
నమరాధి నాథు సౌ ♦ ధాంతరమున
దేవతా సేవ్యమై ♦ దివ్యరత్న శుభాఢ్య
సింహాపీఠమున శ ♦ చీ విభుండు
దిక్పతుల్ గొలువంగ ♦ దివ్యర్షి గణపరి
వృత సనాశ్రితుండు ♦ వెలయుచున్న
తే. గాంచి యభినుతించియు సిగ్గు ♦ కన్నుగప్ప
దైవవిధమున కార్శ్యసం ♦ తాప మంద
గార్యసఫలత గానట్టి ♦ కాతరమున
దైవవిభుతోడ నిట్లనె ♦ దలనువాల్చి 70
తే. తత్తపోవిఘ్న మొనరింప ♦ వరముగాని
దానవనముచు మీ మోలసి ♦ దాన నగుచు
విన్నవింపంగ మోసము గా ♦ చెన్న నసియె
నీశ్వరాజ్ఞ లేని పనులెం ♦ దేనికావు 71
తే. తామరస నేత్రిలిఙ్గబు ♦ దాలు మునుల
టంట నేటికి నమ్మరయ్యె ♦ నన్నికాల
ములోక గతి నమునవు దేవ! ♦ పూజ్యచరిత!
పాకశాసని! యింకి నేమి ♦ పలుకవలయు. 72
మ. వనజాతాస్త్రకుఁడాతనిం గని భయ♦భ్రాంతిం బరంగత్తేమా
ఘన సంగీత నటద్విలాసములటం♦గార్యంబు లేదయ్యె నా
తనితో నండినఁగాంచు నారలకదే♦ధర్మంబు బ్రాపించు నే
మనెదన్ నానవ! యుష్మ దిష్టముగఁ జే♦యన్ వచ్చు నిశ్చిం
క. తెనవంతె ఘనతచెడిపో 

వును మానవిహీన మానను ♦ పూర్వుల మర్యా
ద నశించును కడు నీచం
బనిపించును పరులసేవ ♦ లనిశము ధరణిన్. 74

క. పనిచినపని కాకున్నను
జననాథుని దండనంబు ♦ శత్రుత్వంబున్
దనరించు సేవనలచే
జనుఁడుత్తమగతికిఁదప్పు ♦ సత్యము ధరణిన్. 75

వ. ఇంకఁగొన్ని యుచ్చటి విశేషంబుల నక్కాణించెద సావధా
నముగ వినుఁడు. 76

సీ. చిలుక పల్కుల కర్ధ ♦ ములు లేనికతమున
మదికెక్కవట జాను ♦ మండలునకు
బవసరోద్ధత సీత ♦ పవనుని చర్యలు
మదికెక్కవట జాను ♦ మండలునకు
బ్రిణవ నాదవినోద ♦ పశతి మా గీతంబు
మదికెక్కదట జాను ♦ మండలునకు
వని దా జరించుట ♦ వనితల తగులన్న
మదికెక్క దట జాను ♦ మండలునకు. 77

తే. నతనుఁడగుటచే సతన ము ♦ న్నాద నెఱుఁగ
ననియు నతని పజ్జను జేరి ♦ ననుటఁగాంచ
నతను మైత్రి దూరంబుగ ♦ నడవిఁబట్టె
మహిని మదికెక్కదట జాను ♦ మండలునకు. 78

చ. అనవిని యూర్వశీ వచన♦మంతయు శక్రుఁడు జేయు కార్యమె
మని కడువిస్మయవ్యధల ♦ నన్నిదెసల్ పరికించి దేవతా

గణములఁగాంచి భీతువడి ♦ కాలము బుచ్చఁగమూఁడు బం
తులున్
వనజభవుండు బ్రాసెఁదిను ♦ వంకటమిందక కుందికుందియున్

ఆ. మూఁడు నాళ్లకొక్క ♦ ముని తపోభీతిచే
గిరుల గుహల దరులఁ ♦ దిరుగుటనిన
నిందప్రిపదవి కేమి ♦ యింపు వాటిల్లునో
తెలియఁజాల నైతిఁ ♦ దీనిగాను 80

వ. విని యింద్రుండు బెండువడిన మనంబున నూర్వశిం గాంచి యిట్లనియె.

క. వెలఁదీ! నీచేఁ గాని ప
నులు నాకలవియగునా? వి ♦ నూతన గీతం
బులచేఁ బ్రపంచ వృత్తుల
కలువుం గాకున్న సింక ♦ గతు లెట్లొక్కో. 82

క. ఇఁక జ్ఞానమండలాఖ్యుని
సుకరంబుగ గెల్చుటెట్లు? ♦ సురనాథతయుం
బ్రకటితగతి నిల్చెడు న
ట్లొక రోగము లేనివేళల ♦ నుడుకఁగ పలసెఁ 82

క. ఇఁక సరవిందాలయుఁడే
నికరంబుగ నాపదలను ♦ నిల్పఁగ నితరుల్
నికలంబు నందువారలె
యకలంకత నెంచ నంచు ♦ ననుకొని యాతఁడున్. 84

క. జేజే వెలవెలఁదిని వెన
జేజేయొకివిూఁడు బంపి ♦ చెచ్చెర నలుసం

వేఁడెరఁ జనుఁడు నిట్లని
రాజు దలఁచె శత్రుభీతి ♦ రాజిలు కతన. 85

వ. అప్పరమేష్ఠి యాలవిగాదన నార్తశరణ్యుండగు శంకరు నందఁ జేరి సర్వంబు విన్నవించెద నని వేలుపుల నెల్ల రావించి మంత్రిసహితుండై యతి ప్రియత్నంబున బయనం బొనరింప నెంచె నంత. 86

—: దేవతలు బ్రహ్మకడ కరుగుట. :—

తే. అవల నారదుం డతని వృ ♦ త్తాంత మెల్ల
వినఁగ గౌతూహలం బంచు ♦ విన్నవింప
విస్తరింపంగ మొదలిడెఁ ♦ బ్రీతి వెలయ
నలువ వినవిన రుచులు మి ♦ క్కిలి జనింప. 87

తే. విను మనుత్తమ వృత్తాంత ♦ మనఘచరిత!
వినుత రాజర్షి చంద్రమ! ♦ తనుజ వరుఁడే
తెందు శ్రీమంతుఁ డొనరించెఁ ♦ దపము దుష్క
రముఁగ లోక సంతాప క ♦ రమ్ముగాఁగ. 88

మత్త. నూరువర్షము లింపుమీరఁగ ♦ నూత్నతేజము లెల్లెడన్
మేరమీరియు వెల్గిలోకము ♦ మేలుదప్పి తపింపఁగన్
నీరజాసన నీరజేక్షణ ♦ నీరజారి ధరాది దే
వారి రూపముగా నొనర్చె న ♦ నంత మా తప మిద్ధరన్.

మ. అరవిందాసను నెంచిచేసిన తపం♦బారూఢి సిద్ధింప వి
ద్ధర దైత్యేంద్రనిబద్ధరంధ్రగతపో♦దావానలం బూర్ధ్వభా
నురుచుల్ దిక్కులనావరించె సురలా♦నూత్నప్రతాపాగ్నికిం

బరభూతాత్ములునై భయంపడి రెటో ♦ పర్వోత్త యో
చించుచుఁ. 90

మ. వనధుల్ శోషిలె దిగ్గజవ్రజము చేవం♦దూలె సప్తాద్రులుం
గన ధాత్రీరుహముల్ చలించినవిస♦ఖత్రింబులుఁ రాలెఁ జే
తనముల్ దప్పినచందమై భువనముల్ ♦ త్రాసంబుగాఁ నూఁగెడిఁ
జనసామాన్యులు భీతిజెందిరన♦టాశ్చర్యంబె వరాసీశ్వరా!

వ. యక్ష రాక్షస వీరులు దపో విశిష్ట గరిష్ఠులగు మునీశ్వరులు భయభ్రాంతులై యతిప్రయత్నంబున స్రష్టయగు బ్రహ్మను శరణంబు జేరి ప్రార్థింపఁదొడఁగిరి. 92

ఉ. నీవలనఁ సుఖప్రజము♦నిర్మలతఁ భుజియించుచుండి రీ
దేవతలెల్ల నిప్పటికిఁ ♦ దీరెను మారెను దేవభావముల్
భావిత దంశతీ సుఖ ని♦వాసము మాని నిఁ కేమి చెప్పనో
దేవపితామహా! వసుమ♦తీ సుఖదాయక! సృష్టికారణా!

తే. జానుమండల నామక ♦ దానవుండు
మేరుగిరి శిఖరిని మహా ♦ ఘోరతపముఁ
జేయుచున్నాఁడు మానన్నె ♦ చెనటలారయ
దైత్యతపములు బుధభీతి ♦ దాయకములు. 94

తే. జానుమండలుని తపంబు ♦ స్వాంతమందు
దలఁచి విఘ్నంబు నొనరింప ♦ వలయు సుమ్మి
దేవతాళికి సౌఖ్యంబు ♦ దేజ మొప్పఁ
జేయవలసిన బాధ్యతల్ ♦ జెలఁగు సుమ్మి. 95

వ. ఓ మహానుభావా! తత్తపో దవానల దారుణంబునకుఁ జాలఁజాలక నీపాద పంకజ యుగంబు శరణంబు వేడినా

రము. కాన నాభయంబుఁ దీర్చి శాంతిఁ గూర్చ శక్తి
మీకఁ గాక యన్యులకుఁ దనరదు. సర్వ సముభావంబున
వారై ప్రియంబున నింత దాఁక భవత్కారుణ నొడసి
యున్నదని రొదించినారము. వాని బాధఁదీర్పుటకు కర్తవ్యము

మ. మమురక్షింపుము నీవకారణము నీ♦సుంబొప్ప లోకత్రియ
ప్రముదంబీయఁగ నీవలేని త్రాణముల్ ♦రాజిల్లఁ బెందేని యీ
యమర ద్వేట్కృతపోనవానల మహా♦నరంబు శాంతింపఁ జే
యము లోకేశ! మహామతీ! సురసుభో♦ద్యోగైక రూపవ్రతా

వా. అని విజ్ఞాపన మాచరించి సురలా స్యంబుల్ ధరిత్రవ్రా
లిచ్చియుఁ
ననజాతోద్భవు ప్రేమాలవరానముగని♦ల్పంజూచి వారిఁ బిచా
రణఁ గావించియు మెల్లమెల్లన నవే♦రాజీవజాతుండు ప్రే
మను మృద్వాక్యములన్ సుధారసముజి♦మ్మన్ హర్షముప్పొం

సీ. భయమందవలదు దే♦వతలార! యో మహా [గఁగన్
భాగులార! సకల ♦ భోగులార!
జానుమండలు తప ♦ శ్శాంతిఁ గావించెద
నని చెప్పి వారితో ♦ డన విరించి
సుర పర్వతంబున ♦ కరుదేరి నుర వెరి
జానుమండలుఁ దప ♦ శ్శక్తి యుక్తు
నరసి యాచ్ఛాదించి ♦ యాతని బ్రహ్మారం
ధ్రబిలంబుఁ దచ్ఛాంతిఁ ♦ దగ నొనర్చి

తే. నంత రాక్షస వీరుండు ♦ నాత్మఁ దెలిసి
తపము నిర్వర్తి గావించి ♦ తనదు కనులఁ

తెలిచి దేవాధి నాథుని ♦ దేటి చూచి
యభినుతింపంగ మొదలిడె ♦ నమితభక్తి. 99

తే. లోకనాథుఁ బితామహు ♦ లోకవంద్యుఁ
బ్రస్తుతించియు నూరక ♦ వనజజాతు
మ్రోల నిలిచెను రాక్షస ♦ ముఖ్యుఁడంత
గనఁగ నిర్వ్యలాత్ముల కిద్ది ♦ కష్టతరము. 100

బ్రహ్మ జానుమండలునకు వరము లిచ్చుట.

తే. అతని వాక్యంబుల విరించి ♦ యాలకించి
కృపను రాక్షసు నీక్షించి ♦ యిటులఁ బలికె
మంగళకరోక్తులను మంద ♦ మంద గతుల
విభుఁడు ప్రేమించినం ♦ గాని యున్నె. 101

క. సంతుష్టుఁడ నైతిని ని
ర్భ్రాంతిని బొందుము మునీంద్ర! ♦ నీస్వాంతమునం
దెంతేని గోర్కె యుండిన
సంతసమున దీర్చఁగాఁ బ్ర ♦ సన్నుఁడ నైతిన్. 102

తే. అమిత సౌభాగ్య కారణం ♦ బైనదాని
శుభకరంబైనదాని నీ ♦ యభిమతముగ
నిచ్చుచున్నాఁడ నన ధాత; ♦ మెచ్చవినుచు
జానుమండలుఁ డీరీతి ♦ పరవిఁ బలికె. 103

క. నాయందుఁ బ్రీతి గలిగిన
నాయొనరించిన తపంబు ♦ నకు ముద మీవుం
బాయక యుందువు వినుము మ
దీయ శుభప్రాప్తి మూల ♦ దివ్యవరంబుల్. 104

వ. దేవ దానవ గంధర్వాదులచే నవధ్యుండ నగునట్లు ప్రసా
దింపుమని కరకమలముకుళిత నమస్కారంబుఁ గావించి
ప్రార్థించిన. 105

తే. అజుఁడు శ్రీమంతుఁ డామాట ♦ నాదరించి
నీవు గోరిన వరముల ♦ నీయభీష్ట
ముగ నొసఁగినాఁడ ననియె స ♦ మ్మోదమొదవ
వరము లిడ కేమి? సంతుష్టి ♦ వరచు నెడల. 106

వ. జానుమండల యాతుధానేశ్వరునకుఁ బ్రార్థితంబు లిచ్చి దేవ
దేవుండగు పితామహుండు దేవతాసహితుండయి చనియె
నంత.

సీ. ఆవరంబులఁ బొంది ♦ యసురాధి నాథుండు
సంతుష్ట హృదయుండై ♦ సద్వ్రతాన
పానంబు గావించి ♦ జానుమండల యోగి
స్వీయాప్త రాక్షస ♦ వితతితోఁ
బర్వతోపము తను ♦ న్వారలు నగు సర్వ
పిశితాశన సమూహ ♦ విహితుఁ డగుచు
వరరత్న చిత్రిత ♦ స్వర్ణ నప్రసిశాల
సౌధ రాజములఁ గట్టి ♦ చక్కఁగాను

తే. దివ్య మందిర శోభిత ♦ దివ్యపురముఁ
జేరి చిరవాసమును జేసెఁ ♦ జిత్తమలర
జానుమండల దానవ ♦ చక్రవర్తి
మదిఁ జెలంగ నానంద స ♦ న్మానములను. 108

వ. అంత సుమనస్కుండు నతనిపాదు నీక్షించి నాతమా! ని

లాసి యగు నారాక్షసుండు తరువాత నేమేమి యొనర్చె
ననిన నయ్యతీంద్రుడు రాజర్షిసత్తము నీక్షించి యిట్లనె.
నా యాతుధానుని బాధలింతవర కీలాటివని చెప్ప నలవి
కాదు. సర్వదేవతా మునిసంఘంబులు లోకంబులు లోకే
శులు దల్లడిల్లుచున్నారు లాతని చర్యలేతాదృశంబులు.

సీ. నిగదింతు రాజర్షి! ◆ వినుమతితో విను తద్దు
రాత్ముని వృత్తాంత ◆ మంత కథగ
బ్రహ్మచే వరములఁ ◆ బ్రాప్తింపఁబడినాఁడు
యుద్ధ దుర్మదుఁడాతఁ డుద్ధతాప్తి
సమితి త్రిభలచేత ◆ నలరారు దిక్పాల
కుల గెల్చి నాకవా ◆ సుల జయించి
త్రిదవేశు నోడించి ◆ త్రిదివంబు నురుశక్తి
నాక్రమించి త్రిభువ ◆ నార్తికరుఁడు
తే. నగుచు జరియించు నటులున్న ◆ సమర విభుఁడు
దేవతావళి స్వస్థులై ◆ దైవజగతి
నుండు రేవరుస? బ్రహ్మయు ◆ మొగిఁదగినటు
నాగరక్షోభ నల్లాడ ◆ సాగ జగము 110
తే. ఋషులు సిద్ధసంఘము నిల్వ ◆ నెమ్మినీడ
లేక చనిరి గంధర్వాది ◆ నాకి వితతి
సత్వహీనులై చింతింత ◆ స్వాంతములను
బరుఁగు వారెద యాతుకి ◆ న్నరులు గూడ. 111

— దేవతల బ్రహ్మను బ్రార్థించుట. —

వ. ఏఁబఁజనినవారును బ్రహ్మలోకంబునఁ బ్రహ్మసద్మ ద్వార

భేదంబుల బ్రహ్మను జెందినట్లు విరించి యాడుగుదమ్ముల
కెఱఁగి నుతింప సాగిరిట్లు. 112

తే. లోకనాథ! నమోఽస్తుతే ♦ లోకవినుత!
సృష్టిరక్షణ లయకార్య ♦ చిత్రచరిత!
లోకపితరుఁడవీవ యా ♦ స్తోకతేజ!
యభవ! భక్తార్తి భంజన! ♦ యాత్మరూప! 113

తే. త్వత్ప్రసాదత భూతముల్ ♦ బ్రతికు జగతి
వరద! నీకృప బొందిన ♦ వరమదంబు
దైత్యులకు; మాకు నిత్యసం ♦ తాప కరము
మీకు గారడి విద్య యీ ♦ లోకమెల్ల. 114

క. ఇల మీరొసఁగిన సువరం
బుల గర్వముచేత నొక్క ♦ పుణ్యజనుఁడు మ
మ్ములనుడికింపఁగఁ బూనెను
దలఁదాఁచుకొనంగ లేక ♦ తరలితిమిటులన్. 115

మ. బలసంపన్నుఁడు నీజగత్త్రయములన్ ♦ బాధించుచున్నాఁడు మ
మ్ములనిర్జించె దిగీశులం గెలిచియే ♦ పున్ మీరనాయాయిభూ
ముల నెంతేవడి నాక్రమించి సురసం ♦ పూర్ణైక నాకంబునం
గలి తారాధి వసించుచుండె సురలో ♦ కస్వామి తానేయనన్

ఉత్సాహ. వానిచెంత నిల్వమాకు ♦ భయము బుట్టె యాత్మలన్
దానవేశు బాధమెండు ♦ దవిలి మీపదాబ్జముల్
మానసంబులందు నెంచి ♦ మనుగుఁ జొచ్చ వచ్చియున్
మానుగా నుతింతుమయ్య ♦ మానవింగొంచుఁ బ్రోవవే. 117

క. వరదులు దేవత లైనను

ధర వారికి నిల్వనీడఁ ♦ దనరని యపుడుం
బరదుండు బ్రహ్మయని త
చ్చరణాబ్జము గొల్వనుందు్రి ♦ దైవగణంబుల్ 118

క. మా యేలిక! మా భయముం
బాయఁగ నోనరించి మమ్ము ♦ స్వనికేతము లం
దీయెడ నిలుపందగు నిట
మాయెడఁ గరుణించి దైవ ♦ మాయాంపహంతా! 119

క. అని నుతియించిన కమలా
సనుఁడుం జేజేలఁ గాంచి ♦ సత్కృప ననె ని
ట్లని గంభీరముగా భీ
తిని దొలఁగఁ బల్కె ♦ తీరగు నిదియుట. 120

క. సురలార! మీ రెల్లగు
బరమాప్తుని మాటలు వినుఁడి ♦ భయముఁ దొలఁగు మీ
కురుసుఖములు ప్రాప్తించును
బరితాపము మానుఁడింక ♦ భవ్యులు మీరల్. 121

క. ఘనజాను మండలాసురు
హననము నందించు కార్య ♦ మన్యులదని యే
ననవలసె నశక్తుండం
చన రోరులదియనుచు విడువ ♦ నార్యులు ధరణిన్. 122

క. మునుము జనార్దను పాలికిఁ
జనియుం బ్రార్థింత మతఁడు ♦ శత్రుప్రవ్రజ
జ్జనహారుఁ డేకద? యిఁక భీ
తిని బొందఁగనేల బలములు ♦ దేరుద మటకున్. 123

క. హరి యీవెతలన్ని వెసఁ
గూరియించును సర్వపాత ♦ కావళి నిలలో
హరియించు వానికి సుర
విరోధిని వధించు టొక్క ♦ పెద్దయె తలఁపఁ. 124

—:: బ్రహ్మాదులు వైకుంఠమున కరుగుట. ::—

క. అనవిని సురలెల్లరు నా
వనజాలయుఁగూడి వేగ ♦ వైకుంఠము నొ
య్యనఁ జేరి లక్ష్మీకాం
తుని గాంచి నుతింప వెతలఁ ♦ దోలమటుంచుఁ. 125

తే. అమరు లెల్లరు మరమరి ♦ యూ మురారి
నభి నుతించియు వినుఁడు మా ♦ యాపదలకు
మేర లేకున్న దిదకడు ♦ మీఁడు మిగిలె
ఘోరకృత్యముల్ హరియింప ♦ మీర మాకు. 126

క. వెతలను గడపంబెట్టఁగ
సతతి సుఖము నీయ ♦ శుభము జనియించెను సం
వతుల సహాయత నుండఁగ
మతిమంతులు మీర యనరె ♦ మహాసీములిలఁ. 127

వ. జానుమండల గజాసుర నామక రాక్షసుల బాధము పైన
నంపు జానుమండ లాసురు బాధలింతిం తనగావు కాన.

తే. వాని వధియించు మార్గంబు ♦ నాన కేము
వచ్చినారము వైకుంఠ ♦ వాస! జాను
మండలు వధింప మీర స ♦ మర్థు లెందు
న సుర వధ మీకు సామాన్య ♦ మగును గాదె. 128

క. అనవిని కమలాక్షుఁడు సుర
గణముల నీక్షించి పలికె • కరుణార్ద్రమనం
బున నేఁ జే నరియగునో వారి
కనికరమున జేయవలయుఁ • గాదె తలంపన్. 130

క. శ్రీ మన్నారాయణుఁడుం
బ్రేమను గమలాసను గని • విశ్వాసముతోఁ
నీమాదిరి భాషించెను
నీమముతోఁ వినుమంచు • నిశ్చల బుద్ధిన్. 131

వ. స్వాయంభువుండు బుండరీకాక్షు వాక్యంబు నాలించి
వెలుపు మన

సురలతో విష్ణువు శంకరు కడకుఁ జనుట.

మ. అరవిందోద్భవ! తద్భయాంబుజన నా • హస్తీంద్రచర్మాంబరుం
డరయన్ రోచనఁ జేయు వానినివృతి నె • వ్వాఁ బోవ్వఁగా
వచ్చు నా
పురసంహారకుఁ గాంచ నందరము నే • పున్ మీరుఁ బోవచ్చునం
చురహిన్ దెల్పెననల్పసంతసమునన్ • సూచింపనొక్షుమ్మశిన్.

తే. అనుచు వారలతోఁ గూడ • నతిరయంబ
లేచి పయనమై హరిణ ధారిపి గనంగఁ
బోయెదను జేయ కనికియు • సాయమిచ్చి
వచ్చువారలకీర్తి సత్పాత్రి మవని. 134

క. కైలాసంబున బ్రమధులు
వాలాయముఁ గొల్చుచుండ • భద్రాసన మం
దోలిన్ గిరిజాయుతుఁడై

బాలేందుధరుండు గొల్వ ♦ వసియించు నెడన్. 135

తే. కాంచి యుభవు నీశాను శ్రీ ♦ కంఠు భూతి
విభుని ద్రిపుర సంహారుని ♦ విధుకిరీటు
గిరిజ వామాంకమున ప్రేమ ♦ సురుచిరాప్తి
నుండు శివుని నుతించిరి ♦ దండి నిటుల. 136

ఉ. ఆ విధి దేవదేవు ద్రిపు ♦ రాంతకు నీశ్వరు నీలకంఠునిన్
భావములన్ భజింప సుర♦పంక్తులు విష్ణు విరించి యుక్తులై
దేవ! భుజంగ భూషణ! సు♦ధీరసముద్య దనంత సౌఖ్య నం
భావితరూప!శంకర!శు♦భస్కర!వందనమయ్య!యీశ్వరా!

వ. దేవతా సమూహము లావిధంబున వినయాన్వితులై పర
శివుండగు బ్రహ్మ కుండపతి నిట్లంచు వేరువేర నుతింప సమ
కట్టి రందు భారతీ నాథుం డిట్లనియె. 138

తే. దేవదేవ! నమస్తేస్తు ♦ దివ్యపురుష!
భక్తవత్సల! శంకర! ♦ పార్వతీశ!
లోకనాయక! గుణగణా ♦ లోలరహిత!
రాక్షసాంతక! వందనం ♦ బక్షయాత్మ! 139

క. వందే వందారు జనా
నందా! బృందారక భువ ♦ న శుభస్కర! శ్రీ
నందీశ తురగ! శంకర!
వందే భక్తార్తి హరణ ♦ వందే శంభూ! 140

క. అనఘా! యీ యాపదలం
బనిగొని హరియింప వేడ ♦ వచ్చితి మా దై
త్యుని బరిమార్పు మహేశా!

జననుత పాదాబ్జయుగళా ♦ సన్నుత చరితా! 141

వ. అంత హృషీకేశుం డిట్లని వినుతించె. 142

క. త్రిపురాంతక! పాపాంతక!
జపనీయజనాంతరంగ ♦ జహ్నుసుతా గా
త్రీ పరిభూషితదేహా!
యాపన్నార్తి జనలోక తాప ♦ హరిహారరూపా! 143

క. శంకర! భవనాశంకర!
పంకజభవ విష్ణుదేవ ♦ భవ్యార్చిత! యీ
సంకటము వాపి నేమము
బొంకంబుగ గాచ్చవలయు ♦ మునిజన వినుతా! 144

మ. భవ! కాలాంతక! నిష్కృపాగరిమచే ♦ భాగ్యంబు చేకూరఁద
ద్భవగర్వంబున నిక్కుచోము త్రిదశ ♦ శత్రుం బున్న నేము య్యోవా
స్తవభక్తిన్ భజియించునట్టి మిమిరా ♦ సద్రూపమీక్షించి విరా
యా వినా భావకృపాకటాక్షము నాచే ♦ యూచింతుమయ్యా
విభూ! 145

మ. అమరుల్ సిద్ధులు యక్షకిన్నరులు సా ♦ ధ్యాదిత్యగంధర్వలో
కములున్ నాగులు బ్రహ్మసంభవులు నా ♦ కస్వామి మహాసిశ్వ
రుల్
బ్రిముదంబొప్పఁగ నీదయాలవము మా ♦ పైఁ జిందనిప్పుడు చునీ
మముతో భక్తుల నేలువాఁడవన ప్రే ♦ మంగాంచి యున్నా
రటన్. 146

—:: ఇంద్రముఖులు శివునిఁ బ్రార్థించుట ::—

వ. అంత సునాశీరుండు కరకమలంబులు ముకుళించి యంచిత

భక్తి పరిపంచీకృతంబగునటుల స్తోత్రంబుఁ గావింపఁదొడఁగె

తే. వ్యోమకేశ! నమస్తేస్తు ♦ యోగివినుత!
వారణాసురసంహార! ♦ భక్తపోష!
హరకింకరాహిత విత్రాణ! ♦ యఖిల భూత
మంగళప్రద! శ్రీసర్వ ♦ మంగళేశ! 148

చ. దినదినభీతి జీవనము ♦ దీనత రాక్షసులెల్ల యోగులై
పనివిడి పారఁద్రోలుటయు ♦ వారి భయంబున గానసంబులన్
వనితయు నేను దేవతలు ♦ వాసమొనర్చుట నిత్యకృత్యమ
య్యెనె యని మీపదాబ్జశర ♦ ణాగతుల న్నైతిమి నేటికీశ్వరా!

ఉ. రాజకళాకిరీట! యహి ♦ రాజవిరాజిత యజ్ఞసూత్ర! యీ
రాజు రిపుప్రభీతిఁబడి ♦ రాజన నీవని నీపదాబ్జముల్
రాజితలీల వేఁడెను ♦ నాగవిభంజన! మాగృహంబులం
దోఁజనసింపఁజేయుగని ♦ యుక్తనుతి న్నుతింతుము వేదసూక్తులన్.

సీ. వనవాసభీతిచే ♦ తనురక్షణార్థమై
యెన్ని కాననలనుంటిఁ ♦ గొన్ని నాళ్లు
హేమకశిపు ధాటి ♦ కేఁగఁజాలక కొండ
గుట్టల పాలుగా ♦ గొన్ని నాళ్లు
బలిచక్రవర్తినం ♦ బారఁద్రోలఁగ సుర
కోటితోఁ బరువెత్తి ♦ కొన్ని నాళ్లు
సామాన్య దనుజ రా ♦ జన వృత్తినెత్తిపై
గుండుబెట్టిన యట్లు ♦ గొన్ని నాళ్లు.

తే. కాల యాత్ర గడుపఁ ♦ గంజగర్భుఁడు నాకు
వ్రాసినాఁడు మూఁడు ♦ బంతుల నిడి

తద్భయమ్ముమాపు ♦ ధర్మదీక్షకు లంచు
మిమ్ముఁ జేరనాడ ♦ మేలుఁగోరి. 151

మ. అనఘా! యిప్పుడు జానుమండలుఁడు నీయద్భౌతసంజాతుఁడై
చ్చిన యోగంబున నమ్ము లోకముల నాశీభూతముల్ జే
యుఁజొ
చ్చెను లోకేశులకుండరాములయి వాసిందూలి ప్రాణాళితో
జనినారిప్పుడు వారిమమ్ములను రక్షం జేయు మంబాపతీ. 152

క. దుష్టులకు నరిములిచ్చిన
శిష్టుల సురనాథు వాళి ♦ సెడఁజూచెద రీ
కిష్టము పిథితో మీతో
సృష్టి మొదల నుండియు మ్ము ♦ నేఁచును గాదే. 153

మ. కరుణాభూషణ! నే మదండలఁచి రక్షం జేయ సామాన్యలీ
సురలుఁ గ్షితలనేలఁ నాకు వెతలే సూటిం బ్రవాదించు? నీ
శ్వరం! లోకావన! దిక్కు నినయుని పంబ్రాంతు మత్యంతమీ
యరినాశంకర మానుగా డె భవదీయంబైన భక్తిక్రియల్

వ. అంత సిద్ధ సాధ్య యక్ష కిన్నర కింపురుష గంధర్వాదు
లనేకవిధంబుల నిటలాక్షుం బ్రార్థింప నాపార్వతీనాథుండు
వారలనందరిఁ బ్రసన్నహృదయుండును మీకభయంబు వాయు
నని సారించి. 155

క. అరవిందాలయ సహితా
మర దిగ్విభుసంక్రఁగాంచి ♦ మరియు శ్రీశం
కరుఁడిట్లనె గంభీర మ
ధుర వాక్యాలఁ బ్రీతి మొదల ♦ దోఁగఁగ సపుసక్. 156

ఉ. ఎందుకు భీతి మీకు? మిము ♦ నెవ్వరు భీతిలఁ జేసినారు? సుం
దర దానకేసరీ వెతల ♦ నందఁగఁ గారణ మేమి? తెల్పుఁడీ
యందరుగాంచుచుండ భవ ♦ దార్తివిధాయకుఁ డెవ్వఁడుండెనో న
గ్రముందఁగఁ జేతు వాని ♦ వివరంబుగ నామది కెక్కఁ జేయుఁడీ.

క. అని వ్యోమకేశుఁడాదర
మున ననఁగ జనార్దనాది ♦ ముఖ్యామరు లిం
పున బల్కిరి భక్తిని మిం
చినయది లేదెన్నికడలఁ ♦ జేరి గణింపన్. 158

సీ. నీ కృపాదృష్టిచే ♦ నిఖిల పాపములు న
శింప మాకు భయంబు ♦ చెందు టెట్లు
నీపదాబ్జరజంబె ♦ నిర్మలాత్ములఁ జేయఁ
బరభీతి జనియించు ♦ వరుస యెట్లు
నీకథా భజనచే ♦ నిత్య సౌఖ్యము లీయ
సుఖము లేదని వెతం ♦ జూపు టెట్లు
నీయవిరళభక్తి ♦ నియతి దాప్రతియాం
బులు బోవ దీనత్వ ♦ నిలుచు టెట్లు
తే. ద్వంద్వ రహితత్వమై యానంద ♦ భరిత మగుచు
భువన రక్షణ శక్తి సం ♦ ప్రాజ్య మగుచు
మాకు నభయము మీనవ్వు సు ♦ [illegible]
తేజమున భయాంధ తమము ♦ దిగు టెట్లు. 159

ఉ. వినను భీతిలేని యెడ ♦ నందరు వచ్చుటగాదు కాని యో
మానితరూప! దానవులు ♦ మా యెడ నీసున నుంట యెప్పుడుం
గానవె జానమందలఁ డ ♦ ఖండలతేజం బోసరించి నాఁడు దే

వా! నలువఁ గుఱించి యతి♦భక్తిని దాన విరించి మెచ్చియుఁ
చ. వరములనిచ్చెనయ్యవి య♦భంగకళాన్వితమాల్ మహామతీ!
పురహర! నాఁటఁ గ్రోలె సుర ♦ ముఖ్యుల దిక్పతులఁ
మహో వ్యధఁ
గరపుచు నుండె నీకొలఁది♦కార్యము నీకృప నానటంచు నెం
చి రయమువచ్చినార మిదె♦చిత్తములందలి కోర్కె శంకరా.
తే. ఇంద్రపదమెప్డు గాని సౌఖ్య ♦ మొనయ నుండె
దానసురలెల్లఁ బాపి యా ♦ జానుమఁడ
లాసురు భయంబుచే నెందు ♦ నైన బ్రతుక
వచ్చునని యేగినారలు ♦ వాస్తవముగ. 162
క. వారలె పీఁగలు మీ పద
నీరేజములంటి మ్రొక్కె ♦ నిఖిల భయంబుల్
దీరు నటంచని వచ్చిరి
గౌరీకుచకుంకుమాంక ♦ ఘనతర వక్షా! 163
ఉ. భయవిభ్రాంతులమైనమమ్ములను దే♦వా! రక్ష సేయంగ మీ
దయకుం బాత్రులమంచు వచ్చితిమి మీ♦దఁ మేలు వాటిల్లగా
నయభక్తిఁ భజియించుచుంటిమిదెనా♦నాభూతభావాత్మకా
జయలోకేశ్వర! పార్వతీరమణ! యీ♦శా చంద్రచూడామణీ!
చ. అన విని మందహాసమున♦నా త్రిపురాంతకుఁ డిట్లు బల్కెఁడీ
యనివచనంబులంగడుద♦యాన్వితుఁడై భయమందబోకుడిం
కనుసుఁలార! నేకొలఁది♦కాలమునఁ వధియింతు వాని మీ
కనుపమసౌఖ్యమీయఁగల♦నప్పుడటంచువచించె నెంతయుఁ
తే. అవల దేవతలందరు ♦ శివుని వాక్య

మూలను నమ్మి యేగిరి కృపా ♦ కలితులైన
వార లేనాటికైన న ♦ వార్య శుభముఁ
గూర్తు రార్తత మదినెంచి ♦ కోరినట్లు. 166

ఆ శ్వా సాం త ము.

క. సుర నర మునిరక్షక! భా
సుర చరణాబ్జ యుగళ! పరి ♦ శుద్ధాత్మ కళా
కర! గిరిజాగంగా కుచ
పరిభాసిత కుంకుమాంక ♦ వక్షా! వరదా! 167

మాలినీ. గిరి శిఖరి నివాసా ♦ కేవలానంద భాసా!
నిరుపమ కరుణా లో ♦ కవ్రతా నూన మానా!
నిరతి శయవిలాసా ♦ నిర్మలాత్మ ప్రభాసా!
వరభుజగ సుసూత్రా! ♦ భస్మ రుద్రాక్ష గాత్రా! 168

గద్య.

ఇది శ్రీ మదాంధ్రాధ్యాత్మ రామాయణాది
గ్రంథప్రణేతయగు వేలమూరి జాన
కీరామ ప్రణీతంబగు బ్రహ్మాం
డ పురాణాంతర్గత వర్ణవైభవ
ఖండంబున బ్రహ్మానారద సం
వాదంబను ముక్తిచరిత్రం
బను నాంధ్రమార్తికపు
రాణము ద్వితీయా
సము.

# శ్రీ మౌక్తిక పురాణము.

## తృతీయాశ్వాసము.

క. శ్రీ రామార్పిత హృదయా!
నారాగమ వేదవేద్య ♦ చంద్రకలాపా!
గౌరీ వామ శరీరా!
చారుతర బ్రహ్మకుండ ♦ సౌధనివాసా! 1

వ. అక్కథకుండగు విరించిని గాంచి బ్రహ్మమానస పుత్రుండగు నారదుండు వచించె గౌతముఁడారీతి సుమనస్కుతో నుడివిన నతఁడేమనె నందులకతఁడేమనె నన వనజగర్భుండు కలహాశను నీక్షించి గౌతమ వాక్యంబుల వినుమని భాషింపఁదొడఁగె. 2

... గౌతముతో సుమనస్కుఁడు యోచించుట. ...

తే. గౌతమర్షి! మహాభాగ! ♦ కరుణ గలిగి
తెలియఁబలుకంగ వలయుని ♦ శ్చలత నడుగు
విషయమునుమీరు మునివర్య! ♦ ప్రీతిమెయిని
మునుల వాక్కులు కార్యసం ♦ పూర్ణదములు. 3

ఉ. ఏవిధి నీశ్వరుండు దన ♦ జేతు వధించునో యేమి చెప్పెనో
దేవతలందరం బనిచె ♦ దేవ! యిదే యిది సంశయంబుగుం
గావున గౌతమా! వినుమ ♦ గావలెనన్ సుమనస్సు వాక్యముల్
జేసగ వించు నిట్లనియెఁ ♦ జెచ్చెర సత్ప్రియము రాజచంద్రుతోఁ

చ. వినుమిది నీముఖాంతర స ♦ వినచరిత్రము శంకరుండు తా
ద్దనుజు వధించు మార్గమును ♦ దైవగణంబుల కెల్లఁ దెల్పి పం
పెను ముదమంది వారు చను ♦ వేడుకతోడ తథాస్తటంచు స్వీ
యు నగరవాసులై రిదె య ♦ నంతర కృత్యము నాలకింపుమా

చ. మునుపటి మాడ్కి దుఃఖములఁ బొందుచు నిత్యము జెప్పలేని వే
దనల మునీశ యుక్తులయి ♦ దైత్యకృతవ్యథ నీకృపోదయం
బు నదిరి చూచుచుండిరి స ♦ ముజ్జ్వల తేజ! యొక్కైన నింద్రుబా
ధను గడముట్టఁ జూడు ధర ♦ దైవహితంబన గీర్తికార్యమా 6

తే. రాక్షసేంద్రు మహాబలు ♦ రణమునందు
సంహరించియు భువనముల్ ♦ సౌఖ్యమందఁ
జేయుమని గౌతముండు బల్కఁ ♦ జిత్తములర
వినియు సుమనస్కుఁ డీరీతి ♦ నాలయంబలికె. 7

తే. కార్తికుఁడు గుటిలచిత్తుండు ♦ ధీరుఁడమిత
బలయుతుండు మాయావి యు ♦ వ్వాని మోర్తిల
నిలచి సంగ్రామ మొనరించి ♦ నెమ్మి జయము
నంద దుర్బలులకు నెట్లు ♦ లబ్బు నయ్య. 8

క. ధర నిర్విఘ్నత యాగము
పరిపూర్తిగ నెట్లగునని ♦ భావమునందున్
నరపతి యోచించుచు ముని

శరణము బొంది యనెనిట్లు ♦ సద్భక్తినతిఁ. 9

తే. సానుభూతిని మీకింత ♦ సరవిఁజూపు
వారులేరిల మీవంటి ♦ వారి చరణ
సేవ సర్వకార్యములు సం ♦ సిద్ధినందు
మునివరోత్తమ! తెగినదో ♦ చన వచింపు. 10

వ. అదియుం గాక. 11

క. అనఘా! సర్వాగమములు
జని వారఁగ నేర్చినట్టి ♦ ధన్యాత్ములు మీ
రనుపమ కృప యోగము బూ
ర్తిని జేయింపంగ వలయు ♦ దివ్యచరిత్రా! 12

క. అనుసుమనస్కోరితముఁ
విని గౌతముమాని పల్కె ♦ ప్రీత్యాదర వా
క్కును మృదుగతి సుమనస్కుల
కును గృతిని బుద్ధియొందుఁ ♦ గుమారకు గాంచఁ. 13

క. సుమనస్క! మహాప్రాజ్ఞా!
ప్రియమొదంబున వినుము ♦ హితము భాషించెద నీ
మము తో గ్రపురాంతకువర
పదములను భజియింపు మాత్మ ♦ ధైర్యం బెలయఁ. 14

క. గిరిజా నాథు గిరీశుని
పరభక్తి భజించు మీవు ♦ వారణ చర్మాం
బరుఁడో డక భక్తావనఁ
మును దయ నీవాంఛఁదీర్చు ♦ నక్షీనాథా! 15

వ. శీఘ్రఫలదాయకుండీ శ్వరుండు నా నొకటి గి సంయుమీాం

దుర్గిలా గంగాధరు నాత్మార్చన పారాయణల నిలుపుకొని
నిరంతర భక్తిశ్రద్ధల భజించుచుఁ దపంబొనరించుచుండు
రుకావున. 16

మహాస్రగ్ధర. ఫలదుం డైనట్టి యీశుం ♦ బరమ
సుగుణుం డై ♦ భక్తి పెంపొంద నిత్యో
జ్జ్వల చిత్తస్థైర్య రీతిన్ ♦ శమదమ
విధులన్ ♦ సత్యనిష్ఠన్ భజింపన్
ఫలమిచ్చున్ శంకరుండున్ ♦ భవహరుఁడు
దయన్ ♦ భవ్యశక్తిన్ బలంబున్
ఖిల శిష్టాచార్య రూప ♦ క్రమసుగుణ
కళా ♦ కాండ ముర్విం జరింపన్. 17

తే. అతఁడె యాగంబు రక్షింప ♦ నఖిల భువన
హితమొనర్పంగ వలయు నీ ♦ వెంచి యాత్మ
యత్నమును జేయు ఫాలాక్షుఁ ♦ డగు పురారి
యాప్తుఁడగును నీకేల భ ♦ యంబు దీన. 18

క. అని గౌతమముని భాషిం
చిన సుమనస్కముని ప్రభుఁడు ♦ ఆత్మప్రీతిన్
మునిఁబూజించి విధిన్ ముద
మొనయన్ మధుపర్కమాది ♦ నిద్యతగాఁగన్. 19

క. పలికెన్ గౌతముఁ గాంచియు
విలసితగతి మీరలన్న ♦ విధమున జేయుం
గల మున్యభి హితము హితము

కలలోకములకు శుభంబు • గలిగింపఁగన్. 20

శా. ఈకీర్తిన్ సుమనస్సుపూజితుఁడునై • యుండెప్డు గంగాది సే
వారంభంబున సంయమీశ్వరుఁడు బో • వన్ రాజచంద్రుండు వి
స్తారానందత బౌండరీకము సురే • శస్వస్తికై చేయఁగా
గౌరీనాథు భజింప నిచ్చవడి లో • కఖ్యాతి దీపింపఁగన్. 21

తే. భార్యతోఁ గూడ ధర్మ సం • భరితుఁ డగుచు
మానిచంద్రుఁడు హిమగిరిఁ • బూని చనియె
నందుఁ గొలఁదియాశ్రమము వి • ఖ్యాతిమీఱ
నాతటంబున గావించె • నంద మొప్ప. 22

సుమనస్సుఁడు తప మొనర్చుట.

సీ. నానాగ వరలతా • నవనవ ప్రతిభల
స్వీయతేజము నెల్లి • విరియు చుండ
నానాఖగ వ్రాత • నవరవస్ఫురితమై
ఖగశుభ వ్రతతల స • ద్గరిమఁ జూప
సురనిమ్నగాక్లిన్న • సుర న్నపియమై
విబుధ సంసేవ్యమై • వెలయుచుండ
హంస కారండవా • హ్లాదమై పద్మ కహ్లార
వారిభాసురమహాచ • సరలుచుండ

తే. వర సరోవరంబులతోడ • సరస గతుల
సంయమీశ్వరులు తపంబు • సలుపు చోటు
నగుచు సుమనస్సుముని తపం • బాచరింపఁ
బూనె ఋషిసంఘ సంవృత • భూమి నపుడు. 23

మ. తరుణీయుక్తుండునై శుచిప్రదమునన్ • ధాత్రీతలంబందు స

శ్వరు ధ్యానించుచుఁ నిశ్చల వ్రతుఁడు నై • పంచాగ్ని మ
ధ్యంబునన్
గరిమ న్నిల్చి తపం బొనర్చెను జగ•త్కల్యాణ కార్యక్రియా
చరణుల్ ధీరులు ధాత్రి భూషణులు రా•జత్కీర్తి కాముల్
ఘనుల్. 24

ఆ. సర్వలోక సుఖద • సత్తపం బొనరింపఁ
బూనె సురలు మునులు • మోద మంది
వాని తపము వేగ • ఫలియింప నాశీస్సు
లిడుచుఁ గాంచుచుండి • రంపు మీఱ. 25

మ. తెమకున్ సౌఖ్యము లిచ్చువారగు నెడన్ • నైవాళు లం
భోజ ముఖుల
బమరందోషయుయుంచు రేయెడల ని•త్యానూనసాహాయ్యుఁ
న్వముతానిష్ఠితు నైయనంబుసుఖ సం•పద్యోగభాగ్యంబునన్
సుమనస్సృష్టిగఁ గూర్చు నంబురుహ సూన్ • సౌ పౌష్ప ధాత్రీస్థలిన్

వ. అంత నారదుండు. 27

ఆ. ఆ హిరణ్యగర్భు • నత్యాదరంబున
గాంచి యుల్లసిలుక • నేఁడె నిపుడు
భక్తి మీర వినయ • భావంబు [illegible]
లెంకఁ జెంత నిల్లు • నన్వంతముననను. 28

క. పనిలేక యీతఁ డిప్పుడు
నను బాధించు నని యెంచి • నలువయు నన్నే
మనునో కద కథపూర్తిగ
వినవద్దా? యనుచు నున్న • విను మనె నానుడిన్. 29

తే. సర్వలోక పితామహా! ♦ సంయమీంద్రుఁ
డపుడు ప్రేరేప సుమనస్కుఁ ♦ డవని విభుఁడు
నేమి యొనరించె నద్దాని ♦ ప్రేమమీరఁ
దెలుపు మనివేడుచున్నాఁడ ♦ నలువ! యనిన. 30

క. వినుమా నారద తత్కృత
మును మత్కృత కార్యలోప ♦ మును దీరఁగ నెం
చెను దీపప్రతిపంబున బుర
హానుని మెప్పించినాఁడు ♦ హర్షం బొదవన్. 31

వ. ఈవసువున నతండు తపంబొనర్చుచున్న తరి నిర్వ్యాది దేవ
కార్యంబు గాన గంగాధరుండు సంతోషించిన వాఁడై. 32

... ఈశ్వర ప్రత్యక్షము. ...

సీ. ఘనజటాంబర వీధి ♦ గంగాతరంగ ము
క్తాప్రవాహము జారి ♦ ధరణిఁ బొర
నజ్ఞాన తమసంబు ♦ నడఁగింప నరశిర
శ్చంద్రికా రుచులు ది ♦ క్చయముఁ గప్ప
మందహాస రుచులు ♦ మహిత పాపంబులఁ
బరిమార్పఁబయిపయి ♦ బరుఁగులాడ
నహింసూత్రి మములరు ♦ ద్రాక్షమాలిక లందు
జిరకాంతి తనయంతె ♦ జిందులాడ

తే. నాగ కంకణంబులు నర ♦ నాగచర్మ
వసనముంగప్పి కైలాస ♦ భద్రపీఠ
నలరితనవామభాగంబు ♦ నంటుగిరిజ
నెలఁగశివుఁడుప్రత్యక్షమై ♦ చేరవచ్చె. 33

వ. ఆ సమయంబున. 34

మ. సుమనస్కుండతి హర్షమందుచును శ్రీసూర్యాగ్నిచంద్రాక్షుభ
క్తి మదిఁ దోయిలిఁ గాంచి మ్రొక్కి వినుతుల్ దీర్పంగఁ గాపించి యో
సుమనో దేవ! గిరీంద్రజా రమణ! సంశుద్ధాత్మ! నీసత్ప్రతం
బ్రియమానంబొందఁగఁ జేయు మీజగములన్ బ్రహ్మేశ! లోకావనా! 35

వ. అంత నతండు సంతుష్టుండయి యో మహాప్రాజ్ఞ! నీతపంబునకుఁ గడుంగడు సంతసించితిఁ గావున.

ఉత్సాహ. నీయభీష్టమేమి దెల్పు నిల్లయించి యిప్పుడే
నా యనుజ్ఞ యయ్యె వరము నీకు శుభంబు బొందఁగా
నీ యుమాం బ్రసన్నుఁడైతి నీకు వలసిన గోర్కెలం
బాయకిచ్చుచున్నవాఁడ వాసి మీర ధారుణిన్. 37

క. అనవిని సుమనస్కుండు గిరి
తనయావిభుఁ గాంచి భక్తి తత్పరమతియై
తనశిరమున సాదరాంజలి
నునిచి నుతులు మొదలిడియెను వినయాదిగుణములన్. 38

శా. ఓ రాజర్షి వినోద! శంకర! మహాయోగీ! ప్రభావోదయా!
నారోదార! పురత్రయారి! మునిహృత్సారంగ! లోకావన!
ప్రారంభాంచిత మందహాస! గజచర్మాలంకృతాంగా! మహా
కారుణ్యామృత పూరపూరిత కటాక్షశ్రీ విశాలోదయా.

చ. అనఘ! శశాంకశేఖర! కృతార్థుఁడనైతి భవత్ప్రసాదశా

రణమున మత్స్యలేంబయి వి♦రాజిలునట్టి తపంబుచేత నీ
వనుపమ మైన ప్రీతినల♦ రారిన నీవర మొందునాకుఁజా
లును భువనప్రమోద గుణ♦లోలము కల్మషమైన దీయవే.

చ. అనఘము పౌండరీక మను♦యాగము జేయఁగ నిశ్చయించినా
డను ధరణీతలంబున స♦దాప్రుడిఁ జేసెడు విఘ్నకారకుల్
దనుజులు వారి దుష్టమతి♦దైత్యుఁడున త్రైలు జాను మండలం
డని యెడువాఁడు వాఁడె జగ♦మంతయు భీతిలఁ జేయు నీశ్వరా!

ఉ. క్రూరుఁడు దుర్మదుండు పర♦గోత్రతలంబును గోడుబెట్టు వాఁ
డా గజదీప్చనట్టి యసు♦రాంతకుఁ బుత్రుని పంచవర్షపుం
గోరితిఁ బుత్రహీనుఁడ స♦కుంభితెరీతి ననుగ్రహింతువే
నూరిమి నాకు మీ మొదల♦గొప్పది కాప్రున మిమ్ము వేడితిన్

క. విస్తరముజేసి వేదెద
బుస్తకములలో గనఁగన ♦ పుత్రిస్యగతి
నాస్తియటంచను ధర్మము
వాస్తవ మౌ యసం దనూజుఁ ♦ బార్థించితినిన్. 43

వ. అంత నాసుమనస్కు రాజర్షి వాక్యంబులు విని ధూర్జటి
హర్షించి. 44

ముక్తఋషీంద్రోత్పత్తి.

క. మనసున సంకల్పించియు
దనయు నొసఁగ సర్వసుగుణ ♦ ధన్యాత్ముని స
జ్జను సుమనస్కుఁ గని యి
ట్లనియెను శ్రీచంద్రమౌళి ♦ యాతనితోడన్. 45

క. తనయులు లేరను గొఱ నీ

కెనయుటలేలను వచింతు ♦ నింపొదవంగన్
జన నాథాగ్రణీ! యేనుం
టినిగడ నీ కోటిసేట్లు ♦ నిహూతి నొసంగన్. 46

వ. అని మనసున భావించి మహాసీయు నొక్కని నేత్రామృత
సర్వలక్షణ సంపన్ను. 47

సీ. సర్వలక్షణ యుక్తు ♦ సర్వభూషణయుతు
భానుకోటి నిభాంగు ♦ భవ్యతేజు
దైత్యకులాంతకు ♦ ధైర్యాత్ము వరాంజీ సు
కృష్ణాజినాంబరు ♦ కృష్ణ కేశ
వరజటా మండితు ♦ స్వర్ణోప వీతకు
ఘనకమండలు కాంతి ♦ కలిత హస్తు
విజితేంద్రియుని మహా ♦ విమలయోగ విలాసు
రుద్రాక్ష భస్మ స ♦ ద్రుచిర వక్షు.

తే. తీక్ష్ణ శోభితాత్మ ♦ తేజుఁద్రిప్రచండాంకు
రుద్రరూపనిభుని ♦ రుద్రతేజుఁ
బాప నాత్మరూప ♦ పంచాక్షరీ జప
సక్తు ముక్తు మౌని ♦ చంద్రు నపుడు. 48

వ. సంకల్ప మాత్రసృష్టిఁ గావించి భద్రకాళీ మనోహరుండు
సుమనస్కు నీక్షించి యాతఁడమ్మత విక్రముండనుపుత్రుం
డని హాసన్ముఖుండున. 49

మ. కొనుమా పుత్రుని దివ్యగాత్రుని మహోగ్రారాసురానీకభం
జను యోగీంద్రు జటాజినాంబరధరున్ ♦ సాధు ప్రతాపోద
యున్

మునిరాడ్వందితు నీశ్వరాంశజు ఘనున్ ♦ ముక్తిప్రదున్ వాక్పా
వన సద్యఃప్రతిభా విశాలుగుణ సం♦పద్భోగశీలున్ ఘనున్ 50

వ. అని చంద్రశేఖరుండు సుశీలాసుమనస్కులకిడ నవయౌవన
సహితుండగు నాఋషిచంద్రుండు. 51

ఉత్సాహము. తల్లిదండ్రు లుసిల్లఁ ♦ దనయుఁడంతఁ బ్రేమతో
నుల్ల మారఁగౌఁగలించి♦ యురుతరాభివందనం
బుల్లసిల్లఁజేసి సప్రమో♦దోద్గబుద్ధిహర్ష మా
గొల్లవచ్చె మచ్చికలరఁ ♦ గూర్మిఁబల్ల వింపఁగన్ 52

తే. తనయుఁడెటువంటివాఁడొకో ♦ యనియు బాల్య
మునను జననీజనకులకుఁ ♦ దనకు శంక
వెందకుండంగ యుపకుఁడౌ ♦ చిన్నికొడుకు
పరికే కాకయొక్కె ♦ వెలయు ధరణి. 53

వ. మునిదంపతులు విరుప్రరు సకలఫలసాపకుఁబుత్రుఁగైకొనినంత
నాముక్తఋషి. 54

మ. పరమేశుం గని యాత్మభక్తిని నమో♦వాకంబు లర్పించి యా
శ్రాంత! లోకేశ! నన్నొసంగిన గతిన్ ♦ భావింపు నాకార్యమే
మి రహించెల్ఁడు హర్షమందఁగ మదిన్ ♦ మీయాన నా
పింతు విరా
చరణాగ్రంబుల నాక్షితో నని మహా♦సంతోష భావంబునన్

మ. అనినం బన్నగభూషణుండు మహాత్మున్ వీక్షించి యో
మునినాథాగ్రణి! తెల్పెదన్ వినుము న♦వ్యారాధనంబు దీపింపనిం
పున నిర్మించిన యట్టి కారణముఁ జెక్కెలోకైక సంతోష సం
జనకంబైనది యావ్రతము శుభ♦చాంద్రమానికమున్ 56

మ. పరదైతేయుఁడు జానుమండలుఁడనన్ ♦ బ్రహ్మాణ్యసంవర్తిమా
వరసంద్రృప్తత నంతకోపముఁడునై ♦ పర్తిల్లు దేవాళికి
ధర బాధాకరుఁడయ్యె యాగవితతుల్ ♦ తద్ధ్వంసితంగాఁ దయం
దరయన్ మానసమునూనినన్ నిసువడ ♦ యయ్యా! యోమిభాసిం
చెదన్ 57

తే. జానుమండలు నిప్పుడ ♦ సంహరించి
యీ ధరాధీశు యాగంబు ♦ నింపుమీర
రక్షణంబును గావించు ♦ రాక్షసాళి
నిత్యబాధకుల్ జగతికి ♦ నిర్జరులకు 58

క. ఆరాక్షసేంద్రు హాసనం
బారయు లోకైక సౌఖ్య ♦ మనినను శంభుం
డీరితము ముక్తమాని
యూరీకృత చిత్తుఁడగుచు ♦ నోర్మిన్ బిసియున్. 59

—:: ముకుకునసు శంకరుఁడు పశాస్త్రంబులనుపదేశించుట ::—

తే. పార్వతీనాథుఁగని భక్తి ♦ నందనంబు
లాచరించి కృతాంజలుం ♦ డగుచు నిట్లు
బలికె ముక్కంఠి సర్వేశు ♦ వినసితి గళుఁ
చెలిమిఁ జెప్పుమంచును టను ♦ గుణాంబు. 60

క. అకృతాస్త్రుఁడ నజ్ఞుఁడను
బరికృతమజ్ఞాతసంగ ♦ రంబున నెటులా
వికలాత్ము జానుమండలు
సకలంకితుఁదాకి సోను ♦ హా! పురహరా! 61

క. సమబల తేజోయుతులకు

రమణీయము గయ్యమందుఁ ♦ రాజకిరీటా!
విమలాత్మా! నీయనుజ్ఞయ
సముచితముగా రంభవీర ♦ చతురమ కాదే. 62

ఉత్సాహ. అనుచును శంకరుండు నుంచ ♦ హాసమున ముక్తితో
సనిమె నీనె యస్త్ర విద్య ♦ నడుగ లోప మున్నదే
కోనుము కోరి నన్ను శత్రు ♦ కోటిఁ దునుము దేవతా
గణ హితంబొనర్ప ముక్త ♦ కా! విమల గుణాత్మకా. 63

చ. అడిగెదవాఁడుగల్గ నిదు ♦ నట్టిమహాత్ముఁడు లేఁడొనంగ గా
వానికరస గోరిచేకొనఁగ ♦ దోఁచదు రెండొడఁగూడ నేనిదో
కడుపిలయంబు బుట్టనివి ♦ కారణముల్ ధర లేక విద్యయుం
జెడులకు నట్టి సంగతులుఁ ♦ జేరని చోట లభించు నన్నియుః

వ. అట్లు గాక నీకొనఁగిన యుద్ధ వృద్ధికి రాఁగలవు గావున ని
కోరినయు ల్లిసముడించి యస్త్ర శాస్త్రాది సకల విద్యల ని
చ్చెదఁ గ్రైకొనుమని. 65

సీ. ముక్తేశుఁగరపద్మ ♦ మలఁగొని యుంబరవ్వ
జమునుఖాసీనుఁగా ♦ సరిపిఁజేసి
దివ్యాస్త్ర శాస్త్రులను ♦ దివ్యశస్త్రములను
మొదమున నుందేశ ♦ పూర్వకముగ
సన్నద్ధిరంజిత మాలి ♦ వివిధలచే నలరారు
విమల కిరీటంబు ♦ బ్రీతినొసఁగ
కోటిసూర్యుల కాంతి ♦ గుణోన్నతము నఘవర్జ
కవచంబు రిపుద్రష్ట ♦ గనియు నిచ్చి
జానుమంటల నధా ♦ చాతుర్యమున మించు
పాశుపతాస్త్రంబు ♦ పరఁగ నిచ్చె.

తే. స్వాంగరక్షక గాయత్రి ♦ సర్వమాత్రి
సమితి నొసఁగె శంకరుఁడు వి ♦ శ్వాసబుద్ధి
నొంది పుట్టుట వృద్ధియై ♦ యఖిల విద్య
లను గ్రహించుటకొక్క ముహూర్త ♦ మానసె కలిగె. 66

తే. ఈశ్వరావ్యాజ కృపఁగల్గె ♦ నేని యెంత
కష్ట కార్యంబులైన లో ♦ కంబు నందు
సులభములగు నయ్యది లేక ♦ సులభ మెంతొ
వెతలఁగూర్చును మానవ ♦ వితతి కెల్ల. 67

వ. మరియు నాదిశక్తి స్వరూపిణియగు నిమిషాంబ దుష్ట
రాక్షస నాశన సమయంబున విశ్వసృష్టి మోదగతి సాయుజ్యో
నరించునని గరళభోజి సునుస్తు శిక్షించి. 68

మ. వినుమీ పుత్రుఁడు లోకసన్నుత గుణా ♦ స్వీకారి పాకారి వృ
త్రపి చందంబున జానుఁ నాండలునధ ♦ దీర్ఘాన్వాగా వించు నీ
తని నాయంబున మార్గముల్ నిలుపు ♦ జాతింబాసిలోకంబులె
ల్లను బాగాగతియుంచు దేవగణము ♦ లక్షించి యాక్షిం
పఁగన్. 69

వ. ఈశ్వరుండా నాదమ్ము దయయుఁ క్రొ మాయనిట్లనిను. 70

చ. అనఘ!మదీయ వామభుజ ♦ మంటు సుదక్షిణ నాజనించు నీ
తనయుఁడు పాండరీకము య ♦ థావిధిఁగా చినమీఁద యోగిని
జననుత సాధ్వి యాతనికి ♦ సప్తులవర్ధ ధర్మశక్తియై
తనరు సుదక్షిణాఖ్య గను ♦ తనప్రియ! వింటివె? సంతసించితే.

క. మరియొక సంగతిఁ దెలిపెద
నరవర! మీ! చిన్నమాట ♦ నం బుట్టిన వా

గురుతర గుణవంతులు హరి
హర చరణాబ్జాత భక్తు ♦ లగుదురు ధరణిన్. 72

. ఏత ద్వంశజు లందరు
ఖ్యాతిగ లోకోపకార ♦ కార్యవ్రతు లీ
భూతలమునను బరస్పర
హితైషణులు వీర ♦ కాక యెవ రున్నారల్. 73

. సరవి నేతద్వంశ ♦ సంజాతు లుర్వి నా
ర్యక్షత్రి యాఖ్యులై ♦ యలరు చుండ్రు
వేదోక్త మార్గ సం ♦ విహితులై యుండుదురు
జాత కర్మాది స్వా ♦ చార సరణి
వేదవిధులచేత ♦ విలసిల్లు ఋషిగోత్ర
ములచేత కులధర్మ ♦ ములుగ నన్న
కర్మాచరణులునై ♦ కామకామ సురూప
రేఖా విలాసులై ♦ ప్రీతి వెలయు

తే. నతిమనోహరు లతిశుచి ♦ వ్రతులు నాగ
వన్నెకెక్కుదు రెట సీ ♦ వంశ సంభ
వులు మహాశక్తియుక్తులు ♦ లలితగుణులు
హితులు జగముల ♦ కార్యస ♦ మ్మతులు బుధులు. 74

. వారికి మౌక్తిక కులమను
పేరున సంవృద్ధి నంది ♦ వెలయు నటంచున్
ధారుణిఁ గైలాసము వెసఁ
జేరెఁ బురాగాతి ప్రబంధ ♦ చిత్రాసమునన్. 75

. సుమనస్క రాజవాహినియు

రమణీమణితోడఁ బుత్రి ♦ రత్నముతోడం
బ్రముదంబున నగరికి శ్రీ
ఘనముగాఁ జనె దైవభక్తి ♦ కల్యాణదమా. 76

సుమనస్కుఁడు యాత్రార్థము గంగాతీరమున కరుగుట,

ఉత్సాహము. అంత నారదుండు మంద♦హాస విస్మితాస్యుఁడై
యాంతికాంతికుఁ గని మిగుల ♦ హర్షమొప్పఁ దత్కథా
సాంత మొందఁ జేయ వలయు♦నాత్మ ముదముఁ జెంద మీ
యంతరంగ మిట్టి దనుచు ♦ నభినుతింప నేఁకా. 77

సీ. సుమనస్క రాజర్షి ♦ సుతుఁ బొంది యేమహా
కార్యంబు లొనరించె ♦ ఘనత మెరయ
ననుఁడు నారద! విను ♦ మాతని వృత్తాంత
మనిన ననుత్తమం ♦ బగు ధరిత్రి
శివు ననుగ్రహము చే ♦ జిష్ణుపుత్రిని బొంది
భార్యతోఁ జనె పీర్య ♦ వంతుఁ డపుడు
పౌండరీక మొనర్ప ♦ భావించి జాహ్నవీ
తటమున రమ్యమై ♦ తనరునట్టి

తే. వర తపోవనంబు మునీశ ♦ భాసురంబుఁ
జేరె సతితోడ సుతుతోడ ♦ జెలువు మిగులఁ
బౌరుషముపైని దైవంబు ♦ పరఁగియున్న
స్వీయ సంకల్ప సిద్ధి వా ♦ సిగఁ జెలంగు. 78

వ. అత్తపో వనం బెట్టిదనిన జాతీ వకుళ పున్నాగ మల్లికా లవం
గైలా మరీచి నాగవల్లీ సముల్లసితంబును, మధూక కోవి
దార మాతులుంగ కేతకీ క్రముక కోప విరాజితంబును,

బిల్వామలక కపిత్థ దాడిమ జంబీర రసాల న్యగ్రోధ సుమనోహరంబును. వకుళ హింతాల తాల ఖర్జూరాది నానావృక్ష విలసితంబును, సింహ శార్దూల గండభేరుండ వరాహ శ్వాపద మృగసంఘ సంఘర్షితంబును, గోకిలాలాప మయూర క్రేంకార శుక శారికారవ మధురంబును హంసకారండవ క్రౌంచాది నానా జలపక్షి సమావృత సరోవర విలసితంబును నై మహారణ్యంబు వర్తిల్లు నద్దాని నీతం డీక్షించి విస్మయ హర్ష మానసుం డయ్యె. 79

క. సుర సిద్ధ నాగ తటంబున
నురుగతి వసియించు మునుల ♦ నుత్సాహ కళా
చరితుల స్తవనీయ వ్రత
స్థిరమతులం దపోధనులం ♦ జేరఁగ నడచెన్. 80

వ. వసిష్ఠ వామదేవ కౌండిన్య గాలవ కశ్యప భృగు జైమిని విశ్వామిత్ర భరద్వాజ గౌతమాత్రి కణ్వ కపిల శ్వేతకేత్వాది మహామునులును, ఋషి శ్రేష్ఠులగు శాండిల్య రోమశ జాబాలి భార్గవ ధౌమ్య రోమహర్షణులును, గర్గోటాంగాధిక శబల కలాపక పరాశరులును, నాభిలాత్రేయ మార్గల్య మిత్ర శ్రీవత్స సంజ్ఞులును నవ గోశీర్ష పౌలస్త్య మార్కండేయాది మునిపుంగవులును బక దాల్భ్యన్యాయ ఋషి కుత్స నారదులును, మంకణ సుధర్మ ఋశ్యశృంగ మహాబుద్ధి నామకులగు మహాభాగులగు తపోధ్వస్తపవిత కల్మషులగు నయ మిత్రావరుణుల నీక్షించి మహాహర్షంబు బెంపారె. 81

క. పతియు సుతుఁడును దానును
మానిపుంగవులకుఁ బ్రణామ ♦ ములఁ జేసి మహా
వినయంబున యత్నకృతి
ఘన యాగ సమాప్తి వాంఛ ♦ కడు నెక్కొనఁగన్. 82

సుమనస్కుఁడు మునులతో సంభాషించుట.

సీ. వినయ మొప్పఁగ వారి ♦ వినుతులఁ గావించి
యంజలిబద్ధుఁడై ♦ యభినుతించి
మునులార! వినరయ్య ♦ ఘనయోక్తి విన్నవిం
చెద నేను గృహమేధి ♦ చిత్తగింపుఁ
డీశ్వరానుజ్ఞ నే ♦ నిందువచ్చితి ముక్తి
గోరి నా సతియును ♦ తోడఁగూడి
పౌండరీక సమాఖ్య ♦ పరయాగ మొనరింప
మనసునఁ జింతించి ♦ మాన్యచరిత.
తే. లార! ఘనతపోధనులార! శ్రీక ♦ లార! యన
ఘసి చంద్రులు ♦ దారమూర్తు
లెవ్వరిఁ గని సందియంబున ననిశ ప్రీతిఁ
దనరఁ సంశ్రిత వశ్యులైన ♦ మునిగణములు! 83

వ. అందఱు నేక వాక్యంబున. 84

క. సుమనస్క! యీ మహా యా
గము విఘ్నము లేక జరుగఁ ♦ గలదా? దైత్యుల్
కుమతులు ప్రత్యూహకరుల్
సమయంబును వేచి యుండ ♦ నంతంబగునే? 85

వ. ఆకారణంబున ఘనతేజసులమై యెలాటి వైదిక కార్యం

బులు మానుకొని పరితుష్ణ భయభ్రాంతుల నున్నాగ
మనిన సుమనస్కుండు విని.

తే. అగ్నిసమతేజులైనట్టి ♦ యమల మతుల
మునుల నీక్షించి కరకంజ ♦ ములను మోడ్చి
వినయ మొప్పంగ నిట్లంను ♦ బ్రీతి వెలయఁ
బలికె సుమనస్క రాజన్య ♦ వస్యుఁడప్పుడు. 86

మ. వినుఁడీమీరలుమానులార!దయతో♦విశ్వాసపాత్రంబుగా
దనయుండీతఁడు శంకరాంశజుఁడునై♦త్యవ్రాతసంహార మే
పుసగావించును రాక్షసాంతకుఁడునై♦పాల్పొందుశస్త్రాస్త్రధా
రణులం దీతఁడె యగ్రయాయి బల♦శౌర్యప్రాభవోపేతుఁ
డున్

చ. పురహరశక్తి తాస్త్రముఁసు స♦మున్నతతేజముసుయుక్తుండుమీ
కరుణను రాక్షసవ్రజ వి♦ఖండన జేసియుఁ బౌండరీకము౯
జరిపెడి రక్షణంబొనరఁ♦జేయును సంయమి చంద్రులార!నా
నరసిరి విస్మితాస్యులయి యా నసయానను ముక్తకేశ్వరు౯

తే. ముక్త సత్యాగ్రి భాసుర ♦ భూరితేజుఁ
గాంచి సంతస మందిరి ♦ ఘనులు మునులు
మున్ను వామను సురలట్లు ♦ భూరియాగ
మింకఁ బ్రారంభమును జేయ ♦ వినయ మొంచు. 89

తే. ఏకవాక్యంబుగను ముని ♦ లింపుమీరఁ
బలికిరందరు సంతోష ♦ కలితు లగుచు
రాజచంద్రుని సుమనస్కు ♦ నోజఁగాంచి
యాస్థుఁడవు నీవ యాగస ♦ మాప్తిఁజేయ. 90

క. నీయభిమతమట్లగు ముని
చయంబు నీకోర్కెఁదీర్ప • సంసిద్ధముగా
నీయెడ నున్నదనిరి భయ
దాయక మన్నప్పుడిట్లు • దాంతత ననిరే! 91

వ. అంత ఋషీశ్వరుల యనుజ్ఞ వడసి సుమనస్కుఁడు మహా
ధ్వరకర్తుకాముఁడై విశ్వకర్మను రావించి యాగశాల
నిర్మింప నాజ్ఞాపించి నంత నతండు సర్వసంభార సంపూర్ణం
బును దివ్యమాణిక్య శోభితంబును యూపస్తంభ సంస్కృతం
బును హోమకుండత్రియయుతంబును నగ్న్యయాతి
శోభితంబును స్వర్ణభిత్తివిరాజితంబును ఛిద్రరహితంబును
షోడశవితస్తి పరిమాణవిశాలంబును మనోహరంబును నగు
యాగశాలను నిర్మించినంతఁ బర్వకాలసముత్పన్న పుణ్య
శుభముహూర్తంబున సముయమునియుక్తుండయి సుమనస్కు-
మహాయోగి యందుదీక్షితుండయి పౌండరీక యాగ సంక
ల్పంబుఁ గావించినంత విశ్వకర్మ యిట్లనె. 92

తే. రత్నమయ యాగశాలను • రమ్యముగను
నిందు నిర్మింపఁబడెనిక • యోగిపత్తు
ననియు స్వగృహంబునకు నేగ • మనుజ విభు స
పర్యల గ్రహించి సంతోష పరుఁడు నగుచు. 93

వ. వెండియు నారదుండు పితామహునీక్షించి యో ప్రాజ్ఞా!
సురసత్తమా! ఇఁక నేనువిన్నవించు విషయంబు మది
కెక్కునట్లు బోధించుఁడు. 94

క. ఆ కార్తిక వృత్తాంతము

భూమి నఘవినాశనంబు ♦ బూజ్యము వినఁగా
బ్రేమ జనించెడిఁ దెలుపుము
నీ మునుకఁ బిందునయ్యా! ♦ నీరజభవుఁడా! 95

క. అంత విరించియు నిట్లనె
సాంతంబుగ నతని కిధను ♦ శ్రవణా నందం
బెంతయుఁ గలుగఁగ వినుమిదె
స్వాంతంబున కద్భుతంబు ♦ బహువిస్మితముఁగ. 96

వ. ఈవిధంబున గంగాతీరంబున మహాయోగి సమావృత నక్షత్రమానంబగు పౌండరీకంబను యాగంబున సర్వదేవతాహ్వానంబు జేసి యత్యంతతుండయి పూజాంగము బ్రవేశించి సుమనస్కుండు సుతుండగు ముక్తకు నీక్షించి. 97

మ. అనఘా! యింక సహస్రదితాత్ముండవై ♦ యాగంబు రక్షింపనే
పునరప్రతిమానమహిమాపదే మహా ♦ పూజ్యాస్త్ర యుక్తుండవై
మునుగాధేయుని రాము చందముగ నో ♦ ముక్తా! బహిర్ద్వారభూ
మిని సద్వాసిలఁ గాచుచుండు మసురుల్ ♦ మీఁదెక్కి
రాకుండఁగఁ. 98

తే. దీక్షితుండను నేను నం ♦ దీప్తి నొందు
బ్రాహ్మణ ఋష్యుల గాంచు ♦ ప్రాకారములను
సంహారింపుము యాగర ♦ క్షణకు నీవె
మనుల కాధార భూతుండ ♦ వనియె నతఁడు. 99

క. అటు మాక్తు నియోగించియు
నట సవనాసనము నందు ♦ నాశీనుండై
పటుతర తేజోయుత బుషి

పటలములతో యాగవిధులఁ బ్రారంభింపఁగ. 100

వ. ఉన్నయెడ జానుమండల దైత్యుండు. 101

గీ. అద్భుతంబైన యాగ ప్ర ♦ శాంతి నెల్లఁ
జారముఖమున విని గురు ♦ చంద్రశుక్ర
వరము రాశించి వానిచే ♦ నెఱిఁగి సమర
విధుల రాక్షస పంక్తులఁ ♦ బిలువఁ బనిచె. 102

వ. అత్యంత కోపతామ్రనేత్రుండయి యాగ విధ్వంస సమా
యత్త చిత్తంబున. 103

జానుమండలుఁడు యాగవిధ్వంసము సేయ మంత్రులఁ బంపుట.

సీ. మదగజాయుత బల ♦ మహితుల నంజనా
చల సమానులఁ గోప ♦ సహితులైన
వారి, మంత్రుల సర్వ ♦ బాహుని శూరు దే
వాంతకఘుకోదరు ♦ లంతక సమ
తేజుల రావించి ♦ తీవ్రగ నీక్షించి
యాభీలలోచనుం ♦ డగుచు నిట్లు
భాషించె జతురంగ ♦ బల సమేతులు వీరు
చని మౌని మండలం ♦ బున జెలంగు

తే. మహితయాగ శాలల నీక్షి ♦ మరియు యాగ
భంగ మొనరించి వారలఁ ♦ బట్టి తెచ్చి
బందికానల నుంపంగ ♦ వలయు వేగ
నరియు నాజ్ఞాపనము చేసె ♦ దనుజతతికి. 104

తే. జానుమండలుఁ డీరీతి ♦ దానవులకు
నానతిచ్చిన ఘోరమా ♦ ... లనిని

గాంచి తమయాన నేగి యా ♦ గంబుఁ జెరచి
మునులఁ గొనిపత్తు మిదె చూడుఁ ♦ డనుచు వారు. 105

ఉ. చనియుఁ దపోవనంబునకు ♦ సంయమిచంద్రులఁ బాండరీక మొ
య్యన జెడమాంసరక్తముల ♦ నంతటఁ జల్లిరి యాగవస్తువుల్
గొని మెటకాపార వేసి రతి ♦ ఘోరతరంబుగ మానిపంక్తులం
బనివడి మోదనాగిరి జవ ♦ స్ఫురితాత్ములు గాత్కసావళుల్.

మ. సరవిన్ మూత్రపురీషభాండములఁ బ్ర ♦ చ్ఛన్నంబుగా వేసి యా
వరయాగాలయముం జెడంగఁబడ నె ♦ వ్వారన్న నేరన్న నె
వ్వరో యేమో? యని చూచుచుం బయటికిం ♦ బర్వెత్తెఁగా గాలితో
శిరముల్ ద్రెయ్యలుగాఁగ నూకిరి పలా ♦ శీరాసులత్యంతమున్

తే. పాశె ముద్గర శోనుర ♦ ఽని సమాసి
ధరలు కోటరికృసు లోకృ ♦ తండములగను
వచ్చి ఋషిజాలముల నెల్లఁ ♦ బరవబెట్టి
మారుకొన భయభ్రాంతులై ♦ పారి రకట. 108

క. తల బగిలెనంచుఁ గొందరు
మొలపై మోకాటిపైని ♦ మోదులు గట్టెం
జలమూని రంచుఁ గొందరు
బలువెతలన్ జెంది రచటి ♦ వారలు మిగులన్. 109

వ. అని పెనవెనం బరువెత్తుచు, 110

మ. చనిమౌనీంద్రులు ముక్తుఁ జుట్టుకొని ర ♦ త్రాహి పాహీతిదీ
నినాదంబుల మిమ్ము నమ్మితిమి ♦ నానాబాధలం బెట్టఁగా

దనుజుల్ వచ్చిరి వచ్చిరయ్యో! యిరుగో! ♦ దైత్యాళులంచుఁ వెసఁ
మును గాముఁ మునులట్ల జుట్టుకొని రా ♦ ముక్తేశునొక్కుమ్మడిఁ
వ. అప్పుడు ముక్తుఁడు వారల కరంబుల భయంపడవలదని వారించి. 112

—:: నిమిషాంబావతారము ::—

క. పరమేశుఁడు మున్నుడిన
తెఱఁగు మదికి వచ్చియట్లు ♦ దీఁగ నపుడుఁ
వరభక్తి నిమిషాంబా
చరణంబుల నెంచి యాత్మ ♦ సంస్తుతి యించెఁ 113

దండకము. జయభగవతి! శివా! కాత్యాయనీ! లోకసంత్రాకరీ! సర్వభద్రాకరీ! శాంకరీ చద్రి మౌళీశ్వరీ! దేవదేవీ! శివానీ! భవానీ! భవత్పాద కంజాన్వితా నాకలేశప్రభా లోకనాథావళీ వందనామాన దివ్యస్వరూపా రూపిణీ! నీవు భక్తాళులైనట్టి మాహేంద్రిలిందెల్ల రిప్పో వ్యథామగ్నులై యున్న సత్కృత్యమ్ములే దీఱఁ జేయంగ నాసింకంబుకేజ సంజాత వైకుంఠనాథాసురాధీశ లోకాధినాథాదులే నిన్నుఁ బ్రార్థించి పూజింప నిదర్శనంబిచ్చినఁ భీతి నీపాదకంజంబులఁ వేడి నీసత్కృపా లేశముం బొందితత్తన్మహాదోగ్య గసౌభాగ్య భోగంబులం గూడి యిష్టానుసారంబుగా నుండఁగా సృష్టిబ్రహ్మాండ భాండంబులెన్నెన్నియో యెక్క ల్లెప్పుంగ లేకుండ నీగర్భగోళంబునం దుండి వర్ధిల్లి క్షీణించుచున్నట్టి యీ యండపిండాండంబుఁ గావించు మాటేపాటిదా? దేవీ!

నీ తేజమొక్కింత భూమండల వ్యాప్తమైయుంట విశ్వ ప్రపంచంబు నంచద్గతిం జెంద సత్పుత్రపౌత్రాది నానావిధానూన సౌభాగ్యముల్ బొందఁగా నయ్యె వైకుంఠ రూపంబు లెన్నని నీగోటికోట్లొక్క మాకాము నున్నట్టుగాఁదోఁచు దుష్టారి శిక్షావిధానంబు నన్నియు దివ్యప్రభం జూపియు న్నట్టి నీసత్కథాజాల మీలోకమందెల్లఁ బారాయణం జేయ నేలాటికష్టంబు లేకుండ నిష్టార్థముల్ కోరినట్లిచ్చు చున్నట్టి నీశక్తినేమందు నీదేవమానిందుప్రలాపత్తులంజెంది గోఁడంచు నగ్గోలుగా నుండనీఫైఁ సమాధి ప్రవేశించి మౌనంబుగానున్న నీదేవతా కార్యజాలంబు విఘ్నంబు లేకుండఁజేయంగ నాధార మెవ్వారు? భూతాళి నీయాన జీవించు నీదృష్టి శాంతించు, నీశక్తి ఘటించు, నీకోపమే పార నాశించు నీసత్ప్రభావానురాగంబు లుల్లాసించు రోగావళీ మేఘ జాలంబులుఁ నీకృపావాయు ఘాతంబులై పోవు నో తల్లి! సర్వాఘ కాంతారముల్ భస్మముం జేయు నీనామపారాయణంజేయఁ శ్రీశంకరోక్తప్రకారంబు నామీఁద నీమహాని జాలంబుపై తండ్రిపై తండ్రియయ్యించి యున్నట్టి యాగంబుపై దృష్టినొక్కింత జారించి యీదానవానీకముం దోలి రక్షింప నీవేకదా? తల్లి! రావే! జగజ్జాలభావే! పరానందమీవే నిమేషాంబికానామ కాత్యాయనీ! సూర్యచంద్రాగ్నినేత్రి! పరానందరూపాకరీ! లోకనాకార సత్తాకరీ! రాజరాజేశ్వరీ! భద్రకాళీ! పురాణప్రభాశాలినీ! కాళీ! సౌభాగ్యభాగోదయా! భక్తలోకావనీ! పావనాకార

లోకాకారే! బాణతూణీరఖడ్గ త్రిశూలాసిసంధారిణీ! దివ్య
దివ్యాదిశక్తీ! నమస్తే! పరబ్రహ్మదేవీ! నమస్తే! నమో
మహాసుచిత్తాబ్జభృంగీ నమస్తే! నమస్తే! నమస్తే! నమస్తామరా
నీక సుశ్లోక నారాయణీ! దేవీ! దాక్షాయణీ! శ్రీనిమే
షాఖ్య కాళీ! నమస్తే నమస్తే నమస్తే. 114

వ. ఈవిధంబున నుతింప శ్రీనిమేషాంబిక భైరవ నాదంబుల
యుక్త రాక్షస సమాక్రాంతయై తపోవనంబున బ్రహ్మక్షమయ్యె
నంతయు కర్రి చూచుచుండెను. 115

తే. వనవనంబుల నొసరించి • భక్తి మౌని
శ్రీ నిమేషాఖ్య చేసిన • జెలువు మీర
బ్రార్థనంబులఁ గావించె • భవ్యకరుణ
నామె యిట్లంచు భాషించె • నతిముదమున. 116

వ. [illegible] లయై
ముక్తు నీక్షించి. 117

క. అనఘా! ముక్తక! మెచ్చితి
ననుగ్రహమునిచ్చితి నేను • మభిమతె మేమో
వినుపింపుము నీనతి పా
వనమగు దోషంబులెడఁగుఁ • బారాయణలన్. 118

మ. జననీ!యాగవినాశకుల్ దనుజులన్ •సంహారమందించి యీ
మునిజాలంబున కప్రియమ్ము సుఖ •మామోదించి లోకావనీ
యనునామంబున దుష్టరాక్షస కులం•బావంత లేకుండ నో
గ నికాయంబును రూపుమాపుము జగ•త్కల్యాణి దాక్షా
యణీ. 119

ఉత్సాహ. యోగ విఘ్నకారులైన • యట్టి రాక్షస వ్రజం
బేగు దారిఁ జూపి మాకు • నింపుగల్గఁ జేయుమో
భోగ భాగ్య శాలినీ! శు • భప్రనీ! పరాంబికా!
యోగమార్గదాయినీ! స • ముత్సుకాత్మికా! శివా! 120

క. అని ధ్యానమొనర్చెడు ము
క్తుని గనియుఁ బ్రసన్నముఖము • తో నిట్లనుచుం
డ నమస్కృతులఁ సలుపుచు
మునులెల్ల నుతింపఁ జనిరి • మోదముతోడన్. 121

శా. మాయామేయగుణప్రహారిణీ! జగ • న్మాంద్య ప్రతీకారిణీ!
న్యాయాన్యాయ విచారిణీ! దనుజ సం • హార క్రమాకారిణీ!
గాయజ్జంతు సమూహ రక్షణకళా • గంభీర సంచారిణీ!
పాయాన్నః ప్రతినిత్యమాహితగుణా • వ్యాప్తా నిమేషాం
బికా! 122

క. భువనేశ్వరి! యీశ్వరి! శాం
భవి! రుద్రాణీ! మునిజ • నారాయణి! నీ
స్తవనం బొనరింపఁగ నెం
తవార మమ్మా! నినుఁగని • ధన్యుల మైతే. 123

క. జననీ! దనుజుల బాధకు
మునులందరు లేచి వలసఁ • బోవఁగ నున్నా
రనుపమ కరుణాకరి వని
నిను జేరితి మమ్మ దేవి! • నీరేజాక్షీ! 124

క. వారల కర ఖడ్గముతోఁ
వారింపుము మాకు భయము • వాపుము మా

కోరికఁ జేసెడి యోగముఁ
బారము ముట్టింపఁ గట్టి ♦ పట్టున నిపుడున్. 125

ఉ. యోగము ద్వాదశాబ్దములు ♦ హర్షముఁ నందగఁ జేయనుండిరీ
యోగిజనుల్ సమాప్తియగు ♦ యోగముగానక నీమహాకృపా
యోగమునన్ లభించు నని ♦ యున్ భజియింపఁగ వచ్చి. నాను! మా
యోగము పూర్తియైనను పర ♦ మార్థము జిక్కఁ డిఁకేల? శాంకరీ! 126

మ. వరవర్షంబులు వెక్కువేలు జపి♦యింపన్ రాని నీదర్శనం
బరయం గలైను నీకృపారసము ♦ మాయందుంచి నిశ్చింతగాఁ
దరుగం జేయుము యోగమార్గమున సం♦దీప్తిన్ బలాశీహార
త్కరఖడ్గాంచిత రూపశాలిని జగ♦త్కల్యాణ సంధాయినీ.

క. అనుచు ననేక విధంబుల
వినతించిరి మహానులాత్మ ♦ విశ్వాసమునన్
జనులా విధి నిమిషాంబిక
వినుతించిన ఫలము లేదె ♦ విశ్రుతకీర్తిన్. 128

### రాక్షసుల మాయాయుద్ధము.

క. నిమిషాంబిక నీవిధమున
బ్రమదంబున వేడి యట స ♦ వనముం బ్రారం
భముఁ జేయుచునుండెడి తరి
గుమతులు సవనంబు జుట్టు ♦ కొని రప్పు డటన్. 129

వ. అధ్వర శాలన్ ముట్టడించి రాలగువ్వుచు నెత్తుటి వానలఁ
గురిపించుచుఁ గృష్ణాజనాదుల నెత్తుకొనిపోవుచు యాగ పరి

కరంబులఁ బాడొనరించుచు మునులఁబట్టి కట్టికొట్టుచు ననేకవిధంబుల బాధించుచున్నతరి శ్రీ నిమిషామహాదేవి వర్షోపలంబుల నివారింపఁజేయ దైత్యవగుండగు జానుమండలామాత్యుండు నామెపై యమిత కోపంబున శైలశిఖరంబును బెకలించి వైచె నభోంగణమ్మునుండి శతకోటి ప్రహారంబుల శకలీకృతంబుగ గిరిశృంగము గావింపఁబడె నంత నాయాతుధానుండు బిట్టార్చి తన సైన్యంబుతోఁ గూడ దిక్కులు మారుమ్రోగ నఱచుచు ననేక చిత్రసమరంబు వ్యర్థమగుటకై చింతించుచుఁ గోపఘూర్ణిత లోచనుండై యా నిమిషాంబా శక్తిని మింగెదననుచుం దటాలున. 130

మ. కరిరూపంబునసమ్మహాసురుఁడు వేఁగ దూఁకి సవ్యాసి నా
గిరిసంకాశుని బాశబ ధనుముం ♦ గీళ్లల బంధించి త
త్కరమున్ ఖడ్గముచేత నొక్కమొయి ముక్కల్ జేయ దంభోళిచే
ధరణీధ్రంబనఘూర్ణితోర్మరలనా ♦ దైత్యుండుఁగోపంబునన్.

తే. మహిష రూపంబుఁ దాలిచి ♦ మహాని శృంగ
ములను జిమ్మి పర్వతమును ముక్కలుగను
జేసికొనివచ్చి నిమిషాంబ ♦ శిరముపైని
గుప్ప ముదలిపె భీతిచే ♦ నొప్ప జగము. 132

తే. ఆ భయంబున బ్రహ్మాండ ♦ మదిరు నంత
నిమిష దనుజు నీక్షించి స ♦ న్నిహిత కోప
మునఁ ద్రిశూలమ్మునను గుమ్మ ♦ ఘనత మెరయు

బీర మడుఁగంగ నాతండు ♦ బెండు వడియె. 133

తే. శూలఘాత విభ్రాంతుండై ♦ సోలిఁ దెప్పి
రిల్లి మానుష దేహుండై ♦ యుల్లసిల్లి
కరసహస్రంబుల సురాంత ♦ కరుఁడు నాయు
ధముల వేయింటి ధరియించి ♦ ధైర్యమొదవ. 134

మ. అటఁ గాలాంతకమున్ సుదర్శనుఁ డుగ్రో♦ధావేశ తామ్రాక్షుఁడై
నీలాక్షిన్ రణకోవిదన్ బలవతిన్ ♦ నిర్మూలముం జేయునం
తటి రౌద్రంబున దాకె నక్షుదేశ ద♦గ్గంతుల్ భయం బందఁ బం
తటి ధైర్యత్ముఁ డు లేఁడనన్ దనుజులన్ ♦ దర్పంబు సూచింపఁ

తే. వాఁడెక్కితిల్లి మార్చెను ♦ సమ్మవేగ [గన్
సహహా! దేవతాశక్తి దై♦త్యాళికన్న
మాయాసేతలు గారడి ♦ మాయనాఁగ
దగు సమాయికి కార్యముల్ ♦ దైనములగు. 136

ష. తే. అంత వ్యాఘ్రరూపమును దాల్చి ♦ యసురుఁ డూర
మున నభోవిధి నుండి భీ ♦ తియు జనింపఁ
జేసె మాయాను కారమై ♦ వాసవారి
యనఁగ నిమిషాంబను నిమేష ♦ మునకు మాయ
దగుట సత్యమైని మాయమా ♦ దైనమునకు
నాను మిష చేత భయమందె ♦ నేను యమాను. 137

తే. అప్పుడు జగదంబ తృటిలోన ♦ నాశుగతతి
జానుమండలు సచిప్పైపై ♦ సరవి గుప్ప
నా ప్రహారంబుల సురారి ♦ యరసి నగినొఁ
జెల్లచెదరయ్యె నాతని ♦ సేనలెల్ల. 138

ఉ. ఈవిధి నద్భుతాత్ము జగ♦దీశ్వరి పంచత నందఁజేయు దై
త్యావళి చూపుఁదప్పిచనె♦నంతట నిర్జరు లాత్మహర్ష సం
భావితులై సుమవ్రజ సు♦వర్షము నీ నిమిషాంబపైని నీ
భూవలయంబుపై గురిసి♦మోదముఁబుట్టఁగఁ జేసి రంతయుఁ
తే. మునులు తత్కాల హర్షంబు ♦ ననుఁజెలంగి
రిపుడు శత్రుశేషంబు సం♦హారము గాఁక
ప్రాణహార్షంబు నేటికిఁ ♦ బుట్టఁబోవ
దవని బుణశేషరణశేష ♦ మట్లు గాంచ. 140
తే. ఇంత యోచింపఁబనియేమి ♦ యింతయూని
జానుమండలుఁ జంపంగ ♦ శిరము ధనువు
పూసియున్నాఁడు ముక్కరి ♦ మునుల వంక
గలదు నిమిషాంబ; మునుపై ♦ కరుణఁజూప. 141
తే. దైవశక్తియు గలయట్టి ♦ తరుణమందు
తృణము మేరువు మేరువే ♦ తృణము సంగ
దైవరహితులు దానవుల్ ♦ తెగలి రనిన
భయమె! దోషముల గతిఁదోఁల ♦ వచ్చువారి 132

—:: ఆశ్వాసాంతము. ::—

స్వాగతము. చంద్రశేఖర భు♦జంగమ భూషా!
నాంద్రి నీలగళ ♦ సన్నుత వేషా!
చంద్రి వహ్ని రవి ♦ సంజ్వల దక్షా!
సంయమీశ పిల ♦ సన్నుత దీక్షా! 143
తోటకము. దానగ భాజన ♦ ధారణ నిత్యా
స్నాన యశోధన ♦ యోగిమహాత్యా

సీ నయకోవిద! ♦ చిన్మయ రూపా!
శ్రీకరుణానుగా ♦ చిత్త సుదీపా! 144

క. శ్రీసకల కలాత్మక
వాసవ ముఖసుర వినుత! శు ♦ భంకర చరితా!
భూసుర హృదయానందక!
భాసుర రుద్రాక్ష భస్మ ♦ పరిలిప్తాంగా! 145

గద్య.

ఇది శ్రీ మదాంధ్రాధ్యాత్మ రామాయణాది
గ్రంథప్రణేతయగు వేలమూరి జాన
కీరామ ప్రకీర్తితంబగు బ్రహ్మాం
డ పురాణాంతర్గత వర్ణవైభవ
ఖండంబున బ్రహ్మనారద సం
వాదంబను ముక్తిచరిత్రం
బను నాంధ్రకార్తికపు
రాణము తృతీయాశ్వా
సము.

# శ్రీ కార్తిక పురాణము.

## చతుర్థాశ్వాసము.

క. శ్రీమద్బ్రహ్మేశ్వర! శ్రుతి
ధామాంగ! సదక్షసూత్రి! ధామోదర! శ్రీ
హైమాను వతీహృద యాకర!
భీమా! గంగాధర! బలభిన్నిలగళా! 1

వ. నారదుండు చక్రధరుండగు పితామహుని వీక్షించి యత్యంత
భక్తి నిట్లనియె. 2

ఉ. ఓసురసత్తమా! యెట్టిమహోత్తమ భక్తి నిమేషకాల్పవి
జ్ఞానమువీడి నాయుమయుసత్తులందోలెనుముక్తికాద్యుచే
యేసమయంబునందు జనా మెప్పుసహించెనువాసనాబలం
బేసరిపోయెనా? మును లిపేకద కీర్తి సహించుచుండుటల్

క. వనజులు బాపతన్వము నం
దినతతి నిమిషాంబికా స తీయుని మొందుం
జని ముక్తుడేమొనరం
చెను విమునగ దెప్పునను దేరితి ననఘా! 4

క. అనఘని గిరిజా విభుఁడున్
మునివిభు నీక్షించి యిల్లు ♦ మొదలిడె వరము
క్తుసికథ సాంతము విన మా
యని కమలాసనుఁడు చెప్ప ♦ నారంభించెన్. 5

ముక్తికి నిమిషాంబిక వరములిచ్చుట.

క. మునివర! నిమిషాంబిక నా
మునిచంద్రుఁడు భక్తిమీరఁ ♦ బూజించిన నా
జనని వరములిచ్చెను భ
క్తిని మించిన ధనము లేదు ♦ కీర్తింప ధరన్. 6

సీ. ఆవాహనార్ఘ్య పా ♦ ద్యంబు లర్పించి శ్రీ
ధన మధుపర్కంబుఁ ♦ దనర నిచ్చి
పంచామృత స్నాన ♦ మంచిత శుద్ధోద
కస్నాన మును జేయఁ ♦ గరము మిగుల
వస్త్ర కెంపు ముల ♦ నిచ్చియు గంధ
కస్తూరికుంకుమ ♦ కలిత తిలక
మిచ్చి సువాసనల్ ♦ మిగులు పూవులనిచ్చి
మణి మయాంగద గణములిచ్చి.

తే. ధూప దీప నైవేద్యంబు ♦ లేఁపుమీర
ముఖ్యదక్షిణ తాంబూల ♦ ములను నొసఁగి
విమల కర్పూర హారతుల్ ♦ ప్రీతి మంత్రి
పుష్పము నొసంగె నిమిషాంబ ♦ మోద మలర. 7

తే. పరమ భక్తిబ్రదక్షిణ ♦ వందనముల
నాచరించి యథావిధి ♦ హర్ష మొదవ

నిన దిం జేయంగ మొదలిడె ♦ విశ్వమెల్ల
నీతిబాధలు లేకుండ ♦ నింపుగులుక. 8

మ. జననీ! లోకము జల్లఁజేసి కరుణా♦సంపూర్ణ దృష్టిన్ మహా
మునిబృందారక యాగదీక్షను సం♦పూర్తించి భక్తార్తి హా
రిణివై యాత్మసుఖంబు నిచ్చియు భవా♦రిత్రాతనుం దుంచి వే
సి నితాంతంపుఁగృపన్ వసింపఁగడవే♦శ్రీచండి రాజేశ్వరీ! 9

శా. ఆకారంబులునణ్ణనీయములునై♦యాకోటిసహస్రంబులన్
లోకంబందున బూజనీయములు నా♦లోకింపఁజిత్రంబులై
పికంగన్పడు నన్నిసికలెలగా♦ప్తిలోను భావింప నా
యాకర్ణాకృతులన్ భవన్మానములన్ ♦ధ్యానింతు రా
జేశ్వరీ! 10

మ. నినుఁబూజించువారెంతవారు నిను మ సా♦న్నిధ్యంబు నం
దుండి పా
వన చారిత్రము నిక్కవాగరిమకుం♦బాహ్యుండ నై యుండ నీ
యనిమిత్తాగమమా కటాక్షమును నా♦యందుంచి నన్నే
లుమో
జననీ! నిదగు నాపుణ్యంబతి నిమే♦షా! చండి రాజేశ్వరీ! 11

మ. దురభిప్రాయులు భూమిపాలకు లిలన్ ♦ సుస్వాంత సంచారులై
పరబాధించుచు నున్నవారలు జగ♦ద్వైరంబు దన్నాశనా
కరదంభోక్తి యటంచెఱుగక యు యో♦కల్యాణి! నన్నా విధిం
జరియింపం జననీకు భక్తుఁడగదా? ♦ చండీ! నమేషాంబికా!

క. జగములు జగతీ విభులును
జగములఁగలయట్టి జంతు ♦ జాలము నీలోఁ

దగి తెగకయు యున్నను నీ
పగపడకయు యుండువందె ♦ యణుమాత్రమ్మై. 13

మ. నిను సేవించెడు వారికెల్లరికి నా ♦ నిత్యోత్సవానందముం
దనివారంగ సుతాంగనాధన సుహృ ♦ ద్వర్గంబు దీర్ఘాయువిం
దున గల్పించి యనంత సౌఖ్యములతోఁ ♦ దూగింతు వేమారు నీ
ఘనకారుణ్య మగణ్యమై చెలఁగునో ♦ కాళీ! నిమేషాంబికా!

మ. కరుణాపూరిత మంగళ ప్రదకటా ♦ క్ష శ్రీవిశాలాంచిత
స్ఫురదాస్యంబు ప్రసన్నమై తనరు ♦ నా పుణ్యంబు బాడింపఁగా
గరిమం జూపి యుగప్రజాలములఁ ♦ బోఁ గాదించి యారోగ్యభా
గ్యరతుం జేయు ననంత సౌఖ్యముల విం ♦ కం గూర్చు రాజేశ్వరీ! 15

మ. వరమూర్తిక పద దేవతాంతరములు సౌ ♦ భాగ్యంబు వర్ధింపుమం
డురు సౌభాగ్యము నంగనామణులకు ♦ న్బోషింపఁగా నీరుసీ
కరుణంగల్గిన తెంపునిచ్చెదవనం ♦ గాక్షించి నీ పాద పం
కరుహాద్వంద్వము నాశ్రయింతు నియతిం ♦ గష్టాపనోదార్థమో
కరిచర్మాంబర ధారిణీ! శుభకరీ! ♦ కల్యాణి! రాజేశ్వరీ! 16

మ. ధర నీనామము జెప్పిక మాత్రమున జం ♦ తుల్ బాపి లోకోత్తర
స్థిరభోగంబులఁ గూర్చు తెల్లినని సం ♦ దీపించె నీకీర్తి నీ
వరసందర్శన మబ్బె నాకుఁగల యా ♦ కల్పాంతికోఁ కార్చనీ
చరణాంభోరుహ భక్తినిమ్ము సుదతీ! ♦ చండీ! నిమేషాంబికా!

మ. తనయుం డెన్నిమొ చేయుఁ దప్పులను నా ♦ తల్లుల్ ప్రశాంతంబుగాఁ

గాని లాలించు నను బుత్రవాంఛలను జే♦కూర్చుచు వినోదంబుగా
ననిమిత్తాగమ సత్కృపాకర కటా♦క్షానంద మింపూన పా
వనివా తల్లివిగల్గ లోకేసయునే♦భద్రాంగి! రాజేశ్వరీ! 18

మ. కలభోగంబుల నొల్ల రాజ్యధనకాం♦క్షల్ లేవు దారాసుతో
జ్వల సౌఖ్యంబుల నెందు నాసcబడ విద్వత్ప్రౌఢి వాంఛింప ని
చ్చలు నీపాదసుభక్తియుక్తియు నా♦స్వాంతంబు ధర్మంబుగా
జలియింపంగ నొసంగ నిత్యమది యే♦చాలుc భవానీ సతీ!

వ. అంత సంయమీశ్వరు లందర మందానంద కందళితాత్ములై.

సీ. ఆత్మ యీశుండు, మతి ♦ యద్రిజ, పరిజనల్
ప్రాణముల్; దేహంబు ♦ భద్ర సౌధ
మగున; నీపూజల ♦ టన్న నావిషయోప
భోగముల్, నిద్రయో ♦ పుననహించు
సుసమాధి, యగు సదా; ♦ సూటిగా సంచార
పదములు సరితంబు ♦ భక్తిమెయిని
నీప్రదక్షిణవిధుల్, ♦ నిమతింగాంచcగ సర్వ
వాక్కులు నీస్తోత్ర ♦ పాఠ మగును.

తే. కర్మలెయ్యవియొనరింతు ద ♦ త్కర్మలెల్ల
జనని! నీసదారాధన ♦ మనcగాంగc
దలcచి ప్రార్థింతు ననిశంబు ♦ ధర్మబుద్ధి
రాజ రాజేశ్వరీ! చండి! ♦ రాజవదన. 21

వ. అని యనేకవిధంబుల సంస్తుతు వినుతింప నామునిరాట్చక్ర
తేజోరూపభూషణియగు నమ్మహాంబికావతార యగుపరాం
బిక వారలcగరుణా కటాక్షంబుల నీక్షించి సంతుష్టహృద

యంబున. 22

తే. మునిగణావృతుండగు వర ♦ ముక్తుఁగాంచి
సుప్రసన్న దృష్టుల సర్వ ♦ సుఖము లిష్ట
వాంఛల నొసంగి ముక్తకా! ♦ ప్రత్యహంబు
నన్నుఁబూజించుమనియె నా ♦ పన్నవరద. 23

వ. అట్లు వరమిచ్చి ప్రమదాపరివృతుఁడై శివలోకంబున కరిగె నంతజానుమండలుఁడీ యద్భుత వృత్తాంతంబు.

తే. చారముఖమున వినియు వి ♦ చారమందె
దద్భుతాకృతులను గాంచి ♦ దైత్యవరుఁడు
గాలమాసన్న మగుతెరి ♦ గనెను వినెను
సంగతులు భీతిదాయక ♦ సరణిఁదోఁచు. 25

వ. ఆ చారుల నీక్షించి జానుమండలుండు. 26

క. దారుణకోప జ్వాలలు
ధారుణిఁ బ్రసరింప బుసిబి ♦ తానము నెల్లన్
నీరొనరింపఁదలంచెను
వారింపఁగ లేరు దుష్ట ♦ పరివర్తనులన్. 27

జానుమండలుఁడు మునులపైకి యుద్ధముఁ జేయుట.

క. మునిమండ లాయుతెలిపో
వనమునకుం బరుఁగువారెఁ ♦ బరివారముతోఁ
వనవహ్నికడకుమిడుతలఁ
గొనియొగెను మిడుత వడువు ♦ గొబ్బుననతఁడున్. 28

వ. చని యాశ్రమోవనంబున. 29

క. మునిమధ్యఁగతు విమలా

త్మ్రని ముక్తు సకోపదృష్టి ♦ తోఁగనిభయము ని
స్వన నానారవములఁజే
సెను భీతిఁ బార మునులు ♦ జెల్లాచెదరై. 30

వ. జానుమండలుఁ డతనిపై బాణవృష్టిఁగురిసె మునులపై నశ
నుల వరుస.

తే. బహు శిలావర్షమున ముంచె ♦ వారినెల్లఁ
దెసలు ఘూర్ణిల్ల గర్జించె ♦ దివిజ మనుజ
వితతు లదురంగ మును లెల్ల ♦ వెఱఁగుఁ జెంది
నార లల్లాడఁ గాన వి ♦ స్తారముగను. 31

తే. అంత మౌక్తికుండు ♦ ధ్యానలబ్ధములైన
రథతురంగమభట ♦ రాజితోడ
దివ్య కవచ శస్త్ర ♦ దివ్యాయుధంబులఁ
గొనిరయంబ యేగె ♦ దనుజుఁదాఁకె. 32

సీ. చతురంగబలసైన్య ♦ సహితుఁడై క్రోధతా
మ్రాక్షులముక్తుఁడా ♦ యసురుఁగాంచి
కాంచనాంచితబాణ ♦ గణములవానిపై
రక్కసిపింపుపై ♦ రయము గుప్పె
నంత ముక్తశరాళి ♦ నాఁగలేక యా
ఘాతకోర్వఁగఁజాల ♦ కయ భయంబు
చే నూరి దారులఁ ♦ జేరి యురికిరి వానిజనము
లవ్వారితోనంత ♦ నసురవిభుఁడు.

తే. జనియెవానివెంబడిబడి ♦ మునులతోడ
ముక్తరాజర్షి వర్యుండు ♦ ముందు నడిచె

జానుమండలుఁ దరిమివి ♦ స్వరితశక్తి
నసుర నగరిని; నరికట్టె ♦ నమితబలుఁడు. 33

వ. ఆజానుమండలాసురునగరంబెట్టిదనిన. 34

సీ. అద్భుతాకారమై ♦ యతిరత్నఖచితమై
కాంచనప్రాకార ♦ కలితమగుచు
దివ్యసౌధవితాన ♦ దీప్తమై గగనంబు
నొరయు నుప్పరిగల ♦ స్ఫురితమగుచు
సముచ్చకూటాగార ♦ కోట్టాలకంబులు
వరశతఘ్నీనిచయా ♦ భరితమగుచు
ఘనయంత్రకలితమై ♦ గజతురంగ భటాళి
రథ సహస్రవితాన ♦ రమణమగుచు.

తే. నమితశస్త్రాస్త్రసంపూర్ణ ♦ మగుచుఁ బశ్య
తాం జనానందకరమునై ♦ యోజనంబు
జానుమండల స్వనగరి ♦ మానినరుఁడు
గాంచివిస్మయంపడె బురి ♦ ఘనత నెంచి. 35

వ. ఆపట్టణంబునజానుమండల పరివారంబులు మహాఘోరంబు
లగు పాశముద్గరగదాతోమర భిండివాల ధారులును భీమా
ట్టహాసనినదంబులఁ జేయువారును సంగ రాభిముఖులై. 36

తే. రణము రణమని రాక్షస ♦ రాజసేన
లార్చుచును గోలవాకిళ్ల ♦ నమితశక్తిఁ
జూపి ప్రతినిమేష రిరక్ష ♦ నేపు మీరి
యప్రమత్తతనుండెను ♦ దృఢబలములు. 37

తే. పురికిఁబశ్చిమద్వార భూ ♦ ములను మునులు

విడిసిరి వరాజినములను ♦ వేగఁ గొనియు
భస్మ రుద్రాక్ష మాలికల్ ♦ వరఁగఁ దాల్చి
జటులు గుండులుగా విప ♦ స్త్రములవారు. 38

క. పరబలయుతులై మునులం
దరు ముక్తునిముందు నిల్చి ♦ దారుణ రణాభీ
కరులై వైరి నిహంతృ
త్వ్కారదృష్టుల నారదా! యుకెన్ ♦ విను మపుడున్. 39

మ. పురికింబశ్చిమభూమిఁ శత్రుగణముల్ ♦ బూర్ణంబులై యుండనా
సురవర్గంబులు భీతినెవ్వ రెవరీ ♦ సుంబూని మాపైకి వ
చ్చిరిదే త్రుంతుము గీటడంతు మన ♦ చున్ సీత్కార పూత్కా
రముల్
కరిమం జేయఁగ సాఁగిరొక్కమొగి ది ♦ గ్ద్వారంబుమార్మ్రోయఁ
గన్. 40

వ. అనేక గజసహస్ర సంవృతంబగు మునిబలంబుల నీక్షించి
వైశ్యవిభుఁడు. 41

చ. నగరిననేక దుష్టశకు ♦ నంబులు బుట్టెను రక్తపుమాంసపుంజడుల్
దగులుకొనెన్ సృగాలములు ♦ దారుల సంజల మూఁగికూ
యఁగాఁ
దగియె దివాంధకాకతతి ♦ ధైర్యమునన్ సభదీరె నాపదల్
దగిలెను నాటికన్నియుయు ♦ ధాయధలై చనుగాలచిత్రితన్.

వ. అంత నామహానివేశులు సముద్రండత నావరించియుండ. 43

మ. రమణీయంబగు జానుమండలపురీ ♦ రాజంబునీక్షించి యాం
సుమనస్కారిసప్తతుర్యడొక్కమొయి నీ ♦ సుంజూపిషూ రాశనీ

సమబాణంబులవృష్టియుంగురిసె ♦ యానాధంబులభగ్నంక ఘో
త్తమముల్ భస్మమొనర్చె ముక్తమునియుఁ ♦ దైర్యంబు
దీపింపఁగన్. 44

తే. సకల మందిరంబుల నిము ♦ సంబులోన
నేలపాలుఁ జేయుచున్న ♦ గాలసముఁడు
జానుమద్దైత్యపతి ముక్త ♦ మౌని గాంచి
యమితకోప సమాక్రాంతుఁ ♦ డయి రయంబ. 45

జానుమండలుని యుద్ధము.

సీ. తుత్తుంగ పట్టిస ♦ యుక్తులు ఖడ్గపా
శశతఘ్నితోమర ♦ శస్త్ర ధరులు
పరభిండివాలముల్ ♦ ధరియించిన సురారి
వీరులు చక్ర సం ♦ ధారు లమిత
దైత్యాత్మజుఁ దైత్య ♦ తండముల్ తనవెంట
నడువంగఁ దేరుగ ♦ న్వడిగ నెక్కి-
జానుమండలుఁడు నా ♦ మౌనిపంక్తులమీఁది
కురికి యుద్ధ మొనర్చ ♦ నుద్ధతముగ

తే. నచ్చి రణభేరి దిక్కులు ♦ వగుల గురుతుఁ
జూప రవళింపఁ గావించె ♦ నేపుమీర
నారణధ్వనికి మునీశు ♦ లదరి బెదరి
మూఁగి రొకమూల ముక్తర్షి ♦ మునుఁగునట్లు. 46

తే. అంత మౌక్తికముని విలా ♦ సార్థముగను
బాణమొక్కటి విడిచిన ♦ వానిసేన

నగ్గు నూచంబు గావించె ♦ నోలి మిగిలి
న బలమది చెల్లచెదరయ్యె ♦ నవల నతండు. 47

క. హాహా మోద్భవ రథమున దా
నామోదత నెక్కి వేగ ♦ నతికోపమునం
బాముల కీడగు కోలల
నామున జాశనని గొట్టె ♦ నంగము లదురన్. 48

తే. క్రోధ మూర్ఛిత హృదయుడై ♦ రోసమునను
వహ్నిశిఖల నుసనుములో ♦ బాణతతుల
మునిపిభునిపైని విడిచె నీ ♦ ఘోరరణము
సకలలోక భయంకర ♦ ప్రకటమయ్యె. 49

క. సుర నాథ పురోగములై
సురలున్ విభ్రాంతి జెంద ♦ సోలగ గిరులున్
ధరణి చలింపగ శోషిలి
సరిద్బులు రజముగాగ ♦ సముద్రము తరిగెన్. 50

క. హాదధిపతి తలిపడకెను
ధర నల్కాపాతమయ్యె ♦ దారుణ రణమం
చు రహిన్ సురపతి నింగిని
నరిదగ గనచుంచె ముని సు ♦ గారి రణంబున్. 51

తే. అవల శ్రీమంతుడగు ముక్తి ♦ యుమియు వివిధ
శరములను వేగ సంధించె ♦ శక్తిమిగుల
దనుజ మునివర్య యుద్ధమే ♦ మనగనలయు
బశ్చతో జన విస్మయ ♦ భయ యుతంబు. 52

వ. అంత ముక్తపరివారంబులగు పరులంద రొక్కమొగి. 53

సీ. కొమ్మచెంబులు బంచ ♦ గుడ్డల బంధించి
రివ్వు రివ్వున ద్రిప్పి ♦ వేయువారు
కృష్ణాజినమ్ముల ♦ గిందుమీఁదికి ద్రిప్పి
యరుల నెత్తులపైని ♦ నడచువారు
బూదిని మంత్రించి ♦ పూని రక్కసులపై
విసరి విసరి కొట్టి ♦ వెడలువారు
మమ్ము బాధింతురా? ♦ మందులు మీరంచు
యోగదండము జూపు ♦ చుండువారు
తే. మునుల బాధించు దనుజుల ♦ దునుముఁడంచు
వృద్ధభూసురు లెంతేని ♦ యుద్ధమునకు
జనఁగ నేలంచు శాపాగ్నిఁ ♦ జత్తురనుచుఁ
బండ్లు గొరుకుచు మంత్రముల్ ♦ బలుకువారు. 54
చ. జలమభి మంత్రణం బపుడు ♦ జక్కఁగఁ జేసియు వేగ రాక్షసా
వళిపయిఁ జల్లి యాతుతల ♦ వారిపయిన్ విదలించి భస్మమున్
జిలికెడువారు శాపర వ ♦ చస్తతిచే దనుజాళిఁ గూల్పఁగాఁ
దలకొనువారు ముక్తముని ♦ దాపున నేపున నుండిరెంతయున్
సీ. శల్య మూషక సర్ప ♦ శాపర మార్జాల
పాషాణ తంత్రిముల్ ♦ పరఁగఁ జేసి
వైరులఁ బరిమార్ప ♦ వచ్చునంచను వార
లివియేల? నస్త్రంబు ♦ లెన్నొ కలవు
శస్త్రంబులున్న వి ♦ శ్వరశక్తి మనకుండె
ముక్తుండు మనపాల ♦ శక్తియుతుఁడు
గలఁకుభీతిల నేల? ♦ జలమూన మనకెందు?
కెవరిప్రాణము వార ♦ లేపుమీర.

తే. గాఁచుకొనఁజాలు వ్యర్థంపుఁ • గలహ మేల?
వానితో నంచు నన్యోన్య • వాదముల
బొద్దుఁగడపుచు • నుండిరా భూసురాళి,
గాంచ "బ్రాహ్మణానామనే • కత్వమనఁగ" 56

వ. బాడబులు లొకరి మాట లొకరొప్పక వాదించుకొను చున్నంత ముక్తర్షి యనేక బాణంబుల జానుమండలు మర్మ భేదనంబులుగా నేయుచున్నంత. 57

తే. జానుమండల దైత్యుండు • శౌర్యమొదవ
బరచె నాశీవిషోపమ • బాణతతుల
ముక్తుమర్మముల్ • నొవ్వంగ భూరిశక్తి
సింహావిక్రములిర్వురు • జెప్పఁదరమె 58

తే. వారల న్యోన్య జయకాంక్షఁ • బారిపోఁక
శరణుఁగోరక రాజీకి • సంధినిడక
దంతముల నొడ్డిపోరాడు • దంతియుగము
సంగ సంయమిచంద్ర దా • నవులునున్న. 59

తే. జాను మత్కుర ముక్తని • శాతబాణ
పంక్తియుక్తునొంపఁగలేక • వాని దాఁకి
వెనుక కురుకంగఁజొచ్చెను • వెరఁగుఁజెంది
దైవకళగల్గువారలఁ • దాఁకఁగలరె. 60

వ. తీక్ష్ణాగ్ర రుక్మ శిలీముఖంబుల నొండొరులుదీసి పోఁకపర స్పరవధార్థము బోరుచున్నంత. 61

...:: జానుమండలవధ. ::...

సీ. వాయవ్య మొక్కఁడు ♦ బరగింపనురగాస్త్ర
ముపసంహారార్థమై ♦ యొర్మి నేయు
నాగ్నేయ మొక్కఁడు ♦ ననుసంధి నొనరింప
వారుణాస్త్ర మొకండు ♦ వరుస విడుచు
తామిస్ర మొకఁడుసంధానింప నాదిత్య
దివ్యాస్త్రమును వేయు ♦ దీప్తి నొకఁడు
నాసురమ్మును వేసియ ♦ నలర నొక్కఁడు దివ్య
బాణంబు విడుచు ద్వి ♦ ట్ప్రాణములను
తే. దీయ నీశ్వరాస్త్రంబు సం ♦ దీప్తి మెఱయ
నేయ వైష్ణవబాణంబు ♦ నేయు నొకఁడు
ఘనభుజంగాస్త్రమును వేయ ♦ గారుడంబు
డంబు జూపంగ జనిరి కి ♦ య్యంబునందు. 63

వ. సంహారోపసంహార క్రియావిక్రమంబుల నాన్యమాన
మానసంబుల బెనఁగుచున్నంత ముక్తుఁడీ బహుగురక్కసితో
నింతసేపేలనని తనకుఁ బ్రియపూర్వకంబుగ శంకరుండిచ్చిన
పాశుపతాస్త్రంబును సంధించి యుద్ఘాతంబుగ మంత్రం
బునుచ్చరింపుచు నీశ్వరు ధ్యానింపుచు. 64

తే. అమరహితమును దలఁచియా ♦ గావనకును
భువనభయహారణోద్దేశ్య ♦ పూర్వకముగ
దనుజుపైఁ బాశుపతబాణ ♦ మనుసంధి
చేయుచున్నాఁడఁదుగ్రించఁద ♦ చ్ఛరము వేగ. 65

వ. అని యమ్మహాపాశుపతాస్త్రంబును బ్రయోగింపనది

మకుటోజ్జ్వలంబగు జానమండలాసురుని శీర్షంబు గాయం
బునకు వెలిఁజేసి వాని ప్రాణంబులఁ బుచ్చుకొని ముక్తుని
తూణీరంబున జేరె నంత. 66

తే. జానుమద్దైత్య మృతిని ని ♦ ర్జరులు నరులు
గాంచి హర్షించి రమరులు ♦ నంచితాప్తిఁ
గుసుమ వృష్టిఁ గురిసిరి ♦ కోరి నాట్య
ములను గావించెనానంద ♦ ముగ సురాళి. 67

క. ఘనతర గానంబుల ముద
మున గంధర్వాళి బాడె ♦ భూమియు స్థిరమై
తనరెను సాగరములుపి
చినదముల ముక్తుఁబొగడెఁ ♦ జెందిన పేర్మిన్. 68

తే. దినదినపు గండములఁ దన్న ♦ తిండి యొడలఁ
బట్టకయు నిద్రలేకుంట ♦ వైరి కృతపు
భయమునకు లక్షణంబులు ♦ వైరిచావు
విన్న సాహసములాదిగా ♦ నెలయు సుఖము. 69

క. తరుణులకు సౌఖ్యమొదవును
నరుల ముఖములందు కళలు ♦ నానారోగ్య
స్థిరతరవిలాసగతి ను
ర్వర వాసిలు మారిజల్లఁ ♦ బడిన వసుసగన్. 70

-::: పౌండరీక యాగము సుమనస్కుఁడు బూర్తిఁచుట. :::-

తే ఆమహాబాహుఁడైన ము ♦ క్తాభిదుండు
దేవదేవేంద్ర మునులతో ♦ భావమలరఁ

పౌండరీక యాగపుశాల ♦ వచ్చి చేరె
లోకనుతుండు ముక్తుఁడనంగ ♦ లోకమందు. 71

వ. అంత నా ముక్తుఁ డతి మోదంబున. 72

చ. పితరుని దీప్తతేజసుని ♦ విశ్రుతసాధ్వి సుశీలఁ గాంచి స
న్నుతులొనరించి వందనతతుల్ మది మెచ్చ నొనర్చి భక్తితో
నతివినయంబునం బలికెఁ ♦ బ్రాంజలిహస్తుఁడునై మహావిధే
యాతనుతుఁ డట్టివాఁడె యతని ♦ యందను గీర్తినొనర్చి వేడ్కతోన్

మ. సుమనస్కా! మునివర్య! మీయనుమతిన్ ♦ శౌర్యున్ సురారీశు ని
న్నును తేజన్ విధియించుచుంటినిఁక మీ ♦ సౌఖ్యంబు మీరంగ యా
గము పూర్తింపుఁడు దైవ సంపహితమున్ ♦ గావింపుఁ డయ్యా! సుర
ప్రముదంబెన్నట సర్వలోకహితమై ♦ రాజిల్లు మిమ్మాటికిన్.

క. అన సుమనస్కుఁడు హర్షం
బున పుత్రుఁ బరిష్వజించి ♦ మూరొన్న శిరమున్
దనయానూనసహాయ
మ్మునను బొందనయుతుఁ డితఁడె ♦ భువి సిద్ధింపన్. 75

తే. అనల ఋషిగణయుక్తుఁడై ♦ యాగ పూర్తిఁ
జేయ మొదలిడె సుమనస్కు ♦ సిద్ధుఁ డంత
సకల మునివరుల్ సంతస ♦ స్వాంతులైరి
కంటె సుఖమీయ జగతికిం ♦ గాంచ నెపుడు. 76

వ. అంతట.

సీ. సంయమి గణములు ♦ సవనశాలను జేరి
యాగ సంకల్పంబు ♦ నలరఁ జేసి
సౌజన్య సుమనస్కు ♦ సంయమిన్ యజమాని
గా నొనర్చియు యాగ ♦ కరణములకు
నధ్వర్యు గణము హో ♦ త్రాది గణములాది
ఋత్విగ్వరుణ లిచ్చి ♦ యింపుమీఱ
నగ్నిని మథియించి ♦ "యగ్నయే స్వా" హేతి
మంత్రి సంస్కార హో ♦ మంబు నాజ్య
తే. మున హవిష్యల పాయసా ♦ పూపసకల
హోమము సంపూర్తిఁ గావించి ♦ యుక్తరీతి
శ్రద్ధ వెలయంగఁ జేసిరా ♦ సవనపూర్తి
నపుడు పూర్ణాహుతిం గూడ ♦ నతిముదమున. 78
తే. భక్తి నగ్ని ప్రదక్షిణల్ ♦ వందనములఁ
జేసెఁ గాంతాసమన్వితు ♦ సిద్ధమునియు
ఘనుఁడు సుమనస్కరాజు వే ♦ డ్కను దలంచు
కార్యపరిపూర్తి సంతోష ♦ కరము కరము. 79
వ. అనల సుమనస్కుండును మునుపు గాధేయునకు నమస్కరించి యవభృథస్నానంబు గావించి శుభ్రపీతాంబరధారియై శోభస్కర దివ్యచందన కస్తూరికా గంధరక్త కుసుమమాలలు ఘటించి వసిష్ఠాది ఋషులఁ బూజించి భార్యాసమేతుండయి యుండె నంత నా ద్విజోత్తములు దానాయకులై యుండ గంధర్వ సిద్ధ విద్యాధరాదులు కాంతాసహితులై యుండ సుమనస్కుండు తత్పరివృతుండయి హోమాగ్ని సము

ధ్వజ రథ తురంగ భటులతోఁ గూడి ముక్తుఁ బురస్క
రించుకొని స్వపుర రాజంబుఁ బ్రవేశించె నంత నారదుండు
లోకేశు నీక్షించి.

క. సుమనస్క మహామునియును
బ్రమదాత్ముఁడు ముక్తుఁడును ♦ బ్రైఁ జేసిన దే
మి మనం బలర వచింపుము
కమలాలయ! లోకశుభద! ♦ కరుణానందా. 81

చ. అనవిని బ్రహ్మదేవుఁడతి ♦ హర్షితుఁడై యొ మునీంద్ర! తెల్పెద
విను మిఁక దచ్చరిత్రమున ♦ వీనులకిందుగ రాజచంద్రుఁడా
ముని సుమనస్కుఁడుం దలఁచె ♦ ముక్తివివాహముఁ జేయు భూ
మిని వెతలేసవా దరుదు ♦ మేను ధరించిన విష్ణుఁ డనియున్.

తే. ముక్తుకు వివాహకార్యార్థ ♦ మునను శంక
రోక్తసరణి జ్ఞప్తికి వచ్చి ♦ యుక్తరీతి
శ్రీసుదక్షిణా యనుకన్నె ♦ వాసి పెదుక
నెంచె సుమనస్క భూధవుం ♦ డంచితగతి 83

—:: కన్యాన్వేషణము. ::—

వ. సధూళిల కాన్వేషణార్థము ముక్తయుక్తుఁడయి హిమాచల
ప్రాంతంబున కరిగి బృహదారణ్యకం బను మనోహరంబగు
నుద్యానంబు బ్రవేశించి యందు లతామండప శోభితం
బును నానాపుష్ప ఫలతరు సమాకీర్ణంబును సకలపక్షి
రవాకులంబును మహోన్నత వృక్షజాల పరివృతంబును
పద్మకహ్లార కుశేశయ విలసిత కమలాకర శోభితంబును వియ
చ్చర విలాసనినాద సంవృతంబును నగు బుహ్యాశ్రమంబు

వీక్షించి పుత్రసహితుండైన ధీమంతుండగు సుమనస్క రాజచంద్రుండు ఋషిమాన్యుండగు దుర్వాససంయమీంద్రుతోడ నరుగుదెంచి యాశ్రమస్థితయు బింబాధరియు విశాలాక్షియు జటావల్కలాంబర ధారిణియు నగు సుదక్షిణాఖ్యయగు కన్యకామణిని వీక్షించి మునిశార్దూలుండగు సుమనస్కుండు. 84

తే. మౌనిసంఘంబులను గాంచి ♦ మౌనితతుల
యాజ్ఞను సుదక్షిణాఖ్యను ♦ హర్ష మొప్ప
గొనియుం బురికేగుచుండి యా ♦ మునుల నెల్లు
బ్రార్థనంబుల నొనరించె ♦ రాజరాజు. 85

మ. అనఘుల్ మీరలు ముక్తిపెండ్లికిపుడే ♦ హర్షంబుమీరంగ వ
చ్చినితాంతామిత సత్ప్రభా శృతిసమా ♦ శీర్వాదముల్ జేయంగా
వినుతుల్ భక్తినొనర్తువంచవినవా ♦ వేదాంతవేద్యుల్ ఘనుల్
మునులానాఁడె సుదక్షిణాపరిణయం ♦ బుంజూచి వాంఛించియా
తనితో నేగిరి దంపతుల్ సుగుణులు ♦ ద్యద్బ్రహ్మతేజస్సులై.

తే. మహిత తేజస్విసుమనస్క ♦ మౌని మునులఁ
గూడిపురిఁ జేరి వేవేగ ♦ గూర్మిమిగుల
విశ్వకర్మను రావించి ♦ పంపిఁ బలికె
హర్షమొదవంగ నీరీతి ♦ నతనితోడ. 87

సీ. పుత్రుని ద్వాహంబు ♦ మునిగణానుగ్రహం
బునఁ బ్రయత్నించినాఁ ♦ డను మహాత్మ!

కాన మానగరంబు ♦ ఘనముగాఁ దగు నలం
కారంబు నొనరింపఁ ♦ గలిగినట్టి
వారు మీరని మెచ్చి ♦ ప్రార్థింతు జగముల
నిర్మించు నిపుణులు ♦ కర్మయోగి!
యన విశ్వకర్మయు ♦ ననుమోదమునఁ బెల్లు
మీయానఁ దలనిడి ♦ మీపురంబు

తే. దగు నలంకృతిఁ గావింతు ♦ నొగిని మౌని
యత్నితము లెల్ల వారలు ♦ హర్షమంది
సాయమొనరించు చుందురు ♦ సంయమీంద్ర!
సకలగుణసాంద్ర! విజ్ఞాన ♦ జటిలహృదయ! 88

వ. అంత నావిశ్వకర్మ యాతని నగరప్రాకారంబుల నొక్కొ
క్క దాని నొక్క విధంబుగ నలంకారంబులఁ జేసి మందరాద్రి
సమున్నతంబులగు సౌధరాజంబుల ముత్తెంపుసరుల చేతను
మణిగణంబుల చేతను గదళీకాండంబుల చేతను బతాకధ్వ
జంబుల చేతను సకలవిధంబులఁ బశ్యద్విస్మయంబుగ నగరిఁ
గల మందిరంబుల నలంకరించి 89

చ. అమర విలాస గంధకుసు ♦ మావులఁ బూర్ణతరంబుగా మహా
ప్రమదము మీరఁ గూర్చి సుర ♦ పట్టణకాంతిసమానకాంతితో
నమరఁగ విశ్వకర్మ హృద ♦ యంబున మెచ్చి రచించెను మిం
చుశక్తిదై
వముదనుతోఁడ నీడయగు ♦ వారల కార్యము కావె చూడఁగన్

వ. అంత మునిశార్దూలుండు దివ్యంబుగ నలంకరింపఁబడిన వి
వాహమంటపంబు నీక్షించి యానందించి

....:: ము క్త ని వి వా హ ము. ::....

తే. ముని సమావృతుండగుచు న ♦ మ్మౌని వరుండు
దనయుతో సుతఁ జేరియు ♦ ద్వాహమంట
పంబు గాంచన కలిత పీ ♦ ఠంబునందు
నధివసించెను జెలువొంద ♦ నతిముదమున. 91

తే. మునులును చితపీఠములందుఁ ♦ బొందుగాను
సుఖసమాసీనులైరి సం ♦ శుద్ధమతులు
దశరధు కరణిరాజిల్లె ♦ ధరణిప్రభుఁడు
మునిగణావృత సుమనస్క ♦ మునివరుండు. 92

క. తనయుని పెండ్లికి సురలె
ల్లనురానలె నంచునెంచె ♦ లలితగతిని దే
వుని పెండ్లికి దేవతలుం
గన బ్రత్యక్షంబు గారె ♦ గౌరవమొప్పన్. 93

సీ. పురుషోత్తముని భవుఁ ♦ బరమేశు నింద్రాది
దిగ్వార నాధుల ♦ దేవతతుల
నగ్నిసమప్రభ ♦ నలరారు మునిపంక్తి
గంధర్వ రాజుల ♦ గరుడ యక్ష
కిన్నరులను నాగ ♦ కింపురుషుల సిద్ధు
లను జారణుల సాధ్య ♦ లను ధరిత్రి
నాధుల మదినెంచి ♦ నానాధ రాధీశ
వరులను గుణగణ ♦ ప్రవరవరులఁ.

తే. బిలువ సంకల్పమొనరింప ♦ వేగనదియె
పరిణయాహ్వాన పత్రికా ♦ ప్రకటమగుచు

వన్ని లోకంబులకునేగె ♦ నరిదిగాఁగ
నహహా మునిమనశ్శక్తి వార్థి ♦ యుంగఁదరమె. 94

క. వారలు పరివారయుతుల్
ధారుణికిని డిగ్గిహర్ష ♦ తత్పరు లగుచుం
గోరిక మీరఁగవచ్చిరి
వారలు వారలుగఁదీరి ♦ భావన మాత్రః. 95

వ. అంత సుమనస్కుండు. 96

తే. వారి నందరి నీక్షించి ♦ భావములర
నెదురుకొని బ్రహ్మదేవుని ♦ నిందిరేశు
శంకరుని శచీనాథుని ♦ బొంకములగు
పీఠికలను నియోగించె భూ ♦ విభుఁడు ప్రీతి. 97

తే. తక్కుఁగల దేవతలకును ♦ దగిన వసతు
లలరఁగాపించె నందంద ♦ నతని సౌధ
రాజముల వారికాతిథ్య ♦ మోజనిడఁగ
గామధేనుప్రార్థించెఁ ♦ గరము భక్తి. 98

క. మనసున స్మరియించిన మా
త్రిక గామసురభియు సభము ♦ దంబున సుమన
స్కునికిని నాఁనిచ్చెమో?
పిను పింపుడటంచుఁబ్రీతి ♦ వెలయం బలికెన్. 99

తే. కామదోగ్ధ్రివాక్యము వించు గాంతు మెయిని
లోకమాతరో! నాకోర్కె ♦ జేకురంగఁ
జేయు మిప్పుడ పెండ్లివా ♦ సిని జెలంగ
సర్వ సంభారములఁగూర్పు ♦ జక్కఁగాను. 100

క. వరసుతుఁడగు మాయుక్తుని
పరిణయకార్యంబు సర్వ ♦ వస్తువులు రుచి వి
స్ఫురితములై తనరారఁగ
సురదోగ్ధ్రి! పిసికివలయు ♦ సురలు నుతింపన్. 101

క. సకలార్థద నీవనినే
ప్రకటించి నుతింతునన్న ♦ వసుధాస్థలి నీ
యకలంకతఁగొనియాడఁగ
సకారుణిక మూర్తి! యెవరు ♦ జాలుదురిలలోన్. 102

క. నావుడు వేలుపుగిడ్డియు
వివాహపరికరము లెల్ల ♦ వేలుపు లలరన్
భూవలయమునను విస్మయ
మావహిలంగ సృజియించె ♦ నధిప్రీతిన్. 103

తే. వస్త్రభూషణ భోజ్యసం ♦ భారములట
రాసులుగ నున్న సుమనస్క ♦ రాజు గాంచి
కరము నాదరించెను గామ ♦ సురభి స్మరణ
మాత్రి వరదుల నతిఁజేయు ♦ మహిమ రెవరు. 104

వ. అవల నామునిచంద్రుఁడగు సుమనస్కుండు. 105

క. మునుముందగ నారాయణు
వనేజనాభుని మురారిఁ ♦ బద్మాపతిఁబూ
జనలోనరించె శాస్త్రీ
యమనియమతిఁదనరనుజ్జఁగొనియు ♦ నాదర మొప్పన్. 106

క. అరవిందనిలయు నీశ్వరుఁ
బురందరాది దిగధీశ ♦ ముఖ్యామరులన్.

వరమునిచంద్రుల సాంద్రా
దరమున బూజించె ♦ శాస్త్ర ధర్మక్రియలన్. 107

తే. శ్రీరమా వాణి శర్వాణి ♦ చెలువు మీఱ
శచ్యరుంధతీసతుల వి ♦ శ్వాసమొప్ప
సప్త మునీంద్రపత్నుల ♦ సతులభక్తిఁ
బూజ లొనరించె లక్ష్మీసతి ♦ భువి యనుజ్ఞ. 108

వ. ఇట్లు వేరువేర సందరిఁ బూజించి సుమనస్కుం డాదినారా
యణుఁ బెండ్లి పెద్దగ నియమించి. 109

తే. ముక్తు నుద్వాహ కార్యంబు ♦ ముదముదనరఁ
జేయ యత్నించె మును లెల్ల ♦ చెలువ మమర
నిరుగడలఁ బెండ్లి పెద్దలై ♦ జగమునందు
వారి యానంద మిట్లంచుఁ ♦ బలుకఁగలమె. 110

మ. కతనూకొట్టుచు వాసిశంకలను వే♦దంబుల్ బ్రహ్మ గావించుచు
స్మృతమోదంబున నారదుండడుగ బ్ర♦హ్మాఖ్యుం డసువా క్రువ్వఁగా
జతురత్వంబున దత్తధావళులు వి♦స్తారించవే! ధాత్రియుం
దతుల ప్రభవ భూషితంబులయి ప్రా♦వ్యం బ్రైల్ పురాణా
కృతుల్.

తే. ననుసు వానిప్రాంతంబు ♦ విందొనర్చ
విస్తరించెద సుమనస్క ♦ విభుఁడు శుభము
హుత్తమాన స్వస్తివాచనం ♦ బొనర్చఁ జేసె
మునులు యాజ్ఞికు లయ్యును ♦ మొనసియుండ. 112

వ. మునివరానుజ్ఞ శ్రీవిష్ణుఁ బూజ జేసి యంత. 113

...:: వివాహక్రమము. ::...

ఉ. వేధ వచించినట్టినుడి ♦ వేదమటంచని యెంచి చేయునా

సాధువు; పెండ్లికిఁ మునుపు♦ సంయమిచంద్రుల దివ్యవాక్యసం
బోధితుఁడై వివాహవరి ♦ పూర్తికి నిచ్చలు దేవతాసమా
రాధన జేసె వధ్యూఢధ♦రాస్థలి నిత్యముగా గమనింప నేటికిఁ

వ. ఆ వధూవరుల సిస్యారిమణిపీఠంబుల నుపవిష్టులఁ గావించి భేరీమృదంగాది వివిధవాద్యంబులు సలుపుచుండ దేవతాముని సువాసినీ గణంబులు గౌరికల్యాణాదిగీతికల మనోహరంబుగఁ బాడుచుండ వందివైతాళికులు జైవారంబులు సేయుచుండ లక్ష్మీసరస్వతీపార్వతీసతులు సంతోషించుచు దేవాంశసంభూతుని పరిణయంబునకు దేవతలె పెద్దలై వచ్చుట సహజము కదా యని తమలో దామను కొనుచుండ నంత సంపంగినూనెయు గంధలేపనాదులు తాంబూలము లమర్చియుండ మునిసరోజాక్షులు మంగళార్తికలఁ బాడుచుండ వధూవరులతో భార్యాసహితుండయి మంగళస్నానంబులఁ గావించుకొని వారిని మణిభూషణాంబర గంధమాలికాదులచే నలంకరించిన తరి సుశీలా సుమనస్కులు చీనాంబరాదుల నలంకరించుకొని బ్రాహ్మణబృందంబులతోఁ గూడ భోజనాదికంబుల సంతుష్టి నంది వారికి దక్షిణా తాంబూలాదుల నొసంగ నంత సుముహూర్తదినంబున నాందీశ్రాద్ధ వేదవ్రత గోదాన చతుష్టయ స్నాతకాది వ్రతంబుల నమాప్తిఁ గావించుకొని కాశీయాత్రమున్నగునవి పరిపూర్తించి శుభముహూర్తంబున వధూవరుల నుద్వాహమందిరంబున దివ్యపీఠంబుల సమాసీనులఁ గావించిరి తదుపరి క్షీరకాగుడంబుల నన్యోన్యమస్తకంబుల నలకరిం

పించిరి శాస్త్రోక్తంబుగఁ జాతుర్థికా మహాసంకల్ప కన్యావరణా
దుల నొనరించి నారాయణముఖాది మునీంద్రుల యాజ్ఞ
నీశ్వరాంశసంభూతుండగు దూర్వాససంయమీంద్రుని చేవిధి
పూర్వకంబుగఁ గన్యాదానంబు సేయఁ జేసిరంత వేదార్థదో
తక మంగళాష్టకంబులు పఠించు తరి. 115

తే. వరుఁడు దోయిట ముత్తెముల్ ♦ వరుసఁ గొనియుఁ
గన్నెశిరమున నుంచె వే ♦ డ్కను దెలంగ
నాతనాయమ ముత్తెంబు ♦ లలరఁ దీసి
కొనియు ముక్తశీర్షము నందుఁ ♦ గూర్మినుంచె. 116

మ. తలఁబ్రాలిట్లు పరస్పరైకజయమో ♦ దన్యాయులై ప్రీతిమాలిం
పలరం జిత్తములందు ముత్తెముల ♦ ముందుంచేన ముందంచుని
చ్చలుగానుండిన ముక్తుఁడోషె సరసీ ♦ జస్ఫారదానాంబకం
బులఘూతంబురుషుండుదాసుఁడుక దా ♦ పూర్బోఁడి కేనాటికిన్

సీ. నరగతి "నిషమేక ♦ పదిభవ" యనియుఁదొ్రి
క్కించె "నూర్జస్వతి ♦ నంచు రెంట
నరిది" రాయస్పోష ♦ నగుమంచు మూడింట
మాయ "భవ్యాయ" నా ♦ మదిఁదలంచి
తొ్రిక్కించె నాల్గింటఁ దోన నైదవ పాద
మున బ్రజావతివగు ♦ మనుచుఁదొ్రిక్కఁ
జేసెను ఋతుధర్మ ♦ వాసిత వగుమంచు
నారవ పర్యాయ ♦ మవల సప్త.

తే. పదిని సఖవౌచు సతతంబు ♦ సంత సంబుఁ
గూర్చుచు నన సరింపుము ♦ గూర్మి ననుచు

నగ్నిసాక్షిగఁ ద్రొక్కించె ♦ నవనిసప్త
పదు లటన్న సియ్యాదిభావ ♦ మెదఁ దలంప. 118

సీ. రంభాది వేశ్యలు ♦ రమణీయ మగునాట్య
గానముల్ సలిపిరి ♦ కరము మిగుల
వివిధ నాదములెల్ల ♦ పిలసిల్ల దేవదుం
దుభులు మ్రోసె నభంబు ♦ గుభులు కొనఁగ
యక్షకిన్నరులు న ♦ త్యనురాగ హృదయులై
గీతముల్ బాడిరి ♦ చేతములర
నంది వైతాళికుల్ ♦ ప్రియముగంబు మీరంగ
సంస్తుతించిరి పద్య ♦ సరణి మెరయ

తే. మునులు నాశీస్సులను జేసి ♦ రనయ ముదము
బ్రాహ్మణుల కెల్ల దక్షిణల్ ♦ వాంఛదీర
నొసఁగెసుమనస్క మునిరాజు ♦ నత్సుకాత్ముఁ
డయి సదస్యంబుఁ బరిపూర్తి ♦ యయ్యె నంత

వ. నాలవనాఁడు సురముని సుందరీ మణులెల్లను హాటబున్వ్యం
బని యుంచిన మోదంబున సిద్ధ్రశ భక్ష్యభోజ్య సకల సం
భారంబుల సురధేనువస్త్రంబుల. 120

సీసమాలిక. అప్పడంబులు వడి ♦ యంబులు నతిరస
పాయసా పూపల ♦ ద్వయములు వడలు
బేణీలు మరి దూను ♦ పేడ మండిగములుఁ
జక్కిలంబులు మంచి ♦ యుక్కెరలును
బూరెలు పోళీలు ♦ బోండాలు గేసరి
భాతు వాంగీభాతు ♦ పాఁపోళి

రావణభాతును ◆ సేవిగపాయసం
బును ఘీవగు కోవ ◆ ముత్తెసరులు
దధ్యోదనము శర ◆ శ్చంద్రికా ధవళ మా
హిషదధి; దుగ్ధమ్ము ◆ లిత్తిగలును
సద్యోఘృతంబును ◆ జవిగల పృథుకముల్
ఖజ్జకాయలు గట్టి ◆ కందిపప్పు
బెలపిండి జిలేబి ◆ కోలబడిగ లడ్డు
సున్నిముద్దలు, కంది ◆ సున్ని, చెట్ని
చాపూరు గాయలు ◆ గారెపుంబూసయు
హాలువా మిఠాయీలు ◆ నామునవలు
సకల శాకంబులు ◆ జంబీర కదళికా
ఖర్జూర పన సామ్ర ◆ ఘన ఫలాళు
లంజూరు ఫలములు ◆ నంజుళ్లు గోసుంబ
రీ కులంబులు బన ◆ రీఫలంబు
లును జామఫలములు ◆ ఘనమొప్ప హాటబూన
మున కారగింపుగా ◆ మోదముఁ దనర
సుందరీమణు లందు ◆ పిండముల నిగువంక
పయ్యెదపు వారకి ◆ నెయ్యమలర.

తే. వరుసపాటలఁ బాడుచు ◆ సరసగతుల
నారగింపులఁ జేసిరి ◆ హాయిదలంచి
యంత హరిబువ్వ మను పేర ◆ నంద మొప్పఁ
జేయుచుందురు నేటికిఁ ◆ జెలువ మీఱగను. 121

తే. కాఫి యోవలుటన్నటీ ◆ లేపు మీఱు

నుపమ జింజరు హైంజ్యాసు ♦ నుత్తమంపు
సోడ లేనిలోప మొకింత ♦ గూడి నాగ
రికులు మెచ్చరు సత్తెలు ♦ బకముల గతి 122

క. తరువాత లాజహోమమునుఁ
గరమరుదుగ మాని నరులు ♦ గావించిరి శం
కర దివ్యాంశ్యుఁడు ముక్తుఁడు ♦ గరము ల
వేల్వాఁగ భక్తి ♦ కలితాత్ముఁడునై. 123

క. నాలవ రాత్రికి వేకువ
వేళను శ్రీశేషహోమము ♦ విధిని జరిపిరి
తోలలితంబుగ నావల
జాలుగ నాకబలిఁజేయఁ ♦ జని రవ్వారల్. 124

తే. ముక్తుఁడలిగియుఁగూర్చున్న ♦ మునివరుండు
ఘనుఁడుదూర్వాస మునిముక్కు ♦ మునినిఁ గాంచి
యభిమతాభీష్ట మిచ్చెద ♦ ననియె పలుక
నాటి యూర్పులల్లుకీము ♦ లోలు గలరె. 125

వ. వసంత మాధవ పూజ విశేషించి కావించి యుత్సాహంబుగ మంగళస్నానంబులఁ గావించి చీనిచీనాంబర ధారులై యుం దగు. 126

సీ. దేవపూజా విధుల్ ♦ భావించి కావించి
భోజనంబులఁబరి ♦ పూర్తి జేసి
వివిధాభరణపంక్తి ♦ విమలాంబరంబులు
వాహనంబులు నశ్వ ♦ వారణాళి
మోదము చేకూరంగ ♦ మునిముఖ్యులకు దేవ
తతులకు సుమనస్క ♦ ధరణీవిభుఁడు

గానక గానిచ్చెఁ • గరమొప్ప శ్రీరమా
నాథాది నిర్జర • నాథుల మది.

తే. భక్తి వెలయంగ వివిధ పూ • జాస్తగతులఁ
బూజ లొనరించె వారలు • మోదమలర
వెసఁబ్రియాణముల్ సేయుచుఁ • బ్రీతిఁదనర
ననిరి సుమనస్కరాజుతో • ఘనత మెఱయ. 127

మ. భవదీయామల పూజ నొప్పనలమా•స్యాంతంబు లెంతే ముదం
బు వినోదంబుగఁజెందె సంతతజగ•త్పూజ్యప్రభావా యిం
పవు భాగ్యంబుధరన్ వధూవరులకున్ •హార్దంబు మీరంగ ని
త్యవిలాసంబుగ సత్యధర్మగుణ యో•గారూఢిఁ జేకూరెడిన్

వ. ఇది యొకాక యింకొకవిశేషంబు. 129

మ. ధర నీవంశము వృద్ధికెక్కును జిర•స్థాయిన్ సుఖాభాగ్యస
త్వరతిన్ ధర్మగతిన్ జగత్ప్రియ శుభో•దర్కమానందభా
సుర కార్యవ్రత చిత్రకారకమతిన్ •శోభిల్లుచుండున్ స్వపూ
ర్వరముల్ జేరఁగ నేగిరందరుసురల్ • వైకుంఠనాథాదులున్

సీ. శ్రీమాని దేవతా • శ్రీపాద దృష్టుఁడై
సుమనస్కగోత్రాధి • రమణుఁడంత
మోదంబు పెంపార • ముక్తుండు తనగొల్వఁ
బెద్దకాలము ధర్మ • మొద్దికఁ జన
వసుధాతలంబును • బాలించుచుండె నా
రాజర్షి వర్యుండు • దేజమొప్ప
నవల వానప్రస్థ • మరుగు మంచనిచెప్ప
వార్ధక్యభూతమా • నహిమెనంచు.

తే. నెంచిపుత్త్రునకిడి రాజ్య ♦ మెల్ల; వనుల
కేగ యత్నించెఁబత్నితో ♦ నెట్టివార
లైన సుగతిఁగోరియుఁబర ♦ మార్థమెనయఁ
గాంచుచుండెద రవసాన ♦ కాలమునకు. 131

—: ముక్త్తికిరాజ్యమిచ్చివానప్రస్థుఁడగుట. :—

క. లోకావన దీక్షితులగు
లోకేశులు వృద్ధులైన ♦ లోకము లేలం
బ్రకటముగఁ బుత్త్రుల కా
లోకంబుల నిచ్చి యోగి ♦ లోకులగుదురు గా. 132

చ. తనయునిఁగాంచి ప్రీతిమెయి ♦ ధారుణిపాలుఁడు పుత్త్రరత్నమా!
వినుమిదె యూశ్వగాంశ జని ♦ యించినవాఁడవు నీతిశాలివి
ఘనతర రాజ్యచక్రము సు ♦ ఖంబుగ నేలుము వార్ధకంబునా
కనుగతమయ్యె నింక వన ♦ ములందుఁ దపంబొనరింపనేగెదన్

మ. చనె నాకాలము దైవసూక్తగతి రా ♦ జ్యంబెల్లఁ బాలించినాఁ
డను నీవేయుట సర్వధర్మముల జా ♦ డంజూచి రాజ్యేందిరన్
వనజాతాయతపత్త్రనేత్రను భరిం ♦ పన్ ధర్మమార్గంబునం
జన ధైర్యక్రియ నామనోరథమిదే స ♦ త్యంబువాక్రుచ్చితిన్

తే. ప్రజల ననురాగమునఁ గాంచ ♦ వలయుఁ బ్రజయు
తనువు రాజునకు; బ్రజకుఁ ♦ నెనయు రాజు 134
నాత్మ; తత్కారణంబున ♦ నన్నిధర్మ
ములిలఁ గొనసాగు రాజు స ♦ మ్మదము నెసఁగ 135

తే. రాజధర్మములె ధ ♦ రాస్థలిఁబ్రజకబ్బ
స్వపరిజాధిబాధ ♦ పనికిరాదు

దాన రేనికేని ♦ దారొ్రను కష్టముల్;
వృత్తిచెడిన జనుని ♦ విద్యనడుపు 136

తే. నీవెటో నీదుజనమట్లు ♦ నిజ, మనేక
పాలకత్వంబు; చెడుగు వై ♦ భవము లడఁగు
దుష్టసచివులు జేరిన ♦ శిష్టకష్ట
మగు విభున కపకీర్తియూ ♦ నలఁతిసాగును. 137

తే. రాజనను గర్వమున వాని ♦ యోజచెడుట
లాఘవం బెనయుటపైని ♦ లాఁతివారి
కన్నుగుట్టుట మర్యాద ♦ వన్నెతరిగి
పోవుట జనించుఁబెద్దవా ♦ రేవగిలఁగ. 138

వ. దేవబ్రాహ్మణ ధనముల నాసింపకుము, వారికెగ్గొనరింపకుము, సాధుమునిబృందాజ్ఞలఁగడఁద్రోయకుము, రాజరహస్యంబులఁ బ్రజకందీయకుము, రాజనీతి ననుసరించి దేహీదేహావిధంబున నన్యోన్యప్రేమల నలరారుచు సుఖంబున రాజ్యమేలురేకుగీర్తిఁగాంచు. 139

ఉ. ఆత్తమనోరథుండగుచు ♦ నాసునసస్సుఁజుస్వీయరాజ్యసం
దుత్తముఁడైన ముక్తగుణ ♦ యుక్తుని నిల్పి ధరాభిషేకమున్
జిత్తమురంజిలంగ వెసఁ ♦ జేసికడుం గృతకృత్యుఁడౌచు సం
విత్తమ బుద్ధిఁగానలజ ♦ పింపఁగ నేగఁదలంచె నంతయున్. 140

మ. ఘనతన్ మీరఁగ నంతముక్తియను ♦ జ్ఞం బొందఁ భార్యామణిం
గొనియోగీంద్రనివాసనీతనగపుం ♦ గూటంబులందుండఁగాఁ
జన జిత్తంబున నాత్మతత్త్వ పరదీ ♦ క్షాబద్ధులైనట్టి వా

రని గీర్తించిర తాను దావలచుహ్యత్ప్రీతి విడంబింపఁగా.

వ. అంత నారదుండు హిరణ్యగర్భు నీక్షించి యత్యంత భక్తి నమస్కరించి.

క. సుమనస్కు కథలు వింటిని 142
ప్రథమదంబున మీరు దెల్ప ♦ రాజర్షిసుతుం
డమలుఁడు ముక్తుఁడు దత్కథ
సమాహితుఁడనైతి; వినుపు ♦ సరసిజ నిలయా! 143

క. ముక్తక ముని పుంగవుఁ డట
శక్తిని వెలుఁగంగ యశము ♦ సాధించెను మీ
సూక్తులు మృదుమధుర సుధా
రక్తిగదా! విననినంగ ♦ రమణఁ జెలంగన్. 144

వ. నారదవాక్యంబుల నాలించి విరించి యిట్లు భాషించె. 145

క. ఈముక్తకుగథ నంతయు
ప్రేమను వినవిందుగాగ ♦ వివరించెద ది
వ్యామల గుణపారద! సం
క్రామిత లోక ప్రమాద ♦ కలహాద! వినుమా. 146

క. సుమనస్కుఁడు వనములకుం
బను దంబున నేగ ముక్త ♦ రాజేంద్రుఁడు రా
జ్యము నేలుచు నుండెను ధ
ర్మము నాలుగు పదములు ♦ మహిం వెలుగంగన్. 147

సీ. బంధువ గ్రామాత్య ♦ పరివార సహితుఁడై
యాగర్భసౌభాగ్య ♦ మను దినంబు
ననుభవించుచు నుండె ♦ నంగనాయుక్తుఁడై
చిరహర్షమున నుండె ♦ చెలువ మమరఁ

పెద్దకాలము ముక్త ♦ విశ్వాధినాథుండు
బురిసమీపమునందు ♦ ముదము దనరు
వనముల విహరింప ♦ ఘన తపంబొనరింప
మదినెంచె దనకాంత ♦ మహితభక్తిఁ

తే. గొలువ యోగసిద్ధాళియు ♦ కలితుఁడయ్యె
సర్వవిధముల సౌఖ్యంబు ♦ సరవిఁ జెందు
వారి కన్నియు సమకూరు ♦ భగవదంశ
జాతులకు; భుక్తిగలిగిన ♦ జరుగఁ భక్తి. 148

—:: వసంతకాలవర్ణనము. ::—

మ. వసుసన్ దేహపురాకృతంబుల భుజిం♦పన్ వచ్చి దేహాఁబులం
బరివర్జించియు నేగుజంతుతతి కే♦వన్ వృక్షజాల స్ఫుర
ద్వరపత్రావళి పండిరాలెడిని దే♦వాసంతికం జూచితే
విరహివ్రాత సరాగ పల్లవములై ♦ విచ్చేసె మోదంబునన్.

సీ. సవన దీక్షాచార ♦ చాతురీ భూసుర
వ్రజముల పాలింటి ♦ పట్టుఁగొమ్మ
సకల రోగానూన ♦ సంహార కౌషధీ
గుణగణంబులకు నం ♦ కురపు తేవ
యాతప శ్రమితజీ ♦ వావళీ శ్రమహార
త్తరు జాలవసరమా ♦ తరుణి దీవి
విరిరస స్రవఫల ♦ వ్రజరుచి వ్రతఖగ
స్వనమనో హరగాన ♦ సరణి కాపు.

తే. మధుర పుష్పా సవాలోభ ♦ మధుప తతికి
నిత్య మోహిత గేహమై ♦ నిర్మల మల

యు పవన విలాస భాసితం ♦ బగుచుఁ జూడ
ముదమగు వసంతకాలంబు ♦ మొనసె నహహా. 150

శా. అంతస్స్వేత బహిర్వ్యదాహక గుణ ♦ వ్యాపార మేపారఁగా
శాంతంబై యమునలపరిభా కలితమై ♦ సత్తార కార్యక్రమా
క్రాంతంబై సఫలోపకార యుతమై ♦ రాజిల్లు యోగిక్రియన్
సంతోషంబున నేగుదెంచె మధుమా ♦ సంబిద్ది యీక్షింపరే

చ. సరస విలాస సంపదలఁ ♦ జాగు తరువ్రజ వల్లరీ కళా
భరితసుమ ప్రవాళ పరి ♦ భాసిత పర్ణకుటీర వారభా
సుర వనజాలముం గొలుచు ♦ సొంపున సుందర సుందరీమణుల్
గరిమ నిరంత హర్షమున ♦ గాంచుచు నుందురు జైత్రకాల
మున్. 152

చ. వరరుచి పల్లవంబులను ♦ బాగుగ మేసి మనోహరంబుగా
సరసుల విందొనర్ప పిక ♦ సద్గతిఁ గూయని మాటిమాటికిన్
వరుసఁ బరోపనాద కృతి ♦ వైరమహోద్భట వృత్తిఁ బంచమ
స్వరమున గూయుచున్న పిక ♦ పంక్తిని గాంచితె సుందరీమణీ.

వ. ఇట్లు నగరసమీపంబున నీలజీమూత సంకాశంబును నానా
వృక్ష సమాకీర్ణంబును సకల పక్షిరవవిలసితంబును కుముద
కహ్లార కమలోత్పల హంస కారండవాన్వితంబును శైవాల
చయ సంఛన్న చక్రవాక సమాకుల సీతలోదక సంపూర్ణ
కాసార శోభితంబునగు నానామృగ గణోపేతంబును నగు
నందనోపమ దివ్యోద్యానంబు సుదక్షిణాయుక్తుండయి ప్రవే
శించియుండు గుంజభవనంబున. 154

క. వరసుమ రాజితమై భృం

గరవాకీర్ణంబు జంద్రి ♦ కాంతవితర్ధిఁ
గరిమ వసించెను ముక్తుఁడు
తరుణీసహితుండు హర్ష ♦ తత్పరుఁడగుచుఁ. 155

తే. సూన శయ్యాంతరస్థుఁడై ♦ సూనశరుని
బాణపీడితుఁడయి సర్వ ♦ బంధుబంధు
రంపు రతినింపు నందెను ♦ రమణితోడ
నొంటినుండుసౌఖ్యము నెన్న ♦ నోపు నెవఁడు 156

క. రతిసూత్రి కాంచిమార
వర్తి బంధవిలాస కాము ♦ రాజ సుతంత్రో
ద్గతపుం గ్రీడలనోడక
సతతంబు జరించుచుండె ♦ సంయమివిభుఁడుఁ. 157

వ. అంతముక్తుండు తనసతీమణిం గాంచి. 158

సీ. భవన పార్శ్వమునందు ♦ భాసిల్లు చూతపా
దపమందుఁ గ్రీడించు ♦ దంపతులను
జక్రివాకంబుల ♦ జలజాక్షి! కంటివె
యన్యోన్య రతివిలా ♦ సాత్మ లంర
మధుర వాక్కుల రతి ♦ వ్యథరాగ లోచనం
బుల నుండె మనవలె ♦ మోదమునను
భద్రాంగి! యానసంతేఁ ♦ బక్షిదంపతులు త
ద్రూపముల్ విడచి సం ♦ తోష మొప్పఁ

తే. దాల్చి గంధర్వదేహముల్ ♦ దన్మునీశ
దంపతులకడకు న్వయము ♦ తరలి వచ్చి
రగముడిగ్గియు; వారి ద ♦ ర్శన విశేష

మేమి! మహనీయ దర్శనం ♦ బిట్లకాదె 159

వ. అంత నాగంధర్వ దంపతులు ముక్తకునకును దపస్వినియగు
నతని ధర్మపత్నికిని వందనంబుల నర్పించి మహానంబున
నన్నంత ముక్తరిచందుగ్రిందు. 160

తే. దివ్యరూపంబులను దాల్చి ♦ తేజరిల్లు
చున్న మీరలెవ్వరు? పతం ♦ గాంగ ధారు
లయి ధరిత్రీరుహ నివాస ♦ మలరుటేల?
నిపుడ పక్షిరూపుల వీడు ♦ టేమి? కతము. 162

వ. అని విస్మయంబును బొంది-

తే. రూపసంపన్నులరు కామ ♦ రూపధరులు
మీచరిత్రము నంతయు ♦ మేము వినఁగ
విస్తరింపుఁడద్భుత మిద్ది ♦ ప్రీతిఁదవర
ననిన గంధర్వ దంపతుల్ ♦ వినివిరిల్లు. 163

—: గంధర్వ శాపక్రిను విమోచన క్రియము. :—

క. అనడు దదుక్తుల వారలు
విని వందన మాచరించి ♦ ప్రీతివచింపం
గను బోనిరి వెతఁబొగ్గా
ట్టిన వారికి స్వీయకథలె ♦ టే వినుతు రిలన్. 164

క. మునిశార్దూలుని గనియుం
దననిజవృత్తంబు నద్భు ♦ తంబుగ భాషిం
చెను శాపరహితుఁ డయిపా
వనమతి గంధర్వవరుఁడు ♦ బ్రముదం బెసఁగన్ 165

క. మునిసత్తమ! చిత్రకుఁడం

చను గంధర్వుండ రూప ♦ యౌవన యుత యీ
వనితామణియు గుటుంబిని
యనురూప విలాస! నాకు ♦ నర్ధాంగి యగున్. 166

సీ. అతిముదంబున మేము ♦ జతురత మెరయంగ
నానందనాదికో ♦ ద్యానతతులఁ
జైత్రరథంబున ♦ సంతసంబున జల
క్రీడా సముత్సుక ♦ రీతిఁ దరగి
విహరించు చుంటిమి ♦ విశ్వమనోహర
మానస సరసిని ♦ మహిత కమల
శైవాల రాజహం ♦ సవితాన భాసురం
బయి స్వర్ణబిందు స ♦ మన్వితంబుఁ

తే. గాంచ సంప్రీతి మదినాన ♦ రించినాము
జనియుఁ గ్రీడింప నెంచన ♦ సమయమందు
కశ్యప మునీశచంద్రుండు ♦ ఘనత మెరయ
వచ్చెఁ బుణ్యతీర్థముల సే ♦ వనలఁ జెలఁగి. 167

క. కైలాస శిఖర కేళియుఁ
గైలాస నివాసుఁ గొల్చి ♦ కాశ్యపముని యున్
వాలాయ మతని యాజ్ఞను
భూలోకము జేరుసమయ ♦ మున నీదారిన్. 168

వ. వచ్చి మానస సరోవరంబున విడిసినంత భార్యతోఁ గూడ సముద్దితుండనైయ భ్యాగతుండగు విశ్రుతు నామాని ఘోర రూపంబు నీక్షించి పెను భూతంబని యెంచి రూప సంపద్గర్వంబునఁ బాషాణంబులనుఁ సైకతపిండంబుల

నుఁగాని సంయమిచంద్రుని గొట్టె. 169

తే. చనుము చనుము పిశాచమా! ♦ పరవిపిచటి
కేఁ? వచ్చితి వంచు వాఁ ♦ నీశు వెడల
నడచినాఁడ నప్రియబుద్ధి ♦ దొడఁ; యిట్లు
తాడితుండయి కశ్యప ♦ ధరణి విభుఁడు. 170

క. జ్వాలదగ్ని సమప్రభ భువి
వెలుఁగఁ గోపంబు బుట్ట ♦ వెస సంరక్తా
క్షులు నన గని పరుషంబునఁ
బలికెను దృష్టిని దహించు ♦ పరుసన్ నన్నున్. 171

వ. అంత నా మునివర్యుండు.

క. అరరే యూథపుఁడ దుష్టుఁడ!
పరిభవమును మమ్ముఁ జేయు ♦ నాఁడ వె? యిపుడే
తరుణీయుక్తుఁడవై దు
ర్భరశాపంబును భరింప ♦ రా! పాపాత్మా! 173

వ. చక్రివాక శరీరంబుల దుర్గతి ననుభవింపుఁడని శపించె
నంత మునినప్పుండనై పశ్చాత్తాపంబున నమ్మునిశార్దూలు
చరణకమలంబుల కెఱఁగి శాపాంతంబుఁ బ్రసాదింపుమని
యనేకవిధంబుల నుతింప నయ్యమివరుండు. 174

క. నను గని కృపతో నిట్లని
ఘనముగ ధనరూపగర్వ ♦ కలితాత్ముల కెం
దును మునిసుర శాపములున్
దనివారఁగవచ్చు రూప ♦ ధనమదమడఁగన్. 175

సీ. మునిరాజచంద్రుండు ♦ ముక్తఘుం డనుపట్టి
రాజర్షి శివహ్రాదం ♦ భోజభవుఁడు
సర్థాంగితోఁగూడి ♦ యమల వనక్రీడ
మదిఁగోరి వరలతా ♦ మహితమైన
నిర్జరోద్యానస ♦ న్నిభమైన యూవహేహా
ద్యాన రాజమునందు ♦ హర్ష మొదవ
గాజిల్లుతరి రతి ♦ క్రాంతుఁడై నినుగాంచి
నవ్వను శాపంబు ♦ దవ్వునదియు
తే. పూర్వరూపంబుఁబొంది యో ♦ పునవహింపఁ
గలవటంచని మునివర్యుఁ ♦ డలరఁ బలికె.
నాఁటఁగోలెను దమరాక ♦ నయముమీర
వాంఛఁజెందెడు నుంటిని ♦భవ్యచరిత? 176
క. శ్రీమతులగు మీదర్శన
మో! మహితాత్మా! లభించె ♦ సద్ధృతశాపం
బౌ మోద మొప్పఁ దొలఁగిన
దేమిరువుర మొందుహర్ష ♦ మే ముని నుడువన్ 177
మ. చెలితోనింక మదీయగేహమునకుం♦ జొన్నొందనేగంగమీ
రలనుజ్ఞందయసేయ వేఁడెద సదే♦రాజర్షి పర్యా! కృపా
కలితాత్మా!భవదీయపాదయుగళిం♦గాంక్షించియుం బాదనం
బులఁగావించితివందనార్చనలనా♦మోదింత్రుమునీశ్వరుల్. 
వ. నావుడు మునిశార్దూలుండు. 179
తే. ప్రీతి విస్ఫారితాక్షుండై ♦ చేతమలరఁ
గాంచి గంధర్వనాథుని ♦ గారవించె

నంగనాయుక్తుఁ డా చిత్ర ♦ కాఖ్యుఁ డమిత
హార్ష మొదవంగ వస్త్రమా ♦ ల్యాదులొసఁగి. 180

క. దూరీకృతపాపులులన
దూరీకృత లోకతతులు ♦ నున్నత సుగుణా
కారీకృతతేజులు నప
కారము మానుల కొనర్పఁ ♦ గల వె? శుభంబుల్. 181

వ. అంత చిత్రక నామక గంధర్వుం డిట్లనియె. 182

క. మునులన్ సాధువులన్ గురు
జనులన్ మహనీయులఁగని ♦ నడిచెలియక నిం
ద నొనర్చిన; నవమానిం
చిన వారల కిట్టి వెతలు ♦ చేకుఱు ధరణిన్. 183

క. ఘనరూపమదము ధనమద
మున మునులం బరిభవించు ♦ మూర్ఖులు దమవా
సిని జెడి వెలలేని వెతల
ననుదినము భుజింతురంచు ♦ నరసితి దీనన్. 184

వ. అనేక విధంబుల మునిదంపతుల నుతించి వారియనుజ్ఞం
గొనిగంధర్వుండు సంతోష కలితుండై సతీయుక్తముగ
స్వపురంబునకుం జనియె నంత. 185

తే. విస్మయమున సుదక్షిణా ♦ విభుఁడురయము
చనియె విహరించుచోట వి ♦ శ్వాస మొప్ప
శాపమోక్షంబు నొసఁగెడు ♦ సరణి యేరి
కైన జిత్రిమాగాదె? యూ ♦ యువసిఁ గాంచ. 186

క. ఈదృశ మహిమాన్వితులున్

సాదరమున గాంచకున్న ♦ జగతీ తలమే
మోదముఁ జెందఁగలదెం
దాదరమున భూషణంబె ♦ యధికంబరయన్. 187

ఆశ్వాసాంతము

చ. సుమశరవైరి! వైరిజన♦సూదన! సూరిగణప్రమోదనా
హిమగిరి కన్యకా కుచయు♦గేడిత దివ్య సుగంధ బంధురా!
సమయ వినోదచిత్తవిల♦సన్మను భూషణ! బ్రహ్మకుండభూ
రమణ! పరార్థరూప గుణ♦రాజితనిర్గుణరూప! శంకరా!

క. భవనాశన! మృత్యుంజయా!
భువినాయక! మాసి లోక ♦ మోదావహా! సం
స్తవనీయపదాంభోరుహా!
నవనీతమహత్ప్రధాన ♦ నానారూపా! 189

మందాక్రాంతము.

తారా నందస్వగుణ మునిరా♦ట్కారణానంద
కారుణ్యా పాంగచయ సుగుణా♦క్రాంత కల్పోపభూజా!
మారారీ! మాయిక సురరిపూ♦న్మాద గర్వప్రహారీ!
దూరీభూ తాఖిల భవగణా♦ దుష్ట శిక్షా పరిమాణా!

గద్య.

---

# శ్రీ కార్తిక పురాణము.

## పంచమాశ్వాసము.

క. శ్రీద! దయా పదవీ వి
శ్వోదర! వామాంగ లసిత ♦ వనితా నూ
పాద్రిదుద్భవ లోక చయా!
నాదిత మాయా స్వరూప ♦ చంద్రకలాపా! 1

వ. అక్క్రూధకుండు నారదుఁ గాంచి యవ్వలివృత్తాంతంబు చేఁ గ
ఙ్ఞానంద మొనర్చెద ననుచుండ నప్పరమేష్టి వాక్యంబుల వి
నయమున నతనిం గాంచి. 2

చ. సరగున నత్రికాఖ్యునకు ♦ శాపవిమోచనమిచ్చి ముక్తుఁడే
పరిణేఁ జరించె నాతనియు ♦ క్రమసద్వృత్తము శేషమా గతిన్
సరసిజగేహ! విన లకుఁ ♦ జక్కఁగ నెక్కఁగఁ జేయుమంచు మీ
చరణసరోజయుగ్మమును ♦ సన్నుతిఁ జేసెద వాసిమీరఁగన్

ఉ. అంతటఁ బ్రహ్మసంయమివ ♦ రాఘ్యుని నారదుఁ గాంచి యిట్లనెన్
సంతసమొప్ప విందునను ♦ సఖ్యముఁ జిక్కఁడు చిక్కినట్టివాఁ
డెంతటి వారినైన హాసి ♦ యుంచెను వాఁడె కలిప్రభావతన్

LIBRARY

గొంతమునీశ! నీవె బుధ ♦ కోటులబుద్ధి యుతు[illegible]మనెన్

క. కథ నానార్థంబుగ విని
సుధలొల్కెడు సుముఖుఁ ♦ డా సూక్తుల నిదె యే
నధిక ముదంబున నడిగెద
బుధమోదము నీతియుతము ♦ పూజ్యంబనియెన్.

:—ముక్తకుఁడు సుతులతో నివసించుట.:—

పంచ సీ. అంత ముక్తకనాము ♦ యమిపుంగవుండును
భార్యతో సన్న్యాస ♦ పదల మెలఁగి
వ్యోమ మానస ముఖంబు ♦ ప్రీతి సంపాదించి
రాధిరోహణ మొనర్చ ♦ హర్ష మొప్ప
రమ్యమై చిత్రమై ♦ రాజిల్లు వనులందు
టాకంబులందు ♦ వ్యంబు లందు
దీర్ఘికాదులను సం ♦ దీప్తమై నటనట
విహరించె నానంద ♦ వీధి; బ్రహ్మ
విద్వరు చందాన ♦ విమలమా ముదమున
బంధుమిత్రామాత్య ♦ పంక్తి తోడ

తే. హితులు జానపదులు ♦ సతతహితైషిణుల్
మెలఁగ గన్న సన్న ♦ మేలు గోరి
పూజితుఁడయి కాల ♦ మును గొప్పఁగా వెళ్లఁ
బుచ్చె ముక్తకాఖ్య ♦ ముని వరుఁడు. 5

ఉ. వినను శంక యొక్కటి స♦మావృతమయ్యెను వారికాత్మలన్
మానితసర్వభోగముల♦మానుగఁ బొందుచునుండి యొందరో
మానవు లిందుసంతతికి ♦ మానసమందు దపించు నట్ల మా

మానులుబుత్రహీనత; దమ ♦ మానసమునందలంచుటబ్రమే

క. పున్నామ నరక తారకుఁ
డెన్నం బుత్రుండు పుత్రుఁ ♦ డెనయని నరులెం
దున్నబ్రియోజనమున్నదె?
యెన్నంగ ననుచుఁగృశించి ♦ యెంతెయునాత్మన్ 7

శా. నానారమ్య వనంబులం దపమ్ముఁ ♦ న్నం జేయు నేదేవతా
స్థానంబుల్ గను బుణ్యతీర్థములలో ♦ స్నానంబుఁగావించు ది
వ్యానూనవ్రతముల్ కరంగ నలుపుంబు ♦ త్రార్థంబు సద్భక్తితో
మానేంద్రుండు సుధీప్రకారముగఁ బ్రే ♦ మన్ సుందరీయుక్తుఁడై

తే. అశ్వమేధాది యాగంబు ♦ లమితములుగఁ
జేసె సప్తసంతతులందుఁ ♦ జెలువుఁదనరఁ
బ్రీతిఁగావించెఁగాని యా ♦ నేతహరింపఁ
బుత్రసంతతి గాకుండె ♦ మోదముండ. 9

వ. ముక్తుండు చిరకాలము నివసించియున్నతఁ నోకానొక సమ
యంబున 10

—:ముక్తునాశ్రమంబునకు విశ్వామిత్రుండు వచ్చుట:—

క. మనసున గోరినయట్టిద
ఘనముగ ఫలియించునట్టి ♦ కాలంబునకే
ఘనులో దారిని జూపం
జను దెంతును దైవయోగ ♦ నరణిఁ ధరణిన్ 11

వ. జగద్వరుండగు విశ్వామిత్రుండు మహానియుండు. 12

క. రాఁగ నెదురొన్ని తాన
భ్యాగతుఁబూజించి శాస్త్ర ♦ పద్ధతి నపుడా

యోగవిదాంవరుఁ డోఁడ్రాని
యోగ స్వభవనంబునకు ము ♦ నీశ్వరుఁడు వెసన్. 13

తే. విను గాధేయ మునులంతుఁ ♦ బ్రీతిఁ దనర
సతికిఁ దెలిపియు నాతిథ్య ♦ సరణి నడిపె
శ్రద్ధతోఁ జూత; ముక్తపూ ♦ జలు గ్రహించి
ముక్తు నీక్షించి గాధేయ ♦ ముని వచించె. 14

తే. వినుము ముక్తక! నీపూజ ♦ చేను పవమాన
మగుటఁ బ్రీతినందితిని నీ ♦ యాత్మసంర
వరముఁ గోరు మొసంగెద ♦ భద్రమగును
నీకు మునిపుంగవా! యంచు ♦ నెమ్మి ననియె. 15

క. అన మునిసన్నుతుఁడు బ
ల్కెను విశ్వామిత్రుతోడఁ ♦ గేవలభక్తిన్
దనుగోరు వరము లిచ్చెడు
మునివరుతోఁ దేటలఁ దెల్పఁ ♦ బుట్టువు నీకల్. 16

క. అనఘా! నాపూజనలన్
మనమున సహర్షించి తేవ ♦ మాకోరిక వరము
విన్నసి యాచింతు దయాగా
రిచులసి గాధేయ! మౌని ♦ రాజను! వినుమ్మా. 17

క. సిద్ధగాథ "అపుత్రస్యగ
తిర్నాస్తి" యని ధరిత్రి ♦ దీపించెను ధ
ర్మజ్ఞవరిష్ఠంబసి! యో
గజ్ఞ! తత్త్వదృశులు చెప్ప ♦ వాసితిఁ దారన్. 18

తే. తెగిన రాజ్యంబు భాగ్యంబు ♦ ధర్మబుద్ధి

సాధ్వియగు భార్య; ♦ పరివార జనము బంధు
మిత్రులాప్తులు గలిగి స ♦ త్పుత్రుఁడొకఁడు
లేనికొరఁతయె బాధించు ♦ మానవులకు. 19

క. కావున విశ్వామిత్రా!
భాషించియుండ ద్వారంబుఁ ♦ బ్రార్థించెద నా
[illegible] దకూనిను ముని
భూవర! ధరఁబుత్రియుతుఁడు ♦ ముక్తుండనఁగన్. 20

క. అనవుడు గాధేయుఁడు మన
మునను విచారించి చిరము ♦ మోదంబొప్పం
గనుఁడీ వెంగాలత్రియు విడు
తనుపమ తేజఃప్రభావ ♦ లాక్యాలు మునులున్. 21

వ. వినుమా? ముక్తిక! శ్రద్ధానుఁడవునై ♦ విస్మితుఁడి విన్రతం
బున సాంగంబుగఁ బూర్తి జేసినను స♦మ్మోదంబునందంగఁబు
త్రుఁడిబొందంగఁ వింపునందయు మునా♦ర్యుల్ జెప్పె రాదేసిధా
త్రిపి నిష్టామతి నీవచేయఁదగుఁ బ్రీ♦తిం జెందదద్దైనమున్. 22

శా. ఆరాధింపుము లోకసాక్షియగు! మ♦ర్తాండుం బ్రదయూ
మూర్తి నిం
పారన్ భక్తిపదత్త్సాన పరభా♦గ్యంబబ్బుఁ బుత్రుల్ ఘనల్
కీరుల్ గల్గుదురయ్య దైవము ను♦ బ్రార్థింపంగ నిష్టార్థముల్
గామ్యంబున నీయకుండునె ముదిం♦గాంచంగ నెవ్వారికిన్ 23

క. అనిభాషించియుఁ గౌశిక
ముని సత్కారంబులంది ♦ ముక్తికృతంబుల్

జనియె భగవంతుఁడేపూ
పునసో ధరనిష్టసిద్ధి మార్గ ♦ మును జూపుఁగృపః .24

తే. అంతముక్తిక రాజర్షి ♦ యతిరయంబ
భార్యభక్తిసోనందనా ♦ వరమునీంద్రు
వాక్యవిధమున దేవదే ♦ వప్రధాను
భాస్కరుని బూజసేయఁగ ♦ భావమెనయ. 25

వ. సముత్కంఠితమానసుండయి. 26

తే. సర్వసంభారములఁగొని ♦ స్తవనశీలు
రగు పురోహితులు వెంట ♦ నరుగుఁదేర
స్వర్ణదీ తీరమును జేరె ♦ భాస్కరుండు
మకరరాశిని జేరిన ♦ మాసమునను. 27

చ. చని శుభమౌ ముహూర్తమున♦స్నానమొనర్చియు భాస్వ తోదుతేఁ
ఘనతర వస్త్రయుగ్మములఁ♦గట్టి శుచివ్రతుఁడై పురోహితా
జ్ఞను వరగంధపుష్పములఁ♦జక్కఁ బియక్షతలన్ సుభక్తితోఁ
గొనిగతకల్మషుండగుచుఁ♦గూర్మిభజింపఁగ నెంచెసూర్యునిన్

వ. ఆనదీతీరంబున బరిశుద్ధభూమియందు సూర్యబింబసమప్రభ
వర్తులాకార మండలంబుఁ గావించి తన్మధ్యంబున నష్టదళ
పద్మంబు రచించియందు లోకసాక్షి యగు సర్వజ్ఞు సమా
హ్వానం బొనరించి ఋష్యనుజ్ఞాత పూర్వకంబుగ వేదోక్త
విధుల యోగీంద్రుఁ డగు ముక్తరాజర్షి ఋగ్యజుస్సామ
రూపియగు సప్తాశ్వుఁ బూజించి పూజానసానంబున నిట్లు
స్తోత్రంబుఁ గావించె. 29

—: ముక్తుఁడు సూర్య ప్రార్థన సేయుట. :—

సీ. భగవతే మిత్రాయ, ♦ భాస్కరాయ, శివాయ,
ఋగ్యజుస్సామ రూ ♦ పేశ్వరాయ,
సుసహస్రకిరణాయ ♦ సూర్యాయ, విశ్వరూ
పాయ, సప్తాశ్వాయ ♦ పావనాయ,
మూర్తిత్రయాత్మనే ♦ భువనైకసాక్షిణే,
కర్మప్రమాణాయ ♦ జ్ఞానదాయ,
సకల పాపహరాయ ♦ జగదేక చక్షుషే.
రవయే, సవిత్రే, ప ♦ రాత్పరాయ,
తే. వేదరూపాయ, హంసాయ, ♦ విశ్వతేజ
సే, లసద్ద్వాదశాత్మనే ♦ శ్రీకరాయ,
సుగుణదాయ, మార్తాండాయ, ♦ శుచికరాయ,
దినకరాయ, నమస్తేస్తు ♦ మునిధనాయ. 30

క. మిత్రాఖ్య! నీకరంబుల
ధాత్రీతలమెల్ల ధర్మ ♦ తత్పరముగ స
త్పాత్రంబుగఁ జేయుము ప
విత్రారోగ్యంబు నిమ్ము ♦ ప్రీతి నుతింతున్. 31

క. రవి! రూపతేజ! సుజన
స్తవనీయ కళాత్మక! పర ♦ సాధక పదవీ
నవనీత గుణోదయ! వేదాం
తవిశాలమతీ నమస్క ♦ తంబులు నీకున్. 32

క. సూర్య! సుసస్యకరకర!
యర్యమ్ణా! లోకసాక్షి ♦ హరిదశ్వప్రి

చర్య యశస్కర! మున్నఁడి
చర్యా విదితాత్మ! నిన్ను ♦ సన్నుతిఁ జేతున్. 33

క. భానూ! మార్తాండ పుత్రిక!
నానాయోగ ప్రభావ ♦ నా! కర్మచయ
ప్రాణా! ప్రాణిచయాధా
రా! నీకు నమస్కృతులను ♦ రాజిలఁ జేతున్. 34

క. ఖగరూప! నీపదంబుల
నిగమోక్తులఁ గొల్తు భక్తి ♦ నియతి దయాపా
గగ! యారోగ్యధనంబిడి
సుగమాకృతిఁ గావవలయు ♦ సూర్య! మహాత్మా! 35

క. పూషణ! నీకృపయను సుధ
దోషంబులనెల్లఁ ద్రోలి ♦ దోహదమిడు స
ద్వేషా! సనుగావఁగఁ బ్ర
త్యూషంబున బ్రహ్మహాంబు ♦ నోర్మి భజింతున్. 36

క. సుహిరణ్యగర్భనామక!
యహస్కర! నినుఁ భజింప ♦ నష్టిజగంబుల్
నహి యనిశోఁచున సర్వా
ఘహారణ! నిత్యోదయప్ర ♦ కాశ! నమస్తే. 37

క. ధరణి మరీచిఖ్యాతిని
కరమరుదుగ నిన్నుఁగొల్వఁ ♦ గష్టములెల్లన్
హరియించు వష్టభోగము
లుసుగతిఁ బ్రాపంపఁ జూచె ♦ దుత్తమగతులన్. 38

క. ఆదిత్య! నీదు హృదయము

శ్రీదము నారోగ్యద మయి ♦ చిరశత్రుగణో
చ్ఛేదకమై సర్వాఘ ని
షూదనమై ధాత్రి వెల్గు ♦ సురుచిరకాంతిన్. 39

క. సవితా! సోహం భావం
భవితా! భవమేఘ హారణ ♦ భాసుర తేజా!
భువి సంకటకాలములం
దవితథగతి నన్ను బ్రోవు ♦ మంబర సుమణీ 40

క. అర్కాఖ్య! కలిప్రాభవ
కర్కశ జనపాళి గాసిఁ ♦ గలిగించుతరిన్
దర్కింపక రక్షింపు శుభో
దర్కగుణా! దివ్యతేజ ♦ తరుణాదిత్యా! 41

క. భాస్కర! లోకానంద శు
భస్కర! సాక్షిస్వరూప! ♦ ప్రతిదిన బాల
ప్రస్కందిత! రక్షింపు న
మస్కారము సర్వహాని ♦ మానసగేహా! 43

క. ఈవిధమున భక్తిమెయిన్
భావించి నుతించిరేని ♦ భాస్కరు వాంఛల్
శ్రీ వెలయ నిచ్చు నిశ్చల
భావంబున మానవులకు ♦ వసుధం గాంచన్. 43

వ. ఇవ్విధంబున మానసప్రియంబు బూజాప్రక్రియంబులం గావిం
చుచుండె నంత. నీదృశమహాపురుషుండు ముకుందునకుఁ బ్రత్యక్ష
ముగఁ గోచరించె. 44

క. తన కరసహస్ర మొకతర

మాన దక్కుల నావరింపఁ ♦ బరుషాకృతిగా
డనమణి ముక్తుఁ బ్రేమోలం
గనుపట్టెను లోకబంధు ♦ గతి గనుపింపన్. 45

క. ద్యుమణిం గని విస్ఫారిత
కమలాయుత నేత్రుఁ డగుచుఁ ♦ గరములు ముకుళిం
చి మహాభక్తిని ముక్తుఁడు
సుమతిన్ వినుతింపఁ దొడఁగె ♦ సూర్యుని ప్రేమన్. 46

తే. జన్మఫలియించె నిప్పుడు ♦ సఫలంబు
నయ్యె నేఁ జేసిన తపంబు ♦ నమల మైన
జ్ఞానసిద్ధియుఁ జేకూరె ♦ సత్యరూప!
కమలమిత్రుఁడ! వినుగాంచు ♦ కతన నాకు

... సూర్యుఁడు వరములిచ్చి చనుట-ముక్తుఁడు పూజ జేయుట. ...

తే. ఇటుల భాషించు మౌనీంద్రు ♦ నింపుఁ గాంచి
ముదము బెంపార భాస్కర ♦ మూర్తి; యమిత
విక్రముఁడు బల్కె నిట్టుల ♦ వివిధ గతులఁ
ప్రీతుఁడగు విభుఁడెట్లు ♦ బలుకఁ జనఁడు. 48

తే. మానిచంద్రమ! నీతపో ♦ మహితపూజ
లను మహామోదంబును జెంది ♦ తిని మహాత్మ!
తెలుపు నీయభీష్ట మదెద్ది ♦ దీప్తి మెరయ
నొసఁగుచున్నాఁడ మునివర్య! ♦ యుత్సహించి. 49

మ. అనినన్ భాస్కరుఁ డిట్టు లావచనముల్ ♦ హర్షంబు స్వాంతంబునం
దున బ్రాపింపఁగ వించుముక్తముని యం♦తోభక్తి పెంపారఁ బ్రా

ర్థన గావించె సుదక్షిణాయుతుండునై • నాజీవమిత్రుండు మహో
ఘనగాత్రుండు మునివిత్తపాత్రుండు మహా • గంభీరచారిత్రుండును.

సీ. ఛాయా మనోహర! • సర్వసాక్షి! దినేశ!
చండరశ్మి! సురేశ! • చక్రమిత్ర!
యమిత తేజోదేవ! • హర్ష ప్రదాయక!
యమివీరమోక్ష దా • యక! మహాత్మ!
మత్కృతంబగు పూజ • మదిఁ బ్రీతి గ్రహియించి
శివయోని నాకోర్కె • దెలియ సిద్ధి
వరవంశ మభివృద్ధిఁ • బరగంగ పుత్రుల
నొసఁగుఁ డంచను మ్రొక్కుఁ • డున్నతాత్ముఁ
తే. డయి నుతించెను వాని వా • క్యముల వినియు
నాత్రయీమూర్తి మార్తికు • నరసి కాంచి
పలికె సంతుష్టహృదయుఁడై • వనజమిత్రుఁ
డమృతమును జిల్కు పల్కుల • యమినరేణ్య! 51

క. విను ముక్తక రాజన్య!
ఘనతరమగు నామహాకు • ఖిలకీపదమునా!
యానవమ తేజోయుతులగు
తనయులు నెనమండ్రు నోకు • తనయయుఁ గలుగున్.

క. వారు మహాభాగులు నీ
వారలు నీవంశవృద్ధి • పరగుదురు నా
వారిజమిత్రుండు దెలిపెన.
వారలు లోకోపకార • పరులని వేడ్కన్. 53

వ. ఇట్లు వరములొసఁగి భాస్కరుండటనంతర్ధానంబు నొందె నంత.

తే. ముక్తుఁ డానందయుక్తుఁ డై ♦ ముగుదతోడ
బంధువర్గ పురోహిత ♦ పంక్తి తోడ
స్వపురమును జేరె వరతప ♦ శ్శక్తిచేతఁ
గాని కార్యంబు లేదెందుఁ ♦ గాంచ నెంచ. 55

క. అన విని నారదుఁ డవ్వలి
మునిచరితము విందుఁ గర్ణ ♦ ములకుం గమలా
సన! యన విరించి తత్కథ
వినుమని భాషింపఁ దొడఁగెఁ ♦ బ్రీతి యుతముగన్. 56

క. మునిచంద్రుఁ డైన ముక్తుఁడు
స్వనగరమున రత్నసౌధ ♦ చయ భూషితముం
జనియె నటనుండి హర్మ్యం
బున నిష్టార్థము లభింప ♦ మోదం బరుదే. 57

క. మునియాజ్ఞ వ్రతమొనర్చుట
యును దద్వ్రతదైవముకృప ♦ యుత్సవతేజ ద
ర్శన మిడి వరమిచ్చుట యే
ఘనులకు లభియించు లేక ♦ కష్టము లచటన్. 58

వ. అంత ముక్తకుండు బంధువులచేతను, మునిపుంగవులచేతను దివ్యాంబర సువర్ణభూషణంబులు విశేషించి బహూకరింపఁ బడియె. నంత ముక్తుండు. 59

తే. ఋషి పురోహిత వర్గంబు ♦ లెదల ముదముఁ
జెంద నొనరించె బహుకృత్యు ♦ లందు; స్వాశ్రి
తజనులకు హర్ష మొదవంగఁ ♦ దగ నొసంగె
మునివతంసుఁడు దదనంత ♦ ముద మెలర్ప. 60

తే. సఖులు బంధులు నాప్తుల ♦ సాగనంపి
స్వీయ పత్నితో విభవంబు ♦ వెలయ నుండె
సంతతము కీర్తికాంత సుఖ ♦ సౌఖ్యఁ; గర్భ
ధారణ సుచిహ్న యుక్తయై ♦ తనరఁ దోఁచె. 61

... సుదక్షిణా గర్భధారణము-పుత్రోత్పత్తి. ...

తే. ఒకటి రెండు మాసంబులు ♦ నొక్కఁ జనఁగ
గర్భవృద్ధిని గని తోడి ♦ కాంతలెల్ల
మన సుదక్షిణ చూలయ్యె ♦ మనసు గుదిర
సుస్థిరాంగఁ బుత్రుండె ♦ పుట్టుననిరి. 62

తే. నవ దశమసంబు వృద్ధిఁ ధే ♦ మాసనంబు
నలసతముఁ గృత్తికాయము మొగ ♦ నల్ల తెల్ల
నగుట సూర్యమధ్యము వరిఁ ♦ నంగఁ దోఁడంగెఁ
జను మొనల్ నల్లనైతోఁచె ♦ నతికి నపుడు. 63

క. శ్రీమనోర్వ్యఁజాలు కుంచుట
సుమణి విభూషల ధరింపఁ ♦ జొరకుండుటయుం
గ్రీనముననిష్టుర హెచ్చుట
గమలాయతనేత్రిఁ బొందె గర్భము దాఁగన్. 64

సీ. తినుబండారములందు నిష్టుడగు ♦ ప్రీతింబుట్టె నెవ్వారితో
వినఁ భాషింపఁగ బుద్ధిబుట్టకయు ♦ చూడంజూడ వేవిళ్ళసం
జనసంబయ్యెను మూఁడుమాసములకున్ ♦ సంతోషమేపారము
క్తుని కాంతామణికిన్ మనోహరమురముగాఁ ♦ దోయజ
పత్రాక్షికిన్. 65

సీ. దౌహృదంబు ధరించి ♦ తనరు విశాలాక్షి
మునివర్యుఁ డీక్షించి ♦ మోదజలధి
మగ్నుఁడై యుండెను ♦ మరిదివ్యఫలములు
భక్ష్యభోజ్యంబులు ♦ వలసినట్లు
లెదకోరి నయ్యది ♦ ముదమొప్ప నతిమునో
హారముగా సమకూర్ప ♦ నబ్జనేత్రి
హర్షించుచుండెను ♦ త్ర్యైతెంబు
మూఁడవ మాసంబువచ్చెఁ బ్రే ♦ మంబునదర
తే. సనియుఁ దెలిసినాకుఁడు దయ ♦ ధనముల మానల
నన్నసిష్ట ప్రముఖుల, గోత్రి ♦ తాత్రినుకేంద్రి
నరుల, గాంచి వెనంబున ♦ ననమూఁ జగ
నలుతె సీమంత మాది క ♦ ర్మ్మకి ననె. 66
తే. నంత భూసురవరులకు ♦ హర్షమొప్ప
బహుసువర్ణమ్ముల నొసంగె ♦ వస్త్రవస్త్ర
భూషణావళి బుమిప్పంగ ♦ ఫలకునిచ్చి
వారినెల్లను బంచె సి ♦ శ్వాస మొనవ. 67
వ. గర్భరక్ష దెలిసి ముసిప్పుంగవుండు మాదంబున నెంత బడి
యున మాసంబు ప్రాప్తించుటనఁ దనంబున శుభముహూ
ర్తంబున బున్నసక్షత్రంబున శుభలగ్నంబున గ్రహపంచ
కోచ్చసమయంబున. 68
క. సూనసి గసిమె సుదక్షిణ
సూనాత్ర సమాన తేజు ♦ సురుపిశశిబిం
బానను మును బాప్యతియుఁ

సేనానివిధాన జగమునఁ ♦ జెందె శుభంబుల్. 69

తే. పుష్పవృష్టియు గురిసెను ♦ మ్మోదమంద
దుందుభుల్ మ్రోసె వీచెను ♦ మందమారు
తంబు దెసలు శుభ్రములుగాఁగ ♦ దనరెఁగాంతి
శాంతిసంతతి గూర్చున ♦ సంతసంబు. 70

క. పరిపూర్ణోత్సవమున వర
మునిచంద్రుఁడతం ♦ డిద్ధుఁడయి ముదమున జెందెన్
ఘనముగ స్నానంబానరిం
చెను గతకల్మషుఁడు మౌని ♦ సిద్ధుఁడు మరియున్. 71

క. ధరణీసురులను మునులను
సరసన్ రావించి మించు ♦ భక్తిని ముక్తి
శ్వాసించు వెస బీజదానము
ధరణీసురులకు నొసంగెఁ ♦ దద్దయుఁబ్రీతిన్. 72

వంశస్థవృత్తము. సువర్ణదానంబును ♦ సొంపుమీరఁగా
శివప్రదంబంచును ♦ జేసె నెంతయో
స్తువన్మునిశ్లాఘికి ♦ సూటిధేనుపం
క్తివాసిసర్పించెను ♦ గీర్తివెల్గఁగన్. 73

వ. వస్త్రాభరణాద్యనేక బహుమతుల భూసురులకు నొసఁగె
నట దశమేహాని సుస్నాతుండయి విగతకల్మషచిత్తంబున
భార్యాసహితుండయి పుణ్యాహాదికకార్యంబుల యథావిధిఁ
బురోహితముఖంబున నిర్వర్తించె నంత. 74

క. ద్వాదశ దినసంబున వెస
సాదర తేజస్కులైన ♦ సంయమివరులన్

మోదమునను బాలించె ను
హాదరణముతో వసిష్ఠ ♦ తాపసవరుఁడాదిన్. 75

తే. విధివిధానంబునను వేద ♦ విధుల నాఁక
కరణము నొనర్చి ♦ కరముముదముఁ
దనర ధాణి జ్యోతిష్మంతుఁ ♦ డనఁగ మనలు
వేదవిదు లుత్తమానంద ♦ విధిచనులు. 76.

చ. వరమని భూసురేంద్రులకు ♦ బంధుగణంబుల కాప్తకీర్తిం
పరఁగు సువర్ణ వస్త్రముల ♦ నయ్యయి రీతుల సత్కరించెదా
మరిమరి మానిసత్తముఁడ ♦ మానుష తేజుఁడు ముక్తమానియై
శ్వరహృదయోద్భవుండు దన ♦ పత్నియుఁ గూడి ముదంబు
తోఁ దనరెన్. 77

వ. ఈ ప్రకారంబున నారాజశ్రేష్ఠ చంద్రునకు నెనమండ్రు సుతులుద్భవించిరి వారలకును విధివిధాన జాతకర్మాదుల మోగీంద్రి సహోత్తుఁడై యొసరించె వారలనామంబులు జ్యోతిష్మంతుండును హాసకుండును బాహుమంతుండును మందపాలుండును రుక్మవర్ణుండును రుక్మమాలియు రుక్మకంఠుండును రుక్మభూషణుండును విష్ణుదాసుండును నను నామంబుల విఖ్యాతిగ శుక్లపక్ష చంద్రు విధంబున వృద్ధినందుచుండిరంత నొక్క కన్యకామణియు జనించి సుశ్రోణియను నామంబున వర్ధిల్లుచుండె నట. 79

క. చౌలోపనయనాది యథా
కాలిక కార్యంబులెల్లఁ ♦ గావించెను ధీ
శాలి తగు ముక్తమానియుఁ

జాలొప్ప నతంద్రితగతి ♦ సాధ్వీయుతుండై. 80

వ. కుశాగ్రబుద్ధులగు నామార్తికులు 81

సీ. వేద వేదాంగముల్ ♦ వివరించి నేర్చిరి
చదివిరి సాధర్మ్య ♦ శాస్త్రసమితి
నీతిశాస్త్ర పురాణ ♦ నిఖిల విద్యలు నసా
రముగఁ బఠించిరి ♦ క్రమముగాను
గర్వాంగ విద్యాస్త్ర ♦ కారముల్ జగమున
కాంచి భూతముల వి ♦ స్తారగరిమ
నభ్యసించిరి వైరి ♦ మారణ క్రమానేక
శస్త్రాస్త్ర విద్యల ♦ శక్తి మెయిని

తే. జతురులై మెప్పుగ నేర్చిరి ♦ ధీర విఖ్యా
తు సుతు లుత్తమ గుణాలు వా ♦ ద్యక్రమము
సంయమీశశిక్షితులగుచు ♦ సంయమిప్రి
వర కృపాపాత్రులకు లోటు ♦ బడగ వెంచు. 82

తే. అవల నార్తిక రాజర్షి ♦ నాటుత తేజు
లైన శ్రీయమపుత్రి రాజకీ ♦ హర్ష మొదవఁ
బరిణయంబున జేసెంగ ♦ భావమున
వలచి స్త్రీయమాస్త్ర జాలతోఁ ♦ బలికె నిట్లు 83

క. యుక్తి నయోపాయ కళా
శక్తులు పుత్రులు గనఁ గోవ ♦ జాలును నాకా
సక్తి జనించెను వీరలు
యుక్తి విధివారంగ కార్య ♦ మొప్పుగఁ జేయన్. 84

చ. అన విని బ భుజాయము లు ♦ హర్షము నంద నచించి రిట్లులో

యనుపమతేజ! మీ హృదయ ♦ మందలి యోచన మేలు; మీరలో
య్యనఘ! కన్యకానాయకుం ♦ గాంచి పుత్రుల పెండ్లిసేయుటల్
ఘనము ప్రజాలతోయుతుని ♦ గా సుతుఁ జేయుటయుక్త మేకదా

మ. వినిసంతోషమునొందె బంధుగుల ♦ గావించె బుధామాత్య మి
త్ర నికాయంబుల నెల్లఁ గూడుకొని ♦ యుద్వాహంబులుం జేయఁగా
దనుమానింగొని మంగళప్రదముగాఁ ♦ దల్లెన్ మానిభాస్వద్వనం
బునకున్ ముక్తుఁడు సంయమిప్రవరుఁడా ♦ మోదంబు సంధింపఁగన్

... ముక్తుఁడు సుతవివాహోద్యమము ఋషుల చెంత కరుగుట. ...

వ. బంధు మిత్రామాత్య పరివారయుతుండయి ఋష్యాశ్రమంబునకుం జని మునిశార్దూలుర విలోకించి ముక్తుండు ప్రాంజలిబద్ధుండై వినయంబున మధురగతి నిట్లని భాషించె.

సీ. సంయమీశ్వరులార! ♦ సత్తపోధనులార!
వినరయ్య విజ్ఞప్తి ♦ వీనులలర
వీరు నాపుత్రులు ♦ వీరలు సర్వశా
స్త్రవిశారదులు కాము ♦ సమ సుమాన
యమాసన సంపన్ను ♦ లమిత సద్గుణులు వీ
రలకు నుద్వాహకా ♦ ర్యము లొనర్చ
నుద్యమించి తపోధ ♦ నోత్తములని యెంచి
మీసమీపమునకు ♦ మేలు దనర

తే. వచ్చినాఁడను మీయాజ్ఞ ♦ నిచ్చగించి

మీకృపా రసలవము మా ♦ మీఁదఁ జల్లి
పుత్రతతికిఁ బరిణయంబు ♦ మోద మలర
నగుప్రయత్నంబు గావింపుఁ ♦ డయ్యలార. 88

క. వరరూప యౌవనంబుల
గరిమన్ వహియించునట్టి ♦ కన్యామణులన్
ధర సూతులోద్భవలగు వా
రరయఁగ నెందున్నవార ♦ లని తెలుపఁదగున్. 89

వ. ఈమాటలను ఋషీశ్వరు లాలకించి జ్ఞానదృష్టుల నీక్షించి యిట్లనిరి. 90

క. ఓముక్తక! రాజన్య
పరిమోదిత వచింతుమేము ♦ భవదాగమన
ప్రాముఖ్య వృదూర్తులని
వేమరు కుండంగ వినుమ ♦ హేనక్షత్రా! 91

క. అనుకూల వతులు రూపము
నను గులమును గుణములందు ♦ నను సంపదలం
దునఁదగు కన్నెలు గలరిం
దననె మునిని వనిపాలి ♦ తెలుపు వినుమా మహాత్మా! 92

వ. మునిసత్తమా! సుతీక్ష్ణుండును మందపాలుండును వినయాన్వితుండగు మాగధుండును జాబాల్యాత్రేయులును శాండిల్యుండును గార్గ్యుండును గౌశికనామకుండును ననువారు బ్రహ్మవంశజులున్నారలు వారిపంగడంబుల నుద్భూతలగు లక్షణాన్వితలగు కన్యకలున్నారు గాన. 93

ఉ. వారల చెంతకేగి యాని♦వార్యముదంబున గన్యకామణి

వాంఛము వేగఁ గైకొనియు ♦ వచ్చి భవత్సుత రాజకిందు స
వ్వారిజ పత్రనేత్రల న♦వశ్యము యిచ్చి వివాహకార్య మి
పారయఁ జేయుఁడయ్య యని ♦ రాముని రాజులు నేఁ వాక్యముల్

తే. దీప్త తేజసులగు ఋషి ♦ దేవ తతుల
వచనముల్ విని ముక్తక ♦ వరమునీంద్రుఁ
డంతట సుతీక్ష్ణ నాశ్రమం ♦ బభిముదాన
జేరి వహ్ని తేజులునగు. ♦ వారిఁ గాంచి. 95

క. ప్రణమించి వినయ మొప్పఁగ
ఘనుల సుతీక్ష్ణాది మునుల ♦ కై యిటువాక్యం
బును బల్కె సుప్రతుష్టిఁగను
మునిశార్దూలాయంతను ముక్త ♦ ముని దయనుగన్. 96

మ. మునిశార్దూలురు మీరలీ వనమునా ♦ మోదంబునం డి! ఘనతుల్
గనయుల్ వీరలు వీరికి స్వామునసమా ♦ వ్యాహార్థ మేనిందు వ
చ్చిన కార్యంబని మీసమీపమున ♦ వాసిన్ మీరు కన్యామణుల్
వనజాతేక్షణ లున్న వారని కనన్ ♦ వాంఛించి నేవచ్చితిన్.

క. వారల నాపుత్రులకిం
పారఁగఁ బాణిగ్రహంబు ♦ నాగతిఁ జేయుం
గోరతి సర్వా లటంచని
మీరలు మీరాజకేన ♦ మీరఁదైచను దే. 98

వ. నాపుకువిని సుతీక్ష్ణప్రముఖులగు మునివర్యులు సంతసించి
ముక్తక రాజర్షిం గాంచి యిట్లు ప్రకారంబున భాషించిరి. 99

తే. రూపయౌవన సంపద ♦ నేపుమీఱ

కన్నె లున్నారు మాకడ ♦ వన్నెలాఁడు
లాఁడుకల మీసుపుత్త్రుల ♦ కాత్మహర్ష
మున నొసంగెద మనిరి స ♦ మ్మోదమొదవ. 100

::: ముకుందుఁడు పుత్త్రులకు వివాహముసేయుట. :::

చ. అనవిని ముకుందుఁడు హృ♦దయంబున మోదముఁ జెందికన్యకా
మణులను మానిచంద్రుల న♦మానుష తేజులసత్వరంబుగాఁ
గొనుచని పూర్వరంబునకుఁ ♦ గుంఠితమైన ముహూర్తమందునన్
దనగురు బంధుమిత్త్రులు య♦థాగతిరాగ నొనర్చెఁ బెండ్లి
యున్. 101

వ. యథాక్రమంబున సర్వసంపత్సమాహితంబగు వివాహంబు
యథాశాస్త్రంబుగ నతంద్రితుఁడై కావించె నంతస్వీయపుత్త్రి
కను సర్వలక్షణసంయుత యగుసుశ్రోణిని సర్వశాస్త్ర
విదుండగు గౌతమునకు నొసఁగి పాణిగ్రహం బొనర్చె.

సీ. అప్పరిణయమందు ♦ హర్షంబు మీరంగ
వరమునీశ్వరులకు ♦ బంధుతతికిఁ
బీతాంబరంబుల ♦ విమలమణీమయాభ
రణముల ధనము ల ♦ గ్గతగణించి
పురుహూతునకు దిగీ ♦ శ్వరులకు నొసఁగెను
ద్వాహోత్సవ సమాప్తి ♦ తరుణమందు
వారిసాగఁగ నంపె ♦ వరసుతుల్ కోడండ్రు
తనుగొల్వ భక్తిత ♦ త్పరులు నగుచు.

తే. హర్షవారాసిఁ దేలెము ♦ క్తాఖ్యుఁడమల
తేజుఁడు శివాంశ సంభవుం ♦ డోజ మొయిని

దైవమది తానెనరియింప ♦ ధన్యమతులు
గోరినట్టుల కార్యముల్ ♦ గూడకున్నె. 103

క. వెండియు నంతర కథ బ్రి
హ్మాండపితా! సాంతె మొందు ♦ నటుఁ జెల్పెదు నా
యండజవాహుఁడు; మునివ
ర్యుండు వినఁగఁ బల్కెఁ బూని ♦ నుత్సాహమునన్. 104

తే. అతని పుత్రులు మహసీయు ♦ లవల సకల
భోగ సంసక్తులై రూప ♦ మునను యౌవ
నమున గర్వించి భార్యలు ♦ రమణఁ జెలఁగ
సంచరించుచు నుండిరి ♦ సకల దిశల. 105

వ. నానాప్రహారణయుక్తంబులగు దివ్యరథంబుల నధిరోహించి

తే. సర్వదిక్కుల యందున ♦ సంచరించి
శత్రుతతులను మొదలంట ♦ సంహరించి
బలమదంబుల నున్మత్తు ♦ కలితుఁ గుచు
నుండి రిలమణిభూషల ♦ దండి దాల్చి. 107

తే. అరివిమర్దన గావించి ♦ పురము జేరి
యువతులును దాము సంతసం ♦ బొప్ప విహా
మాణులై వర్షము నిమేష ♦ మాన మనఁగ
దీప్తి మెయి నుండి రానంద ♦ దీపులగుచు. 108

తే. ఈక్రిమంబున దత్కాల ♦ మేగుతరిని
సంభవంబయ్యెను వసంత ♦ సమయ మతుల
పల్లవ ప్రసవ ఫలాది ♦ భాసురంబు
నగుచు విహారమాణానంద ♦ సుగమ మగుచు. 109

... ముక్తముని పుత్రులు వనుల విహరించుట. ...

సీ. ముని సుతుల్ కొందరు ♦ వనితామణులతోడ
వనముల విహరింప ♦ భావములకు
భక్ష్యభోజ్యాదిక ♦ వస్తు సంబారముల్
గ్రహియించి దివ్య వ ♦ స్త్రములఁ గాంచ
నాంచిత మణిభూష ♦ ణావళిఁ గొని భృత్య
సహితులై రథములం ♦ జనముతోడ
నారోహణము జేసి ♦ యాగిరి పురికిఁ గో
సెడుదూర భూమికిఁ ♦ జెలువు మీఱ
తే. నట్టి సుమారామ రాజంబు ♦ హర్షమొప్పఁ
గొలఁది నాళ్లుండి విహరించు ♦ కోర్కె వెల్ల
నచట; స్వాంతంత్ర్య వృత్తితో ♦ నలరువార
లెట్టులున్నను మర్యాద ♦ లెనయు ధరణి. 110

వ. నానావృక్ష సమాకీర్ణంబును సకలపక్షిమృగ విరాజితంబును విమలలతాగృహోపేతంబును దివ్యసౌధ భూషితంబును గంధపుష్ప సమారాధితంబును చందనానిలశోభితంబును దేవతోద్యాన సదృశంబగు నుద్యానంబు బ్రవేశించి వనక్రీడాపరాయణులై యుండు. 111

మ. అగమూలంబుల నచ్చటచ్చటను ర ♦ మ్యచ్ఛాయలన్ వారలిం
పుగఁ గాంతాయుతులై మనోజరతి సం ♦ పూర్ణాననోపేత భా
వగులై దంపతులున్ వినోదముగఁ ద్రో ♦ వం జాలకాలంబు మె
చ్చుగు కీర్తిన్ విహరించుచుండిరి కదా ♦ సౌభాగ్యమేపారఁగన్.
మ. లలితం బొప్పఁగ వార లుత్తమరతి ♦ క్లాంతాననోదార్ద్ర ము

జ్వాలవారిఁ విహరింప నెంచి యటుఁగా • నారంబునుం జేర ను
జ్జ్వలదిందీవర వారముల్ జలమ్ముగ • వ్యాకీర్ణ విస్తారముం
జలదుత్తుంగ తరంగరంజితసుధీ • సత్కార వాఃపూరముల్.

వ. ఉత్ఫుల్ల కమలశోభితంబును హంసకారండవాన్వితంబును ఖండు దిండీరభాసితంబును చంద్రకాంతోపల వేదికావిశాలితంబును నుత్స్వకచ్ఛాయ సమన్వితంబును మానస సమాన సరోవరంబు ముక్తకాత్మపుత్రులు ప్రవేశించి.

... రోమశముని వనంబునకు వచ్చుట-వీరికి శాప మిచ్చుట ...

మ. తరుణీయుక్తులు వీరు గొల్లుగను హాహా • త్సాహంబునన్ వారిసం
చరత్క్రీడల వారిఁజల్లుకొన చున్ • స్వాంతంబులన్ రంజిలన్
గరిమన్ వారివిహారముల్ సలుపుచో • గంభీర తేజంబుతో
వరమౌనీంద్రుఁడు రోమశాఖ్యుఁడు వెసం • బ్రాపించె
నచ్చోటికిన్. 115

తే. ఘనతపంబున గృశించి • తనువు; జడలు
భాసిలఁగ భస్మరుద్రాక్ష • భవ్య మాలి
కలు వెలుఁగఁ దపశ్శిఖోద్యోతి • ములు జరింప
మునివరోత్తముఁ డూర్జిత • భూరిగుణుఁడు. 116

వ. కైలాస శిఖరంబునకుం జని తపంబున శూలిని మెప్పించి యా సరోవరమార్గంబున వచ్చు నా మునీంద్రుని ముక్తపుత్రు లీక్షించి. 117

ఉ. ఎచ్చటి దీపినాసి యుకే • మేపున బీతును జెందఁ జేయుఁగా
వచ్చె; జడల్ ధరించి మన • పైఁబడు నేమొ? యొకైనబోదమా
ముచ్చను రాలతో నిసుక • ముద్దలతోఁ బడనూఁకుడంచునా

వచ్చెడుమహాసి హాస్యముగఁ ♦ బల్కిరి కొట్టిరితిట్టిరెంతయున్.
మ. పరిభావించి మఱంత హేళనముగా ♦ భాషించిరా ముక్తకే
శ్వరుపుత్రిల్ తరుణీయుతుల్ మునివరున్ ♦ సద్రూపభాగ్యాంధకా
రరతిన్ గర్వమెభూషణంబుగను మే ♦ రన్ మీఱి దుర్మార్గులీ
ధరణిన్ మానులసాధులన్ సుజనులన్ ♦ ధర్షించి దూషింపరే.
వ. అంత నామహాసిశ్వకుండు వారి నెల్లర నిరీక్షించి కోపసంరక్త
లోచనుండయి. 110
తే. తనతపోనష్టిఁ గాల్పఁ జం ♦ దమున నిట్లు
బలికె; రోమశముసిచందుత్రిఁ ♦ డలిగి మహాఘు
లార! ననుగాంచి దృప్తలై ♦ మేరమీఱి
హాస్య మొనరింపఁ దత్పాప ♦ మున భవింతుర్. 121
తే. అరరె! రూప యౌవనగర్వ ♦ తాత్మురగుచు
నను పిశాచంబునా నెంచి ♦ మునియటంచు
ననక పరిహాస మొనరించి ♦ సత్ఫలము
శాపమిచ్చితిఁ గొనుఁడు నేఁ ♦ గోపగతిని. 122
క. ధనరూప యౌవనమదం
బున గనుఁగానక సగర్వ ♦ మునఁ జేసిన దా
నిని దుఃఖంబున భుజియుం
పనివారలు ధాత్రినిపుడు ♦ భావింపంగన్. 123
క. జాత్యాచార విహీనత
సత్యంబుగ వేదశాస్త్ర ♦ సంవర్జితులై
నిత్యంబు నుండుడంచని

యత్యంత రయంబ యేఁగె ♦ నా గోముఖుఁడున్. 124

తే. ఘోరతరమైనశాపంబు ♦ గోరకుండ
వచ్చెఁగాని దుఃఖసంతప్త ♦ పరులు నైరి
వారు స్వకృతాపరాధ మిఁ ♦ పరుసనమ్యో
నని తలంచి పశ్చాత్తాప ♦ మున మునింగి. 125

క. వారలు హార్తాత్మకులై
వారిక్రీడకును వచ్చె ♦ పరమునిశాపం
బూరక గొనుటాయె మద
స్ఫారితులకు నిట్టివెతలు ♦ సహజము కాదె. 126

క. ధనరూప యౌవనంబున
మనమున గర్వించి తిరుగు ♦ మానవులకు నెం
దున సుర భూసురశాపము
లనునవి లేకున్న వారి ♦ నాపఁగఁ దరమే. 127

క. ఆమీఁద శాపవిహ్వలి
త మానసులునై ఋషీంద్రు ♦ తనయులు దమభా
ర్యామణులుం దారు వెడలి
యామానసవాపిఁ బురికి ♦ నరిగిరి చింతన్. 128

వ. వారలందఱేకముఖంబున దమ జనకుండగు ముక్తునిచెంత
కరిగి, 129

క. వినయాన్వితులై శతవం
దనములఁ గావించి దుఃఖ ♦ తత్పరులగుచున్
మునిశాప మిచ్చె ననుచును
వినిచిరి తమతప్పుఁ దాఁచి ♦ ప్రీతి జనింపన్. 130

— సుతుల శాపమోచనము ముక్తుఁడు శంకరుఁ బ్రార్థించుట. —

చ. ఘనతర మౌనిశాప భయ ♦ కంపితుఁడై మదిఁ జింత జేసి యి
ట్లనికృతనిశ్చయుండయి ర♦యంబున నత్తపమాచరించియీ
పనినెఱవేర్చెనౌ నని శు ♦ భస్కరజాహ్నవి తీర భూమికిం
జనియె సుతప్రసూతికృత ♦ శాపవిమోచనఁ జేయ ముక్తుఁడున్.

శా. గంగాతీరమునన్ స్వధర్మనిరతిన్ ♦ గంభీరభావంబునన్
గంగాజారుపదాబ్జముల్ నిలిపి హృ♦త్కంజంబునన్ భక్తితో
నంగుష్ఠంబుల భూమిఁ దాకుచు ♦ సముద్యద్రీతి ని
స్సంగాత్ముండగు ముక్తమౌని తపముల్ ♦ సల్పెన్ హృషీ
కేశుఁడై. 132

క. ఈవిధి శితికంఠు మహా
దేవు గిరీంద్రాధివాసు ♦ దేశికు మదిన్
భావించి తపోధనుఁడున్
శ్రీ వెలయఁ దపంబొనర్చెఁ ♦ బ్రీతిగనందున్. 133

తే. ఘోరభయలేని ఫలము జే ♦ కూరఁ దపముఁ
జేయుచున్నంత ముక్తుఁడు ♦ జిత్తశుద్ధి;
వచ్చెఁ బార్వతీసహితుఁడై ♦ పన్నగేశ
మాలి; దత్తపస్సలికిఁ బ్రే ♦ మంబుమీర. 134

తే. వచ్చుచున్నట్టిపార్వతీ ♦ ప్రాణవిభుని
గాంచి ముక్తుండు వినయాన ♦ మంచితాత్ముఁ
డయి నమస్కారమును జేసె ♦ యమితభక్తి
శిరసి నంజలిఁ జేర్చివా ♦ సిగ నుతించె. 135

ఈశ్వరుఁడార్యక్షత్రియనులశాసనము నిరూపించుట.

ద్రుతవిలంబితములు.

చిరదయాకర! ♦ సీతకళాధరా!
పరమభక్తశు ♦ భప్రద! శంకరా!
గురుగురుప్రత ♦ గాఢగుణప్రభా-
కర! నమశ్శశి ♦ ఖండసుశేఖరా! 138

వరగిరీశని ♦ వాస! గిరీంద్రజా
చరితతారక ♦ సారసచారణా!
నిగమమానవి ♦ నిద్రితయోగిరా-
డ్వరహృదీశ! శి ♦ వంకర! తేనమః. 139

అనఘ! పన్నగ ♦ హారవిభూషణా!
జనసినాయక! ♦ చంద్రకళాధరా!
మునిసురప్రజ ♦ మూర్తివిధాయకా!
ఘనవిభూతిసు ♦ కాయ! నమోఽస్తుతే. 140

తే. పార్వతీశ! నమస్తేఽస్తు ♦ భవవినాశ!
భక్తవత్సల! వరశూల ♦ పాణి! మేరు
చాప! గంగాధర! నమ ♦ స్కారమస్తు
సర్వభూతేశ! బ్రహ్మేశ! ♦ సత్త్వసాధ్య! 141

సీ. సర్వభూతములకీ ♦ శ్వరుఁడవు, త్వత్ప్రసా
దలవంబుచేఁ బరా ♦ త్మస్వరూప!
యీ చరాచరమెల్ల ♦ నిద్ధసౌఖ్యములతోఁ
దులఁదూఁగులోకేశ! ♦ దురితహార!

చంద్రశేఖర! వృష ♦ భేంద్ర వాహన! యంచుఁ
ప్రార్థించు ముక్తకే ♦ శ్వరుని గాంచి
పరమేశ్వరుండిట్లు ♦ భాషించె నతిమృదం
బునమధురపువాక్య ♦ మున రయంబ.

తే. సంతసించితి నీతప ♦ శ్శక్తికేను
నీయభీష్టంబునొసఁగెద ♦ నెమ్మిఁ దెలుపు
ముక్తరాజర్షి! యో మహా ♦ మునివరేణ్య!
యనఁ బురారాతి యూతంపు ♦ విని ముదాన. 14

తే. వినయమొప్పంగఁ బ్రణమిల్లి ♦ ప్రీతి వెలయఁ
బలికెఁ బార్వతీవిభు! మహా ♦ బలులు నాదు
సుతులు రోమశమునిశాప ♦ హతులునయ్యుఁ
బరితపించుచున్నారు ♦ భవవినాశ! 14

వ. జాత్యాచారవిహీనులై వేదమార్గవివర్జితులై మూఢులై
సంచరించుచున్నారలు. 14

ఉ. కావున వారినేవిధముఁ ♦ గానయినం బరిరక్షసేయుఁగా
నీవనినమ్మి; నీచరణ ♦ నీరజరేణువునాశ్రయించి మీ
పావనరూపుఁ గంటి సుత ♦ వత్సలతన్ మునిశాపతప్తులన్
ద్రోవకుఁ దెత్తురన్న మది ♦ తో నతియించుము మన్మహేశ్వ
రా! 14

వ. అతనివచనంబుల నాలకించి ధూర్జటియగు పార్వతీప్రాణ
వల్లభుండు. 14

తే. మది విచారించి మరిమరి ♦ మధురవాక్కుఁ
బలికె ముక్తకరాజర్షి ♦ యలరమదిని

ధరణి సర్వజ్ఞసత్కృప • దనర నెట్టి
దైన లభియించు సా • మాన్యుఁడైన గాని. 147

మ. వినుమీ? పుత్రులుగాందదద్ధరణిలో • బేరొందువానాకళా
ఘనచిత్రాకృతికార్య దక్షులయి • వీఁకన్ సర్వశాస్త్రాదరం
జనవిద్యావరచిత్రలేఖనములం • జాతుర్యమేపార ధా
త్రినివర్థిల్లుదు గాత్తమప్రతిభ సం • ప్రీతిన్ విడంబింపఁగన్ 148

క. లోకోపకారవృత్తుల
నాకారజితస్మరులయి • యలరుదు రార్యా!
నీకేమి కొదువలున్నవి
నీకార్యములెయ్యెనిందు • నిర్మలగతులన్. 149

క. మునిశాపమెవ్వరేనియుఁ
బనివడి త్రిప్పంగఁగాదు • నారలశాపం
బున బొందనివారలు శా
పనగుణులయ్యెదరు నేఁడు • పనటయునీకున్. 150

వ. ఆకారణంబున వేదవేదాధ్యయన తత్పరులై యుండురు కాల
మతిక్రమింపక వేదోక్తవిధుల ననుసరించి యాచరించుచుం
దురు. జాతకర్మాద్యశేషకర్మతంత్ర సదాచరణలగుదురు
ఋషిగోత్రప్రవరంబులఁబ్రసిద్ధినందుదురు కణ్వ, జాబాలి,
భారద్వాజ, కాశ్యప, శ్రీవత్సాత్రేయ, హారిత,కౌండిన్యాం
గిరస, గౌతమగార్గేయ, వాశిష్టశాండిల్య, దూర్వాసమై
త్రేయాది, గోత్రంబుల భూతలంబున వర్ధిల్లుదు విరించి
కేశవ మన్మథపురందరప్రముఖులైన దేవతాస్వరూపంబులఁ
బ్రత్యక్ష చిత్రలేఖనాది విద్యచేఁబ్రకాశించి లోకోపకార

ప్రవర్తకులై యుందురు త్రికాలసంధ్యావందన సకలక్రియాను
వేదశాస్త్రాధికారమును మహాఋషిగోత్రసూత్రప్రవర శాఖ
లుగలిగి. హనుమద్ధ్వజ, గరుడధ్వజ, వృషభధ్వజ, మకర
ధ్వజ, సింహధ్వజాదులైన బిరుదంబులు గజాశ్వ రథాందో
ళికాది వాహనంబులును గలదియై నీవంశంబువర్ధిల్లు నీవంశ
జులు నిమిషాంబా వరప్రసాదకులు నాబరగుదురని, గౌరీ
నాథుండు. 151

క. వరమిడి కైలాసమునకు
గిరిశాధరుండు చనియెఁ ♦ గమశీఘ్రమునన్
ధరఁ దన గొల్చెడుభక్తుల
కరయఁగసంతానభూజ ♦ మగు దైవమునన్. 152

తే. వనజనిలయుండు నీరీతిఁ ♦ బలికి యూర
కున్న; గలహాశనుండు న ♦ ముత్సుకాత్ముఁ
డయి పితామహుఁ గాంచి యి ♦ ట్లంను విన్న
వించెఁ గథసాంతముగఁ జెప్ప ♦ వే! యటంచు. 153

క. అది నాకు విస్తరంబుగ
ముదమున భాషింపు వినఁగ ♦ మోదము బుట్టెన్
సదయా! యనఁ దమ్మిపుట్టువు
మృదుమధుర సూక్తిసనియె ♦ నింపొదవంగన్. 154

క. కలహాశన! వినవయ్యా!
పలుకుము. లెద్వ్రొత్తిమెల్లఁ ♦ బావనమది యీ
యిల నేను నీవు హర్షం
బలరఁగ భాషించునది ♦ యనుపమము గదా! 155

తే. అతఁడు శాపాంత మీరీతి ♦ నాత్మజులకు
నెఱిఁగించి శాంతితో ♦ నిలయమునకుఁ
జని యథాసుఖంబుగ నుండె ♦ మునివతంసుఁ
డంత కాలంబు వెళ్ళించు ♦ నట్టితఱిని. 156

... ముక్తుని గేహంబునకు యోగి యతిథియై వచ్చుట. ...

వ. మధ్యాహ్న సమయంబున నొకానొక నాఁడు. 157

తే. అతిథియై వచ్చె నొకయోగి ♦ యతనిఁగాంచి
ముక్తమునిపుంగవుండు స ♦ మ్మోదమలర
నతని కెదురేగి కొనవచ్చి ♦ యర్ఘ్యపాద్య
విధులఁ బూజించి వరరత్న ♦ పీఠమునను. 158

వ. నివేశింపఁ జేసి భుక్తికి నాహ్వానించి ప్రయత్నంబుగ
నిట్లనియె. 159

చ. పరమమునీంద్రచంద్రు లిదె ♦ వచ్చిరి; వీరిని బూజసేయఁగా
సరసరసాన్నపాకములఁ ♦ జక్కనొనర్పుము గాలయాపనం
బరయకుమంచనంగవిని ♦ మాయకజోషమునందె దైవయో
గరతిని దానిదప్పిచసఁ ♦ గా దరమా? యెటువంటివారికిన్,

వ. అంత మునివతంసుండు నాయమంగాంచి కోపతామ్ర
క్షుల భర్త్సించె నంత నతిమానినియగు నాముక్తికాంత
మాయాశక్తిస్వరూపిణి శీఘ్రంబుగ నందె యంతర్ధానంబు
నందె నమ్మునీంద్రుఁ డాయమంగాంచక భయవిభ్రాంతచేత
స్కుఁడై యాగతుండైన యోగీంద్రు నీక్షించి. 160

క. ఇదియేమి చిత్రమయ్యా!
మదవతి నాప్రాణసమాన ♦ మాయముగా నై

నది యీమె లేనియెడ నే
బ్రదుకఁగ లేనింక మాని ♦ పర్యా! ధరణిన్. 161

క. అని మూర్ఛఁ జెందె ముక్తుఁడు
మనమున దెలివొందె యపుడె ♦ మరిమరి దుఃఖం
బున సుదతీ! ముక్తసతీ
యని తనయురమ్రాంగి నెంచి ♦ యీవిలపించెన్. 162

సీ. నాధర్మపత్నివై ♦ నాప్రాణసమమునా
నను సరించెడు యట్టి ♦ యబ్జనేత్రి
యతిథిపూజాసక్త ♦ సతిలోకగణనీయ
గుణగణభూషిత ♦ కోమలాంగి
మటుమాయమైపోయె ♦ మాకాపురంబును
గాంచ దేవునకెంత ♦ కన్నుకుట్టె
ననుచుఁ బ్రాకృతుమాడ్కి ♦ నతిదీనహృదయుఁడై
నెంతొదాఁగితివంచు ♦ నేడ్చుచున్న

తే. ముక్తరాజర్షి నీక్షించి ♦ మునివరుండు
నాశ్వసించియు వచియించె ♦ నతనిదుఃఖ
శాంతికర వాక్యముల నిట్లు ♦ సమయసూక్తి
నాదరించుట సహజమీ ♦ యవని గాంచ. 163

తే. ఋణముదీఱిపోయె నదిరా ♦ దెంతదుఃఖ
పడిన; దాన మేనుగృశించుఁ ♦ బ్రాణహాని
యగుఁ బరార్థంబునకు నద్ది ♦ యుడుపగులు
గతివిచారణఁ జేతురే ♦ ఘనులుగాని. 164

చ. అరయఋణానుబంధమున ♦ నాపశుపత్నిసుతాలయంబులుం

దిరమయియుండు ద్రుణము ♦ దిరని మేషము నిల్వకుండఁగాఁ
బరుఁగునువారు. వానికయి ♦ భానమునకె వెతనందరాదటం
చెఱఁగిపరాగ్రవేది, సుఖ ♦ యించు, ధరిత్రిసముహ్యమానుఁడై

క. జ్ఞానిగణశ్రేష్ఠుఁడ వీ
వనఁగ ధీరుండవభవు ♦ సంశజుఁడవు నీ
మానసమున శోధింపం
గా నాకు విచిత్రమయ్యెఁ ♦ గాంచఁగమదికిన్. 165

క. అనుసీవాక్యము ముక్తుఁడు
విని, సత్యంబంచు నెంచె ♦ విజ్ఞానియు నో
జన సకుఁ దెలియం జెప్పుట
మనమున నెంతేని ముదము ♦ మానక కూర్చున్. 166

వ. మార్తికుండు ధైర్యంబు దెచ్చుకొని యతిథియగు మాసీం
ద్రునకుఁ బ్రణమిల్లి యీవాక్యంబు బలికె. 167

ఆ. పాకమేన సేతు ♦ భగవంత! మీరలు
నారగింపఁదగు న ♦ టన్న మాట
వినియు నతిథియైన ♦ మునిచంద్రుఁ డిట్లంచు
ననియె ముక్తుతోడ ♦ నతిరయంబు. 168

ఆ. గృహిణిలేనియింట ♦ నెన్నఁడు భుజియింప;
గృహిణిలేని గృహము ♦ నిద్ధరిత్రి
గన నరణ్య సదృశ ♦ మని నీవు దెలియవె
దాన నెట్లుబిలుతు ♦ దగభుజింప. 169

క. అని యోగి బల్కుచుండఁగ
మునుపటి మాయావిలాస ♦ ముక్తునిసతియుం

జని పాకశాల కేప్పుడో
ఘనపక్వాన్నముల వండి ♦ కడుముద మొప్పన్. 170

క. మాయారహితయునై తా
నాయెడఁ బతిచెంతకేగి ♦ యనఘా! నాథా!
శ్రీయోగి భుజింపఁగ నిదు
డీయన్నము భర్తృవృత్తి ♦ యెంతయుఁజాలున్. 171

వ. అని యాముక్తికాంత నుడివిన నిజపత్నింగాంచి యామె
సేతల కచ్చెరువందుచు యోగీశ్వరు నీక్షించి యతఁడీ
ముదంబున నిట్లనియె. 172

క. అనవిని మునిశార్దూలుఁడు
మనమున సుప్రీతినంది ♦ మహితాతిథిపూ
జనగై కొందునటంచనె
మునివర్యుఁడుముక్తుఁడమిత ♦ మోదంబందన్. 173

వ. బహువిధ భక్ష్యంబులను లేహ్యచోష్యపాయసంబులను
మధుదుగ్ధ ఘృతశర్కర కదళీపనసామ్ర ఖర్జూరాద్యతి
మధురఫలంబులను, ననాకారకటుతిక్తామ్లసంయుత వ్యం
జనంబులను భక్తిని ముక్తికాంత వడ్డింపఁబరితృప్తిగభుజించి
యుంత. 174

క. గిరిజానాథని యోజిత
వరముని యాట మాయమయ్యె ♦ వచ్చిన పసులం
బరిపూర్తియయ్యెనంచని
మెరుఁగింపఁగనిట్టివింత ♦ లేశుఁడొనర్చున్. 175

వ. అంతముక్తుండు విస్మయంబున బెద్దకాలంబు యోచించి.

ఉ. మానిసమాగమంబగుట, ♦ మా గృహిణీమణిమాయమాట
యుః,
మానసమందు విస్మయము మైకొను ♦ నిట్టివిచిత్రమెవ్వఁడుం
దేనికనంగలేదు, విన ♦ నే మహనీయులు దెల్పలేదు గా
మానుగఁబుట్టునే మొ!న రు ♦ మార్పును జేసుఁగ దైవయోగ
ముల్. 177

క. ఇదియెల్ల నీకునడిగిన
మదిశంకయుఁవీడఁదెల్పు ♦ మాకనఁ; గౌరీ
హృదయేశుని మనసా
ముదమున శరణంబు వేడె ♦ ముక్తుండపుడున్. 178

—:: శంకరుఁడు నీవచ్చినపనియైనదని ముక్తునకుఁదెల్పుట. ::—

మ. గిరికన్యామణిశోకంబు రారిజగముల్ ♦ గీర్తింపనా మార్తికుం
గరిమాంగాంచఁగవచ్చెనిచ్చమెయి లో ♦ కంబుచూసి కార్య
ముల్
బరిపూర్తించితి వింకధాత్రి నివసింపం ♦ గామసించుదె
ల్పు; రహిన్ దైవకళాప్రజాతులకుసి ♦ భావంబులున్ నిత్యముల్

తే. ప్రీతివిస్ఫారితాత్ముఁడై ♦ విశ్వనాథుఁ
గాంచి ప్రణమిల్లి పార్వతీ ♦ కాంతుతోడఁ
దనకుమునుదోఁచినట్టిచి ♦ చిత్రింబశేష
ముగ నివేదింప శంభుని ♦ మోద్రిల నిల్చె. 180

తే. అనఘ! భార్యావియోగంబు ♦ నగుటకేమి?
నిముసమున యోగియెవ్వఁడు ♦ నిర్ణయింప
రానిమోచనదగిలెఁజి ♦ త్రంబుగాఁగ

నీవిపర్యాసమున కేమి ♦ హేతువొకొ? 181

క. అనఁ డు మహేశ్వరుఁ డిట్లను
మానిముక్తుని గాంచిమధుర ♦ముగ మృదువాక్యం
బున హృత్తాపహారణముగ
వినుమనిభాషించు మనియెఁ ♦ బ్రీతి నెలయన్. 182

క. మునీ విస్మయమందకు మా
మదవతి శ్రీముక్తికాంత ♦ మాయామారూపం
గద తాఁ సిద్ధి శుద్ధ
ప్రద నావామభుజమందుఁ ♦ బ్రభవించెఁదగన్. 183

తే. నీవు నా మానసంబందు ♦ నియతిఁ బుట్టి
నాత్స్వరూపంబు నందిన ♦ మానితుఁడవు
గాన నీదృశక్లేశంబు ♦ గాంచఁదగదు
త్వాదృశులుమాన లుత్తము ♦ భావయుతులు. 184

మ. శివతారకంబును దాల్చినట్టి పనులా♦నాంతంబుగా నైనచో
భువి నాసిల్లఁగ రాదటంచు వెసనా♦పూజ్యత్ముల గాంచి వా
స్తవమార్గంబున నన్నుఁ జోటికనుసం♦దర్శించి దైవంబ చూ
పువిన్యాసములన్ విచిత్రములుగాఁ♦ బూజ్యప్రభావంబునన్

వ. కావున భూలోకంబున నీకుఁగల కార్యంబులన్నియు సమాప్తియయ్యెననినా యోగిపుంగవుని; నీకు జ్ఞానకార్యమే నని యోగించితి నని యీశ్వరుం డంతర్ధానంబునం దెనంత ముక్తి చెందుత్రిండును. 186

—౦ ముక్తికులవృద్ధి విచారము. ౦—

మ. అవలంబించివిరాగముల్ మునివరుం♦డా మేరుశృంగంబునన్

స్తవనీయంబగు లంబికాఖ్యకసు • ముద్రంబట్టి యానందమం
దవలీనుండయినున్నవాఁడు జిర • కాలానూన యోగంబునన్
శివహృజ్జాతుఁడుగాంచనిప్పటికి వా • సిన్ సిద్ధయోగీంద్రుఁడై.

వ. ఇట్లు పరమేష్ఠి భాషింప నారదుం డిట్లనియె. 188

తే. అనఘుఁడైనట్టి ముక్తువృ • త్తాంతమెల్ల
వినియు సంతుష్టినందితి • విశ్వనాథ!
త్వత్ప్రసాదంబుగలిగిన • ధన్యమతుల
కేమికొఱయుండదని యెంతు నిద్ధరిత్రి. 189

ఉ. వానిసుతుల్ మహామహులు • వార్యమతిన్ ధరణీతలంబునన్
మానుగ నే సుకర్మల స • మంజసరీతి నొనర్చుచుందురో
వానినెఱుంగఁ జెల్పుమిఁక • వానిచరిత్రము పూర్తి జేత మో
మానిహృదబ్జవాస! ముని • మానితరూప! గుణప్రభాకరా!

ఉ. తాపసివర్య! తత్కథ స • మగ్రదశాచిత్తుఁడవై వినంవగున్
రూపగుణాన్వితుల్ సకల • రూపవిచిత్రక కార్మకక్రియా
ప్రాపితకీర్తులుత్తములు • వార్యతఁగాంచ జగత్త్రయోపక
ర్వ్యాపిత విశ్వకర్మలు త • దాత్మసుతుల్ కుశలుల్ బుధుల్
ఘనుల్. 191

ఉ. వారలచంద్రితాత్ములయి • వారికులంబున బుట్టువారికిన్
వారక వేదమార్గపర • వర్తితకర్మల జాతకర్మకా
చారము లాదిగా జగతి • జక్కఁగ వర్తి నొనర్చుకొంచు న
న్నారలు నాటనుండియును • నాటిదినేటికిఁ దప్పకుండఁగన్

వ. యథాక్రమంబున నాస్వత్రియుబు వంశక్రమాచార

వేదోక్తమార్గాచరణులై లోకోపకారులై సత్ప్రవర్తకులై
యున్నారలు. 198

తే. వరసదాచార సంపత్తిఁ ♦ బరఁగుచుండి
సకల చిత్రకర్మలచేత ♦ జగదధీశు
మునిజనానందదాయకు ♦ మోదమందఁ
జేసిరిల మహాభాగులు ♦ చెల్వ మమర. 194

క. పురహరణ కాముఁడగు శం
కరునక భేద్య కవచంబు ♦ గానుకగా ని
చ్చిరి సురలెల్లరు మేలని
కరమరుదుగఁ గీర్తిసేయఁ ♦ గను చిత్రముగన్. 195

క. నానారత్న విచిత్ర
మైనది పీతాంబరము మ ♦ హార్ఘ్యంబును శ్రీ
జాని పురాణపూరుషుఁ డ
త్యానందమునొంద నిచ్చి ♦ రయ్యా! వారల్. 196

క. వరమణిశోభితమై భా
స్వరమగునట్టి సూర్య ♦ సంకాశముగా
బరఁగు విమానము నాకుం
బరమప్రీతిగ నిడిరి శు ♦ భస్ఫూర మదియున్. 197

క. వారు పరస్పరశిక్షా
పాటులు నానావిచిత్ర ♦ సత్కర్మల నీ
ధారుణిఁ దరతరముగ నా
ధారులు వరచిత్రకర్మ ♦ తత్పరులకటన్. 198

వ. ఎల్లప్పుడు దేవద్విజసమారాధనతత్పరులై యుందురు. 199

చ. సకలవిచిత్రకార్యవిల ♦ సద్గతి నెందుఁ గుశాగ్రబుద్ధులై
సకలధరాధినాథులకు ♦ సంతతమాప్తత ధర్మనిష్ఠులై
ప్రకటితకీర్తికాములయి ♦ ప్రాజ్ఞులునై దిననాథచంద్రతా
రకముగ వృద్ధినందుచు ధ ♦ రాతలమందు వసింత్రు సంపదన్

ఉ. వారలవంశమున్ మిగుల ♦ వాసికి నెక్కుచుఁ జిత్రకర్మసం
స్ఫారత విశ్వకర్మలయి ♦ గౌరవసంపద నంతసౌఖ్యవి
స్ఫారితులై నిరంతరశి ♦ వంకరశంకర పాదపద్మసం
ధారణచిత్తులై వెలయువి ♦ ధంబుల వర్ధిలుచుందు రెంతయున్ 201

మ. అమలంబైన తనరారు భక్తినియతిన్ ♦ హర్షంబు మీరంగ ని
త్యము వాసించుచు నుండగన్ శ్రుతిచయ ♦ ధ్యానక్రియాపూజనన్
రమణీయంబుగ లోకమాతయగునా ♦ రాజీవపత్రాక్షి శ్రీ
నిమిషాదేవి; చిరాయువున్ ధనము ♦ గన్యం బొప్పఁ జేకూర్చు
డీన్. 202

ఉ. శ్రీనిమిషాసతీ చరణ ♦ రేణువు వాఁడి హృదబ్జమందులన్
మానుగనుంట; నేటి కస ♦ మానధనప్రజ భోగభాగ్యసం
ధానితులై నిగర్వులయి ♦ ధారుణివాసిగ నున్నవారలో
మానివరేణ్య! మార్త్తికులు ♦ మానిత వేదపథానుయాయులై

క. ఇది దివ్యము శుభతరమగు
నిది, నారద! నీవు నన్ను ♦ నింపొదవంగన్
సదయుఁడవని ప్రశ్నింపగ
ముదమని భాషించినాఁడ ♦ ముక్తాఖ్యకథన్. 204

క. ధరనార్య క్షత్రియ భా
సురకులము ధరిత్రినింపు ♦ సొంపెసలారన్

గరిమం జెంది చెలంగును
పరముక్తుఁడు మూలపురుష • వర్యుండనఁగన్. 205

సీ. హృద్యమై ధర్మసం • పాద్యమై సాధుసం
వేద్యమై దుష్టసం • ఖాద్యమగుచు
రమణీయ సుగుణాభి • రామమై తత్త్వసం
ధామమై విబుధాభి • రామమగుచు
ధ్యానతత్పర జనా • ధారమై దైవసం
స్కారమై భక్తస • త్కారమగుచు
మృదుసుధా రసరుచి • ప్రదమునై శుభదమై
ప్రతిపద్య గోస్తనీ • పాకమగుచు.

తే. రామకథరీతి; నీకావ్య • రాజమవనిఁ
బూజ్యమై కీర్తిజనకమై • ముదమొసంగు
భరతమాతకు భూషణ • పరమసంగఁ
దగుత సుగమమై యాచంద్ర • తారకంబు. 206

వ. ఉరుగతిగాఁబఠింపఁబ్రతి•పద్యరసోదయమైన కావ్యముం
ఛాయఁగఁబండితప్రవరు లార్యులఁ•బామరపాళికిం గథా
సరణియు నానడింబడఁగ•జాలిన శైలి; రచించునట్టిదే
ధరణిఁబ్రసిద్ధికెక్కునను•ధర్మగతిన్ బుధు వైరిచెప్పెడిన్. 207

తే. ముగ్ధ గీర్వాణమున వ్యాస • మునివరుండు
వ్రాసె దీని బ్రహ్మాండపు • రాణమందు
నాంధ్రమందేను వివరించి • తమలగతిని
మనుజమార్గంబువదులకి • ముదముఁ దనర. 209

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
T HYDERABAD (A. P.)

Cl. No. 294.5925 Acc. No. 29314
J25M DATE DUE

DURATION OF LOAN -Not later than the last date stamped b which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD LIBRARY

T Acc. No. 29314

Call No. 294 5925 J25M

Author [illegible]

Title [illegible]

**UNIVERSITY OF HYDERABAD**
**LIBRARY**
**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**